సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 18 వెల: ₹ 5.50

సంపుటి: 16
సంచిక: 149



'పారదర్శకతతో పథకాలు అమలు చేస్తే చిట్టచివరి వ్యక్తికి కూడా సంక్షేమం అందుతుంది'


SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | MUMBAI | BANGALORE | CHENNAI | DELHI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

HONER
HOMES



5 ACRES CENTRAL COURTYARD | 1.31 LAKH SFT TWO CLUBHOUSES

100+ Amenities



RARE FOR LIMITLESS CHEER

- Jogging Track
- Cycling Track
- Futsal Court
- Box Cricket
- Basketball Court
- Tennis Court
- Billiard Lounge
- Infinity Pool with Deck
- Indoor Games
- Double-height Squash Court
- Badminton Courts
- Golf Putting & Golf Simulation




RARE FOR THE MIND, BODY & SOUL

- Amphitheatre
- Central Court
- Tree Court
- Outdoor Gym
- Children's Play Area
- Aesthetic Water Point
- Pergola with Seating Arrangement
- Organic Garden
- Aerobic Station
- Pharmacy & Clinic

RARE CONVENIENCE AT EVERY STEP

- Separate Entry & Exit
- Grocery Store & ATM
- Driveway
- Connecting Pathways
- Garbage Chute
- Pet Park
- Conference Room
- Preview Theatre
- Senior Citizens Room
- Banquet Halls
- 140 Square Feet Sit-out
- Only 4 Apartments Per Floor





RARE FOR THE LITTLE MASTERS

- Creche with Exclusive Play Area
- Hobby Room for Toddlers
- Children's Play Area with Sand Bed
- School Bus Bay
- Traffic-free Driveway
- Skating Rink
- Board Games
- Art and Craft Gallery
- Kids' Pool with Deck
- Reading Lounge



HONER
Signatis
your style. your signature.

KUKATPALLY - HITEC CITY

TS RERA Reg. No. P02200005923

78278 66666

honerhomes.com

FOLLOW US ON:

SCAN FOR MORE DETAILS

For Bookings Visit : Honer Signatis - IDL Lake Road, Kukatpally. (9 AM TO 7 PM)

PROJECT APPROVED BY ALL MAJOR BANKS.

*Terms & Conditions apply. All norms, requirements pertaining to the environment, fire services, GHMC rules and regulations have been adhered to while designing HONER SIGNATIS.
This ad is conceptual and not a legal offering for Sale/Agreement.Disclaimer: This advertisement does not constitute an offer and/or acceptance and/or contract and/or any intention thereof and/or a disclosure under any statue of any nature whatsoever. The pictorial/other representation herein, the layout, number of buildings/towers/wings/structures, facilities, and amenities are merely creative imagination and an Architect's impression and are only indicative. The actual product may vary/differ from what is indicated herein. The photograph contained herein may be stock/standard photography used for the purpose and have been taken at location other than the project site and are used to indicate a conceptual lifestyle.

Project Approved by GHMC

A Member of CREDAI HYDERABAD

NAREDCO TELANGANA

MEMBER

సత్యమేవ జయతే

సాక్షి


WWW.SAKSHI.COM

పేజీలు: 18 వెల: ₹ 5.50 సంపుటి: 16 సంచిక: 149



'పారిశ్రామిక రంగానికి దీటుగా సేద్యరంగం ఎదగాలి. వ్యవసాయ ఫలాలు పదింతలు పెరగాలి'

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | MUMBAI | BANGALORE | CHENNAI | DELHI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



ప్రజా ఉద్యమంగా అభివృద్ధి

అభివృద్ధి కార్యక్రమాలను ప్రజా ఉద్యమంగా నిర్వహించాలని ప్రధాని మోదీ బీజేపీ జిల్లా పంచాయతీ సభ్యులకు పిలుపునిచ్చారు.

వివరాలు 6లో ▸



మావోయిస్టు రాజిరెడ్డి కన్నుమూత!

మావోయిస్టు కీలక నేత మల్లా రాజిరెడ్డి అలియాస్ సాయన్న ఈ నెల 16న దండకారణ్యంలో మరణించినట్లు సమాచారం.

వివరాలు 12లో ▸

86 స్థానాల్లో 'కారు' ఖరారు!

అసెంబ్లీ ఎన్నికలకు బీఆర్ఎస్ అభ్యర్థులపై స్పష్టత

- జనగామకు పల్లా, స్టేషన్ ఘన్‌పూర్‌కు కడియం శ్రీహరి?
- పెండింగ్‌లో 'సంగారెడ్డి'

2లో

ఖరారైన అభ్యర్థుల జాబితా -2లో

దరఖాస్తు చేసుకుంటేనే పార్టీ టికెట్..

టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి స్పష్టీకరణ

- సీఈసీ అభ్యర్థుల్ని నిర్ణయిస్తుందని వెల్లడి.. గెలుపు ప్రాతిపదికనే అభ్యర్థుల ఎంపిక

11లో

కమలదళం.. కదన వ్యూహం!

- షెడ్యూల్ ప్రకటనకు ముందే 30–35 మంది అభ్యర్థుల ఖరారు!
- త్వరలోనే మేనిఫెస్టో, ప్రచార, ఇతర ఎన్నికల కమిటీల ప్రకటన

2లో

'మార్గదర్శి' హ్యాండ్సప్

చందాదారులకు రూ.2 వేల కోట్లకు పైగా బకాయిలు


మార్గదర్శి కార్యాలయాల చుట్టూ చందాదారుల ప్రదక్షిణలు

డబ్బులెప్పుడిస్తారంటూ నిలదీతలు

వాయిదాలపై వాయిదాలతో తిప్పకుంటున్న మేనేజర్లు

దిక్కు తోచక పలు చోట్ల ముఖం చాటివేత

- ఒత్తిడి తెస్తున్న ఒక సామాజికవర్గం వారికి మాత్రం చెల్లింపులు
- ఇదంతా రామోజీ అక్రమ పెట్టుబడుల పాపమే.. డిఫాల్ట్ చందాదారుల పేరిటా మోసాలు
- 50 వేల మంది చందాదారుల సొమ్ము ప్రశ్నార్థకం.. వీరి హక్కుల పరిరక్షణపై సర్కారు దృష్టి
- ఆస్తుల అటాచ్‌మెంట్‌కు సీఐడీ నిర్ణయం



ఈనాడు రామోజీరావు అక్రమ ఆర్థిక సామ్రాజ్యానికి పునాది అయిన 'మార్గదర్శి చిట్‌ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్' చేతులు ఎత్తేసిందా? చిట్టీల కాల పరిమితి తీరినా చందాదారులకు డబ్బులు చెల్లించడం లేదా? చెల్లించాల్సిన మొత్తాన్ని డిపాజిట్‌గా స్వీకరించి పబ్బం గడుపుతోందా? చాలా ఊళ్లలో చందాదారులు డబ్బుల కోసం మార్గదర్శి కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారా? వారికి ఏం సమాధానం చెప్పాలో తెలియక ఆ సంస్థ మేనేజర్లు ముఖం చాటేస్తున్నారా? కొందరికి మాత్రమే చెల్లింపులు చేస్తున్నారా? ఈ ప్రశ్నలన్నింటికీ అవుననే సమాధానం వినిపిస్తోంది.

- వివరాలు 10లో



'మద్యం' దరఖాస్తులు 1,21,516

వైన్‌షాపులకు ఈసారి అనూహ్య పోటీ

- దరఖాస్తుల రూపేణా రూ.2400 కోట్ల ఆదాయం
- 21న జిల్లా కేంద్రాల్లో లాటరీ పద్ధతిలో షాపుల కేటాయింపు

11లో

క్లుప్తంగా...

ఓటరు భాగస్వామ్యం పెంపే లక్ష్యం

డిప్యూటీ ఎన్నికల కమిషనర్ మనోజ్ సాహు



సాక్షి, హైదరాబాద్: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటరు భాగస్వామ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో ముందుకెళ్లాలని డిప్యూటీ ఎన్నికల కమిషనర్ మనోజ్ సాహు తెలిపారు. తెలంగాణలోని సిస్టమాటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (ఎస్‌వీఈఈపీ) నోడల్ అధికారులతో సాహు శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఓటింగ్ శాతం తక్కువగా ఉండటంపై ఆందోళన వ్యక్తం చేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 73.37 శాతం ఓటింగ్ జరగ్గా, ఆ తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికలలో 62.77 శాతం నమోదైందని తెలిపారు. ప్రజాస్వామిక భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు ఓటరు పోలింగ్ శాతాన్ని పెంపొందించడం, సోషల్ మీడియాను ఉపయోగించడం, వినూత్న విధానాలతో అధికారులు తమ ప్రయత్నాలను రెట్టింపు చేయాలని కోరారు.

బీఎల్‌వోల నైపుణ్యాన్ని పెంచాలి

సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ ధర్మేంద్ర శర్మ

సాక్షి, హైదరాబాద్: ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు బూత్ స్థాయి అధికారుల్లో నైపుణ్యాన్ని పెంచాలని సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ ధర్మేంద్ర శర్మ సూచించారు. ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) వికాస్ రాజ్ శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించడంలో రాష్ట్ర జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్లదే కీలక పాత్ర అని స్పష్టం చేశారు. సీఈవో వికాస్ రాజ్ మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులు, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులకు దశలవారీగా శిక్షణ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

నేటి నుంచి మైనార్టీలకు రూ. లక్ష సాయం



సాక్షి, హైదరాబాద్: మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ఆర్థిక సాయం పంపిణీ కార్యక్రమం శనివారం ప్రారంభం కానుందని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ పథకం కింద ఒక్కో లబ్ధిదారుకు రూ.లక్ష ఆర్థిక సాయం నూరుశాతం రాయితీతో అందించనున్నట్లు వెల్లడించింది. సీఎం కె.చంద్రశేఖర్‌రావు ఆదేశాల మేరకు శనివారం ఉదయం 11.30 గంటలకు ఎల్బీ స్టేడియంలో కార్యక్రమాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయనున్నట్లు తెలిపింది. ఇదే సమయంలో రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో కూడా చెక్కుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని మైనార్టీ సంక్షేమ శాఖ వెల్లడించింది.



మనకీ ఉంది గుబులు సార్! శరద్ పవార్ కూటమితో ఉంటారా ఉండరా అని!

86 స్థానాల్లో 'కారు' ఖరారు!

అసెంబ్లీ ఎన్నికలకు బీఆర్ఎస్ అభ్యర్థులపై స్పష్టత

- రెండు విడతలుగా జాబితా విడుదల చేయాలని భావిస్తున్న కేసీఆర్
- ఈ నెల 21న తొలి జాబితా విడుదలయ్యే అవకాశం
- అప్పటికి మరికొందరి పేర్లు కూడా ఖరారయ్యే చాన్స్
- మొత్తంమీద 90 నుంచి 105 మందితో తొలి జాబితా!



సాక్షి, హైదరాబాద్: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే భారత్ రాష్ట్ర సమితి అభ్యర్థుల జాబితాను రెండు విడతల్లో విడుదల చేసేందుకు పార్టీ అధినేత, సీఎం కె.చంద్రశేఖర్ రావు సన్నాహాలు చేస్తున్నారు. 86 నియోజకవర్గాల్లో పోటీ చేసే బీఆర్ఎస్ అభ్యర్థుల పేర్లపై ఇప్పటికే స్పష్టత వచ్చింది. మంచిరోజు కావడంతో ఈ నెల 21న తొలి జాబితా విడుదలయ్యే అవకాశం ఉందని ప్రగతిభవన్ వర్గాలు చెబుతున్నాయి. తొలి విడతలో 90 నుంచి 105 మంది పేర్లతో జాబితా వెలువడే అవకాశమున్నట్లు విశ్వసనీయ సమాచారం. కాగా 15%మంది సిట్టింగ్‌లకు టికెట్ లభించే అవకాశం లేదని నిర్ధారణ కావడంతో వీరిలో కొందరు అధినేతను కలిసేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు. మరికొందరు సిట్టింగ్‌లు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మంత్రి హరీశ్‌రావు తదితరులను కలిసి ఒత్తిడి పెంచాలని భావిస్తున్నారు.

వీరికి చాన్సున్నా కొనసాగుతున్న కసరత్తు

ఆర్మూర్, పెద్దపల్లి, హుజూరాబాద్, తాండూరు, నకిరేకల్, ఆసిఫాబాద్ సీట్లలో సిట్టింగులకే మళ్లీ టికెట్ దక్కే అవకాశం ఉన్నా.. స్థానిక పరిస్థితుల నేపథ్యంలో కసరత్తు కొనసాగుతోంది. కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి బీఆర్ఎస్‌లో చేరికపై సందిగ్ధత కొనసాగుతుండంతో సంగారెడ్డి అభ్యర్థి ఎంపిక కూడా కొలిక్కి రావాల్సి ఉంది.

- ములుగు, మధిర, సికింద్రాబాద్ కంటోన్మెంట్, జహీరాబాద్, బెల్లంపల్లి, ఖానాపూర్, జగిత్యాల, చొప్పదండి, రామగుండం, నర్సాపూర్, ముషీరాబాద్, అంబర్‌పేట, కల్వకుర్తి, నాగార్జునసాగర్, కోదాడ, ఇల్లందు నియోజకవర్గాల అభ్యర్థుల పేర్లపై తొలి జాబితాలోనే స్పష్టత వచ్చే అవకాశముంది.
- సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో దివంగత ఎమ్మెల్యే సాయన్న కుమార్తె లాస్య నందిత, ఆసిఫాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే కోవాలక్ష్మి పేర్లు సీఎం పరిశీలనలో ఉండటంతో కొత్త రాజకీయ సమీకరణాలు తెరమీదకు వస్తున్నాయి.
- మంత్రులు కొప్పుల ఈశ్వర్, తలసాని శ్రీనివాస్‌యాదవ్, చామకూర మల్లారెడ్డి, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కుల పేర్లు ఖరారైనప్పటికీ వచ్చే ఏడాది జరిగే లోక్‌సభ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థులుగా బరిలోకి దింపే అంశాన్ని కూడా కేసీఆర్ పరిశీలిస్తున్నట్టు తెలిసింది.
- కాంగ్రెస్, టీడీపీల నుంచి బీఆర్ఎస్‌లోకి వచ్చిన సిట్టింగ్‌లకు టికెట్లు ఇవ్వాలని కేసీఆర్ భావిస్తుండటం కూడా అభ్యర్థుల ఖరారు ప్రక్రియపై ప్రభావం చూపుతోంది.

కమ్యూనిస్టులతో పొత్తు తేలితే రెండో జాబితా

ఉభయ కమ్యూనిస్టు పార్టీలైన సీపీఎం, సీపీఐతో బీఆర్ఎస్ ఎన్నికల పొత్తు కుదిరే సూచనలు ఉన్నాయి. అయితే వారితో చర్చలకు కొంత సమయం పట్టే అవకాశం ఉంది. దీనితో పాటు టికెట్ల కోసం నెలకొన్న తీవ్ర పోటీ, ఇతర పార్టీల నుంచి ఒకరిద్దరి చేరికలపై స్పష్టత వచ్చిన తర్వాత రెండో జాబితా విడుదలకు మార్గం సుగమం అయ్యే అవకాశం ఉంది. వేములవాడ, ఉప్పల్, స్టేషన్ ఘన్‌పూర్, జనగామ లాంటి కొన్ని నియోజకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలకు బదులుగా పోటీ చేసే అభ్యర్థులపై స్పష్టత వచ్చింది. కమ్యూనిస్టులతో పొత్తు కుదిరితే మునుగోడు, భద్రాచలం స్థానాలను వదిలేయాలని బీఆర్ఎస్ భావిస్తున్నట్టు సమాచారం.

ఉమ్మడి జిల్లాల వారీగా ఖరారైన అభ్యర్థులు వీరే..

నియోజకవర్గం	అభ్యర్థి
ఆదిలాబాద్ జిల్లా	
సిర్పూర్ కాగజ్‌నగర్	కోనేరు కోనప్ప
చెన్నూరు (ఎస్సీ)	బాల్క సుమన్
మంచిర్యాల	నడిపెల్లి దివాకర్‌రావు
ఆసిఫాబాద్ (ఎస్టీ)	ఆత్రం సక్కు / కోవా లక్ష్మి
ఆదిలాబాద్	జోగు రామన్న
బోథ్ (ఎస్టీ)	రాథోడ్ బాపూరావు
నిర్మల్	అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి
ముథోల్	గడ్డిగారి విఠల్‌రెడ్డి
నిజామాబాద్ జిల్లా	
బోధన్	షకీల్ అమిర్ అహ్మద్
జుక్కల్ (ఎస్సీ)	హనుమంత్ షిండే
బాన్సువాడ	పోచారం శ్రీనివాస్‌రెడ్డి
ఎల్లారెడ్డి	జాజుల సురేందర్
నిజామాబాద్ అర్బన్	బిగాల గణేశ్
నిజామాబాద్ రూరల్	బాజిరెడ్డి గోవర్ధన్
బాల్కొండ	వేముల ప్రశాంత్‌రెడ్డి
కామారెడ్డి	గంపా గోవర్ధన్
కరీంనగర్ జిల్లా	
ధర్మపురి	కొప్పుల ఈశ్వర్
కోరుట్ల	కల్వకుంట్ల విద్యాసాగర్ రావు /డాక్టర్ సంజయ్
కరీంనగర్	గంగుల కమలాకర్
వేములవాడ	చల్మెడ లక్ష్మీ నర్సింహారావు
సిరిసిల్ల	కేటీ రామారావు
మానకొండూరు	రసమయి బాలకిషన్
హుస్నాబాద్	ఒడితెల సతీష్‌కుమార్
మెదక్ జిల్లా	
గజ్వేల్	కె.చంద్రశేఖర్‌రావు
సిద్దిపేట	తన్నీరు హరీశ్‌రావు
మెదక్	పద్మా దేవేందర్‌రెడ్డి
నారాయణఖేడ్	మహారెడ్డి భూపాల్‌రెడ్డి
ఆందోల్ (ఎస్సీ)	చంటి క్రాంతికిరణ్
పటాన్‌చెరు	గూడెం మహిపాల్‌రెడ్డి
దుబ్బాక	కొత్త ప్రభాకర్‌రెడ్డి
రంగారెడ్డి జిల్లా	
మేడ్చల్	చామకూర మల్లారెడ్డి
మల్కాజిగిరి	మైనంపల్లి హన్మంతరావు
కుత్బుల్లాపూర్	కేపీ వివేకానంద్
కూకట్‌పల్లి	మాధవరం కృష్ణారావు
ఉప్పల్	బండారి లక్ష్మారెడ్డి
ఇబ్రహీంపట్నం	మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
ఎల్‌బీ నగర్	దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి
మహేశ్వరం	సబితా ఇంద్రారెడ్డి
రాజేంద్రనగర్	తోల్కంటి ప్రకాశ్‌గౌడ్
శేరిలింగంపల్లి	అరికెపూడి గాంధీ
చేవెళ్ల (ఎస్సీ)	కాలె యాదయ్య
పరిగి	కొప్పుల మహేశ్‌రెడ్డి
వికారాబాద్ (ఎస్సీ)	డాక్టర్ మెతుకు ఆనంద్
హైదరాబాద్ జిల్లా	
ఖైరతాబాద్	దానం నాగేందర్
జూబ్లీహిల్స్	మాగంటి గోపీనాథ్
సనత్‌నగర్	తలసాని శ్రీనివాస్‌యాదవ్
సికింద్రాబాద్	టి.పద్మారావు
మహబూబ్‌నగర్ జిల్లా	
కొడంగల్	పట్నం నరేందర్‌రెడ్డి
నారాయణపేట	ఎస్.రాజేందర్‌రెడ్డి
మహబూబ్‌నగర్	వి.శ్రీనివాస్‌గౌడ్
జడ్చర్ల	చర్లకోల లక్ష్మారెడ్డి
దేవరకద్ర	ఆల వెంకటేశ్వర్‌రెడ్డి
మక్తల్	చిట్టెం రామ్మోహన్‌రెడ్డి
వనపర్తి	సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
గద్వాల	బండ్ల క్రిష్ణమోహన్‌రెడ్డి
ఆలంపూర్ (ఎస్సీ)	వీఎం అబ్రహాం
నాగర్‌కర్నూల్	మర్రి జనార్దన్‌రెడ్డి
అచ్చంపేట (ఎస్సీ)	గువ్వల బాలరాజు
షాద్‌నగర్	ఎలగనమోని అంజయ్య
కొల్లాపూర్	బీరం హర్షవర్ధన్‌రెడ్డి
నల్లగొండ జిల్లా	
దేవరకొండ	రమావత్ రవీంద్రకుమార్
మిర్యాలగూడ	నల్లమోతు భాస్కర్‌రావు
సూర్యాపేట	గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
హుజూర్‌నగర్	శానంపూడి సైదిరెడ్డి
నల్లగొండ	కంచర్ల భూపాల్‌రెడ్డి
మునుగోడు	కె.ప్రభాకర్‌రెడ్డి / సీపీఐ
భువనగిరి	ఫైళ్ల శేఖర్‌రెడ్డి
తుంగతుర్తి (ఎస్సీ)	గ్యాదరి కిషోర్ కుమార్
ఆలేరు	గొంగిడి సునీత
వరంగల్ జిల్లా	
జనగామ	పల్లా రాజేశ్వర్‌రెడ్డి
స్టేషన్ ఘన్‌పూర్ (ఎస్సీ)	కడియం శ్రీహరి
పాలకుర్తి	ఎర్రబెల్లి దయాకర్‌రావు
డోర్నకల్ (ఎస్టీ)	డీఎస్ రెడ్యా నాయక్
మహబూబాబాద్ (ఎస్టీ)	భానోత్ శంకర్ నాయక్
నర్సంపేట	పెద్ది సుదర్శన్‌రెడ్డి
పరకాల	చల్లా ధర్మారెడ్డి
వరంగల్ పశ్చిమ	దాస్యం వినయ్ భాస్కర్
వర్ధన్నపేట (ఎస్సీ)	ఆరూరి రమేశ్
భూపాలపల్లి	గండ్ర వెంకటరమణారెడ్డి
ఖమ్మం జిల్లా	
పినపాక (ఎస్టీ)	రేగ కాంతారావు
ఖమ్మం	పువ్వాడ అజయ్ కుమార్
పాలేరు	కందాల ఉపేందర్‌రెడ్డి
సత్తుపల్లి (ఎస్సీ)	సండ్ర వెంకట వీరయ్య
కొత్తగూడెం	వనమా వెంకటేశ్వర్‌రావు
అశ్వారావుపేట (ఎస్టీ)	మెచ్చా నాగేశ్వర్‌రావు
భద్రాచలం (ఎస్టీ)	డాక్టర్ తెల్లం వెంకట్‌రావు / సీపీఎం



ప్రముఖ సినీనటుడు బ్రహ్మానందం రెండో తనయుడు సిద్ధార్థ వివాహం శుక్రవారం హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని అన్వయ కళ్యాణ వేదికలో ఘనంగా జరిగింది. ఈ వివాహానికి ముఖ్యమంత్రి కేసీఆర్, హీరో రామ్‌చరణ్‌తో పాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

కమలదళం.. కదన వ్యూహం!

- షెడ్యూల్ ప్రకటనకు ముందే 30–35 మంది అభ్యర్థుల ప్రకటనకు రంగం సిద్ధం
- త్వరలోనే మేనిఫెస్టో, ప్రచార, ఇతర ఎన్నికల కమిటీల ప్రకటన
- 27న అమిత్‌షా పర్యటన సమయంలో ఎన్నికల వ్యూహాలకు తుదిరూపు



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో ఎన్నికల కదనరంగానికి కమలదళం సమాయత్తమైంది. ఒకవైపు పార్టీ సంస్థాగత పటిష్టత, పార్టీ గెలుపుకోసం అంకితభావంతో పనిచేసే నేతల ఎంపిక, వివిధ స్థాయిల్లో పార్టీ కమిటీల నియామకం.. మరోవైపు కేసీఆర్ సర్కార్ వైఫల్యాలు, ప్రజాసమస్యలపై ఉద్యమ కార్యాచరణ.. ఇంకోవైపు నెలాఖరులో విజయ సంకల్ప యాత్రల పేరిట రథయాత్రల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తోంది. రాష్ట్ర బీజేపీలో గత సంప్రదాయానికి భిన్నంగా ఎన్నికల షెడ్యూల్ ప్రకటనకు ముందే 30–35 మంది అభ్యర్థుల ప్రకటనకు రంగం సిద్ధం చేస్తోంది. గతంలో మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్రల్లో నియోజకవర్గాల వారీగా పార్టీకి ఉన్న బలాబలాలను ఏ, బీ, సీ, డీలుగా వర్గీకరించి.. బలహీనంగా ఉన్న సీ, డీ స్థానాల్లో ముందుగా అభ్యర్థులను ప్రకటించిన సందర్భాలు ఉన్నాయి. తద్వారా క్షేత్రస్థాయి నుంచి పట్టుపెంచుకోవడానికి, గెలిచే అవకాశాలు ఎక్కువగా నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టేందుకు అవకాశం ఏర్పడిందని పార్టీనేతలు చెప్తున్నారు. అదే తరహా వ్యూహాన్ని ఇక్కడా అమలు చేసే యోచన ఉన్నట్టు వివరిస్తున్నారు.

నేడు రాష్ట్రానికి 119 మంది బీజేపీ ఎమ్మెల్యేలు

తెలంగాణతో పాటు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లకు జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను బీజేపీ అధినాయకత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా బీజేపీకున్న 1,200 మంది ఎమ్మెల్యేల్లో 560 మందిని ఎంపికచేశారు. వారిలో వివిధ రాష్ట్రాలకు చెందిన 119 మంది వారంపాటు తెలంగాణలో ఒక్కో నియోజకవర్గంలో ఒకరు చొప్పున పర్యటించి పార్టీ బలాబలాలు, స్థానిక పరిస్థితులను పరిశీలించి జాతీయ పార్టీకి నివేదిక ఇస్తారు. వారి పర్యటన ముగియగానే రాష్ట్రంలోని మూడు ప్రాంతాల నుంచి పోరు యాత్రలను చేపట్టాలని బీజేపీ నిర్ణయించింది. అలంపూర్ జోగులాంబ ఆలయం, భద్రాచలంలోని సీతారామ ఆలయం, బాసరలోని సరస్వతి ఆలయం నుంచి వీటిని ప్రారంభించే అవకాశముంది. ఓవైపు ఈ యాత్రలను కొనసాగిస్తూనే.. పార్టీపరంగా ఎన్నికల వ్యూహాలను, కార్యాచరణను సిద్ధం చేయడం, అమలు కోసం మేనిఫెస్టో, ప్రచార, ఇతర కమిటీలను ఏర్పాటు చేయనున్నారు.

కీలకంగా అమిత్‌షా పర్యటన

ఈ నెల 27న బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఖమ్మం పర్యటనను పార్టీ నాయకత్వం సవాల్‌గా తీసుకుంది. ఈ పర్యటన సందర్భంగా కోర్‌కమిటీ, ముఖ్య నేతలతో అమిత్‌షా భేటీ అయి ఎన్నికల వ్యూహాలు, కార్యాచరణకు తుదిరూపు ఇస్తారని.. రాష్ట్ర పార్టీకి స్పష్టమైన దిశానిర్దేశం చేస్తారని బీజేపీ వర్గాలు చెప్తున్నాయి. అమిత్‌షా రాష్ట్ర పర్యటన తర్వాత పార్టీపరంగా కార్యకలాపాలు వేగం పుంజుకుంటాయని అంటున్నాయి.

23 నుంచి మళ్లీ ఆందోళనలు

రాష్ట్రవ్యాప్తంగా గత మూడు రోజులుగా ప్రజా సమస్యలపై ధర్నాలు, రాస్తారోకోలు, ఆందోళనలు చేపట్టిన బీజేపీ.. తిరిగి ఈ నెల 23, 24, 25 తేదీల్లో తదుపరి దశ పోరాటాలను కొనసాగించాలని నిర్ణయించింది. ఎక్కడికక్కడ ప్రజా సమస్యలపై స్థానిక ఎమ్మెల్యేలకు బీజేపీ నాయకులు వినతిపత్రాలు సమర్పించనున్నారు. తర్వాత జిల్లా, రాష్ట్రస్థాయిల్లో ఈ ఉద్యమాన్ని చేపడతారు. శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు కె.లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో.. తొలిదశలో ఆందోళనలో చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన ఫలితాలపై చర్చించారు. 20న మరోసారి సమావేశమై తదుపరి కార్యాచరణను ఖరారు చేయాలని నిర్ణయించారు.

'కారుణ్యం' ద్వారా ఆర్టీసీ కానిస్టేబుల్ పోస్టుల భర్తీ

సాక్షి, హైదరాబాద్: ఆర్టీసీలో కారుణ్య నియామకాలకు సంబంధించి ఆర్టీసీ కానిస్టేబుల్ పోస్టులకు గతంలో జరిగిన నియామక పరీక్షలకు సంబంధించి పీఈటీ విభాగంలో విఫలమైన వారికి ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మరో అవకాశం కల్పించారు. పీఈటీ విభాగంలో కొన్ని అంశాల్లో అభ్యర్థులు విఫలమయ్యారు. దీంతో తమకు మరో అవకాశం కల్పిస్తే దాన్ని సద్వినియోగం చేసుకుంటామని పలువురు విన్నవించారు. దీంతో సజ్జనార్ సానుకూలంగా స్పందించి అందుకు ఆమోదం తెలిపారు. 40 ఏళ్ల లోపు అభ్యర్థులకు మాత్రమే ఈ అవకాశం ఉంటుందని, ఎంపిక ప్రక్రియ తేదీలను త్వరలో ప్రకటిస్తామని వెల్లడించారు.

'నవీన్ మిత్తల్‌పై ఏం చర్యలు తీసుకున్నారు?'

సాక్షి, హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా నానల్‌నగర్‌లోని 5,200 చదరపు గజాలకు ఆధారాలను పరిశీలించకుండానే నో అబ్జెక్షన్ సర్టిఫికేట్(ఎన్‌వోసీ) జారీ చేసిన అంశంలో నాటి హైదరాబాద్ కలెక్టర్ నవీన్ మిత్తల్‌పై ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలని రాష్ట్రప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. అవి ఏ స్థాయిలో ఉన్నాయో నివేదిక అందజేయాలని స్పష్టం చేసింది. శాంతి అగర్వాల్ కొనుగోలు చేసిన స్థలానికిగాను తప్పుడు పత్రాలు సమర్పించినవారికి నవీన్ మిత్తల్ కమిటీ ఎన్‌వోసీ ఇచ్చింది. దీన్ని సవాల్ చేస్తూ శాంతి 2011లో హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. తదుపరి విచారణ 31కి వాయిదా వేసింది.

3 లక్షల మంది రైతుల రుణమాఫీ సొమ్ము వెనక్కి!

- బ్యాంకు ఖాతాల స్తంభనతో తిరిగి ట్రెజరీలకే జమ
- రాష్ట్రవ్యాప్తంగా రైతుల గగ్గోలు... వ్యవసాయ శాఖకు ఫిర్యాదులు
- బ్యాంకులతో సమన్వయం చేసుకోవడంలో అధికార యంత్రాంగం విఫలం



సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ కింద విడుదల చేసిన సొమ్ము లక్షలాది మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ కావడం లేదు. ఆ సొమ్ము బ్యాంకుల నుంచి తిరిగి ట్రెజరీలకే వెళ్తోంది. బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ కావడం, ఖాతాదారులు డిఫాల్టర్‌గా మారడం, కొందరి ఖాతాలు క్లోజ్ అవ్వడం, రుణాలు రెన్యువల్ చేసుకోవడంతో పాత ఖాతాలు పోయి కొత్త ఖాతాలు రావడం, పాత ఖాతాల వివరాలే వ్యవసాయశాఖ వద్ద ఉండటం తదితర కారణాలతో లబ్ధిదారులకు రుణమాఫీ సొమ్ము అందలేదు. దీంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. వ్యవసాయ వర్గాల ప్రాథమిక అంచనా ప్రకారం దాదాపు 3 లక్షల మంది రైతుల సొమ్ము వారి ఖాతాల్లో జమ కాకుండా వెనక్కు వెళ్తోంది. దీనిపై రైతులు వ్యవసాయశాఖకు ఫిర్యాదులు చేస్తున్నారు. అయినా వ్యవసాయశాఖ స్పందించడం లేదన్న విమర్శలొస్తున్నాయి. ఈ విషయంలో తలెత్తిన సాంకేతిక సమస్యలను పరిష్కరించకుండా... ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లకుండా వ్యవసాయశాఖ అధికారులు కాలయాపన చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. బ్యాంకులతో వ్యవసాయ శాఖ సమన్వయం చేయకపోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

ముందే తెలిసినా వ్యవసాయశాఖ నిర్లక్ష్యం...

రుణం తీసుకున్న రైతులు మూడు సీజన్లలోగా బకాయిలు చెల్లిస్తేనే తదుపరి రుణం తీసుకోవడానికి అర్హులవుతారు. అయితే రుణమాఫీని ప్రభుత్వం ప్రకటించడం, వాటిని ఇటీవలి వరకు తీర్చకపోవడంతో రైతులు బకాయిలు చెల్లించలేదు. మరోవైపు దీర్ఘకాలంగా బకాయిలు పేరుకుపోయిన వారు కూడా బకాయిలు చెల్లించకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో రుణమాఫీ సొమ్ము పూర్తిస్థాయిలో విడుదల చేయకపోవడంతో అనేక మంది రైతులకు రుణాల రెన్యువల్ సమస్య వచ్చింది. రెన్యువల్ చేసుకోకపోతే డిఫాల్టర్లుగా మారతారు. దీంతో రైతులు బకాయిలు చెల్లించాలని, తర్వాత రుణమాఫీ సొమ్మును వారి ఖాతాల్లో వేస్తామని ప్రభుత్వం గతంలో పేర్కొంది. అయితే కొందరు రైతులు అలా చెల్లించగా మరికొందరు రైతులు డబ్బుల్లేక బ్యాంకులకు చెల్లించలేకపోయారు. దీంతో సుమారు 10 లక్షల మంది వరకు రైతులు డిఫాల్టర్లుగా మిగిలిపోయినట్లు అంచనా. అనేక కారణాలతో రైతుల రుణ ఖాతాలు ఫ్రీజ్ కావడమో, నిలిచిపోవడమో, డబ్బు చెల్లించిన వారి ఖాతాలు మూసేయడంతో ఈ సమస్య వచ్చిపడింది. ఈ విషయంపై వ్యవసాయశాఖ అధికారులకు స్పష్టత ఉన్నా, ఇలాంటి సమస్య తలెత్తుతుందని కొందరు హెచ్చరించినా ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వహించినట్లు తెలిసింది. ప్రభుత్వం రుణమాఫీ సొమ్మును జమ చేసినా, అధికారులు సమస్యను పరిష్కరించడంలో విఫలమయ్యారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

రెండు విడతల్లో మాఫీ సొమ్ము విడుదల

రాష్ట్రంలో రెండోసారి అధికారంలోకి వచ్చాక 2018 డిసెంబర్ 11 నాటికి రాష్ట్రంలో రూ. లక్ష వరకు పంట రుణాలు తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ చేస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇవ్వడం తెలిసిందే. రూ. 50 వేలలోపు రుణాలున్న 7.19 లక్షల మంది రైతులకు సంబంధించి ప్రభుత్వం రూ. 1,943.64 కోట్లను బ్యాంకులకు చెల్లించింది. ఈ మొత్తాన్ని రైతు రుణమాఫీ ఖాతాల్లో సర్దుబాటు చేసింది. స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రూ.99,999 వరకు రుణాలున్న రైతులకు బకాయిలను విడుదల చేసింది. ఆ మేరకు 10. 79 లక్షల మంది రైతులకు సంబంధించి రూ. 6,546.05 కోట్లు విడుదల చేసింది. తాజా నిర్ణయంతో ఇప్పటివరకు మొత్తంగా 16.66 లక్షల మంది రైతులకు రూ. 7,753.43 కోట్లను ప్రభుత్వం రుణమాఫీ కింద చెల్లించినట్లయింది.

'రైతుబంధు పక్కదారి' నిజమే!

- ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చిన అధికారులు
- 'సాక్షి' కథనానికి స్పందన

సాక్షి ఎఫెక్ట్

సాక్షి ప్రతినిధి, నల్లగొండ: రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు పథకం సొమ్మును పక్కదారి పట్టించిన విషయంపై వ్యవసాయ శాఖ స్పందించింది. నల్లగొండ జిల్లా చందంపేట మండలం ముడుదండ్ల గ్రామంలో జరిగిన అక్రమాలు, మరణించిన లబ్ధిదారుల పేరుతో ఇతరులు రైతుబంధు సొమ్ము తీసుకుంటున్న వైనంపై 'రైతుబంధు పక్కదారి'శీర్షికన 'సాక్షి'లో శుక్రవారం ప్రచురితమైన కథనానికి వ్యవసాయ శాఖ అధికారులు స్పందించారు. నల్లగొండ ఏడీఏ శ్రావణ్‌కుమార్ నేతృత్వంలో దేవరకొండ ఏడీఏ వీరప్పన్, ఇతర అధికారులు ముడుదండ్లలో శుక్రవారం విచారణ నిర్వహించారు. పెరికేటి రాఘవాచారి కుటుంబసభ్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రైతుబంధు డబ్బులు రెండేళ్లుగా ఇతరుల అకౌంట్లలో జమ అవుతున్న తీరును అడిగారు. లబ్ధిదారులు వాస్తవాలను అధికారులకు తెలియజేశారు. వ్యవసాయ శాఖ కార్యాలయంలోనే ఈ అక్రమాలు జరిగినట్లు గుర్తించారు. ఏడీఏ విచారణ నివేదిక ఇవ్వగానే అక్రమాలకు పాల్పడినవారిపై చర్యలు చేపడతామని జిల్లా వ్యవసాయ అధికారి సుచరిత తెలిపారు.

ఒక్క రూపాయి | 20 లక్షల మంది రైతులు!

- రూ. 99,999 వరకు ఉన్న రుణాలను ప్రస్తుతం మాఫీ చేసిన ప్రభుత్వం
- రూ.1 తేడాలో మాఫీ కోసం నిరీక్షిస్తున్న 20.02 లక్షల మంది రైతులు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం రూ. లక్ష వరకు రుణమాఫీ చేయాలని గతంలో నిర్ణయించి ఇటీవల అందులో సరిగ్గా రూ. 99,999 వరకు తీసుకున్న రైతుల రుణమాఫీ సొమ్మును మాఫీ చేసింది. అలాగే రూ. 99,999 నుంచి రూ. లక్ష వరకు శ్లాబ్ అంటే కేవలం ఒక రూపాయి తేడా ఉన్న రైతు రుణాలను త్వరలో మాఫీ చేస్తామని ప్రకటించింది. ఆ ఒక్క తేడాలోనే రైతుల సంఖ్య, రుణమాఫీ సొమ్ము భారీగా ఉండటం గమనార్హం. మొత్తంగా 36.68 లక్షల మంది రైతులకు చెందిన రూ. 19,198.38 కోట్ల రుణాలను మాఫీ చేయాల్సి ఉంటుందని వ్యవసాయ శాఖ అంచనా వేయగా అందులో ఇప్పటివరకు 16.66 లక్షల మంది రైతులకు చెందిన రూ.7,753.43 కోట్లను ప్రభుత్వం రుణమాఫీ కింద చెల్లించింది. ఇంకా రూ. 99,999 నుంచి రూ. లక్ష మధ్య అంటే ఒక్క రూపాయి తేడాలోనే ఏకంగా 20.02 లక్షల మంది రైతులు ఉన్నారు. వారికి ప్రభుత్వం ఇంకా రుణమాఫీ సొమ్ము జమ చేయాల్సి ఉంటుంది. సాధారణంగా ఎవరూ రూ. 99,999 లెక్కకు రుణాలు తీసుకోరు. రౌండ్ ఫిగర్ తీసుకుంటారు. కానీ ప్రభుత్వం మాత్రం రూ. 99,999 వరకు శ్లాబ్‌గా గుర్తించి ప్రస్తుతం రుణాలను మాఫీ చేసింది. రూ. లక్ష నుంచి రూ. 4–5 లక్షల వరకు రుణాలు తీసుకున్న రైతులూ చాలా మంది ఉండగా వారికి రూ. లక్ష వరకు మాత్రమే రుణమాఫీ జరగనుంది. రూ. లక్ష అంతకుమించి రుణాలు తీసుకున్న రైతులే ఎక్కువ మంది ఉంటారని వ్యవసాయశాఖ వర్గాలు చెబుతున్నాయి.

25న సచివాలయ ప్రార్థన మందిరాల ప్రారంభం

సాక్షి, హైదరాబాద్: సచివాలయానికి సంబంధించి నిర్మించిన దేవాలయం, చర్చి, మసీదులను ఈనెల 25న ప్రారంభించనున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభోత్సవానికి హాజరయ్యే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈలోపు మిగిలి ఉన్న పనులు పూర్తి చేయటంపై అధికారులు దృష్టి సారించారు. రోడ్లు, భవనాల శాఖ ఈఎన్సీ గణపతిరెడ్డి శుక్రవారం మూడు ప్రార్థన మందిరాలను సందర్శించి పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. పాత సచివాలయ ప్రాంగణంలో దేవాలయం, మసీదు మాత్రమే ఉండేవి. ఇప్పుడు ఆ రెంటికీ అదనంగా చర్చిని నిర్మించారు.

క్లుప్తంగా...

బీఆర్‌ఎస్, కాంగ్రెస్ ఖరీదైన పార్టీలు

బీజేపీ జాతీయ కార్యదర్శి, ఎంపీ సంజయ్



కరీంనగర్‌లో సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేస్తున్న బండి సంజయ్

కరీంనగర్ టౌన్: బీఆర్‌ఎస్, కాంగ్రెస్ అత్యంత ఖరీదైన పార్టీలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్ ఎద్దేవా చేశారు. గడువు ముగియక ముందే మద్యం దరఖాస్తు పేరుతో కేసీఆర్ ప్రభుత్వం రూ.వేల కోట్లు దోచుకుంటుంటే.. ఎమ్మెల్యే టికెట్‌కు దరఖాస్తు చేసుకునే నేతల నుంచి కాంగ్రెస్ పార్టీ డబ్బులు వసూలు చేస్తోందని మండిపడ్డారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకుని బండి సంజయ్ శుక్రవారం కరీంనగర్‌లోని అలుగునూరు బ్రిడ్జి వద్దనున్న పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. డబుల్ బెడ్రూం ఇళ్ల కోసం అలుగునూరులో బీజేపీ ఆందోళనకు దిగితే వారిపై పోలీసులు వ్యవహరించిన తీరు దారుణం అని మండిపడ్డారు. పేదల సమస్యలు పరిష్కరించ డం చేతగాని కేసీఆర్, వారి తరపున పోరాడుతున్న కార్యకర్తలపై జులుం ప్రదర్శించడం సి గ్గుచేటని దుయ్యబట్టారు. రైతులందరికీ రుణమాఫీ చేయాల్సి ఉండగా.. రూ.99,999 వరకు మాత్రమే రుణమాఫీ చేస్తుండటం రైతులను మోసం చేయడమే అని సంజయ్ విమర్శించారు.

నేనంటే కేసీఆర్‌కు భయం

- వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల
- షర్మిల గజ్వేల్ పర్యటనను అడ్డుకున్న పోలీసులు
- గృహ నిర్బంధం చేయడంతో రోజంతా లోటస్‌పాండ్‌లో దీక్ష



తనను గృహ నిర్బంధం చేసిన పోలీసులకు హారతి ఇచ్చి నిరసన తెలుపుతున్న షర్మిల

సాక్షి, హైదరాబాద్: తనను చూసి కేసీఆర్ భయపడుతున్నారని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. శుక్రవారం గజ్వేల్ నియోజకవర్గంలో దళిత బంధు అక్రమాలపై నిరసన తెలపడానికి బయలుదేరిన ఆమెను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. దళితబంధు పథకంలో అక్రమాలు జరిగాయంటూ జగదేవ్‌పూర్ మండలం తీగుల్ గ్రామస్తులు ఇటీవల ఆందోళన చేశారు. ఈ నేపథ్యంలో వారికి మద్దతుగా అక్కడకు వెళ్లాలని నిర్ణయించుకున్న షర్మిలను, అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకున్నారు. దీంతో షర్మిల పోలీసులకు హారతి ఇచ్చి వినూత్నంగా నిరసన తెలిపారు. గజ్వేల్‌లో నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నేతలను ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. పోలీసులు సీఎం కేసీఆర్ తొత్తుల్లా పని చేయడం మానుకోవాలన్నారు. తనను అడ్డుకున్నందుకు నిరసనగా లోటస్‌పాండ్‌లోని తన నివాసం వద్ద షర్మిల దీక్షకు దిగారు. సాయంత్రం వరకు కొనసాగిన ఆమె దీక్షను తీగుల్ గ్రామస్తులు వచ్చి నిమ్మరసం ఇచ్చి విరమింపచేశారు. షర్మిల నిరాహార దీక్షకు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ మద్దతు తెలిపారు

తొమ్మిదేళ్లుగా గుడిసెల్లోనే..

ఈ సందర్భంగా షర్మిల మీడియాతో మాట్లాడుతూ.. తాను వెళ్లాలనుకున్న తీగుల్ గ్రామంలో దళితులు తమ ఇళ్ల ఫొటోలు పంపి, వారి కోసం కొట్లాడాలని వినతి పత్రం పంపించారన్నారు. రెండు సార్లు కేసీఆర్‌కు ఓట్లేసి గెలిపించినా.. తొమ్మిదేళ్లుగా ఈ ప్రజలు ఇంకా గుడిసెల్లోనే ఉంటున్నారన్నారు. కేసీఆర్ ఎమ్మెల్యేగా ఉన్న గజ్వేల్‌లోనే దళిత బంధు ఇంత దరిద్రంగా అమలవుతుంటే ఇతర నియోజకవర్గాల్లో ఎలా అమలవుతుందో ఊహించుకోవచ్చన్నారు. రాష్ట్రంలో 17 లక్షల దళిత కుటుంబాలుంటే.. ఇప్పటి వరకు 38 వేల కుటుంబాలకే దళిత బంధు అమలైందన్నారు. ప్రతి ఒక్కరికీ దళితబంధు పథకం అమలు చేయాలని షర్మిల డిమాండ్ చేశారు.

బీఆర్‌ఎస్‌లోకి రామగుండం బీజేపీ నేత కౌశిక్

సాక్షి, హైదరాబాద్: రామగుండం నియోజకవర్గానికి చెందిన సీనియర్ బీజేపీ నాయకుడు కౌశిక్ హరి త్వరలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరనున్నారు. శుక్రవారం ప్రగతి భవన్‌లో మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుతో భేటీ అయిన కౌశిక్ హరి పార్టీలో చేరేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈ భేటీలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ పాల్గొన్నారు. రామగుండంలో త్వరలో జరిగే సభలో కౌశిక్ హరితో పాటు పలువురు బీజేపీ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరనున్నారు. కార్మిక నాయకుడిగా రామగుండం ప్రాంతంలో పేరొందిన కౌశిక్ హరి.. 2009లో పీఆర్పీ నుంచి పోటీ చేసి 1,200 ఓట్ల తేడాతో ఓటమి పొందారు. కాగా, 2014లో ఆయన బీజేపీ తరపున పోటీ చేశారు.

సర్వాయి పాపన్న పోరాటం గొప్పది

- బీఆర్‌ఎస్ పేదల సర్కార్
- కేసీఆర్‌తోనే అన్నివర్గాలకు న్యాయం
- గౌడ్లకు సేఫ్టీ మోకులు అందిస్తాం: సిరిసిల్లలో మంత్రి కేటీఆర్



సిరిసిల్లలో సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించి, నినాదాలు చేస్తున్న మంత్రులు కేటీఆర్, శ్రీనివాస్‌గౌడ్

సిరిసిల్ల టౌన్: బీఆర్‌ఎస్ అన్ని కులాలు, వర్గాల బాధలు ఎరిగి..వారిని సంక్షోభం నుంచి సంక్షేమం వైపు నడిపించే పేదల సర్కారు అని మంత్రి కేటీఆర్ చెప్పారు. శుక్రవారం సిరిసిల్ల మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం పద్మనాయక కల్యాణ మండపంలో జరిగిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ఆ రోజుల్లో పాపన్న ఆత్మగౌరవ పోరాటం చేశారని గుర్తు చేశారు. పదిమంది సైన్యంతో మొదలైన పాపన్న పోరాటం గోల్కొండ కోటపై జెండా ఎగురవేసే వరకు సాగిందన్నారు. కేసీఆర్ కూడా తెలంగాణ పోరాటాన్ని కొద్దిమందితో ప్రారంభించి ఇప్పుడు అదే గోల్కొండ కోటపై జెండా ఎగురవేస్తున్నారని చెప్పారు. ఐఐటీ ముంబై ఆధ్వర్యంలో గౌడ్లకు సేఫ్టీ మోకులు అందిస్తామని తెలిపారు. నీరా సెంటర్లు జిల్లాలు, మండల కేంద్రాల వరకు విస్తరింపజేస్తామని హామీ ఇచ్చారు. కోనసీమ, పాపికొండలకు దీటుగా సిరిసిల్ల మానేరు పరీవాహక ప్రాంతాలు మారాయన్నారు. సిరిసిల్ల శివారులోని మిడ్‌మానేరు బ్యాక్‌వాటర్‌లో 120 మంది సామర్థ్యం గల బోటును ప్రారంభించారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, గౌడ సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షుడు చిదుగు గోవర్ధన్‌గౌడ్, కార్యదర్శి బుర్ర నారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బహుజనులపై జరిగే కుట్రలను తిప్పికొడతాం: మంత్రి శ్రీనివాస్‌గౌడ్

గన్‌ఫౌండ్రీ (హైదరాబాద్): రాష్ట్రంలో కొందరు ప్రతిపక్ష నేతలు అనుచిత వ్యాఖ్యలు చేస్తూ బహుజనులను అణచివేసే కుట్రలు చేస్తున్నారని, వాటిని తిప్పికొడతామని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం రవీంద్రభారతిలో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బహుజనులు కష్టపడి ఎదిగితే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వారిపై విషం కక్కుతున్నారని ధ్వజమెత్తారు. త్వరలోనే ట్యాంక్‌బండ్‌పై రూ. 3 కోట్లతో సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు. శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ మాట్లాడుతూ బహుజన మహనీయులపై పరిశోధనలు చేసి వారి చరిత్రను విద్యావంతులు ప్రచారం చేయాలని సూచించారు. అంతకు ముందు పాపన్నగౌడ్ జీవితచరిత్రపై రాసిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, బీసీ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, గౌడ కార్పొరేషన్ చై ర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్, స్పోర్ట్స్ అ థారిటీ చైర్మన్ ఆంజనేయగౌడ్, బీసీ కమిషన్ సభ్యుడు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

● రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలోని ఎల్‌బీనగర్ పోలీసు స్టేషన్‌లో గిరిజన మహిళను హింసించి, అసభ్య పదజాలంతో దూషించిన ఘటనపై శుక్రవారం గవర్నర్ తమిళిసై సీరియస్ అయ్యారు. దీనిపై 48 గంటల్లోగా సమగ్ర నివేదికను అందించాలని సీఎస్ శాంతికుమారి, డీజీపీ అంజనీకుమార్‌ను ఆదేశించారు.

సిట్టింగ్‌ల మార్పులో 'స్టేషన్‌ఘన్‌పూర్'

నాకు అవకాశం వస్తే ఆశీర్వదించాలి: కడియం



స్టేషన్ ఘన్‌పూర్: రానున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా బీఆర్‌ఎస్ సిట్టింగ్ స్థానాల్లో పార్టీ బలహీనంగా ఉన్నా, ఎమ్మెల్యేలపై వ్యతిరేకత ఉన్నా సీఎం కేసీఆర్ కొన్ని మార్పులు చేయనున్నారని, అందులో స్టేషన్ ఘన్‌పూర్ ఉందని మాజీమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్‌లో జరిగిన బీఆర్‌ఎస్ పార్టీ స్టేషన్ ఘన్‌పూర్ ముఖ్యనాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి నియోజకవర్గంలో గులాబీజెండా ఎగురవేసేందుకు దాదాపు ఏడాదిగా సీఎం కేసీఆర్ సర్వేలు చేయిస్తున్నారని, ఘన్‌పూర్ సిట్టింగ్ స్థానం మార్చే అవకాశం ఉందని అన్నారు. 'సీఎం కేసీఆర్ నాకు అవకాశం ఇస్తే ప్రజలు నిండుమనస్సుతో ఆశీర్వదించి గెలిపించాలి'అని కడియం కోరారు. ప్రస్తుతం స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే అంటే సిగ్గుపడే పరిస్థితి ఉందని, తనకు అవకాశం వస్తే నియోజకవర్గ ప్రజలకు గౌరవం తెచ్చేలా పనిచేస్తానన్నారు. కడియం శ్రీహరి వస్తున్నాడంటే అవినీతిపరులు ఆందోళన చెందుతున్నారని, గోకేవారు, గీకేవారు, భూకబ్జాదారులు పారిపోవాల్సిందే అని పేర్కొన్నారు. అవినీతిపరులకు స్థానం లేకుండా నిజాయతీగా పేదలకు ప్రభుత్వ పథకాలు అందిస్తానని హామీనిచ్చారు.

వెంట తిరిగి మోసానికి సిద్ధమయ్యారు

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే రాజయ్య



యాగంలో ఎమ్మెల్యే రాజయ్య

చిల్పూరు: ఇన్ని రోజులూ తన వెంట తిరిగి.. మోసం చేసేవారు పెరిగారు.. అని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య వ్యాఖ్యానించారు. వరంగల్ భద్రకాళి ఆలయంలో ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య చేపట్టిన రెండు రోజుల రాజశ్యామల యాగం శుక్రవారం ముగిసింది. చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు-కిరణ్మయి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాగంలో రాజయ్య పాల్గొన్నారు. పూర్ణాహుతితో యాగం ముగిసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ శనిదోష నివారణ, శత్రుబలం నాశనం కావాలని, నియోజకవర్గ ప్రజలకు మరోసారి సేవ చేసేందుకు అవకాశం రావాలని యాగం నిర్వహించినట్లు తెలిపారు.

ఓడిస్తే ఇంటి దగ్గర రెస్టు తీసుకుంటాం

- నిరంతరం పనిచేస్తున్నాం కాబట్టి ఎన్నికల బాధ్యత మీదే..
- కార్యకర్తలతో జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు



నవాబుపేట: నిరంతరం ప్రజాసేవలో ఉండి, అందరికీ అందుబాటులో ఉండి మేం అభివృద్ధి పనులు చేస్తుంటే.. ఎన్నికలు వచ్చినప్పుడు నాయకులను బుజ్జగించడం అవసరమా అని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఎన్నికలంటే చాలు గ్రామాలు, మండలాల్లో కొందరు లీడర్లు బిగుసుకుపోతారు. గర్జు (అవసరం) నాదా.. నిలబడ్డవానిదే అనుకుంటారు. నిలబడ్డవాడిదేం గర్జు చెప్పండి. గెలిపిస్తే గెలుస్తాం. లేకుంటే హాయిగా ఇంటి దగ్గర రెస్టు తీసుకుంటాం. ఇది అందరి పని. ఓట్లేసేది ఎవరి కోసం.. భవిష్యత్ కోసం. అందుకే గర్జు ఎవరిది అని కాదు. మీకు పనులు కావాలన్నా, అభివృద్ధి జరగాలన్నా మీరే మమ్మల్ని గెలిపించుకోవాలి' అని నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన అన్నారు. శుక్రవారం ఆయన నవాబుపేటలో మాట్లాడారు.

వారికి దీటైన వారుంటే చెప్పండి..

కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు లాంటి నేతలు తెలంగాణలో ఏ పార్టీలో లేరని, అలాంటి వారికి దీటైన వ్యక్తులు ఉంటే చెప్పాలని లక్ష్మారెడ్డి సవాల్ విసిరారు. మూడోసారి తెలంగాణలో బీఆర్‌ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కానీ, పొరపాటున కాంగ్రెస్ వస్తే, డ్రామాల్లో మాదిరిగా ఒకటో కృష్ణుడు, రెండో కృష్ణుడు అన్నట్లు ముఖ్యమంత్రుల మార్పునకే సమయం సరిపోతుంది తప్ప ప్రజా సమస్యలు పట్టవని ఎద్దేవా చేశారు.

అధ్యక్షుడి మార్పుతో నష్టం జరగదు

- మీడియాతో చిట్‌చాట్‌లో బీజేపీ నేత మురళీధర్‌రావు
- యువత కేసీఆర్‌కు వ్యతిరేకం
- మల్కాజిగిరి నుంచి ఎంపీగా పోటీ చేస్తానని వెల్లడి



సాక్షి, హైదరాబాద్: పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిని మార్చడం వల్ల నష్టం జరిగిందనడం కరెక్ట్ కాదని బీజేపీ సీనియర్‌నేత, మధ్యప్రదేశ్ ఇన్‌చార్జి మురళీధర్‌రావు వ్యాఖ్యానించారు. 'నేతలను కలుపుకొని వెళ్లడం కోసం సంజయ్‌ను తప్పించి ఉండొచ్చు. ఎన్నికలకు తక్కువ టైం ఉన్న నేపథ్యంలో కొన్ని పెద్ద తలలు వస్తాయి. వారిని కలుపుకొని వెళ్లడంలో ఇబ్బందులు వస్తాయని భావించి మార్పు చేసి ఉండొచ్చు' అని పేర్కొన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తాను మల్కాజ్ గిరి నుంచి పోటీచేయనున్నట్టు వెల్లడించారు. శుక్రవారం ఆయన పార్టీ కార్యాలయంలో మీడియాతో చిట్‌చాట్ చేశారు.

కేసీఆర్‌ను కొట్టాలంటే..

'వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌ను పడగొట్టాలంటే ఆయన ఇచ్చిన హామీ వైఫల్యాలను విస్తృతంగా ప్రచారంలోకి తీసుకెళ్లాల్సి ఉంది. అన్ని సమయాల్లో సంక్షేమ పథకాలతో ఓట్లు రావు'అని మురళీధర్‌రావు పేర్కొన్నారు. 'మధ్యప్రదేశ్‌లో సంక్షేమ పథకాలను సీఎం శివరాజ్‌సింగ్ అమలు చేయగలిగారు. అదే విషయంలో కేసీఆర్ విఫలమైన అంశాన్ని హైలైట్ చేయగలిగితే గెలుపు మాదే'అన్నారు. తెలంగాణ యువత కేసీఆర్‌ను వ్యతిరేకిస్తున్నారని, ఈసారి వారే గేమ్‌చేంజర్లు అని పేర్కొన్నారు. అవినీతి చేసినోళ్లంతా జైలుకు పోవాల్సిందేనని.. బీజేపీ, బీఆర్‌ఎస్ ఎప్పటికీ కలవబోవని చెప్పారు. కేసీఆర్ జాతీయ రాజకీయాల్లో ఫెయిల్ అయ్యారని, అందుకే ఏదో ఒకటి చేయాలని బీఆర్‌ఎస్ జాతీయ పార్టీ అంటూ కబుర్లు చెప్తున్నారని పేర్కొన్నారు.

బహుజనుల ఆత్మగౌరవ పోరాట స్ఫూర్తి సర్దార్ పాపన్న

బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డా. కె.లక్ష్మణ్



సాక్షి, హైదరాబాద్: బహుజనుల ఆత్మగౌరవ పోరాటానికి సర్వాయి పాపన్నగౌడ్ స్ఫూర్తిగా నిలిచారని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డా. కె.లక్ష్మణ్ కొనియాడారు. శుక్రవారం బీజేపీ కార్యాలయంలో సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రస్తుతం కేవలం నలుగురికి పరిమితమైన తెలంగాణచరిత్ర నుంచి తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమ హీరోలను బయటకు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే నిజమైన చరిత్రకారులను వెలుగులోకి తెస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు ఈటల రాజేందర్, బూర నర్సయ్యగౌడ్, యెండల లక్ష్మీనారాయణ, టి.వీరేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

'విశ్వకర్మ'తో కులవృత్తిదారులకు ఊతం

విశ్వకర్మ పథకం ద్వారా బీసీ కులవృత్తిదారుల భవిష్యత్‌కు ఊతం లభిస్తుందని లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం బీజేపీ కార్యాలయంలో ఓబీసీమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆలె భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఓబీసీ మోర్చా సమావేశంలో మోదీ చిత్రపటానికి లక్ష్మణ్, ఇతరనేతలు క్షీరాభిషేకం చేశారు.సెప్టెంబర్ 17న అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో విశ్వకర్మ జయంతి వేడుకల నిర్వహణపై ఈ భేటీలో చర్చించారు.

దేశంలోనే బీఆర్‌ఎస్ అత్యంత అవినీతి పార్టీ

- కేసీఆర్‌కు కొమ్ముకాస్తున్న కమ్యూనిస్టులు: కిషన్‌రెడ్డి
- బీజేపీ కార్యకర్తలను మంత్రి పువ్వాడ ఇబ్బంది పెడుతున్నారని మండిపాటు
- అమిత్ షా సభను విజయవంతం చేయాలని పిలుపు



ఖమ్మం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న కిషన్‌రెడ్డి, ఇతర బీజేపీ నేతలు

సాక్షిప్రతినిధి, ఖమ్మం/చివ్వెంల(సూర్యాపేట): దేశంలో అత్యంత అవినీతి పార్టీ ఏదని చూస్తే.. బీఆర్‌ఎస్ ఉంటుందని, అబద్ధాలు, అవినీతి, మోసాలకు కేరాఫ్‌గా కల్వకుంట్ల కుటుంబం నిలుస్తోందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చే పార్టీగా ప్రజలు ఈసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈనెల 27న ఖమ్మంలో అమిత్‌షా బహిరంగ సభ నిర్వహించనున్న ఎస్‌ఆర్‌అండ్‌బీజీఎన్‌ఆర్ కళాశాల మైదానాన్ని కిషన్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. జనసమీకరణపై ఉమ్మడి జిల్లా నేతలకు దిశానిర్దేశం చేశారు. సభా ప్రాంగణంలో, అంతకుముందు సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం ఐలాపురం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో ఖమ్మం జిల్లా ప్రజల పోరాటం మరువలేనిదని, కేసీఆర్ దొంగ దీక్షను బట్టబయలు చేసింది ఇక్కడి ప్రజలేనన్నారు. అయితే, ఇక్కడ ఉన్న కమ్యూనిస్టు పార్టీలు ఓసారి కాంగ్రెస్‌తో, మరోసారి వేరే పార్టీతో కలిసి అస్తిత్వం కోసం పాకులాడుతుండగా, ఇప్పుడు బీఆర్‌ఎస్‌తో పొత్తు పెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. ఎవరిపైన పోరాటం చేయాలో విస్మరించి, వ్యక్తిగత లబ్ధి కోసం బీఆర్‌ఎస్‌కు కొమ్ముకాస్తున్నాయని ఎద్దేవా చేశారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని తామే ఎవరిసాయం లేకుండా కడతామన్న ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఏమైందో చెప్పాలన్నారు. బీఆర్‌ఎస్‌కు చెందిన ఓ మంత్రి కేంద్రంలో కీలక పాత్ర పోషిస్తామని చెప్పడం, కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్ష కూటమితో వారు కలుస్తారనడానికి నిదర్శనమన్నారు.

సంక్షేమ పథకాలకు మూడు రోజులే గడువా?

వైన్స్ టెండర్లకు ఎక్కువ రోజులు గడువు ఇచ్చిన ప్రభుత్వం.. గృహలక్ష్మికి మాత్రం మూడు, నాలుగు రోజులే గడువు పెట్టిందని కిషన్‌రెడ్డి విమర్శించారు. కేసీఆర్ పలు రాష్ట్రాలకు వెళ్లి తన నాయకత్వంలో పనిచేస్తే అక్కడి పార్టీలకు డబ్బు ఇస్తానంటున్నందున ఇంత డబ్బు ఆయనకు ఎక్కడి నుంచి వచ్చిందో చెప్పాలన్నారు. తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు మాఫియాగా ఏర్పడి దోచుకుంటున్నారని ఆరోపించారు. మంత్రి పువ్వాడ బీజేపీ కార్యకర్తలను అణచివేస్తున్నారని, కమ్యూనిస్టు కుటుంబంలో పుట్టిన ఆయన వేల కోట్లు ఎలా సంపాదించారో ప్రజలు ఆలోచించాలన్నారు. షెడ్యూల్ ప్రకారమే శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలు వస్తాయనే ఆలోచనతోనే ముందుకు వెళ్తున్నట్టు విలేకరుల ప్రశ్నకు సమాధానమిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ తమిళనాడు సహఇన్‌చార్జ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి, నాయకులు గరికపాటి మోహన్‌రావు, బంగారు శృతి, కుంజా సత్యావతి తదితరులు పాల్గొన్నారు.

> ఏ మనస్సు సంచరించే ఇంద్రియాలకు లోబడి వాటిననుసరిస్తుందో, అది నీటిలో పడవను గాలి లాగివేసినట్లు పురుషుని ప్రజ్ఞను లాగి వేస్తుంది.
> – హిందూ ధర్మం

సాక్షి

శనివారం, 19 ఆగస్టు 2023

ప్రశంసనీయమైన ప్రయత్నం

'అక్కడ అనాథల ఆక్రందన. అక్కడ అసహాయుల ఆర్తనాదం. అక్కడ పేదల కన్నీటి జాలు. అదే సుమా కోర్టు....' సుప్రసిద్ధ రచయిత రాచకొండ విశ్వనాథ శాస్త్రి అరవై రెండేళ్లనాటి 'న్యాయం' కథలో గుండెల్ని పిండే వాక్యాలివి. ఈ అనాథల్లో, ఈ అసహాయుల్లో, ఈ నిరుపేదల్లో మహిళలకు మరిన్ని కష్టాలు! ఆలస్యంగానైనా మన సర్వోన్నత న్యాయస్థానం ఈ విషయంలో ప్రశంసనీయమైన పని చేసింది. న్యాయస్థానాల్లో సాగే వాదప్రతివాదాల్లో, విచారణల్లో, తీర్పుల్లో మహిళలకు సంబంధించి దశాబ్దాలుగా ఎంతో అలవోకగా వాడుతున్న పదాలను ఇకపై ఉపయోగించడానికి వీల్లేదంటూ సుప్రీంకోర్టు నిర్దేశించింది. ఆ పదాలకు ప్రత్యామ్నాయంగా ఏయే పదాలను ఉపయోగించాలో వివరిస్తూ బుధవారం ఒక పుస్తకాన్ని విడుదల చేసింది. వ్యవస్థలన్నీ ఎక్కడినుంచో ఊడిపడవు. సమాజంలో ఉండే అసమానతలు, వివక్ష, ఆధిపత్య ధోరణులు వంటి సమస్త అవలక్షణాలూ వ్యవస్థల్లో కూడా ప్రతిఫలిస్తుంటాయి. న్యాయస్థానాల్లో ఈ పెడధోరణులు ఉండరాదని విశ్వసించి, అందుకోసం కృషి చేసిన న్యాయమూర్తులు లేకపోలేదు. కానీ వ్యక్తులుగా కృషి చేయటం వేరు, వ్యవస్థే తనంత తాను సరిదిద్దుకునేందుకు పూనుకోవడం వేరు. వృత్తి ఉద్యోగాలరీత్యా సరేగానీ... పౌరుల్లో అత్యధికులు కేసుల్లో ఇరుక్కొని కోర్టు మెట్లెక్కాలనీ, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాలనీ కోరుకోరు. మహిళల్లో ఈ విముఖత మరింత ఎక్కువ. ఇతరచోట్ల కంటే అక్కడ లింగ వివక్ష అధికం కావటమే ఇందుకు కారణం. మరీ ముఖ్యంగా కింది కోర్టుల్లో మహిళల పట్ల ఉపయోగించే భాష, సంబోధనలు అమానవీయంగా ఉంటాయి. పర్యవసానంగా న్యాయం కోసం వెళ్లేవారికి అవమానాలే మిగులుతున్నాయి.

మన రాజ్యాంగం అన్ని అంశాల్లో సమానత్వాన్ని ప్రబోధించింది. లింగ, వర్ణ, జాతి, కుల, మతాలను ఆధారం చేసుకుని వివక్ష ప్రదర్శించరాదని నిర్దేశించింది. ఇందుకు రాజ్యాంగ పీఠిక మాత్రమే కాదు... 14, 15, 16 అధికరణలతోపాటు 325 అధికరణం కూడా సాక్ష్యాలు. ఆదేశిక సూత్రాల్లో సైతం లింగ సమానతను సాధించటానికి ప్రభుత్వాలు పాటుపడాలన్న ఆకాంక్ష వ్యక్తమైంది. లింగ వివక్షకు తావులేకుండా పౌరులందరికీ పనిచేసే హక్కు కల్పించడంతోపాటు, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 39(డి), 41 అధికరణలు నిర్దేశించాయి. కానీ స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లవుతున్నా ఇవి విరగడ కాలేదు. మహిళల విషయంలో ఎలాంటి దురాచారాలు, పెడ ధోరణులు అలుముకుని ఉన్నాయో మన రాజ్యాంగ నిర్మాతలకు సంపూర్ణ అవగాహన ఉంది. అందుకే వాటిని రూపుమాపటానికి పూనుకొన్నారు. దానికి అనుగుణంగా కాలక్రమంలో ప్రభుత్వాలు చాలా చట్టాలు తీసుకొచ్చాయి. కానీ దురదృష్టమేమంటే అమలు చేసే వ్యవస్థలు సైతం పితృస్వామిక భావజాలంలో కూరుకుపోవటంతో సమానత్వం అసాధ్యమవుతోంది. తమ ముందున్న కేసులోని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి తీర్పు చెప్పవలసిన న్యాయమూర్తులు సైతం విచారణ క్రమంలో కావొచ్చు, తీర్పుల్లో కావొచ్చు... మహిళలకు సంబంధించి సమాజంలో ఉన్న పెడ ధోరణులను ప్రతిబింబించే పదాలను వాడుతుంటారు. ఒక్కోసారి వాంఛనీయం కాని వైఖరిని ప్రదర్శిస్తుంటారు. ఉద్దేశపూర్వకం అయినా కాకపోయినా, వాటివల్ల మౌలికంగా న్యాయం తారుమారు కాకపోయినా... మన రాజ్యాంగం నిర్దేశించిన విలువలకు, విధానాలకు ఆ వైఖరి, ఆ పదాల వాడకం విరుద్ధమైనవి. ఈ విషయంలో రెండో మాటకు తావులేదు. వ్యభిచారం కేసుల్లో, వివాహేతర సంబంధంలో ఉన్న పురుషులకు ప్రత్యేక పదాలు లేవు. కానీ స్త్రీ విషయంలో అలా కాదు... వేశ్య, వ్యభిచారిణి, ఉంపుడు కత్తె, కాముకి అనే అర్థాలు వచ్చే రకరకాల పదాలు ఇంగ్లిష్‌లో ఉన్నాయి. కేసుల విచారణ సమయంలో న్యాయవాదులు, న్యాయమూర్తులు వీటిని యథేచ్ఛగా ఉపయోగిస్తున్నారు. అంతేకాదు... రెచ్చగొట్టే దుస్తులు, పెళ్లికాకుండానే తల్లయిన యువతి వంటివి వాడుతున్నారు.

2012 డిసెంబర్‌లో దేశ రాజధాని నగరంలో కదిలే బస్సులో ఒక యువతిపై మూకుమ్మడి అత్యాచారం జరిగాక కఠినమైన నిర్భయ చట్టం అమల్లోకి వచ్చింది. అత్యంత అమానవీయమైన, దుర్మార్గమైన ఆ ఉదంతం తర్వాత సమాజపు ఆలోచనల్లో పూర్తి మార్పు వస్తుందనీ, మహిళల పట్ల చిన్నచూపు చూసే ధోరణులు తగ్గుతాయనీ అనేకులు ఆశించారు. కానీ సమాజం మాట అటుంచి న్యాయస్థానాల ఆలోచనా ధోరణే పెద్దగా మారలేదు. ఒక అత్యాచారం కేసులో నేరగాడిని నిర్దోషిగా పరిగణిస్తూ యువతులు శారీరక సుఖాలను ఆశించి తమంత తాము పురుషులతో వెళ్లడానికి సిద్ధపడి ఆ తర్వాత నిందపడుతుందన్న భయంతో కిడ్నాప్, అత్యాచారం కథలల్లుతున్నారని ఒక న్యాయ మూర్తి 2013లో వ్యాఖ్యానించారు. సమాజంలో ఇలాంటి ధోరణి పెరుగుతున్నదని ఆయన ఆందోళన కూడా వ్యక్తం చేశారు. అత్యాచారం ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడికి 2020లో కర్ణాటక హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది! అత్యాచారానికి గురైన యువతి ఆ వెంటనే నిద్రపోయి, మరునాడు కేసు పెట్టిందనీ, కనుక ఆమె ఫిర్యాదులో నిజాయితీ లేదనీ తేల్చారు. నిరంతర చలనశీలత సమాజ మౌలిక లక్షణం. మారుతున్న కాలానికి అనుగుణంగా భాష మారాలి. ప్రవర్తన, వైఖరి సంస్కారవంతం కావాలి. అది న్యాయస్థానాల నుంచే ప్రారంభం కావాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ భావించటం ప్రశంసనీయం. 19వ శతాబ్దం నాటి చట్టాలను మారుస్తూ ఈమధ్యే మూడు కొత్త బిల్లుల్ని ప్రవేశపెట్టిన కేంద్రం కూడా ఈ కోణంలో వాటిని పునఃసమీక్షించుకుని లింగ వివక్ష ధోరణులున్న నిబంధనలను సవరించుకుంటే మంచిది.

ట్రంప్ ప్రాభవం మళ్లీ పెరిగేనా?

విశ్లేషణ



ప్రశాంత్ రూహా

2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ మీద పోటీకి దిగే రిపబ్లికన్ అభ్యర్థి ఎవరు? పోరాటం తిరిగి బైడెన్, ట్రంప్ మధ్యనే ఉంటుందా? వారం రోజుల్లో రిపబ్లికన్ అభ్యర్థుల ప్రాథమిక డిబేట్ మొదలవుతుంది. ఒక పోల్ ప్రకారం, 52.7 శాతం మంది రిపబ్లికన్లు ట్రంప్‌ను సమర్థిస్తుండగా, ఆయన సమీప పోటీదారు డసాంటస్‌కు 14 శాతం మందే మద్దతిచ్చారు. పైగా 86 శాతం మంది రిపబ్లికన్ ఓటర్లు, ట్రంప్‌పై వచ్చిన నేర విచారణలు ఆయన్ని పోటీ చేయకుండా నిరోధించే ఉద్దేశ్యంతో తెచ్చినవని నమ్ముతున్నారు. ఏమైనా రాజకీయ వినోదం కోసం అర్రులు చాచే ప్రజారాశుల కోరికను తనకు అనుకూలంగా మలుచుకోగలిగే శక్తిమంతుడు ట్రంప్!

2022 నవంబర్‌లో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో, ప్రతినిధుల సభకు మొత్తం సభ్యులనూ, సెనేట్‌లో మూడింట ఒక వంతు సభ్యులనూ అమెరికన్లు ఎన్నుకున్నప్పుడు– పాత రిపబ్లికన్ వ్యవస్థకు చెందినవారితోపాటు కొందరు డెమొక్రాటిక్ పండితులు డోనాల్డ్ ట్రంప్ రాజకీయాలకు 'నివాళులు' అర్పించారు. ఆ ఎన్నికల్లో ట్రంప్ బలపరిచిన అభ్యర్థులు ఓడిపోయారు. 2020 ఎన్నికలు 'దొంగిలించబడ్డాయని' ట్రంప్ చేసిన ప్రకటనను బలపర్చినవారినీ, జో బైడెన్ చేతిలో ఓడిపోయినా అధికారంలో కొనసాగడానికి ట్రంప్ చేసిన దుస్సాహసిక ప్రయత్నానికి మద్దతు ఇచ్చినవారినీ ఓటర్లు స్పష్టంగా తిరస్కరించారు. ట్రంప్ తన పదవీ కాలంలో తన నామినీలతో నింపిన సుప్రీంకోర్టు గర్భస్రావాలపై ఇచ్చిన తీర్పు మీద మహిళా ఓటర్ల నుంచి వ్యతిరేకత ఎదురైంది. రిపబ్లికన్ పార్టీ నుంచి మరో అధ్యక్ష అభ్యర్థి, ట్రంప్ అత్యంత సమీప పోటీదారు అయిన ఫ్లోరిడా గవర్నర్ రాన్ డసాంటస్ తాజాగా రెండోసారి కూడా గవర్నర్‌గా విజయం సాధించారు. పైగా రిపబ్లికన్ దాతలు, ఆయన ప్రభావవంతమైన మీడియా ఛాంపియన్లు ఇద్దరూ ట్రంప్‌కు దూరమయ్యారు. మరి ఈ కొన్ని నెలలు రాజకీయాల్లో ఎలాంటి తేడాను చూపగలవన్నది ప్రశ్న.

రిపబ్లికన్ అభ్యర్థులు వచ్చే వారం అయోవాలో తమ మొదటి ప్రాథమిక డిబేట్‌కు వెళుతుండగా, ఈ రేసులో ట్రంప్ ఎంత సౌకర్యవంతమైన స్థానంలో ఉన్నారంటే, బహుశా ఆయన ఆ చర్చకు కూడా వెళ్లకపోవచ్చు. 'ఫైవ్‌థర్టీఎయిట్.కామ్' రిపబ్లికన్ అభ్యర్థుల ప్రాథమిక పోటీల తాజా పోల్స్‌లో, 52.7 శాతం మంది ఓటర్లు ట్రంప్‌ను సమర్థించారు. 14 శాతం మంది మాత్రమే డసాంటస్‌కు మద్దతుగా నిలిచారు. ఇద్దరి మధ్యా ఆశ్చర్యకరంగా 38 శాతం తేడా ఉంది. వచ్చే వారం డిబేట్‌లో కనిపించే మిగతా వారందరూ – ప్రముఖంగా వివేక్ రామస్వామి, నిక్కీ హేలీ, మైక్ పెన్స్, క్రిస్ క్రిస్టీ, టిమ్ స్కాట్‌లకు ఈ పోల్‌లో 10 శాతం కంటే తక్కువ ఓట్లు పడ్డాయి. చాలామందికి 5 శాతం కంటే తక్కువ వచ్చాయి. అయితే, ఏ రాజకీయ నేపథ్యం లేకుండా మొదటిసారి పోటీకి దిగుతున్న వివేక్ రామస్వామికి పెరుగుతున్న ఓటర్ల మద్దతు మాత్రం చెప్పుకోదగ్గది.

ట్రంప్‌కు వ్యతిరేకంగా ఉన్న ప్రతి నేరారోపణ ఆయన పునాదిని బలోపేతం చేయడంలో సహాయపడింది. దాంతోపాటు బైడెన్ పరిపాలనకు వ్యతిరేకంగా రిపబ్లికన్‌లను ఇది సమైక్యపర్చింది. అయితే ఆయనపై ఆరోపించిన ప్రతి నేరాన్ని నిశితంగా చూస్తే, ట్రంప్ ఎంత ప్రమాదకరంగా, నిర్లక్ష్యంగా ఉన్నారో అర్థమవుతుంది. ఒక శృంగార తారకు డబ్బు చెల్లించాలంటే తన వ్యాపార రికార్డులను తప్పుగా చూపడమే కాకుండా, ఎన్నికల ప్రచారానికి సంబంధించిన ఆర్థిక చట్టాలను ఉల్లంఘించాల్సి ఉంటుందని ట్రంప్‌కు తెలుసు. అయినా ఆ మార్గంలోనే ముందుకు సాగారు. వైట్ హౌస్ నుండి జాతీయ భద్రతా



రహస్యాలను దొంగిలించడం, వాటిని తిరిగి ఇవ్వడానికి నిరాకరించడం, వాటిని దాచమని తన వ్యక్తిగత సహాయకుడికి చెబుతూనే, ఆ పత్రాలు తన వద్ద లేవని అబద్ధం చెప్పడం కూడా చట్టవిరుద్ధమని ఆయనకు తెలుసు. దానిక్కూడా సిద్ధపడ్డారు. 2020 ఎన్నికల ఫలితాలను తారుమారు చేయడానికి ప్రయత్నించవద్దని ఆయన సొంత కార్యాలయ సిబ్బందితోపాటు ప్రచార విభాగంలోని చాలామంది విశ్వసనీయమైన వ్యక్తులు ఆయన్ని హెచ్చరించారు. అయినా ఏడు రాష్ట్రాల నుండి మోసపూరిత ఓటర్ల జాబితాను సృష్టించారు, తన ఆదేశాలను పాటించని రాష్ట్ర అధికారులపై ఒత్తిడి తెచ్చారు, ఫలితాల ధృవీకరణను నిరోధించడానికి క్యాపిటల్‌పై దాడి చేయవలసిందని ఒక గుంపును ప్రేరేపించారు. ఒక్కమాటలో చెప్పాలంటే... రాజ్యాంగం, చట్టపరమైన నిర్మాణం, సంస్థాగత నిబంధనలు, పార్టీ సిద్ధాంతాలు, రాజకీయ నియమాలే కాకుండా, ఎలాంటి మంచీ చెడూ నియంత్రణలలో లేని వ్యక్తి ట్రంప్.

అయినప్పటికీ ట్రంప్ తనపై చేసిన మూడు నేరారోపణలను (ఈ వారంలో నాలుగవది ఎదుర్కొన్నారు) కూడా తనకు అనుకూలంగా మార్చుకోవడంలో గొప్ప విజయం సాధించారు. అమెరికన్ డీప్ స్టేట్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్న హీరోలా, ఉదారవాదుల కుట్ర ఎదుర్కొంటున్న బాధితుడిలా ఆయన పాత్రలు మార్చుకుంటున్నారు. మరింతగా విరాళాలను సేకరించడం ప్రారంభించారు (ఈ డబ్బులో చాలా మొత్తం కేసుల ఫీజులకే పోతుంది). పైగా పార్టీలో క్షేత్రస్థాయి వర్గాలు ఆయన వెనుక సంఘటితమవుతున్నాయి. ఇటీవలి సీబీఎస్ న్యూస్ పోల్ ప్రకారం, 86 శాతం మంది రిపబ్లికన్ ఓటర్లు, ట్రంప్‌పై వచ్చిన నేర విచారణలు ఆయన్ని పోటీ చేయకుండా నిరోధించే ఉద్దేశ్యంతో వచ్చినవని నమ్ముతున్నారు. బైడెన్ చట్టబద్ధంగా ఎన్నికయ్యారని 92 శాతం మంది డెమొక్రాట్‌లు విశ్వసిస్తున్నప్పటికీ, 68 శాతం మంది రిపబ్లికన్లు బైడెన్ ఎన్నికను విశ్వసించడం లేదు. అంటే వీళ్లు ట్రంప్ అబద్ధాన్ని గట్టిగా నమ్ముతున్నారు. అయితే ఒహాయో రాష్ట్ర శాసనసభ్యుడు, ట్రంప్ మద్దతుదారు అయిన నీరాజ్ అంటాని ఈ వ్యాసకర్తతో ట్రంప్ పునరుత్థానం గురించి చెప్పిన దానిని కూడా గమనించాలి: ''ఇది ట్రంప్ పార్టీ. మాజీ దేశాధ్యక్షుడు దానిని నిర్వచిస్తున్నారు.''

చివరకు, డసాంటస్ చేస్తున్న ప్రచారంలోని వైఫల్య శకలాలే ట్రంప్ పునరుత్థానాన్ని నిర్దేశిస్తున్నాయి. సాంఘిక సంప్రదాయవాదులను గెలవడం కోసం... జాత్యహంకారం, బానిసత్వం, లైంగికత చుట్టూ ఉన్న బోధనలపై గవర్నర్ డసాంటస్ దాడి చేస్తూ, సాంస్కృతిక మితవాద తీవ్రవాదం ప్రాతిపదికన తన రాజకీయాలను నిర్వచించుకుంటున్నారు. అయితే ఇది ఆయనకు మద్దతు పెరగడంలో సహాయపడలేదు. పూర్వాశ్రమంలో యూఎస్ కాంగ్రెస్‌లో డసాంటస్‌తో కలిసి పనిచేసినవారు ఆయనకు ప్రజాకర్షణ కానీ, సహజమైన రాజకీయ అనుసంధానం కానీ లేవని చెబుతున్నారు. తన ప్రచారాన్ని కూడా పేలవంగా నిర్వహిస్తున్నారు. సిబ్బందిని తరచుగా మార్చడంలో ఇది ప్రతిఫలిస్తోంది. ఇటీవలి ఒక 'న్యూయార్క్ టైమ్స్' కథనం ఎత్తి చూపినట్లుగా, ఫ్లోరిడా గవర్నర్‌ను కనికరం లేకుండా ట్రంప్ ఎగతాళి చేస్తున్నప్పుడు కూడా, ట్రంప్‌ను ఎలా ఎదుర్కోవాలో తెలియక డసాంటస్ తికమక పడుతున్నారు.

రిపబ్లికన్లు వచ్చే జూలైలో మాత్రమే తమ అధ్యక్ష అభ్యర్థి ఎవరనేది నిర్ణయిస్తారు. ట్రంప్ చేస్తున్న న్యాయ పోరాటాలు ఆయన శక్తిని బాగా హరించవచ్చు. అయినా కూడా 2024లో అమెరికాలో జరిగే రాజకీయ పోరాటం తిరిగి బైడెన్, ట్రంప్ మధ్యనే సాగేట్టుగా కనిపిస్తోంది. అయితే అభ్యర్థిగా ట్రంప్ పోటీలో ఉండటం తమకు కలిసొస్తుందని బైడెన్ బృందం నమ్ముతోంది. బ్యాలెట్ పత్రాల్లో ట్రంప్ ఉనికి చాలు... స్వతంత్రులు, మితవాద రిపబ్లికన్లు, సబర్బన్ మహిళలు ఆయనకు దూరం జరగడానికి అన్నది ఈ వర్గం మాట. ట్రంప్ పట్ల వారి అపనమ్మకం, అయిష్టత చాలా తీవ్రస్థాయిలో ఉన్నందున... బైడెన్‌కు రెండవసారి పదవి దక్కడంపై ఉత్సాహం చూపని యువతతో సహా డెమొక్రాటిక్ పార్టీ పునాదిని ఏకీకృతం చేయడంలో ఇవి సహాయపడతాయి. తన పునాదిపై ఇప్పటికీ బలమైన పట్టున్న ట్రంప్‌ను తక్కువగా అంచనా వేయడం పొరపాటు అని వాదించే డెమొక్రాట్లు కూడా ఉన్నారు. అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి, అరడజను ఊగిసలాడే రాష్ట్రాల్లో మరోసారి మెజారిటీ కొన్ని వేల ఓట్లకు తగ్గుతుందని వీరి భయం. నిరుత్సాహకరమైన దేశ ఆర్థిక స్థితితో పాటు రాజకీయ వినోదం కోసం అర్రులు చాచే ప్రజారాశుల కోరికను కూడా తనకు అనుకూలంగా ట్రంప్ మలుచు కోగలరు. మొత్తం మీద, వచ్చే నవంబర్‌లో ఏమి జరిగినా, ట్రంప్ కరిష్మా ఇప్పటికీ సజీవంగానే ఉంది. అది అమెరికన్ రాజకీయాలను నిర్దేశిస్తూనే ఉంది.

వ్యాసకర్త సీనియర్ పాత్రికేయుడు
('ది హిందుస్థాన్ టైమ్స్' సౌజన్యంతో)

సోషల్ మీడియా

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!

తేడా కొంచెమే...



ఉదార సంస్కృతిలోని అతిలైంగికత లాగానే, పాతివ్రత్య సంస్కృతి కూడా స్త్రీని కేవలం వస్తువుగానే చూస్తుంది. అతిలైంగికత సమాజాల్లో మహిళల శరీరాలను అందరు పురుషులకు సంబంధించిన పబ్లిక్ ప్రాపర్టీగా భావిస్తే, పాతివ్రత్య సంస్కృతిలోనేమో ఆమెను వ్యక్తిగత ఆస్తిగా చూస్తారు. – జారా కే, యాక్టివిస్ట్

ఈజీ సిటీ



ముంబయిని దేశ ఆర్థిక రాజధాని అంటే నవ్వొస్తుంది. 99 శాతం మంది ఆటో, రిక్షావాలాలు 'యూపీఐ'ని అంగీకరించరు. ఆఖరికి పెద్ద షాపులు, పేరున్న చోట్లలో కూడా నగదుతోనే వ్యవహారం. అదే బెంగళూరును చూడండి, ఒక్క రిక్షావాలా దగ్గర మూడు భిన్న 'క్యూఆర్' కోడ్స్ ఉంటాయి. – సుముఖ్ రావు, టెక్ జర్నలిస్ట్

నిర్లిప్తత ముఖ్యం



జీవితంలో నేను నేర్చుకున్న అత్యంత విలువైన విషయం ఏమిటంటే, మనం చేసే పని పట్ల ఎంత మాత్రమూ ఉద్వేగాన్ని పెంచుకో కూడదు. మన పనిలో మనం పెట్టిన విశ్వ ప్రయత్నాలను అసలు ప్రేమించుకోకూడదు. దానిపట్ల జనం ఎంత మాత్రమూ కృతజ్ఞత చూపనప్పుడు అది మనల్ని తీవ్రంగా బాధిస్తుంది. – స్వాతి కె., న్యాయవాది

మొత్తం వీళ్లే!



ఇండియాలో ఒక మనిషి పయనమవుతుంటే సుమారు పాతిక మంది సాగనంపడానికి వస్తారు. ఇలా ప్రపంచంలో మరెక్కడైనా ఉంటుందా? విమానాశ్రయాల్లో మొత్తం ఈ వీడ్కోలు, స్వాగతం చెప్పడానికి వచ్చే జనాలే. – సంజయ్ హెగ్డే, న్యాయవాది

జైహో 'ఇండిరా'!



జకార్తాలో ఒక ఇండోనేషియా యువతిని కలిశాను. ఆమె ఒక ఇంజినీర్. పేరు ఇందిర. ఇది ఇండియా పేరు అని చెప్పింది. ఇదెలా? అని అడిగాను. 'మా అమ్మానాన్న ఇందిరాగాంధీకి వీరాభిమానులు' అంది. – నికితా సూద్, ప్రొఫెసర్

గడప దగ్గరకు ప్రగతి ఫలాలు

సందర్భం



జూలూరు గౌరీశంకర్

సాయుధ పోరాటాలు, విప్లవాలు విరబూసిన సూర్యాపేట ప్రాంతం ఇప్పుడు అభివృద్ధి పూసిన తోటగా మారింది. ఈ మార్పు అనన్య సామాన్యం. కేసీఆర్ దార్శనిక ఆలోచనతో చేసిన తపస్సు లాంటి పునర్నిర్మాణ యజ్ఞం వల్ల వచ్చిన మార్పుగా దీన్ని చెప్పాలి. ఎక్కడి కాళేశ్వరం? ఎక్కడ తుంగతుర్తి, ఎక్కడ సూర్యాపేట, ఎక్కడ నడిగూడెం! వందల కిలోమీటర్లు కాళేశ్వరం జలాలను ప్రవహింపజేసి కృష్ణా గోదావరి నదులు కలిసిన సంగమ ప్రదేశంగా సూర్యాపేట జిల్లాను మార్చేయడం మామూలు విషయం కాదు.

మెడికల్ కాలేజీ, జిల్లా కలెక్టరేట్ సమీకృత కార్యాలయాల సముదాయం, ఎస్పీ కార్యాలయం, అతిపెద్ద మార్కెట్, మినీ ట్యాంక్ బండ్ వంటివి ఎవరూ సూర్యాపేటలో ఊహించినవి కావు. ఒక్క సూర్యాపేటలోనే కాదు, రాష్ట్రమంతటా ఇటువంటి అభివృద్ధి పరిమళిస్తోంది. ఈ పదేళ్లలో జరిగిన మార్పునంతా ఆవిష్కృతం చేసేందుకు ముఖ్యమంత్రి కేసీర్ సూర్యాపేటకు వస్తున్నారు.

పాలనను ప్రజల ముందుకు తీసుకువచ్చి పాలనా యంత్రాంగ కేంద్రమైన జిల్లా కలెక్టరేట్ సమీకృత భవన సముదాయాన్ని ప్రారంభించి దాన్ని ప్రజలకు అంకితం చేసేందుకు వస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో నడిగూడెం, సిరిపురం నుంచి కలెక్టర్ ఆఫీసుకు పోవాలంటే ఒళ్ళంతా గుల్లయ్యేది. ఆప సోపాలు పడాల్సివచ్చేది. అటు చివరనున్న చింతిర్యాల, తమ్మారం, కృష్ణపట్టె సరిహద్దు గ్రామాల నుంచి ఇటు కరివిరాల, కొత్తగూడెం, తిరుమలగిరి చివరి గ్రామాల నుంచి నల్లగొండ కలెక్టరేట్‌కు పోవటం మహా యాతనయ్యేది. లింగమంతునిగట్టు, జానపాడు సైదులు సాచ్చిగా ఇప్పుడు ఎటు నుంచి ఎటు చూసినా గంటన్నరలో కలెక్టరేట్‌కు వచ్చి పని చూసుకుని తిరిగి ఇంటికి పోవచ్చు. చిన్న జిల్లాల ఏర్పాటు వల్ల ఎంత ప్రయోజనం ఉందో చెప్పడానికి ఇంతకంటే మంచి ఉదాహరణ ఏముంది?

హైదరాబాద్ నుంచి విజయవాడ జాతీయ రహదారిపై గతంలో విపరీతంగా ఏక్సిడెంట్‌లు జరిగేవి. జరిగిన ప్రమాదాలు ఒక ఎత్తయితే, ఆ గాయపడ్డ క్షతగాత్రులను హైదరాబాద్‌లోని ఉస్మానియా, గాంధీకి తీస్కపోయేసరికి తోవలోనే పానాలు పోయేవి. ఇక ఏ పెద్ద జబ్బులొచ్చినా పట్నం పోవాల్సిందే. మరి ఇప్పుడు సూర్యాపేటకు మెడికల్ కాలేజీ రావటంతో చుట్టుపక్కల సరిహద్దుల నుంచి ఏ ఆరోగ్య సమస్య వచ్చినా ఇక్కడికి అరగంటలో రావచ్చు. మెడికల్ కాలేజీ రావటం వల్ల ఇప్పుడు సూర్యాపేట 'ఆరోగ్యపేట'గా మారింది. 'మిషన్ కాకతీయ'తో దుక్కులకూ, 'మిషన్ భగీరథ'తో జనం గొంతుకలకూ దప్పిక తీరింది. తెంగాణ రాష్ట్రం రాకముందు సూర్యాపేటలో ఏ ఇంటికి పోయినా మంచినీళ్ళ గ్లాసిస్తే అవి పచ్చటి రంగునీళ్ళలాగా ఉండేవి. నాలుగైదు రోజులకొకసారి మంచినీళ్ళు వచ్చేవి. 'సజ్జల చెరువు' ఎండిపోయింది. పేటకు మంచినీళ్ళందించే 'అనాజీపురం గాండ్ల చెరువు' ఖాళీ అయి, మూసీలో నీళ్ళు లేక నీళ్ళు చిక్కబడి మురికి వాసన కొట్టేవి. సూర్యాపేట కన్నీళ్ళ కథ తెలిసిన కేసీఆర్‌కు జగదీష్ సాన్నిహిత్యం తోడైంది. మూసీ మురికినీళ్ళ స్థానంలో స్వచ్ఛ కృష్ణా జలాలను రాష్ట్రం వచ్చాక మొదటి సంవత్సరమే అందించటం జరిగింది. మెడికల్ కాలేజీ, అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్ సూర్యాపేట అభివృద్ధికి సోపానాలయ్యాయి. సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ, హుజూర్ నగర్ – నాలుగు నియోజకవర్గాల పరిధిలో లక్షలాది మందికి అతిదగ్గరగా సూర్యాపేట కలెక్టరేట్, జిల్లా ఎస్పీ కార్యాలయం వంటివి నిర్మించడం జరిగింది. సూర్యాపేటలో 20 కోట్ల వ్యయంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఆత్మగౌరవ భవనాలకు స్థలాల కేటాయింపు జరిగింది. కొన్ని ఆత్మగౌరవ భవనాల నిర్మాణం పూర్తయ్యింది. మరికొన్ని నిర్మాణంలో ఉన్నాయి. హిందువులు, క్రిస్టియన్, ముస్లిం మైనారిటీలకు శ్మశాన వాటికలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేశారు. 'ఎస్సారెస్పీ' రెండవ దశ కాలువల్లోకి గోదావరి జలాలు రావటం శుభపరిణామం.



సూర్యాపేటలో 156 కోట్ల రూపాయలతో నిర్మితమైన ప్రభుత్వ వైద్య కళాశాల

అయితే కేసీఆర్ దార్శనిక ఆలోచనల కనుగుణంగా నెలకొల్పబోయే వ్యవసాయాధార పరిశ్రమలను సూర్యాపేట, నల్లగొండ, భువనగిరి జిల్లాల్లో నెల కొల్పాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు.

వ్యవసాయాధారిత పరిశ్రమలకు కావలసిన మానవ వనరులు, శిక్షణ, సలహా సంప్రదింపులు లభ్యం అయ్యేందుకు అనువుగా సూర్యాపేట జిల్లాలో 'అగ్రికల్చరల్ ఇంజనీరింగ్' కాలేజీని నెలకొల్పాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజల పక్షాన కోరుతున్నాను. వ్యవసాయాధారిత పరిశ్రమలు నెలకొల్పితే రైతులకు మార్కెట్ భరోసా కలుగుతుంది. దీనివల్ల అధిక ఉద్యోగాలు లభిస్తాయి. ఆదాయం పెరుగుతుంది. ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. రైస్ మిల్లింగ్, దాల్ మేకింగ్, వైన్ పరిశ్రమలు, పశువుల దాణా పరిశ్రమలు, అమైలోజ్ టెక్స్‌టైల్ పరిశ్రమ (అమైలోజ్ ఆధారిత వస్త్ర పరిశ్రమలు), విత్తనోత్పత్తి వంటివి నెలకొల్పటం వల్ల ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుంది.

వ్యాసకర్త తెలంగాణ సాహిత్య అకాడమీ ఛైర్మన్
(రేపు సూర్యాపేటలో సీఎం కేసీఆర్ వివిధ ప్రభుత్వ భవనాలను ప్రారంభిస్తున్న సందర్భంగా.)

ఆ రోజు ఏం జరిగింది?

గద్దర్ మరణానికి ప్రధాన కారకులు చంద్రబాబేననే చర్చ జరుగుతోంది. 1997లో గద్దర్ మీద చంద్రబాబు నాయుడు కాల్పులు జరిపించకుంటే గద్దర్ ఇంకా పదేండ్లు బతికేవారని అనేక మంది బాధపడుతున్నారు. నిజంగా గద్దర్‌కు మొదటి నుంచి ఎలాంటి అనారోగ్య సమస్యలూ లేవు. ఆయన అనారోగ్యానికి ప్రధాన కారణం ఆయన శరీరంలో ఉన్న బుల్లెట్టే. దానిని 25 సంవత్సరాలుగా తన శరీరంలో మోస్తూ తన ప్రయాణాన్ని కొనసాగించారు. ఆ బుల్లెట్ గాయానికి ప్రధాన కారకులు చంద్రబాబేనని తెలుగు నేలంతకూ తెలుసు.

1997 ఏప్రిల్ 6న గద్దర్ మీద జరిగిన కాల్పుల ఘటనపై చంద్రబాబు నాయుడు తాజాగా స్పందిస్తూ... తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని రాజకీయావేదన వ్యక్తం చేశారు. కాల్పులు జరిగిన తర్వాత గద్దర్‌తో అనేకసార్లు మాట్లాడానని కొత్త పల్లవి పాడుతున్నారు. ఇప్పుడు గద్దర్ లేరు కాబట్టి చంద్రబాబు ఈ పల్లవి ఎత్తుకున్నారని అనుకోవాలి. 'గ్రే హౌండ్స్' నుంచి 'గ్రీన్ టైగర్స్' (ఎల్లో టైగర్స్)ను ఏర్పాటు చేసి గద్దర్ మీద కాల్పులు జరిపించింది చంద్రబాబనేది జగమెరిగిన సత్యం. 'తన లక్ష్యం, గద్దర్ లక్ష్యం ఒక్కటే'నని చంద్రబాబు అనడం సిగ్గుమాలిన తనానికి పరాకాష్ఠ. గద్దర్ ప్రజల మనిషి. ప్రజల జీవితాలు మారాలనుకున్నారు. దానికోసం తన జీవితాన్ని త్యాగం చేశారు. చంద్రబాబు ప్రజల కోసం ఏం త్యాగం చేశారో చెప్పాలి. ఆయన వరల్డ్ బ్యాంకు మనిషి. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలుగు నేల మీద అత్యధికంగా ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఎంతోమంది ఉద్యమకారులను పొట్టన పెట్టుకున్నారు. ఎంతోమంది అమాయక ప్రజలను అరెస్టు చేయించి చిత్రహింసలు పెట్టించారు. గద్దర్ కుటుంబాల వంటి కుటుంబాలకు నిద్రలేకుండా చేశారు. వాళ్ల జీవితాల్లో శాంతి లేకుండా చేశారు. ఆనాడు ప్రజా ఉద్యమాలనూ, ప్రజా సంఘాలనూ పని చేయకుండా ఎలా అణచి వేశారో ఇంకా తెలుగు ప్రజలు మర్చిపోలేదు. ఆనాడు తెలుగు నేలనంతా కల్లోలితం చేశారు. ప్రజల గురించీ, తెలంగాణ గురించీ పాట పాడినందుకు గద్దర్ మీద కాల్పులు జరిపించారు.

తనపై జరిగిన దాడి గురించి గద్దర్ ఇలా అన్నారు: 'ఒక రాష్ట్ర ప్రభుత్వం తన పోలీస్ యంత్రాంగంతో ఒక ప్రజా కవిని, కళాకారుణ్ణి చంపడానికి సంసిద్ధమయింది. ఇక ఈ దేశంలో



సామాన్య ప్రజలు ఎలా జీవించగలుగుతారు? ఏప్రిల్ ఆరు సాయంత్రం ఏం జరిగింది? ఏప్రిల్ ఆరో తేదీ, సాయంత్రం ఆరు గంటల సమయం, నేను రేడియో వార్తలు వింటున్నాను. నా భార్య విమల వచ్చి నాతో మాట్లాడడానికి ఎవరో వచ్చారని చెప్పింది. విషయం ఏమిటో తెలుసుకుందామని బయటకు వచ్చాను. ఒక వ్యక్తి వచ్చి తాను వరంగల్ నుంచి వచ్చాననీ, ఇన్‌ఫార్మర్‌నని చిత్రించి నక్సలైట్లు తనను హింసిస్తున్నారనీ చెప్పాడు. సరే లోపలికి వచ్చి గదిలో కూర్చుని కాగితం మీద వివరంగా రాసి ఇవ్వమని అడిగాను. ఆ వ్యక్తి గదిలోకి రాకుండా బయటికి వెళ్లి పోతుండగా, అదేమిటయ్యా, రాసి యివ్వమంటే వెళ్ళిపోతున్నావ్? అని అంటుండగా మరో ముగ్గురు వ్యక్తులు ఇంటి గేటు తెరుచుకుని లోపలికి అడుగుపెట్టారు. వారిలోంచి ఒక వ్యక్తి ఏదో చెబుతూనే షర్టు కింది నుంచి రివాల్వర్ తీసి నా మీద కాల్పులు ప్రారంభించాడు. నేను నా శాయశక్తులా బుల్లెట్ల బారినుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించాను.'' (అరుణతార, మే సంచిక, 1997). నాటి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడే తన మీద కాల్పులు జరిపించాడని గద్దర్ అనేక వేదికల నుంచి ఆరోపించిన సంగతి ఇక్కడ గమనార్హం.

గద్దర్ మీద 1997 ఏప్రిల్ ఆరు ఆదివారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తులు ఆయనపై కాల్పులు జరిపినప్పుడు గద్దర్ భార్య విమల ఆ క్షణం అక్కడే ఉన్నారు. ఆమెనే ప్రత్యక్ష సాక్షి. తన భర్తపై హత్యాయత్నం చేసింది గ్రేహౌండ్సేనని ఆనాడు ఆమె పత్రికా ముఖంగా చెప్పారు. తనపై దాడి చేసింది గ్రేహౌండ్స్ పోలీసులేనని గద్దర్ కూడా ప్రకటించారు. దోషులెవరో గుర్తుపట్టగలమని భార్య విమల చెప్పారు.

గద్దర్ మీద కాల్పులు జరిగిన తరువాత చంద్రబాబు నాయుడు, పోలీస్ యంత్రాంగం తమ నేరాన్ని కప్పిపుచ్చుకోవడానికి తప్పుడు ప్రకటనలు మొదలెట్టాయి. ఇది పోలీస్ చర్య కాదని చంద్రబాబు ఆనాడు ప్రకటించారు. కానీ 'గ్రీన్ టైగర్లు' అని చెప్పుకొంటూ ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు పాల్పడే వాళ్లను చంపుతామని పత్రిక ముఖంగా ప్రకటిస్తుంటే, గద్దర్ మీద కాల్పులు చేసింది మేమేనని వారు చెప్పుకుంటుంటే కూడా చంద్రబాబు విచారణ కూడా చేయించలేదు. దీనిని బట్టి ఈ గ్రీన్ టైగర్ల వెనుక ఎవరున్నారో అర్థం చేసుకోవచ్చు.

– ఎ. మల్లేష్, పరిశోధక విద్యార్థి ఓ.యూ
మొబైల్: 96038 70734

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష ఋతువు, నిజ శ్రావణ మాసం, **తిథి:** శు.తదియ రా.7.30 వరకు, తదుపరి చవితి, **నక్షత్రం:** ఉత్తర రా.12.14 వరకు, తదుపరి హస్త, **వర్జ్యం:** లేదు, **దుర్ముహూర్తం:** ఉ.5.46 నుండి 7.25 వరకు, **అమృతఘడియలు:** సా.4.21 నుండి 6.05 వరకు ; **రాహుకాలం:** ఉ.9.00 నుండి 10.30 వరకు, **యమగండం:** ప.1.30 నుండి 3.00 వరకు, **సూర్యోదయం:** 5.46, **సూర్యాస్తమయం:** 6.21.

● వైద్య విధాన పరిషత్ ఉద్యోగులకు ట్రెజరీ ద్వారా జీతాలు ఇవ్వాలని తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ వినయ్, కన్వీనర్ సోమ మల్లన్న శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వైద్య విధాన పరిషత్ యాక్ట్‌ను రద్దు చేసి డైరెక్టర్ హెల్త్ సర్వీసెస్‌గా మార్పు చేయాలన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
ప్రజారోగ్యం మరియు మున్సిపల్ ఇంజినీరింగ్ శాఖ

NITs/16/DB/DBGHT,GY,BT Road, VNV/2023-24 **టెండరు ప్రకటన** తేది:17-08-2023

పనుల పేరు: (8 సం.లు): TUFIDC రుణ సహాయం క్రింద రామాయంపేట, భీమ్‌గల్, ఇబ్రహీంపట్నం & నాగారం మున్సిపాలిటీలలో అధునాతన ధోబీ ఘాట్ నిర్మాణం, సదాశివపేట మున్సిపాలిటీలో శ్మశానవాటికల అభివృద్ధి మరియు మెదక్ మున్సిపాలిటీలో స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణం, TUFIDC రుణ సహాయం క్రింద ఆర్మూర్ మున్సిపాలిటీలోని NH-63 తిరుమల కాలనీ రోడ్ నం.01 నుండి వెంకటేశ్వర దేవాలయం వరకు BT రోడ్డు వేయుట & తుర్కయాంజాల్ మున్సిపాలిటీలో వెజ్ & నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం. వ్యయం: రూ. 1472.00 లక్షలు, ముగింపు తేది: 28-08-2023న సా. 4.30 గం.కు. వివరాల కోసం దర్శించండి: https://tender.telangana.gov.in. సంప్రదించవలసిన నం.040-23325849, 9154299724.

సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్ (PH), వెస్ట్ సర్కిల్, హైదరాబాద్

DIPR RO No. 1336-DP/CL/ADVT/1/2023-24, Dt: 18-08-2023

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
SPKM ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ
వెంకటగిరి -524132, తిరుపతి జిల్లా

స్పాట్ అడ్మిషన్లు

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రములకు చెందిన అభ్యర్థులకు గాను ఆంధ్రప్రదేశ్ లోని వెంకటగిరిలో గల శ్రీ ప్రగడ కోటయ్య మెమోరియల్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ నందు మూడు సంవత్సరముల మరియు రెండు సంవత్సరముల (లేటరల్ ఎంట్రీ) హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్ టెక్నాలజీ (DHTT) డిప్లమా కోర్సులో స్పాట్ అడ్మిషన్లు **తేది: 21-08-2023** వరకు నిర్వహించబడును. ఇతర వివరముల కొరకు **www.iihtvgr.com** వెబ్‌సైట్ చూడగలరు. ఫోన్ నెం: 9399936872, 9866169908, 9010243054.

సం/- **ఓఎస్‌డి**, ఎస్‌పికెయంఐఐహెచ్‌టి

పురపాలక సంఘం నార్సింగి, రంగారెడ్డి జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీసు

నోటీస్ నం.ఇ1/94/2023 తేది: 17-08-2023

కమిషనర్ పురపాలక సంఘం నార్సింగి, రంగారెడ్డి జిల్లా ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా **రూ.325.00 లక్షల** (13) పనుల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫారమ్ కింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతుంది. టెండర్ దారులు ఇ-మార్కెట్ ప్లేస్ **www.tender.telangana.gov.in** నుండి టెండర్ షెడ్యూల్ డౌన్ లోడ్ చేసుకోవచ్చును మరియు తదుపరి వివరాలను పొందవచ్చును టెండర్ల స్వీకరణకు చివరి తేది: 30-08-2023 ఉ.11.00 గం.వరకు.

సం/- కమిషనర్, నార్సింగి మున్సిపాలిటీ

DIPR RO No.5484-PP/CL/Advt/1/2023-24, Dt: 18.08.2023

ANDHRA PRADESH CENTRAL POWER DISTRIBUTION CORPORATION LIMITED
Dr.Y.S.R VIDYUT SOUDHA, CORPORATE OFFICE, ITI COLLEGE ROAD, VIJAYAWADA-520 008

Tender Notice No: CGM/PROJ/VJA/T&D/SIP - 11/2023-24

Bids through **apeprocurement.gov.in** are invited from eligible bidders for **"distribution system strengthening works for erection of 3 Nos new 33 KV Lines under 33KV Darsi Feeder, 33KV Mundlamuru Feeder and 33KV Talluru feeder for existing 33KV overloaded/aged feeders with 157 Sq.mm AL 59 Conductor over M+6/M+9 Towers on Turnkey basis of Darsi Division in Operation Circle, Ongole of Prakasam District in APCPDCL under T&D works".**

The Tender information will be made available in AP E-procurement Portal from **19.08.2023, 18:00 Hrs,** Last date for Bid submission online is **11.09.2023, 16:00 Hrs.**

Chief General Manager/ Projects, APCPDCL::VIJAYAWADA
E-mail:cgmproj.cpdcl@apcpdcl.in

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ
4వ అంతస్తు స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్

HMDA చట్టం 2008లోని సెక్షన్ 15(3) క్రింద బహిరంగ ప్రకటన

(Lr. No. SML0240590116324/CLU/Plg/TS-iPASS/HMDA/2023, తేది: 31.07.2023)

HMDA చట్టం 2008లోని సెక్షన్ 15 యొక్క ఉపసెక్షన్ (3) ద్వారా సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ, G.O.Ms.No.33, MA&UD, తేది: 24.01.2013 ప్రకారం ప్రకటిత MDP-2031లో భూమి ఉపయోగానికి దిగువ తెలిపిన మార్పులు చేయుటకు ప్రతిపాదించడమైనది. G.O.Ms.No.33, MA&UD, తేది: 24.01.2013 ప్రకారం ప్రకటిత MDP-2031లో సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం గుమ్మడిదల గ్రామం వద్దగల సర్వే నం.లు 82/ఏఏ/1 మరియు 82/ఏఏ/3 లో ప్రస్తుతం కన్జర్వేషన్ యూజ్ జోన్ కోసం కేటాయించబడిన 6070.28 చ.మీటర్ల విస్తీర్ణం గల సైట్ ఇవ్వబడు 'వైట్' కేటగిరీ క్రింద GR.B ఫ్లేక్స్ తయారీ కోసం యూనిట్‌ను నెలకొల్పడానికి మాన్యుఫ్యాక్చరింగ్ యూజ్ జోన్‌గా నిర్దేశించుటకు ప్రతిపాదించడమైనది. పైన తెలిపిన వివరాలు **http://gazette.telangana.gov.in//** మరియు **http://hmda.gov.in//** వెబ్‌సైట్లలో లభిస్తాయి. సదరు ప్రతిపాదనలకు ఎవరేని వ్యక్తి లేదా సంస్థ నుండి అభ్యంతరాలు/ సూచనలు పరిశీలించబడతాయి. వారు లిఖితపూర్వక అభ్యంతరాలను/ సూచనలను M.C, HMDA వారికి లేదా Special Chief Secretary to Government, MA & UD Dept., Telangana Secretariat, Hyderabad వారికి ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి ఏడు (7) రోజులలోగా దాఖలు చేయగలరు.

సం/- చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్, ప్లానింగ్, HMDA

DIPR RO No.5497-PP/CL/Advt/1/2023-24, Dt. 18.08.2023

మొక్కల రకాలు మరియు వ్యవసాయదారుల హక్కుల రక్షణ ప్రాధికార సంస్థ
(పార్లమెంట్ చట్టం ద్వారా స్థాపించబడిన చట్టబద్ధ సంస్థ)
వ్యవసాయం మరియు వ్యవసాయదారుల సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం
PPVFRA
NASC కాంప్లెక్స్, DPS మార్గ్, తోడాపూర్ గ్రామం ఎదురుగా, న్యూఢిల్లీ-110012

ఆఖరి తేదీ పొడిగింపు కోసం ప్రకటన

2022-23కి గాను ప్లాంట్ జీనోమ్ సేవియర్ కమ్యూనిటీ అవార్డ్ మరియు ప్లాంట్ జీనోమ్ సేవియర్ ఫార్మర్ రివార్డ్ & గుర్తింపు కోసం ప్రకటనకు కొనసాగింపుగా కమ్యూనిటీ మరియు ఇండివిడ్యువల్ వ్యవసాయదారుల నుండి దరఖాస్తులు కోరేందుకు 17 మే, 2023న ప్రచురించబడింది. దరఖాస్తు స్వీకరణకు ఆఖరి తేది 16 ఆగస్ట్, 2023 గా ఉండేది. సమర్థ ప్రాధికారి దరఖాస్తులు స్వీకరించేందుకు ఆఖరి తేదిని 30 సెప్టెంబర్, 2023కు పొడిగించారు.

(UK దూబే)
డిప్యూటీ రిజిస్ట్రార్

cbc 01146/12/0003/2324

టెక్నాలజీ డెవలప్‌మెంట్ బోర్డ్
సైన్స్ & టెక్నాలజీ శాఖ
బ్లాక్-II, 2వ అంతస్తు, టెక్నాలజీ భవన్, న్యూ మెహ్రోలీ రోడ్, న్యూఢిల్లీ - 110016, వెబ్‌సైట్: www.tdb.gov.in

వెకెన్సీ నోటీసు

కాంట్రాక్టు & డిప్యూటేషన్ / అబ్జార్షన్ ప్రాతిపదికన దిగువ తెలిపిన ఉద్యోగాల కోసం భారత పౌరుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి:

క్ర.సం.	ఉద్యోగం పేరు	ఉద్యోగాల సంఖ్య
1	హెడ్ (ఇంటర్నేషనల్ / బైలేటరల్ కొలాబరేషన్ ప్రోగ్రామ్) (కాంట్రాక్టు ప్రాతిపదికన)	01
2	పర్సనల్ అసిస్టెంట్ (డిప్యూటేషన్ / అబ్జార్షన్ ప్రాతిపదికన)	01

సవివరమైన వెకెన్సీ నోటీసుతో పాటు విద్యార్హతలు, అనుభవం, నెలవారీ కన్సాలిడేటెడ్ ఎమాల్యుమెంట్స్, వయోపరిమితి, అర్హతాప్రమాణాలు, దరఖాస్తు నమూనా మరియు ఇతర నియమ నిబంధనలు మొ॥వాటి కోసం DST మరియు TDB వెబ్‌సైట్ (www.dst.gov.in మరియు www.tdb.gov.in) రిఫర్ చేయగలరు.

దరఖాస్తు దాఖలుకు చివరి తేది **06 అక్టోబర్, 2023 సా. 5:00 గం.** వరకు

ఏవైనా మార్పులు / సవరణలు / చేర్పులు మొ॥వి TDB అధికారిక వెబ్‌సైట్‌లో మాత్రమే అప్‌లోడ్ చేయబడును. కావున, TDB అధికారిక వెబ్‌సైట్‌ను క్రమబద్ధంగా దర్శించాలని అభ్యర్థులకు సూచించడమైనది.

అండర్ సెక్రటరి, TDB
టెలిఫోన్: 011-26511184

CBC 36106/12/0013/2324

GOVERNMENT OF INDIA
INCOME TAX DEPARTMENT
Office of the Principal Chief Commissioner of Income Tax,
Andhra Pradesh & Telangana, Hyderabad 'C' Block, 10th Floor, IT Towers.10-2-1, A.C. Guards, Hyderabad - 500 004.

PUBLIC NOTICE

1. Applications are invited for engagement of Young Professionals (YPs) in Income Tax Department to assist Departmental Officers in ITAT Benches of A.P. and Telangana region.
2. The above applications are invited for appointment of Two (2) Young Professionals (YPs) stationed at Pr.CCIT (AP&TS), Region.
3. In order to be eligible for engagement as an YP, a person should be:
   (i) Candidate should not exceed 35 years of age as on the date of advertisement.
   (ii) Indian Nationals holding Graduate / Post Graduate degree in Law from recognized Universities, Colleges and Institutions of National and International repute, and/or Chartered Accountant.
   (iii) Candidates should have obtained at least 50% marks in the 3 Year LLB or 5 Year integrated LLB degree program or Post Graduation degree program or a qualified Chartered Accountant.
   (iv) Chartered Accountants who have completed their article ship in taxation and law graduates/ post graduates who have been engaged in research work/projects in taxation shall be preferred.
   (v) Candidate having skills in information & communication technology (ICT) with good communication and interpersonal skills shall be preferred.
4. The terms and conditions shall be governed by letter F.No.M-13/146/2023-DIT (O&MS)/Delhi/110 dated 02.02.2023 of DIT (Organisation & Management Services), of the Central Board of Direct Taxes, New Delhi, available at the website **www.incometaxindia.gov.in.**
5. Persons having requisite qualifications for the above post may download the application from website **www.incometaxhyderabad.gov.in** and submit through email to mail id; **hyderabad.addlcit.hq.tech@incometax.gov.in** or through post along with necessary documents in a sealed cover to the following address.

The Joint Commissioner of Income Tax (Hqrs)(Technical)
O/o the Pr.Chief Commissioner of Income Tax
9th floor, C-Block-Income Tax Towers,
A.C Gaurds, Hyderabad - 500 004

The last date for submission of the application complete in all respect is **15.09.2023 (05.00PM).** The format of the application may be downloaded from the departmental website **www.incometaxhyderabad.gov.in** or may be obtained from the office as mentioned above.

Sd/-
(Addl. Commissioner of Income Tax) (Hqrs) (Admn & Vig.)
O/o the Pr. Chief Commissioner of Income Tax
A.P & Telangana, Hyderabad.

Place : Hyderabad
Date : 19.08.2023

రేపు గంగ తెప్పోత్సవం

సాక్షి, హైదరాబాద్: ప్రతి ఏడాది లాగే ఈనెల 20న గంగ తెప్పోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలంగాణ గంగ తెప్పోత్సవ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్కు మహేందర్ బాబు, పూస నర్సింహ తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గంగపుత్రులు, ప్రజా ప్రతినిధులు హాజరవుతారని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోతురాజుల ఆటలు, చల్లని పందిరితో ఉదయం 11 గంటలకు ఖైరతాబాద్ ఏడుగుళ్ల నుంచి గంగ తెప్ప పల్లకీలో ఊరేగింపుగా శోభయాత్ర ఉంటుందని వివరించారు. అక్కడి నుంచి ఖైరతాబాద్ గణేశ్ మీదుగా పీవీ నరసింహారావు విగ్రహం పక్కనున్న గంగమ్మకు బోనాల సమర్పణ ఉంటుందన్నారు. గంగ తెప్పోత్సవ పండగను రాష్ట్ర పండుగగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.

ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్
విద్యుత్ సౌధ :: హైదరాబాద్ -500 082. Off: PABX : 040-23396000

ఇ - టెండరు నోటీసు

TS ట్రాన్స్‌కో వారు దిగువ తెలిపిన ఎక్విప్‌మెంట్ సరఫరా కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ క్రింద ఆన్‌లైన్ బిడ్స్ కోరుతున్నారు. స్పెసిఫికేషన్ నం. **TSPMM11-30/2023, ఎక్విప్‌మెంట్ వివరణ: 2 కోర్ మరియు 4 కోర్ 2.5 Sq.mm కాపర్ కంట్రోల్ కేబుల్స్,** బిడ్డర్లు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అంటే www.tender.telangana.gov.in(Telangana State) నుండి తదుపరి వివరాలను పొంది మరియు టెండరు షెడ్యూలును డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. సంప్రదించవలసిన నంబు: చీఫ్ ఇంజినీర్/P&MM - 040-23396000, Extn: 3670, 3583, 3276, 3343 **www.tstransco.in**

Ro. No. 20/23 సం/- చీఫ్ ఇంజినీర్/P&MM

సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్
టెండరు ప్రకటన

Tender Notice No. 04/23-24

నల్గొండ సర్కిల్ లోని నల్గొండ డివిజన్ లోని నల్గొండ టౌన్ వద్ద Cat-II క్రింద 1 నం. కొత్త HT సప్లయ్ విస్తరణ కోసం సంక్షిప్త టెండర్ల రీకాల్. వివరాలు www.tssouthernpower.com లో లభిస్తాయి. ఫోన్ నం. 9440813517, ఆఖరి తేది: 24-08-2023

సం/- డివిజినల్ ఇంజినీర్, ELEC,
ఆపరేషన్స్, నల్గొండ, TSSPDCL

DIPR RO No.5494-PP/CL/Advt/1/2023-24, Dt:18.08.2023

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల కోసం రోడ్ అనుసంధాన ప్రాజెక్ట్ (RCPLWEA) 2023-24

టెండరు కోరుతూ ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
జాతీయ పోటీ బిడ్డింగ్

ములుగు జిల్లాలో పదకొండు పనులు (11 సం.లు), మంచిర్యాల జిల్లాలో నాలుగు పనులు (4 సం.లు) మరియు కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఒక పని (1 సం.) కోసం NIT Nos. 2050/128 to 129/CE (D&P, LWE, RSW, QC & Admn)/LWE/EE/DEE (AEE2)/ 2023-24 తేది : 17-08-2023 ప్రకారం దిగువ తెలిపిన పనుల కోసం 2023-24 సంవత్సరం కొరకు RCPLWEA పథకం క్రింద ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం ద్వారా ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. అన్ని పనుల కోసం మొత్తం ECV రూ. 2930.45 లక్షలు. పనుల కోసం టెండర్లు స్వీకరించేందుకు ఆఖరి తేది: 28-08-2023న సా. 4.00గం.లకు లేదా అంతకు. టెండరుదారులు ఇ-మార్కెట్ ప్లేస్ అనగా https://tender.telangana.gov.in నుండి టెండరు షెడ్యూల్సును డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. మరియు తదుపరి వివరాలను చూడవచ్చును.

సం/- చీఫ్ ఇంజినీర్ (R&B)
D&P, LWE, RSW, QC & Admn

DIPR RO No.1337-DP/CL/Advt/1/2023-24, Dt. 18.08.2023

తెలంగాణ స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్
(తెలంగాణ ప్రభుత్వరంగ సంస్థ)

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన -17

టెండరు నం.T92 to T95/2023-24, తేది: 17.08.2023 కొరకు సివిల్ పనుల కోసం టెండర్లు కోరబడుచున్నవి: టెండర్ నం, జిల్లాలలో గల పనులు & మొత్తం ECV (రూ.లక్షలలో) వరుసగా దిగువ విధంగా ఉన్నాయి: T92, T94, T95, హైదరాబాద్ -3 -32.15; T93- వరంగల్ -1-12.86: ఆన్‌లైన్‌లో షెడ్యూల్ లభించు తేది: 18-08-2023 నుండి. టెండర్ నం. T92 to T95/23-24 కోసం బిడ్ దాఖలుకు చివరి తేది/ సమయం: 25-08-2023 సా.5.00 గం. (STN). తదుపరి వివరాలను వెబ్‌సైట్ www.tender.telangana.gov.inలో చూడవచ్చును

DIPR RO No.5511-PP/CL/Advt/1/2023-24, Dt: 18.08.2023 సం/- చీఫ్ ఇంజినీర్ (FAC)

ప్రతి నెలా 14న అంగన్‌వాడీ టీచర్లకు వేతనాలు

- అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు ఇన్సూరెన్స్
- హెల్త్ కార్డులు ఇచ్చేందుకు ప్రత్యేక ప్రణాళిక
- పెండింగ్ బిల్లులు, ఇతర సమస్యలకు త్వరలో పరిష్కారం
- మంత్రి సత్యవతి రాథోడ్ వెల్లడి

సాక్షి, హైదరాబాద్: అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న టీచర్లు, హెల్పర్లకు ప్రతినెలా 14వ తేదీన వేతనాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. అదేవిధంగా వీరికి ఇన్సూరెన్స్ సౌకర్యంతో పాటు హెల్త్ కార్డుల జారీపైనా దృష్టి సారించామని, ఇందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నామని మంత్రి వెల్లడించారు. శుక్రవారం సచివాలయంలోని తన చాంబర్‌లో ఆమె అంగన్‌వాడీ యూనియన్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాల్లో త్వరలో బ్రిడ్జికోర్సును ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పెండింగ్ బిల్లుల చెల్లింపులు, ఇతర సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి భారతి హోలికెరి, జేడీ సునంద, అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి, టీఎస్జీవో ప్రతినిధి నిర్మల, మినీ అంగన్‌వాడీ అధ్యక్షురాలు వరలక్ష్మి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

నాయిని స్టీల్ ఫ్లైఓవర్ నేడే ప్రారంభం

సాక్షి, హైదరాబాద్: భాగ్యనగరంలోని ఆర్టీసీ క్రాస్‌రోడ్స్, అశోక్‌నగర్, వీఎస్టీ జంక్షన్ల వద్ద కొన్నేళ్లుగా తలెత్తుతున్న ట్రాఫిక్ చిక్కులకు నేటితో తెరపడనుంది. ఇందిరాపార్కు నుంచి వీఎస్టీ వరకు 2.63 కి.మీ. మేర రూ. 450 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం (జీహెచ్ఎంసీ ద్వారా) నిర్మించిన నాయిని నర్సింహారెడ్డి స్టీల్ ఫ్లైఓవర్‌ను నేడు మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కె. తారక రామారావు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొననున్నట్లు జీహెచ్ఎంసీ పేర్కొంది.

HEAVY WATER PLANT (MANUGURU)
निविदा सूचना Tender Notice

भारत के राष्ट्रपती की ओर से एवं के लिए, मुख्य महाप्रबंधक, भारी पानी संयंत्र (मणुगूरु), निम्नलिखित कार्य के लिए मुहरबंद निविदाएं आमंत्रित की जाती हैं।

निविदा सूचना संख्य : भापासंम/एम-पी/संवि/01/2023

कार्य का नाम : भापासंम के मुख्य संयंत्र में वर्तमान टैंक को हटाना और नए टैंक का निर्माण ।

अनुमानित : रु. **51,96,000/-** अनुबंध की अवधि : **6 महीने** बयाना : रु. **1,03,920/-**

निविदा दस्तावेजों को देखने और डाउनलोड करने की नीधारित दिनांक : **17-08-2023 10-00 बजे से 29-08-2023 14-00 बजे तक**

ऑन लाइन निविदाओं को जमा करने की अंतिम तिथि एवं समय : **दिनांक 29-08-2023 के 16-00 बजे या उससे पहले ।**

तकनीकी बोली ऑन लाइन खोलने की अंतिम तिथि : दिनांक **31-08-2023** को उप महाप्रबंधक (पी), भापासंम के कार्यालय में **14-00** बजे तक प्रस्तुत करें और खोलना उसी तारीख को उसी कार्यालय में **14-30** बजे को ।

निविदा अधिसूचन एवं दस्तावेज वेबसाइट **http://eprocure.gov.in** पर उपलब्ध हैं ।

For and on behalf of President of India, General Manager, HWPM invites online item Rate bids on two bid system for following work :

NIT No. : **HWPM/M-P/FAB/01/2023**

Name of the Work : **Removal of existing tank and fabrication and erection of New Tank at Main Plant of HWPM.**

Estimated Cost : **₹. 51,96,000/-** Period of completion : **6 Months** Earnest Money : **₹. 1,03,920/-**

Date of online availability of E-Tender for view and download : **From 17-08-2023 (10-00 hrs.) To 29-08-2023 (14-00 hrs.)**

Last Date and Time for online Submission of bid : **14-00 Hrs. of 29-08-2023**

Date and Time of submission of EMD & Technical bid documents & Opening : **On or before 14.00 Hrs. on 31-08-2023** Technical Bid opening **after 14-30 hrs.** on the same date at the O/o. DGM (P), HWPM.

The bid forms and other details can be obtained from the website **http://eprocure.gov.in**
Note : Detailed NIT can be viewed at **www.hwb.gov.in**

Sd/-
(निविदा आमंत्रित प्रधिकारी के हस्ताक्षर)
(Signature of tender inviting authority)

सं.No. भापासं (म) HWPM/ प्रशा (का) Admn/G/एनआईटी N I-19/2023/2553 Dt. 18-08-2023.

● ఈనెల 27న పెరిక కుల ఆత్మగౌరవ భవనానికి మంత్రులు భూమిపూజ చేయనున్నారని మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ చెప్పారు. శుక్రవారం జరిగిన రాష్ట్ర పెరిక సంఘం సమావేశంలో పెరిక కుల ఆత్మ గౌరవ భవన భూమి పూజ మహోత్సవం పోస్టర్‌ను అల్లం నారాయణ ఆవిష్కరించి మాట్లాడారు.

HEAVY WATER PLANT (MANUGURU)
ई-निविदा आमंत्रण सूचना Notice Inviting e-Tenders

महाप्रबंधक, भारी पानी संयंत्र, (मणुगूरु), भारत के राष्ट्रपति की ओर से निम्नलिखित कार्य के लिए आनलाइन मद दर बोलियाँ दो / तीन बोली प्रणाली पर आमंत्रित करते हैं।
The General Manager, HWP (M), on behalf of President of India, Invites online item rate bids, on two bid system for following work (s)

नि आ सू सं. NIT No. भापासं(म) **HWPM/MU/2023/BG/271**

Name of Work : स्टीम जनरेटिंग यूनिट की वार्षिक ओवरहॉलिंग और आपातकालीन मरम्मत.
Annual Overhauling and Emergency repair of steam generating units at CPP.

प्राक्कलित लागत Estimated Cost : रु. **26,60,600/-**

पूर्ण करने की अवधि Period of Completion : **18 माह months.**

बोली लगाने का अंतिम समय और तारीख Last Time and Date of Submission of Bid : **Up to 18-00 hrs. of on 23-08-2023**

बोली प्रपत्र और अन्य विवरण वेबसाइट से प्राप्त किया जा सकता हैं The bid forms and other details can be obtained from the website : **www.eprocure.gov.in**
The notice is also available on **www.hwb.gov.in**

Sd/-
(निविदा आमंत्रित प्रधिकारी के हस्ताक्षर)
(Signature of tender inviting authority)

सं.No. भापासं (म) HWP(M)/ प्रशा (सा) Admn(G)/एनआईटी NIT/18/2023/2561 D.. 16-08-2023



మోకిల - మీరు రెసిడెన్షియల్ ప్లాట్ స్వంతం చేసుకోవడానికి అనువైన ప్రాంతం

hmda Growing Global

స్థలం	అమ్మకానికి గల ప్లాట్లు				షెడ్యూలు		నిర్దేశించిన కనీస ధర (చ. గ. నికి)
	ప్లాటు విస్తీర్ణం (చ. గ. లలో)	ప్లాట్ల సంఖ్య	ప్లాటు విస్తీర్ణం (చ. గ. లలో)	ప్లాట్ల సంఖ్య	రిజిస్ట్రేషన్ ప్రారంభ తేదీ	14-08-2023	చ.గ.నికి రూ. 25,000/- నుండి బిడ్డింగ్ ప్రారంభమవుతుంది. బిడ్డింగ్ సమయంలో చ.గ.నికి కనీస పెంపుదల రూ. 1,000/-. ఇది ఈ-వేలం
మోకిల రంగారెడ్డి జిల్లా	300	195	400	20	రిజిస్ట్రేషన్ & దరావత్తు చెల్లింపుకు ఆఖరు తేదీ	21-08-2023	
	333	8	417	2	ఈ-వేలం తేదీలు	23-08-2023 24-08-2023 25-08-2023 28-08-2023 29-08-2023	
	367	8	458	2			
	375	59	500	6			
	మొత్తం ప్లాట్లు - 300				దరావత్తు సొమ్ము	Rs. 1,00,000 ఒక ప్లాటుకు	

- అన్ని వివరాలతో పాటు లేఅవుట్‌కు సంబంధించిన ఈ బ్రోచర్ కొరకు సందర్శించండి http://www.hmda.gov.in/auctions/
- స్థల సందర్శనకు*: మోకిల - 9550881843
  సందేహాల నివృత్తికి*: 7396345623, 7601063358
- ఈ-వేలం అంశంపై : 9177067332 / 9650554645
- e-mail: kanuraag@mstcindia.co.in
  dkumar@mstcindia.co.in

*అన్ని పనిదినములలో ఉ. 10.00 గంటల నుండి సా. 6.00 గంటల వరకు

ఈ-వేలం తేదీ & సమయం

తేదీ	సెషన్లు
23.08.2023 24.08.2023 25.08.2023 28.08.2023 29.08.2023	సెషన్-I : ఉదయం 11 గం.ల నుండి మధ్యాహ్నం 2 గం.ల వరకు (30) ప్లాట్లు; సెషన్-II : మధ్యాహ్నం 3 గం.ల నుండి సాయంత్రం 6 గం.ల వరకు (30) ప్లాట్లు; ఒక్కొక్క సెషన్ లో 30 ప్లాట్ల చొప్పున రోజుకి 60 ప్లాట్లు వేలం వేయబడును

రోజువారీ/ ప్లాట్ల వారీగా వేలం వేసే తేదీలు, ప్లాట్ల వివరాలు బ్రోచర్‌లో ఉన్నాయి

రిజిస్ట్రేషన్ ఫీజు:
రూ. 1,180/- (తిరిగి చెల్లించబడదు)

బ్రోచర్ డౌన్‌లోడ్ కొరకు QR కోడ్‌ను స్కాన్ చేయగలరు

పేమెంట్ షెడ్యూల్ - సవరించబడింది

వాయిదా	చెల్లించవలసిన మొత్తం	చెల్లించవలసిన గడువు	నిర్ణీత కాలంలోగా చెల్లించకపోతే
మొదటి వాయిదా	దరావత్తు మినహా అమ్మకం విలువలో కనీసం 25%	7 రోజులలోగా	దరావత్తు జప్తుచేయబడుతుంది
రెండవ & తుది వాయిదా	దరావత్తు కలుపుకొని అమ్మకం విలువలో 75%	90 రోజులలోగా (ఈ-వేలం తేదీ నుండి)	వాయిదా సదుపాయం వినియోగించుకోకపోతే దరావత్తు + మొదటి వాయిదా జప్తుచేయబడుతుంది

వాయిదాలపై చెల్లింపు:

సఫలీకృత బిడ్డర్ వాయిదా సదుపాయం వినియోగించుకోవాలని అనుకుంటే, అతను/వారు 2వ & తుది వాయిదా కొరకు దిగువ వడ్డీ చెల్లించాలి

- గడువు తేదీ కాలం మినహా 180 రోజుల వరకు 10% సాధారణ వడ్డీ
- గడువు తేదీలోగా వడ్డీతోపాటు వాయిదాలు చెల్లించుటలో విఫలమైతే దరావత్తు + 1వ వాయిదా జప్తుచేయబడుతుంది

హెచ్.ఎం.డి.ఏ ప్లాట్ల వివరాల కోసం లాగిన్ అవ్వండి : **http://www.hmda.gov.in/auctions/**
వేలంలో పాల్గొనుటకు మరియు వివరాలకు లాగిన్ అవ్వండి : **www.mstcecommerce.com | www.mstcindia.co.in**

జారీ చేసినవారు: ప్రత్యేక కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం

క్లుప్తంగా...

మణిపూర్‌లో మళ్లీ హింస.. ముగ్గురు మృతి

ఇంఫాల్: మణిపూర్‌లో తాజాగా జరిగిన హింసాత్మక ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఉఖ్రుల్ జిల్లాలోని కుకీ ప్రాబల్య థొవాయ్ గ్రామంలో శుక్రవారం ఈ ఘటన చోటుచేసుకుంది. లిటాన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఈ గ్రామంలో శుక్రవారం తుపాకీ కాల్పుల శబ్దాలు వినిపించాయి. అనంతరం పోలీసు బలగాలు గ్రామంతోపాటు చుట్టుపక్కల అటవీ ప్రాంతాల్లో గాలింపు చేపట్టారు. అక్కడికి సమీపంలోని గ్రామానికి చెందిన ముగ్గురు యువకుల మృతదేహాలు వారికి కనిపించాయి. వారి శరీరాలపై గాయాలతోపాటు చేతులు నరికేసి ఉన్నాయి. వీరి వయస్సు 24–35 ఏళ్ల మధ్య ఉంటుంది. నాగాల ప్రాబల్యమున్న ఈ జిల్లాలో హింసాత్మక ఘటనలు చోటుచేసుకోవడం ఇదే మొదటిసారని పోలీసులు తెలిపారు. మణిపూర్‌లో మెజారిటీ మెయితీల జనాభా 53 శాతం కాగా, నాగాలు, కుకీలు కలిపి 40 శాతం వరకు ఉంటారు.

లాలూ బెయిల్ రద్దుపై 25న సుప్రీంకోర్టు విచారణ

సాక్షి, న్యూఢిల్లీ: దాణా కుంభకోణానికి సంబంధించి రాష్ట్రీయ జనతాదళ్(ఆర్జేడీ) అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌కు జార్ఖండ్ హైకోర్టుఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలంటూ సీబీఐ దాఖలు చేసిన పిటిషన్‌ను ఈ నెల 25న విచారిస్తామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కేసును అత్యవసరంగా విచారించాలని సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనానికి ముందు సీబీఐ విజ్ఞప్తి చేసింది. అంగీకరించిన ధర్మాసనం ఈ నెల 25న విచారించే కేసుల జాబితాలో లాలూ కేసును చేర్చాలని రిజిస్ట్రీని ఆదేశించింది. దాణా కుంభకోణానికి సంబంధించి లాలూ యాదవ్‌పై వేర్వేరు కేసులు నమోదయ్యాయి. చైబాసా ట్రెజరీ నుంచి నిధుల విడుదల చేసిన వ్యవహారంలో రెండు కేసుల్లో శిక్షకు గురయ్యారు.

ఇరాన్ అధ్యక్షుడితో ప్రధాని మోదీ సంభాషణ

న్యూఢిల్లీ: ప్రధాని మోదీ శుక్రవారం ఇరాన్ అధ్యక్షుడు సయ్యద్ ఇబ్రహీం రైసీతో ఫోన్‌లో మాట్లాడారు. ద్వైపాక్షిక, ప్రాంతీయ అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. చాబర్ బహర్ నౌకాశ్రయాన్ని పూర్తి స్థాయిలో కనెక్టివిటీ హబ్‌గా మార్చడం సహా ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు కట్టుబడి ఉన్నట్లు వారు పునరుద్ఘాటించారు. బ్రిక్స్ విస్తరణ వంటి అంతర్జాతీయ వేదికలపై సహకారంపైనా వారు చర్చించారు. దక్షిణాఫ్రికాలో త్వరలో జరగనున్న బ్రిక్స్ శిఖరాగ్ర భేటీ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లు నేతలు పేర్కొన్నారు.



ముందస్తు ఎంపిక వెనుక?

ఎన్నికల షెడ్యూల్ విడుదల కాకముందే అభ్యర్థుల ఖరారు

మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో ఆదివాసీ ప్రాంతాలపై బీజేపీ గురి

బలహీనంగా ఉన్న స్థానాల్లో బలం పెంచుకునే వ్యూహం

ఇంకా ఎన్నికల వేడి రాజుకోలేదు..
నోటిఫికేషన్ నగారా మోగలేదు
అయినా బీజేపీ అయిదు రాష్ట్రాల ఎన్నికల కసరత్తు ముందుగానే ప్రారంభించింది.
మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల తొలి విడత అభ్యర్థుల జాబితా వెల్లడించింది.
కమలనాథులకు ఎందుకీ తొందర?
అభ్యర్థుల ఎంపిక వెనుక వ్యూహమేంటి?

భారతీయ జనతా పార్టీ గతంలో ఎన్నడూ లేని విధంగా ఎన్నికల షెడ్యూల్ విడుదల కాకముందే మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో అభ్యర్థుల్ని ప్రకటించి అసెంబ్లీ ఎన్నికల సమర శంఖాన్ని పూరించింది. మధ్యప్రదేశ్‌లో 39 మందితో, ఛత్తీస్‌గఢ్‌లో 21 మందితో తొలిజాబితా విడుదల చేసి ప్రత్యర్థి పార్టీల్లో ఎన్నికల వేడి పెంచింది. వచ్చే ఏడాది జరిగే లోక్ సభ ఎన్నికలకు సెమీఫైనల్స్ గా భావించే అయిదు రాష్ట్రాల ఎన్నికల్లో (రాజస్తాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మిజోరం, తెలంగాణ) రెండు రాష్ట్రాల్లో కమలం పార్టీ ముందస్తుగా అభ్యర్థుల్ని ప్రకటించడం వెనుక దాగి ఉన్న వ్యూహంపై రాజకీయ వర్గాల్లో విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ భగేల్ ప్రాతినిధ్యం వహిస్తున్న పటాన్ నియోజకవర్గం నుంచి ఆయన సమీప బంధువు, బీజేపీ ఎంపీ విజయ్ భగేల్‌ను రంగంలోకి దింపి ఈసారి పోటీ రసవత్తరంగా ఉంటుందనే సంకేతాలు పంపింది. గతంలో ఒకసారి భూపేష్ భగేల్‌ను ఓడించిన ఘనత విజయ్‌కు ఉంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జే.పీ నడ్డా తదితరులు హాజరైన బీజేపీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సమావేశంలోనే ముందస్తుగా అభ్యర్థుల్ని ఖరారు చేయాలన్న నిర్ణయానికొచ్చారు.

సీట్లలో ఏబీసీడీ వర్గీకరణ

అభ్యర్థుల తొలి జాబితా విడుదలకు ముందు అసెంబ్లీ స్థానాలను ఏ, బీ, సీ, డీ కేటగిరీలుగా విభజించింది.

గత ఎన్నికల్లో గెలిచిన స్థానాలు - ఏ కేటగిరీ	మిశ్రమ ఫలితాలు వచ్చిన స్థానాలు - బీ కేటగిరీ
బలహీనంగా ఉన్న స్థానాలు - సీ కేటగిరీ	ఇప్పటివరకు గెలవని స్థానాలు - డీ కేటగిరీ

సీ, డీ కేటగిరీ సీట్లపై దృష్టి సారించిన కమలనాథులు ఆయా సీట్లకే తొలి జాబితా విడుదల చేశారు.

ఆదివాసీ ప్రాంతాలే గురి

మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలో ఆదివాసీల ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో ఇప్పటివరకు బీజేపీ పాగా వెయ్యలేకపోయింది. ఆ ప్రాంతాల్లో ఇప్పటికీ కాంగ్రెస్‌కే పట్టు ఉంది. వారి ఓటు బ్యాంకును కొల్లగొట్టడానికే ముందస్తుగా కసరత్తు పూర్తి చేసి బీజేపీ అభ్యర్థుల్ని ఖరారు చేసింది. ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ అభ్యర్థుల్ని ప్రకటించిన 21 స్థానాల్లో 10 ఎస్టీలకు రిజర్వ్ చేయబడినవే. ఇక మధ్యప్రదేశ్ విషయానికొస్తే 13 స్థానాలు ఎస్టీ రిజర్వ్ సీట్లు. ఆదివాసీ ప్రాంతాల్లో ఎక్కువగా ప్రచారం చేయడానికి వీలుగా అభ్యర్థుల్ని ముందుగానే ప్రకటించింది.

గత అసెంబ్లీ ఎన్నికల్లో చేదు ఫలితాలే

2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ ఎన్నికలు బీజేపీకి చేదు ఫలితాల్నే మిగిల్చాయి. ఛత్తీస్‌గఢ్‌లో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకు గాను బీజేపీ కేవలం 15 సీట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఇక మధ్యప్రదేశ్‌లో మొత్తం 230 స్థానాలకు గాను 109 స్థానాలతో రెండో స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ 114 సీట్లతో మెజార్టీకి ఒక్క సీటు దూరంలో మిగిలి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. 2020లో జ్యోతిరాదిత్య సింధియా నేతృత్వంలో కాంగ్రెస్ అసంతృప్త ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించడంతో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను సీఎం పీఠంపై కూర్చోబెట్టింది. ఈ సారి అలాంటి పరిస్థితి రాకూడదనే అభ్యర్థుల ఎంపిక కసరత్తు ముందస్తుగా మొదలు పెట్టింది.

అంతర్గత సర్వేలు ఏం చెబుతున్నాయి?

మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలో బీజేపీ అంతర్గత సర్వేలు కాస్త ఆందోళన పుట్టించేలా ఉన్నాయి. మధ్యప్రదేశ్‌లో 40% మంది సిట్టింగ్ ఎమ్మెల్యేల పనితీరుపై ప్రజల్లో అసంతృప్తి ఉందని వెల్లడైంది. ఇక ఛత్తీస్‌గఢ్‌లో 90 స్థానాలకు గాను 30 నుంచి 32 సీట్లు మాత్రమే గెలుచుకునే అవకాశముందని సర్వేలో తేలింది. ఇటీవల జరిగిన కర్ణాటక ఎన్నికల్లో ఓటమితో బీజేపీ ఇక ఏ ఒక్క రాష్ట్రాన్ని కూడా వదులుకోవడానికి సిద్ధంగా లేదు. అత్యంత కీలకమైన హిందీబెల్ట్‌లో ఒక్క రాష్ట్రంలో ఓడిపోయినా లోక్‌సభ ఎన్నికలపై ప్రభావం పడుతుందన్న ఆందోళన పార్టీ అగ్రనాయకుల్లో ఉంది.

ముందస్తు జాబితాతో మేలే


బీజేపీ అగ్రనాయకులు ఎంతో కసరత్తు చేసి తాము బలహీనంగా ఉన్న సీట్లలో అభ్యర్థుల్ని ప్రకటించారు. ''ఈసారి ఎన్నికల్లో కొత్త వ్యూహాలు అనుసరించాల్సిన అవసరం ఉంది. ముందుగా అభ్యర్థుల్ని ప్రకటించడం వ్యూహంలో భాగమే. అభ్యర్థులు నియోజకవర్గంలో ఎక్కువ సమయం కేటాయించి ప్రజలతో నేరుగా సంబంధాలు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది.''అని బీజేపీ సీనియర్ నేత ఒకరు చెప్పారు. అయితే ఇలా ముందుగా అభ్యర్థుల్ని ప్రకటించడం వల్ల రెబెల్స్ బెడద కూడా ఉంటుంది. ఆ రిస్క్ తీసుకొని మరీ కమలనాథులు ముందడుగు వేశారు. మరి ఫలితాలు ఎలా ఉంటాయో తెలుసుకోవాలంటే కొన్నాళ్లు ఆగాల్సిందే. - సాక్షి, నేషనల్ డెస్క్

దేశంలోనే మొట్టమొదటి 3డీ ప్రింటెడ్ పోస్టాఫీసు

బెంగళూరులో ప్రారంభించిన కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్



సాక్షి, బెంగళూరు: దేశంలోనే మొట్టమొదటి త్రీడీ ప్రింటెడ్ పోస్టాఫీసు బెంగళూరులో రూపుదిద్దుకుంది. కంప్యూటరైజ్డ్ 3డీ మోడల్ డ్రాయింగ్ ఇన్‌పుట్ ఆధారంగా కాంక్రీట్‌ను ఒక్కో పొరగా వేసే 3డీ ప్రింటింగ్ టెక్నాలజీని ఉపయోగించి రోబోటిక్ ప్రింటర్‌తో ఇది నిర్మితమైంది. నగరంలోని కేంబ్రిడ్జి లేఔట్‌లో 1,021 చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ.40 లక్షలు వచ్చించి, దీనిని నిర్మించారు. ఈ కొత్త పోస్టాఫీసును కేంద్ర రైల్వేలు, కమ్యూనికేషన్లు, ఎలక్ట్రానిక్స్ ఐటీ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్ శుక్రవారం ప్రారంభించారు. సంప్రదాయ విధానంలో ఇటువంటి భవన నిర్మాణానికి ఆరు నుంచి 8 నెలలవరకు పడుతుంది. కానీ, ఆధునాతన పద్ధతిలో అంతా కలిపి కేవలం 45 రోజుల్లోనే నిర్మాణం పూర్తి చేసుకుంది. 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీతో సమయం, ఖర్చు కలిసొస్తుందని అధికారులు తెలిపారు. ప్రారంభించిన వెంటనే ఈ పోస్టాఫీసులో కార్యకలాపాలు కూడా మొదలైనట్లు వారు వివరించారు. మద్రాస్ ఐఐటీ సాంకేతిక మార్గదర్శకంలో నిర్మాణ సంస్థ లార్సెన్ అండ్ టూబ్రో లిమిటెడ్ దీనిని నిర్మించింది. ఈ ప్రయత్నం స్వావలంబన భారత్ స్ఫూర్తికి నిదర్శనమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. బెంగళూరులో ప్రారంభమైన దేశంలోనే ప్రప్రథమ 3డీ ప్రింటెడ్ పోస్టాఫీసు ప్రతి భారతీయుడికీ గర్వకారణంగా నిలుస్తుందని ఆయన ఎక్స్(పూర్వపు ట్విట్టర్)లో తెలిపారు.



జాబిల్లికి చేరువగా ల్యాండర్ మాడ్యూల్

కక్ష్య దూరం తగ్గింపు ప్రక్రియ విజయవంతం

సూళ్లూరుపేట(తిరుపతి జిల్లా): చంద్రయాన్-3 మిషన్‌లో భాగంగా ల్యాండర్ మాడ్యూల్ చందమామకు మరింత చేరువగా వచ్చింది. మాడ్యూల్‌లోని ఇంధనాన్ని శుక్రవారం సాయంత్రం 4 గంటలకు స్వల్పంగా మండించి లూనార్ ఆర్బిట్‌లో కక్ష్య దూరాన్ని తగ్గించే ప్రక్రియను ఇస్రో సైంటిస్టులు విజయవంతంగా నిర్వహించారు. ప్రస్తుతం ల్యాండర్ మాడ్యూల్ చంద్రుడికి 113X157 కిలోమీటర్ల ఎత్తులో పరిభ్రమిస్తోంది. ల్యాండర్ 'విక్రమ్', రోవర్ 'ప్రజ్ఞాన్'తో కూడిన ల్యాండర్ మాడ్యూల్ ఆరోగ్యకరంగా ఉందని ఇస్రో శాస్త్రవేత్తలు ప్రకటించారు. ఈ నెల 20న తెల్లవారుజామున 2 గంటలకు రెండోసారి కక్ష్య దూరాన్ని తగ్గించే ప్రక్రియను చేపట్టనున్నారు. ల్యాండర్ మాడ్యూల్‌ను చంద్రుడికి ఇంకా దగ్గరగా తీసుకెళ్లనున్నారు. రెండో విడత కక్ష్య దూరం తగ్గింపు అనంతరం ఈ నెల 23న ల్యాండర్ మాడ్యూల్‌ను కక్ష్య దూరాన్ని క్రమంగా తగ్గించుకుంటూ చంద్రుడి ఉపరితలంపై దించే ప్రక్రియ నిర్వహిస్తారు.

చంద్రుడి ఫొటోలు పంపించిన చంద్రయాన్-3

చంద్రయాన్-3 మిషన్ చందమామకు 113 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న సమయంలో ల్యాండర్ పొజిషన్ డిటెక్షన్ కెమెరా చిత్రీకరించిన ఛాయాచిత్రాలు, వీడియోలను ఇస్రో శుక్రవారం విడుదల చేసింది. చంద్రయాన్-3 వ్యోమనౌకలోని ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి ల్యాండర్ మాడ్యూల్ విడిపోయిన తర్వాత ల్యాండర్ మాడ్యూల్‌లోని ల్యాండర్ పొజిషన్ డిటెక్షన్ కెమెరా(ఎల్‌పీడీసీ) ఆగస్టు 15న, ల్యాండర్ ఇమేజర్(ఎల్ఐ) కెమెరా-1 ఆగస్టు 17న ఈ చిత్రాలు, వీడియోలను చిత్రీకరించాయి. భూనియంత్రిత కేంద్రానికి పంపించాయి. చంద్రుడి ఉపరితలంపై మట్టి దిబ్బలు, అఖాతాలు ఈ చిత్రాల్లో స్పష్టంగా కనిపిస్తున్నాయి.

'2047 నాటికి వికాస్ భారత్' తథ్యం

ప్రధాని నరేంద్ర మోదీ ధీమా

న్యూఢిల్లీ/గాంధీనగర్: సమాన, సమ్మిళిత అభివృద్ధిని సాధించే దిశగా భారత్ వేగంగా అడుగులు వేస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఆర్థిక ప్రగతి విషయంలో భారత్ నూతన శకంలోకి ప్రవేశిస్తోందంటూ వెలువడిన పలు నివేదికలను ఆయన ప్రస్తావించారు. 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందంటూ నివేదికలు చెబుతున్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు మోదీ శుక్రవారం లింక్డ్‌ఇన్‌లో పోస్టు చేశారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థపై ఎస్‌బీఐ రీసెర్చ్, జర్నలిస్టు అనిల్ పద్మనాభన్ విడుదల చేసిన నివేదికల గురించి ప్రస్తావించారు. గత తొమ్మిదేళ్లలో ప్రజల ఆదాయం భారీగా పెరిగినట్లు ఈ నివేదికలు చెబుతున్నాయని వెల్లడించారు. ఆదాయపు పన్ను రిటర్న్‌లు(ఐటీఆర్) దాఖలు చేసేవారి సంఖ్య పెరుగుతోందని గుర్తుచేశారు. ఉత్తరప్రదేశ్‌లో 2014 జూన్‌లో 1.65 లక్షల ఐటీఆర్‌లు దాఖలు కాగా, 2023 జూన్‌లో 11.92 లక్షల ఐటీఆర్‌లు దాఖలయ్యాయని వివరించారు. మణిపూర్, మిజోరాం, నాగాలాండ్ లాంటి చిన్నరాష్ట్రాల్లోనూ ఐటీఆర్‌ల సంఖ్య తొమ్మిదేళ్లలో 20 శాతం పెరిగిందన్నారు. దేశ ఉమ్మడి ప్రయత్నాలనే కాదు, దేశ శక్తిసామర్థ్యాలను సైతం ఈ నివేదికలు బహిర్గతం చేస్తున్నాయని ప్రధానమంత్రి వివరించారు. '2047 నాటికి వికాస్ భారత్' అనే లక్ష్యాన్ని మనం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

మరో హెల్త్ ఎమర్జెన్సీకి సిద్ధం కావాలి

ప్రజల సంక్షేమం కోసం నవీన ఆవిష్కరణలను, సాంకేతికతను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలని ప్రధాని మోదీ సూచించారు. శుక్రవారం గుజరాత్ రాజధాని గాంధీనగర్‌లో జరిగిన జీ20 దేశాల ఆరోగ్య శాఖ మంత్రుల సదస్సులో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించారు. మరో ఆరోగ్య అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనేందుకు ప్రపంచం సిద్ధం కావాలని చెప్పారు. గడువు కంటే ముందే భారత్‌లో ప్రజల భాగస్వామ్యంతో క్షయవ్యాధిని(టీబీ) పూర్తిగా అరికట్టబోతున్నామన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న డిజిటల్ ఆరోగ్య కార్యక్రమాలు ఒక ఉమ్మడి వేదికపై రావాలని ఆకాంక్షించారు. డిజిటల్ విధానాలు, నూతన ఆవిష్కరణలతో ఆరోగ్య సేవలను అందుబాటులోకి తీసుకురావొచ్చని అభిప్రాయపడ్డారు. కోవిడ్ మహమ్మారి నుంచి పాఠాలు నేర్చుకోవాలని, అలాంటి ఆరోగ్య అత్యవసర పరిస్థితి తలెత్తితే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు.

ప్రజా ఉద్యమంగా అభివృద్ధి కార్యక్రమాలు



న్యూఢిల్లీ: దేశంలో అభివృద్ధి కార్యక్రమాలను ఒక ప్రజా ఉద్యమంగా నిర్వహించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బీజేపీకి చెందిన జిల్లా పంచాయతీ సభ్యులకు పిలుపునిచ్చారు. 2047 నాటికి భారత్‌ను సౌభాగ్యవంతమైన దేశంగా తీర్చిదిద్దుకోవాలని, ఇందుకోసం ప్రతి గ్రామంలో, ప్రతి తహసీల్ పరిధిలో, ప్రతి జిల్లాలో అభివృద్ధి దీపం వెలిగించాలని ఉద్బోధించారు. శుక్రవారం గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల బీజేపీ స్థానిక సంస్థల సభ్యులు పాల్గొన్న 'క్షేత్రీయ పంచాయతీరాజ్ పరిషత్' శిక్షణా కార్యక్రమంలో ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రసంగించారు. సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ అనేది కేవలం ఒక నినాదం కాదని, ప్రతిక్షణం ప్రగతి కోసం, ప్రజల కోసం పనిచేయాలని సూచించారు. ముఖ్యమంత్రిగా, తర్వాత ప్రధానమంత్రిగా తనకు ఎదురైన అనుభవాలను పంచుకున్నారు. స్థానిక సంస్థల్లో వేర్వేరు హోదాల్లో ఉన్నవారు గ్రామాలు, జిల్లాల్లో పనులను ప్రాధాన్యతాక్రమంలో చేపట్టాలని అన్నారు. ప్రజల మద్దతుతో అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతం చేయాలని వివరించారు. స్థానిక సంస్థలకు నిధుల కేటాయింపు పెరుగుతోందని, వనరుల కొరత లేదని వెల్లడించారు. గ్రాంట్ కింద గతంలో రూ.70,000 కోట్ల కేటాయింపులు జరిగేవని, ఇప్పుడు రూ.3 లక్షల కోట్లకుపైగానే ఇస్తున్నారని తెలిపారు. దేశంలో తమ ప్రభుత్వం వచ్చాక 30,000కుపైగా జిల్లా పంచాయతీ భవనాలు నిర్మించామని గుర్తుచేశారు. ఉపాధి హామీ నిధులతో పేదలకు ఉపాధి కల్పించడంతోపాటు గ్రామాల్లో ఆస్తులను సృష్టించాలని కోరారు.

'పీఎం విశ్వకర్మ'ను విజయవంతం చేయాలి

బీజేపీ స్థానిక సంస్థల సభ్యులకు శిక్షణ ఇవ్వడానికి మరిన్ని వర్క్‌షాప్‌లు నిర్వహిస్తామని ప్రధాని మోదీ చెప్పారు. ఇవి ఎన్నికల్లో గెలవడానికి కాదని, 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుకోవడానికేనని స్పష్టం చేశారు. 'పీఎం విశ్వకర్మ' పథకాన్ని విజయవంతం చేయడానికి సహకరించాలని కోరారు. గ్రామాల్లో సంప్రదాయ వృత్తిదారులను గుర్తించాలని, అర్హులతో జాబితాలు తయారు చేయాలని అన్నారు. సంప్రదాయ వృత్తిదారులు గ్రామాల ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతున్నారని ప్రశంసించారు. వారు తమ పనులను సామాజిక బాధ్యతగా నిర్వర్తిస్తున్నారని కొనియాడారు. సంప్రదాయ వృత్తిదారుల సంక్షేమం కోసం బడ్జెట్ కేటాయిస్తున్నామని తెలిపారు. పీఎం విశ్వకర్మ పథకాన్ని సెప్టెంబర్ 17న ప్రారంభిస్తామని మోదీ పునరుద్ఘాటించారు.

ప్రతి భారతీయుడూ జన్మతః హిందువే

జమ్మూకశ్మీర్ మాజీ సీఎం గులాం నబీ ఆజాద్



జమ్మూ: జమ్మూకశ్మీర్ మాజీ సీఎం, డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ ఆజాద్ పార్టీ(డీపీఏపీ) చీఫ్ గులాం నబీ ఆజాద్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దేశంలోని మెజారిటీ ముస్లింలు ఒకప్పుడు హిందువులేనని ఆయన అన్నారు. ఇందుకు ఉదాహరణ కశ్మీరేనంటూ ఆయన.. కశ్మీర్‌లోని ముస్లింలలో అత్యధికులు ఒకప్పుడు కశ్మీరీ పండిట్లేనన్నారు. మతమార్పిడుల వల్లే కశ్మీర్‌లో హిందువుల జనాభా తగ్గిపోయిందని చెప్పారు. థోడాలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాజకీయ ప్రాబల్యం కోసం మతాన్ని వాడుకోరాదన్నారు. అట్లా వాడుకునే వారు రాజకీయంగా బలహీనులని ఆయన వ్యాఖ్యానించారు. ప్రతి భారతీయుడూ పుట్టుకతో హిందువేనని వ్యాఖ్యానించారు. 'ముస్లింలలో కొందరు బయటి నుంచి వచ్చిన వారంటూ ఒక బీజేపీ నాయకుడు అన్నారు. బయటి నుంచి వచ్చిన వారు, లోపలి వారు అంటూ ఎవరూ లేరు. అందరూ ఇక్కడి వారే'అని ఆయన తెలిపారు.'1,500 ఏళ్ల క్రితం ఇస్లాం మనుగడలోకి వచ్చింది. హిందూ మతం పురాతనమైంది. కొందరు ముస్లింలు బయటి నుంచి వచ్చి ఉండొచ్చు'అని ఆయన పేర్కొన్నారు.

పేర్లు తొలగిస్తే చరిత్ర మారదు

నేషనల్ కాన్ఫరెన్స్ చీఫ్ ఫరూక్ అబ్దుల్లా



శ్రీనగర్: ప్రముఖ ప్రాంతాలు, కట్టడాలకున్న నెహ్రూ, ఇందిరాగాంధీ వంటి పేర్లను తొలగించినంత మాత్రాన చరిత్ర దాగదు, మారదని జమ్మూకశ్మీర్ మాజీ సీఎం, నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్‌సీ) చీఫ్ ఫరూక్ అబ్దుల్లా వ్యాఖ్యానించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తమ పార్టీకి చెందని ప్రతి నేత పేరును కనిపించకుండా చేస్తోందని ఆయన విమర్శించారు. అయితే, చరిత్ర ఎన్నటికీ మారదు, శాశ్వతంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. తన తండ్రి, ఎన్‌సీ వ్యవస్థాపకుడు షేక్ మహ్మద్ అబ్దుల్లాను అందరూ పిలుచుకునే షేర్ అనే పేరును 'షేర్-ఇ-కశ్మీర్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్'నుంచి అధికారులు తొలగించడంపై ఆయన పై వ్యాఖ్యలు చేశారు. 'కేంద్ర ప్రభుత్వం మొఘలుల 800 ఏళ్ల పాలనను చరిత్ర పుస్తకాల నుంచి తొలగించింది. దానర్థం వారు లేనట్లేనా? తాజ్ మహల్, ఎర్రకోట, జామా మసీదు, కుతుబ్‌మినార్.. తదితర చారిత్రక నిర్మాణాలకు కారకులెవరని చెబుతారు?, మనం, వాళ్లు శాశ్వతం కాదు. చరిత్ర శాశ్వతం, అది మారదు. ఎప్పటికీ అలాగే ఉంటుంది'అని అబ్దుల్లా పేర్కొన్నారు.

పాక్ ప్రధాని ప్రత్యేక సలహాదారుగా యాసిన్ మాలిక్ భార్య

ఇస్లామాబాద్: పాకిస్తాన్ ఆపద్ధర్మ ప్రధానమంత్రిగా ఇటీవలే పగ్గాలు చేపట్టిన అన్వరుల్ హక్ కాకర్ ప్రత్యేక సలహాదారుగా కశ్మీర్ వేర్పాటువాది యాసిన్ మాలిక్ భార్య ముషాల్ హుసేన్ మాలిక్ నియమితులయ్యారు. ఐదుగురు ప్రత్యేక సలహాదారుల పేర్లలో ఆమె ఒకరు. మానవ హక్కులు, మహిళా సాధికారతపై ప్రధాని ఆమె సలహాలు ఇవ్వనున్నారు. ఈ పదవికి జూనియర్ మంత్రి కంటే తక్కువ హోదా ఉంటుంది. పాక్ పౌరురాలైన ముషాల్ జమ్మూకశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్(జేకేఎల్ఎఫ్) చీఫ్ యాసిన్ మాలిక్‌ను 2009లో పెళ్లి చేసుకున్నారు. ముషాల్ తన కుమార్తెతో కలిసి ఇస్లామాబాద్‌లో నివసిస్తున్నారు. ఉగ్ర నిధుల కేసులో యావజ్జీవ జైలు శిక్ష పడిన యాసిన్ ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్నాడు.

ప్రకృతి వైపరీత్యాలతో 2,038 మంది మృతి

న్యూఢిల్లీ: దేశంలో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి రుతుపవనాల కారణంగా సంభవించిన వరదలు, పిడుగులు, కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో 2,038 మంది ప్రాణాలు కోల్పోయినట్లు కేంద్ర హోం శాఖ తెలిపింది. ఇందులో అత్యధికంగా బిహార్‌లో 518 మంది, ఆ తర్వాతి స్థానంలో ఉన్న హిమాచల్ ప్రదేశ్‌లో 330 మంది చనిపోయారని వివరించింది. ఏప్రిల్ 1-ఆగస్టు 17వ తేదీ మధ్య కాలంలో వర్షాలు, వరదలకు సంబంధించిన ఘటనల్లో 101 మంది జాడ తెలియకుండా పోగా 1,584 మంది గాయపడినట్లు పేర్కొంది. వర్షాలు, కొండచరియలు విరిగిపడటం, పిడుగుపాటు ఘటనలతో 335 జిల్లాలు ప్రభావితమైనట్లు తెలిపింది.

కోటాలో కొత్త ఫ్యాన్లు

ఆత్మహత్యల నిరోధానికి స్ప్రింగ్ డివైజ్ ఫ్యాన్లు • హాస్టల్స్‌ను ఆదేశించిన యంత్రాంగం



కోటా: పోటీ ప్రవేశ పరీక్షలకిచ్చే కోచింగ్‌కు ప్రసిద్ధి చెందిన రాజస్తాన్ కోటాలో విద్యార్థుల వరస ఆత్మహత్యలు అధికారుల్ని ఆందోళనకు గురి చేస్తున్నాయి. గత వారం రోజుల్లో నలుగురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపింది. దీంతో విద్యార్థుల ఆత్మహత్యల నిరోధానికి స్థానిక యంత్రాంగం నడుం బిగించింది. హాస్టల్స్, పేయింగ్ గెస్ట్ ఇళ్లలోనూ ఫ్యాన్లకి ఆత్మహత్య నిరోధక పరికరం అమర్చి తీరాలని నిబంధనలు ప్రవేశపెట్టింది. హాస్టల్స్‌లో అన్ని గదుల్లోనూ స్ప్రింగ్ డివైజ్ ఫ్యాన్లు అమర్చాలని డిప్యూటీ కమిషనర్ ఒ.పి. బంకార్ ఆదేశాలు జారీ చేశారు. ఈ స్ప్రింగ్ పరికరం ఉండడం వల్ల 20 కేజీల కంటే ఎక్కువ బరువు ఉన్నవారు ఎవరైనా ఫ్యాన్‌కు వేలాడితే వెంటనే దానికి అటాచ్ చేసి ఉన్న స్ప్రింగ్ ఊడిపోయి ఫ్యాన్ పక్కకి ఒరిగిపోతుంది. అప్పుడు ఎవరైనా ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడడం అసాధ్యం. దాంతో పాటు సైరన్ కూడా మోగుతుంది. కోటాలో ఎక్కువ మంది విద్యార్థులు ఫ్యాన్‌కే ఉరి వేసుకొని ప్రాణాలు తీసుకుంటూ ఉండడంతో అధికారులు ఈ కొత్త ఆలోచన చేశారు. గత వారంలో సమావేశమైన స్థానిక యంత్రాంగం విద్యార్థుల ఆత్మహత్య నివారణకు పలు చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. అందులో భాగంగానే సైకియాట్రిస్టులతో విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇప్పించాలని నిర్ణయించారు. ఇప్పుడు ఈ స్ప్రింగ్ సీలింగ్ ఫ్యాన్లను వెంటనే అమర్చాలని అన్ని హాస్టళ్లకు ఆదేశాలు జారీ అయ్యాయి. అయితే ఆత్మహత్యల నిరోధానికి ఈ స్ప్రింగ్ ఫ్యాన్లు ఏ విధంగానూ ఉపయోగపడవని విద్యా రంగ నిపుణులు భావిస్తున్నారు. చదువుల ఒత్తిడి తగ్గేలా చర్యలు తీసుకోవాలే తప్ప, ఇలాంటి పరిష్కారాలు శాశ్వతం కాదని వారి అభిప్రాయంగా ఉంది.

దిగొస్తున్న టమాటా ధర

సెప్టెంబర్ రెండో వారానికి కిలో రూ.30 చేరుతుందని అంచనా



సాక్షి, న్యూఢిల్లీ: నెల రోజులుగా వినియోగదారులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న టమాటా ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. టమాటా అధికంగా పండించే ఆంధ్రప్రదేశ్ సహా మహారాష్ట్ర, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, హరియాణా రాష్ట్రాల నుంచి సరఫరా పెరగడంతో ధరలు క్రమంగా దిగొస్తున్నట్లు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ వెల్లడించింది. గత జూలైలో కిలో ఏకంగా రూ.250 పలికిన టమాటా ధర ప్రస్తుతం రూ.100–120 మధ్యకు చేరుకుందని తెలిపింది. ఈ ధరలు వచ్చే సెప్టెంబర్ రెండో వారానికి సాధారణ స్థాయికి అంటే కిలో రూ.30–40కి చేరుకుంటాయని అంచనా వేసింది. మహారాష్ట్ర నాసిక్‌లోని పింపాల్‌గావ్ బస్వంత్ మార్కెట్‌కు వారం రోజులుగా టమాటా రాక ఆరు రెట్లు పెరిగిందని అధికారులు తెలిపారు. బెంగళూరు వంటి కీలక మార్కెట్లకు కూడా టమాటా సరఫరా పెరిగింది. ఢిల్లీలో మొన్నటి వరకు కిలో రూ.220గా ఉన్న టమాటా ధర శుక్రవారం రూ.100 వరకు పలికింది.

ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ఎన్నికల కమిటీలు

న్యూఢిల్లీ: ఛత్తీస్‌గఢ్‌లో అధికారాన్ని కాపాడుకోవడానికి కాంగ్రెస్ పార్టీ కసరత్తు ప్రారంభించింది. రాష్ట్ర బీజేపీ అభ్యర్థుల తొలి జాబితా ప్రకటించిన నేపథ్యంలో రేసులో వెనుకబడకుండా ఎన్నికల నిర్వహణ, మేనిఫెస్టో రూపకల్పన కోసం నాలుగు కమిటీలు నియమించింది. ఎలక్షన్ మేనిఫెస్టో కమిటీ, ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కమిటీ, క్రమశిక్షణ కమిటీ, ప్రణాళిక, వ్యూహ కమిటీల నియామకానికి శుక్రవారం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోద ముద్ర వేశారు. ఎన్నికల మేనిఫెస్టో కమిటీకి మహమ్మద్ అక్బర్ నేతృత్వం వహిస్తే శివకుమార్ దహరియా ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణ కమిటీని ఏర్పాటు చేశారు. 9 మంది తో క్రమశిక్షణ కమిటీ, 18 మందితో ప్లానింగ్ కమిటీ ఏర్పాటయ్యాయి.

'40% కమీషన్'పై న్యాయ విచారణ

కర్ణాటక ప్రభుత్వం ఆదేశం

బెంగళూరు: గత బీజేపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ప్రాజెక్టులకు 40 శాతం కమీషన్ డిమాండ్ చేశారనే ఆరోపణలపై న్యాయ విచారణ జరిపించాలని కర్ణాటక ప్రభుత్వం నిర్ణయించింది. మూడు నెలల క్రితం రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్ సర్కారు..హైకోర్టు రిటైర్డు జడ్జి జస్టిస్ నాగమోహన్ దాస్ సారథ్యంలోని కమిటీకి విచారణ బాధ్యతలను అప్పగిస్తూ శుక్రవారం ఆదేశాలిచ్చింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో 40 శాతం కమీషన్ కుంభకోణంపై విచారణ జరిపించడం కూడా ఉంది. భారీగా పనులు చేపట్టిన శాఖలపై ఈ కమిషన్ విచారణ చేపట్టనుంది. అన్ని ప్రజా పనుల్లో 40 శాతం కమీషన్ తమ నుంచి వసూలు చేస్తున్నారంటూ కర్ణాటక రాష్ట్ర కాంట్రాక్టర్ల సంఘం అప్పట్లో ప్రధానికి, సీఎంకు లేఖలు రాయడం గమనార్హం. పనులు ప్రారంభించకమునుపే 25 నుంచి 30 శాతం వరకు కమీషన్‌ను ప్రజాప్రతినిధులకు చెల్లించినట్లు కాంట్రాక్టర్లు అందులో ఆరోపించారు.

సాక్షి
హైదరాబాద్
శనివారం । 19 । ఆగస్టు । 2023



రైళ్ల నిర్వహణకు అధునాతన పిట్‌లైన్‌లు

రైళ్ల నిర్వహణ, కోచ్‌ల వాషింగ్ తదితర సేవల కోసం దక్షిణమధ్య రైల్వే అత్యాధునిక పిట్‌లైన్‌లను అందుబాటులోకి తెచ్చింది. -8లో



8 కేజీల గంజాయి స్వాధీనం

ముషీరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో గంజాయి విక్రయిస్తున్న పోలీసులు ఏడుగురిని అరెస్టు చేశారు. 8 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. -8లో

ఓటరు అవగాహనకు నేడు 5కే రన్

సాక్షి, సిటీబ్యూరో: అర్హత గల వారందరినీ ఓటరుగా నమోదు చేయించడం, పొరపాట్లు సవరించుకునేందుకు ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు తప్పులు లేని ఓటరు జాబితా తయారీ కోసం శనివారం ఉదయం 6 గంటలకు హైదరాబాద్ జిల్లా పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో 'ఐ ఓట్ ఫర్ ష్యూర్' పేరిట 5కే రన్ ఘనంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రాస్ ఈఆర్‌ఓలను ఆదేశించారు.

న్యూస్‌రీల్

కోఠి- కొండాపూర్ లేడీస్ స్పెషల్

సాక్షి, సిటీబ్యూరో: ఐటీ కారిడార్‌లలో పని చేసే మహిళా ఉద్యోగుల కోసం కోఠి నుంచి కొండాపూర్ వరకు లేడీస్ స్పెషల్ బస్సును నడపనున్నట్లు ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఈడీ వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బస్సు ప్రతి రోజు ఉదయం 8.50 గంటలకు కోఠి నుంచి బయలుదేరి లక్డీకాపూల్, మాసాబ్‌ట్యాంక్, ఎంఎల్‌ఏ కాలనీ, గుట్టలబేగంపేట్, శిల్పారామం, కొత్తగూడ క్రాస్‌రోడ్స్ తదితర ప్రాంతాల నుంచి కొండాపూర్ చేరుకుంటుంది. తిరిగి సాయంత్రం 5.45 గంటలకు కొండాపూర్ నుంచి బయలుదేరి అదే రూట్‌లో కోఠికి చేరుకుంటుంది.

జాబితాలో పేరు లేనివారు ఓటరుగా నమోదు చేసుకోవాలి



వెంకటేశ్వరకాలనీ: ఓటరు జాబితాలో తప్పులు సరిదిద్దుకోవడానికి, పేర్లు లేని వారు నమోదు చేసుకోవడానికి కేంద్ర ఎన్నికల సంఘం కల్పించిన అవకాశాన్ని నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ కోరారు. శుక్రవారం బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కు వద్ద ఏర్పాటు చేసిన ఓటరు ఎన్‌రోల్‌మెంట్ క్యాంపెయిన్ సెంటర్‌ను ఆయన పరిశీలించారు. అక్కడ వాకర్లతో మాట్లాడుతూ.. ముందుగా ఈసీఐ వెబ్‌సైట్ ద్వారా లేదా ఓటరు హెల్ప్‌లైన్ యాప్ డౌన్‌లోడ్ చేసుకొని అందులో పరిశీలన చేసుకున్న తర్వాత తప్పులను గమనిస్తూ ఫారం-8 ద్వారా ఈసీఐ వెబ్‌సైట్‌లో సవరించుకోవాలని సూచించారు. అక్కడికక్కడే ఓ మహిళా వాకర్‌తో ఓటరు హెల్ప్‌లైన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసి పరిశీలన చేయించారు. అక్టోబర్ 31 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు ముందస్తుగా ఓటు నమోదు చేసుకోవచ్చన్నారు. నగరంలోని మేజర్ పార్కులు, థీమ్ పార్కులు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో అవగాహనతో పాటు ఫారం-6,8 ఎలా పూర్తి చేయాలో వివరిస్తున్నట్లు తెలిపారు.

23న 'ఎస్కీ'లో స్పాట్ అడ్మిషన్లు

రాయదుర్గం: గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఎస్కీ)ఆధ్వర్యంలో నిర్వహించే స్కూల్ ఆఫ్ పోస్టు గ్రాడ్యుయేట్ స్టడీస్ స్పాట్ అడ్మిషన్లకు అవకాశం కల్పించాలని నిర్ణయించినట్లు శుక్రవారం 'ఎస్కీ' డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వరరావు తెలిపారు. 'ఎస్కీ' స్కూల్ ఆఫ్ పోస్టు గ్రాడ్యుయేట్ స్టడీస్(ఎస్‌పీజీఎస్) ప్రిన్సిపల్ డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యవేక్షణలో ఈ నెల 23న ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియను నిర్వహిస్తామన్నారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, ఆప్టిట్యూడ్ టెస్ట్ వివరాలతో హాజరు కావాలని ఆయన సూచించారు. మరిన్ని వివరాలకు 73373 19017.



నేడు మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్న స్టీల్ బ్రిడ్జి ఇదే..

ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం

- స్టీల్ బ్రిడ్జి ప్రారంభోత్సవ పనులను పరిశీలించిన మంత్రి తలసాని
- నేడు ప్రారంభించనున్న కేటీఆర్



స్టీల్ బ్రిడ్జి ప్రారంభోత్సవ ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతున్న మంత్రి తలసాని, ఎమ్మెల్యే

ముషీరాబాద్: ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం నగరంలో నూతన బ్రిడ్జిలను నిర్మిస్తోందని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ఇందిరాపార్కు నుంచి వీఎస్‌టీ వరకు రూ.450 కోట్ల వ్యయంతో నిర్మించిన స్టీల్ బ్రిడ్జిని శనివారం మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్న నేపథ్యంలో శుక్రవారం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ ఇతర అధికారులు ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ.. స్టీల్ బ్రిడ్జికి మాజీ మంత్రి నాయిని నర్సింహారెడ్డి పేరు పెట్టడం ఎంతో సంతోషించదగిన విషయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు, నాయిని అల్లుడు వి.శ్రీనివాస్‌రెడ్డి, ముఠా జైసింహ, జీహెచ్‌ఎంసీ ప్రాజెక్టు అధికారులు దేవానంద్, గోపాల్, రేణుక, జోనల్ కమిషనర్ రవికిరణ్, ప్రాజెక్టు సీఈ దయానంద్, ఎస్ఈ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

లైన్ ఫుల్!

మద్యం దుకాణాలకు చివరి రోజు వెల్లువలా దరఖాస్తులు

- గ్రేటర్‌లో 614 షాపులకు 31 వేలకుపైగా అర్జీలు
- సాయంత్రం 7 గంటల తర్వాత కూడా బారులు తీరిన వైనం
- దాదాపు రూ.630 కోట్ల మేరకు ఆదాయం
- మీర్‌పేట్, బడంగ్‌పేట్, శంషాబాద్, శేరిలింగంపల్లి షాపులకు డిమాండ్
- వ్యాపారులు, వాహనాలతో కిక్కిరిసిన ఎక్సైజ్ ప్రాంగణం





హిమాయత్‌సాగర్ సమీపంలోని ఎక్సైజ్ అకాడమీ గ్రౌండ్‌లో బారులుతీరిన దరఖాస్తుదారులు, కార్లు

సాక్షి, సిటీబ్యూరో: గ్రేటర్ నగరంలో మద్యం దుకాణాలకు దరఖాస్తులు వెల్లువెత్తాయి. శుక్రవారం చివరిరోజు కావడంతో దరఖాస్తుదారులు భారీ ఎత్తున పోటెత్తారు. స్వీకరణ కేంద్రాలు కిక్కిరిసిపోయాయి. సాయంత్రం 6 గంటల వరకు గడువు విధించిన నేపథ్యంలో అప్పటి వరకు క్యూలైన్‌లలో పడిగాపులు కాసిన వారి నుంచి దరఖాస్తులను తీసుకొన్నారు. దీంతో రాత్రి 8 గంటల వరకు కూడా స్వీకరణ కార్యక్రమం కొనసాగింది. ఎక్సైజ్ ప్రాంగణాల వద్ద భారీ ఎత్తున ట్రాఫిక్ రద్దీ నెలకొంది. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సాయంత్రం వరకు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలో ఉన్న 614 దుకాణాలకు సుమారు 31 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. ఒక్క రంగారెడ్డి జిల్లాలో పరిధిలోని 495 మద్యం దుకాణాలకే 25 వేలకు పైగా దరఖాస్తులు అందినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ జిల్లాల్లో శంషాబాద్, సరూర్‌నగర్ లో అత్యధిక దరఖాస్తులు వెల్లువెత్తాయి. శంషాబాద్‌లోని 100 షాపులకు సుమారు 8,749 దరఖాస్తులు రాగా, సరూర్‌నగర్‌లోని 134 దుకాణాలకు 8,883 దరఖాస్తులు అందాయి. ఈ రెండు చోట్ల ఒక్కో షాపు కోసం 80 నుంచి 90 దరఖాస్తులు రావడం గమనార్హం. మీర్‌పేట్, బడంగ్‌పేట్, శేర్‌లింగంపల్లి, కీసర, మేడ్చల్, మల్కాజిగిరి తదితర నగర శివారు ప్రాంతాల్లోని మద్యం దుకాణాలకే ఎక్కువ మంది ఆసక్తి చూపారు. మేడ్చల్‌లోని 115 దుకాణాలకు 5,950 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. సికింద్రాబాద్ ఎక్సైజ్ జిల్లాలో ఉన్న 99 దుకాణాలకు 2500కు పైగా వచ్చాయి. హైదరాబాద్ జిల్లా పరిధిలో ఉన్న 80 దుకాణాలకు సైతం అదే స్థాయిలో దరఖాస్తులు వెల్లువెత్తాయి.



శివారు దుకాణాలకే డిమాండ్ అధికం..

గ్రేటర్ పరిధిలోని 614 మద్యం దుకాణాలపై దరఖాస్తు రుసుము రూపంలోనే రూ.630 కోట్లకు పైగా ఆదాయం లభించినట్లు ఎక్సైజ్ వర్గాలు అంచనా వేశాయి. ఒక దరఖాస్తుకు రూ.2 లక్షల చొప్పున ఫీజు విధించిన సంగతి తెలిసిందే. నగరంలోని మద్యం దుకాణాల కంటే శివారు దుకాణాలకే ఎక్కువ డిమాండ్ కనిపించింది. ప్రత్యేకించి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో వేలాది మంది వ్యాపారాలు పోటీకి దిగారు.

ఇప్పటికే మద్యం దుకాణాలను నిర్వహిస్తున్న వారు కొత్త లైసెన్సుల కోసం ఎక్కువగా పోటీపడ్డారు. కొంతమంది ఒకటి కంటే ఎక్కువ దుకాణాలకు దరఖాస్తు చేయగా, మరి కొందరు ఒకటి, రెండు దుకాణాల కోసం బినామీ పేర్లపై దరఖాస్తులను దాఖలు చేశారు. మరోవైపు కొన్ని చోట్ల దరఖాస్తుదారులు ముహూర్తానికి ప్రాధాన్యమిచ్చారు. దరఖాస్తుల స్వీకరణకు ఆఖరి రోజైన శ్రావణ శుక్రవారం శుభదినంగా పాటించడంతో ఎక్కువ మంది చివరి రోజే ముందుకు వచ్చారు. దీంతో నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దరఖాస్తు స్వీకరణ కేంద్రాల వద్ద వాహనాల రాకపోకలు స్తంభించాయి. కిస్మత్‌పురాలో పెద్ద ఎత్తున రద్దీ ఏర్పడింది. దీంతో సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

గ్రేటర్‌లోని మద్యం షాపులకు అందిన దరఖాస్తులు (సుమారుగా)

ఎక్సైజ్ జిల్లా	షాపులు	దరఖాస్తులు
హైదరాబాద్	80	2,490
సికింద్రాబాద్	99	2,510
శంషాబాద్	100	8,749
సరూర్‌నగర్	134	8,883
మేడ్చల్	114	5,950
మల్కాజిగిరి	87	3,016
మొత్తం :	614	31,598 (సుమారుగా)

ఆర్టీసీ బస్సు బీభత్సం

ద్విచక్ర వాహనాన్ని.. ఢీకొని 15 అడుగులు లాక్కెళ్లిన బస్సు

- అక్కడికక్కడే పండ్ల వ్యాపారి దుర్మరణం



వెంగళరావునగర్: ద్విచక్ర వాహనంపై వెళుతున్న వ్యాపారిని అతివేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన మధురానగర్ పోలీసుస్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కార్మికనగర్‌లో నివసించే పూజారి మల్లేష్ (39) శుక్రవారం ఉదయం యథావిధిగా పండ్ల కోసం ఇంటి నుంచి వెళ్లి తిరిగి తన ద్విచక్ర వాహనంపై కార్మికనగర్ వైపు వస్తున్నాడు. రహమత్‌నగర్ చౌరస్తా వద్ద బోరబండ నుంచి సికింద్రాబాద్ వెళుతున్న ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనం వెనుక ఉన్న పండ్ల బాక్స్‌ను ఢీ కొట్టింది. దాంతో మల్లేష్ కింద పడిపోయాడు. బస్సు వాహనంతో పాటుగా అతనిని దాదాపు 15 అడుగుల దూరం వరకు లాక్కుపోయింది. ఈ సంఘటనలో మల్లేష్ తల పగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. మల్లేష్‌కు భార్య సుజాత, ముగ్గురు పిల్లలు ఉన్నారు. కాగా ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే చనిపోవడంతో బస్సులోని డ్రైవర్, కండక్టర్ బస్సును వదిలేసి పారిపోయారు. స్థానికులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. భార్య సుజాత ఫిర్యాదు మేరకు మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా డ్రైవర్ పోలీసుల అదుపులో ఉన్నట్టు సమాచారం.

త్రుటిలో తప్పించుకున్న మహిళలు...

బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన సమయంలో డ్రైవర్ పక్కన ఫుట్‌బోర్డ్‌పై వేలాడుతూ ప్రయాణిస్తున్న ఇరువురు మహిళలు సైతం కింద పడిపోయారు. అదృష్టవశాత్తు చివరిక్షణంలో తేరుకుని రోడ్డువైపునకు మరోవైపు ఒక యువతి పల్టీకొట్టి అంతలోనే లేచి పక్కకు పరిగెత్తింది. మరో మహిళ పక్కకు పడిపోయింది.



మల్లేష్ (ఫైల్)



మల్లేష్‌ను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

రైల్వే ప్రయాణికులకు సదుపాయాలు కల్పించండి

సాక్షి, సిటీబ్యూరో: రైల్వేస్టేషన్లలో ప్రయాణికులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని రైల్వే కన్సల్టేటివ్ కమిటీ సభ్యులు కోరారు. శుక్రవారం దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ 68వ డివిజనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ సమావేశం సికింద్రాబాద్‌లోని రైల్ భవన్‌లో జరిగింది. సమావేశంలో మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డితో పాటు మరో 14 మంది సభ్యులు పాల్గొన్నారు. హైదరాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ లోకేష్ వైష్ణోయ్ సమావేశానికి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా పలువురు సభ్యులు వివిధ మార్గాల్లో రైళ్లకు అదనపు హాల్టింగ్ సదుపాయం కల్పించాలని కోరారు. రైల్వేస్టేషన్లలో లిఫ్టులు, ఎస్కలేటర్లు, టాయిలెట్లు తదితర సదుపాయాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా డీఆర్ఎం మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో హైదరాబాద్ డివిజన్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసినట్లు చెప్పారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద నాంపల్లితో పాటు పలు ఎంఎంటీఎస్ స్టేషన్ల పునరభివృద్ధికి కార్యాచరణ చేపట్టినట్లు వివరించారు. సీనియర్ కమర్షియల్ మేనేజర్ వై.బాలాజి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.









ఆందోళన చేస్తున్న వారిని పీఎస్‌కు తరలిస్తున్న పోలీసులు

ధర్నాలతో దద్దరిల్లి..

పర్మనెంట్ ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు, ఆరోగ్య భద్రతకు హెల్త్ కార్డులు, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు డబుల్‌బెడ్రూం ఇళ్లు, జీహెచ్‌ఎంసీ పర్మనెంట్ ఉద్యోగులకు పాతపెన్షన్ పద్ధతి, స్వచ్ఛ ఆటోడ్రైవర్లు, కార్మికులకు ఈఎస్ఐ, ఈపీఎఫ్ సదుపాయం తదితర డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని జీహెచ్‌ఎంసీలోని వివిధ జోన్లు, సర్కిళ్ల కార్యాలయాల్లో జీహెచ్‌ఎంఈయూ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నాలు నిర్వహించారు. కాగా.. ప్రధాన కార్యాలయానికి చేరుకున్నవారిని పోలీసులు వ్యాన్లలో వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. సెక్రటేరియట్ ముట్టడికి ప్రయత్నించిన జీహెచ్‌ఎంఈయూ అధ్యక్షుడు ఊదరి గోపాల్‌ను అరెస్టు చేశారు.

– సాక్షి, సిటీబ్యూరో



ఎల్బీ నగర్ జోనల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న జీహెచ్‌ఎంసీ కార్మికులు

బెగ్గింగ్ మాఫియా గుట్టు రట్టు

- యాచకుల ముఠా లీడర్ అనిల్ అరెస్టు
- రూ.లక్షల్లో గడిస్తున్న నిందితుడు



నిందితుడు అనిల్ పవార్

బంజారాహిల్స్: వృద్ధులు, చిన్నారులతో భిక్షాటన చేయిస్తున్న బెగ్గింగ్ మాఫియా లీడర్‌ను జూబ్లీహిల్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు చెప్పిన కథనం ప్రకారం వివరాలు.. కొంత కాలంగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు, బంజారాహిల్స్ కేబీఆర్ పార్కు చౌరస్తాతో పాటు నగరంలోని ప్రధాన కూడళ్లలో యాచకుల సంఖ్య విపరీతంగా పెరిగింది. దీంతో ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. ఫిర్యాదులు అందుకున్న జీహెచ్‌ఎంసీ స్మైల్ ప్రాజెక్ట్ నిర్వాహకులు లక్ష్మి కవిత, కె. స్వప్న, సుజాతారాణి వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసుల సహకారంతో గురువారం రాత్రి జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ చౌరస్తాలలో తనిఖీలు నిర్వహించి 28 మందిని అదుపులోకి తీసుకొని పురుష యాచకులను బేగంపేట షెల్టర్ హోంలు, మహిళా యాచకులను అంబర్‌పేట సయోధ్య హోంకు తరలించారు. వీరందరిని విచారించగా కొన్నేళ్లుగా తమను కర్ణాటక గుల్బర్గా జిల్లా హడ్గిల్ హారుతి గ్రామానికి చెందిన అనిల్‌పవార్ (28) అనే వ్యక్తి పోషిస్తున్నాడని ఆయన నగరంలోని బాలానగర్, ఫతేనగర్ పార్థీవాడలో ఉంటూ సాయంత్రం కాగానే తమ వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తాడని వెల్లడించారు. దీంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం అర్ధరాత్రి పార్థీవాడలో బెగ్గింగ్ మాఫియా లీడర్ అనిల్ పవార్‌ను అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు. అనిల్ బావమరిది నౌకా కాలే కూడా ఈ బెగ్గింగ్ మాఫియాలో మరో సూత్రధారి అని.. అతడు పరారీలో ఉన్నాడని పోలీసులు తెలిపారు.

సూత్రధారి అతడేనా?

ప్రతిరోజూ సాయంత్రం 7 గంటలకు అనిల్‌తో పాటు ఆయన బావమరిది బైక్‌లపై ఆయా చౌరస్తాలకు చేరుకొని తాము నియమించుకున్న వృద్ధులు పిల్లల నుంచి యాచన ద్వారా వారు వసూలు చేసిన డబ్బులను పోగు చేసుకొని వెళ్తుంటారని వెల్లడించారు. ఒక్కో యాచకుడు రూ.6,500 నుంచి రూ.7 వేల దాకా యాచిస్తారని ఇందులో రూ. 200 వారి చేతిలో పెట్టి మిగతా మొత్తాన్ని అనిల్‌తో పాటు ఆయన బావమరిది తీసుకెళ్తుంటారని పోలీసుల దర్యాప్తులో తేలింది. పదేళ్లుగా ఈ మాఫియా నగరంలో తిష్టవేసి కొత్తవారిని యాచకులుగా రంగంలోకి దింపుతున్నారని గుర్తించారు. దేశంలో ప్రధాన నగరాల్లో బెగ్గింగ్ మాఫియాతో అనిల్ పవార్ సూత్రధారిగా పోలీసులు భావిస్తున్నారు.

నిస్సహాయులను చేస్తూ..

అప్పుడే పుట్టిన చిన్నారి నుంచి మూడేళ్ల వయసు పిల్లల వరకు తీసుకొచ్చి వారి గొంతులో డైజోఫామ్ కలిపిన కల్లును పోస్తూ మత్తులోకి దిగగానే రోడ్డు పక్కన పడుకోబెడుతూ నిస్సహాయులుగా చేస్తూ డబ్బులు యాచిస్తున్నట్లు కూడా దర్యాప్తులో తేలింది. నగరంలోని వివిధ కూడళ్లలో 200 నుంచి 300 మంది వరకు ఒక్కో యాచకుడి నుంచి నుంచి రూ.6 వేలకు పైగానే డబ్బులను పోగుచేసి అనిల్ వెళ్తుంటాడని వారికి మాత్రం రూ.200 ఇస్తుంటాడని.. ఇలా ప్రతిరోజూ రూ.2 లక్షల దాకా వసూలవుతుంటుందని దర్యాప్తులో తేలింది. ఈ సందర్భంగా నిందితులకు చెందిన రెండు బైక్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

శ్రియా.. మది దోచెనయా!



మెర్సిడెస్ బెంజ్ న్యూ జీఎల్‌సీ ప్రారంభ వేడుకలు ఎర్రమంజిల్ కాలనీలోని సిల్వర్ స్టార్ బెంజ్ షోరూంలో శుక్రవారం వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాంప్ వాక్‌లో సినీనటి శ్రియా శరణ్ సందడి చేశారు. పలువురు మోడళ్లు ర్యాంప్‌పై హొయలు పోయారు.

– పంజగుట్ట

మట్టి వినాయక ప్రతిమలపై పీసీబీ ప్రచారం



ప్రచార పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి తదితరులు

సనత్‌నగర్: 'మట్టి విగ్రహం..మహావిగ్రహం' నినాదంతో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రచార పర్వానికి దిగింది. ఈ మేరకు మట్టి వినాయక ప్రతిమలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించేలా రూపొందించిన పోస్టర్లను శుక్రవారం అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఆవిష్కరించారు. 'చెరువు మట్టి–గణపతి మట్టి' 'మట్టిని దేవుడుగా చేద్దాం–భక్తిని పూజగా అర్పిద్దాం' అంటూ పోస్టర్ల ద్వారా అవగాహన కల్పించనున్నారు. కార్యక్రమంలో సీనియర్ సోషల్ సైంటిస్ట్ ప్రసన్నకుమార్, మీడియా కో–ఆర్డినేటర్ సోమేష్‌కుమార్, ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో బీఆర్‌ఎస్ నేతల రిమాండ్

ఫిలింనగర్: పదేళ్ల పాత కక్షలను మనసులో పెట్టుకొని బీజేపీ నేత కుటుంబంపై దాడికి పాల్పడిన ఘటనలో అయిదుగురు బీఆర్‌ఎస్ నేతలను ఫిలింనగర్ పోలీసులు శుక్రవారం హత్యాయత్నం కేసులో అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వివరాల్లోకి వెళ్తే.. జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్‌లోని పద్మాలయ అంబేద్కర్ నగర్ బస్తీలో నివసించే బీజేపీ నేత రాజారాం యాదవ్‌తో ఇదే బస్తీలో నివసించే బీఆర్‌ఎస్ నేత కె.కృష్ణ బుధవారం అర్ధరాత్రి గొడవకు దిగాడు. ఇద్దరి మధ్య మాటామాటా పెరిగింది. దీంతో ఇరు వర్గాల మధ్య వాగ్వాదంతో కర్రలు, రాళ్ళు, రాడ్లతో దాడికి దిగారు. ఈ ఘటనలో కృష్ణతో పాటు ఆయన సోదరుడు, బావమరిది, అనుచరులు కర్రలతో, ఇనుపరాడ్లతో తీవ్రంగా కొట్టడంతో రాజారాం యాదవ్ బావమరిది దేవరాజ్‌తో పాటు కొడుకు ఆకాశ్, భార్య లలితకు తీవ్ర గాయాలయ్యాయి. వారంతా అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. దేవరాజ్ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. బస్తీలో 40 గజాల కమ్యూనిటీ స్థలం విషయంలో పదేళ్లుగా ఉన్న ఈ గొడవ తార స్థాయికి చేరుతున్నది. నిందితులపై ఐపీసీ సెక్షన్ 307 కింద హత్యాయత్నం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనలో పాల్గొన్న నిందితుడి కృష్ణ తల్లి జయమ్మ, భార్య పునీతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు బోరబండ, కార్మికనగర్ నుంచి ఇంక పది మంది రౌడీలు వచ్చి కర్రలతో కొట్టారని వారి కోసం పోలీసులు గాలింపు చేపట్టారు.

8 కేజీల గంజాయి స్వాధీనం

ముషీరాబాద్: బహిరంగ ప్రదేశాలు, పాత భవనాలు, బంగ్లాదేశ్ మార్కెట్, బొంతల బస్తీ, ముషీరాబాద్ తదితర ప్రాంతాలను అడ్డాగా చేసుకోని గంజాయిని సేవించడం, విక్రయిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు ముషీరాబాద్ పోలీసులు దాడి చేసి ఏడుగురిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి కాంట్రా బ్యాండ్ ఎండు గంజాయి 8 కేజీలను స్వాధీనం చేసుకున్నారు. సిద్ధిఖ్‌నగర్‌కు చెందిన అబ్దుల్ ముబషీర్ హుస్సేన్, ఇందిరానగర్‌కు చెందిన మహ్మద్ ఇష్తేకార్ ఆలీ, ఎం.సిద్ధార్థ్, ఎన్.అరవింద్‌యాదవ్, పి.రమేష్, మహాత్మనగర్‌కు చెందిన కె.మణికంఠ, బాపూజీనగర్‌కు చెందిన చర్ల మణికంఠలను పోలీసులు రిమాండ్‌కు తరలించారు.

మరో కేసులో...

గంజాయిలాంటి మత్తు పదార్థాలు సేవిస్తూ మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, కాలనీవాసులను భయభ్రాంతులకు గురిచేయడం వంటి చర్యలకు పాల్పడుతున్న 8 మందిని శుక్రవారం ముషీరాబాద్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జహంగీర్‌యాదవ్ సిబ్బందితో కలిసి భోలక్‌పూర్, రంగానగర్ ఏరియాలలో దాడి చేసి పట్టుకున్నారు. పోలీసుల పట్ల కూడా వారు దురుసుగా ప్రవర్తిస్తూ విధులకు ఆటంకం కలిగించారు. దీంతో ఎనిమిది మందిపై కేసు నమోదు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా మెజిస్ట్రేట్ లక్ష్మణ్‌రావు వారికి 15 రోజులు జైలు శిక్ష విధించారు. అరెస్టు అయిన వారిలో రంగానగర్‌కు చెందిన ఎండి ఇమ్రాన్‌ఖాన్, ఎండి అజహర్, ఎండి సైఫ్, శేఖర్ ఆసుపత్రి సమీపానికి చెందిన ముదాసిర్ హుస్సేన్, బాకారంకు చెందిన సయ్యద్ ఓవైస్, మేడిబావి బస్తీకి చెందిన పి.రాము, మహ్మద్ సలాబ్, చిక్కడపల్లికి చెందిన గణేష్‌లు ఉన్నారు.

లాడ్జి రూంలో గంజాయి స్వాధీనం

హయత్‌నగర్: ఓయో లాడ్జి రూంలో గంజాయిని ఉంచి విక్రయానికి ప్రయత్నించిన ఓ విద్యార్థిని పోలీసులు అరెస్ట్ చేసి సుమారు కిలో గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్న సంఘటన శుక్రవారం హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం...వినాయక్‌నగర్‌లోని ఓయో లాడ్జ్ రూంలో గంజాయి అమ్ముతున్నట్లు సమాచారం అందుకున్న ఎల్‌బీనగర్ ఎస్‌ఓటీ, హయత్‌నగర్ పోలీసులు శుక్రవారం తెల్లవారుఝామున లాడ్జిపై దాడి నిర్వహించారు. గడ్డల యశ్వంత్ అనే విద్యార్థిని అదుపులోకి తీసుకున్నారు. మరో నిందితుడు వంశీ పరారీలో ఉన్నాడు. నిందితుని వద్ద నుంచి 44 గంజాయి ప్యాకెట్లు, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.

మద్యం టెండర్లలో ఆరెకటికలకు ప్రాధాన్యం ఇవ్వాలి



మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

ముషీరాబాద్: మద్యం దుకాణాల టెండర్లలో ఆరె కటికల సామాజిక వర్గానికి 30 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ–డీ నుంచి బీసీ–ఏగా గుర్తిస్తూ ప్రభుత్వం వెంటనే జీవో విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆరె కటిక అభివృద్ధి సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఇందిరా పార్కు వద్ద మహాధర్నా నిర్వహించారు. ప్రొఫెసర్ కోదండరాం, ఆర్.కృష్ణయ్య, ఈటల రాజేందర్ హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2021 సంవత్సరంలో ఆరె కటిక సామాజిక వర్గానికి వైన్స్ టెండర్లలో రిజర్వేషన్లు కల్పిస్తామని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.500 కోట్ల బడ్జెట్‌ను కేటాయించాలన్నారు. కార్యక్రమంలో ఆరెకటిక అభివృద్ధి సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు భూంపల్లి అశోక్, ప్రధాన కార్యదర్శి కె.నందీశ్వర్, గౌరవ అధ్యక్షులు కాజా రాంజీ, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు నవీన్, ఉపాధ్యక్షులు నాగేష్, వెంకటేశ్వర్, రమే ష్, శ్రీనివాస్, కోశాధికారి కె.దినేష్, జాయింట్ సెక్రటరీ జి.అరుణ్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలా సాగాలి

వ్యవసాయ శాఖమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ప్లాస్టిక్ వాడకం మానవ వినాశకరం, ఆపితేనే భావితరం సురక్షితం, కాలుష్యాన్ని హరించే తారకమంత్రం చెట్టు–చెట్లు నాటడమే ప్రగతికి నిజమైన మెట్టు...అంటూ పలు పర్యావరణ నినాదాలతో కూడిన పోస్టర్లను వ్యవసాయ శాఖమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి నగరంలోని మంత్రుల గృహాల సముదాయంలో ఆవిష్కరించారు. ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ రూపొందించిన ఈ పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పర్యావరణ రక్షణకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ ఉద్యమంగా సాగాలన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ డీఎస్పీ గాంధీనారాయణ, ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్సీహెచ్ రంగయ్య, సౌత్ ఇండియన్ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షుడు శ్యామ్ కె.ఉడ్ తదితరులున్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి తదితరులు.

నీరాపై లఘుచిత్రం ఆవిష్కరణ



నీరా లఘు చిత్రాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీనివాస్ గౌడ్

గన్‌ఫౌండ్రీ: నీరా ఔషధ గుణాలు కలిగిన చక్కటి ప్రకృతి పానీయమని మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం రవీంద్రభారతిలో లఘుచిత్ర దర్శకుడు బాలాజీ దూసరి దర్శకత్వంలో రూపొందించిన నీరా డాక్యుమెంటరీ చిత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నీరాను ప్రజలకు చేరువ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, కార్పొరేషన్ల చైర్మన్లు పల్లె రవికుమార్, ఆంజనేయ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో బీసీ జెండా ఎగరాలి

జాజుల శ్రీనివాస్ గౌడ్



సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

ముషీరాబాద్: భారత దేశ తొలి బహుజన చక్రవర్తి, గోల్కొండ కోటను పరిపాలించిన సర్దార్ సర్వాయి పాపన్న మహరాజ్ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో బీసీల జెండా ఎగరాలని, బీసీలకు అధికారం దక్కేందుకు అందరూ ఏకం కావాలని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. దోమలగూడ బీసీ భవన్‌లో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విజయభాస్కర్ ఆధ్వర్యంలో సర్దార్ పాపన్న 373వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ 400 సంవత్సరాలకు పూర్వమే గడీల పాలనకు వ్యతిరేకంగా పోరాడి..గోల్కొండ కోటను కేంద్రంగా చేసుకోని సర్వాయి పాపన్న పరిపాలించారని గుర్తు చేశారు. పాపన్నను స్ఫూర్తిగా తీసుకుని నేటి తరాలు రాజకీయ పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నేత బైరి రవికృష్ణ, బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్‌గౌడ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనకాల శ్యామ్‌కురుమ తదితరులు పాల్గొన్నారు.

'థర్డ్ డిగ్రీ'పై కొనసాగుతున్న విచారణ

నాగోలు: ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్‌లో లక్ష్మి అనే గిరిజన మహిళలపై థర్డ్ డిగ్రీ ఉపయోగించి చిత్రహింసలు పెట్టిన సంఘటనలో పోలీస్ ఉన్నత అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేస్తున్నట్లు సమాచారం. ఆగస్టు 15న రాత్రి సమయంలో డ్యూటీలో ఉన్న అధికారులు ఎవరు..పెట్రోలింగ్‌కు ఎంతమంది సిబ్బంది వెళ్లారు..రాత్రి సమయంలో ఓ మహిళను ఎందుకు పోలీస్ స్టేషన్‌లో ఉంచారు..పైస్థాయి అధికారులకు సమాచారం లేకుండా ఎందుకు పోలీస్ స్టేషన్‌లో ఉంచారనే కోణాల్లో రాచకొండ పోలీస్ ఉన్నత అధికారులు విచారణ చేస్తున్నట్లు సమాచారం. లక్ష్మి వద్ద తీసుకున్న నగదు, బంగారం ఎక్కడ ఉన్నాయని అధికారులు విచారణ చేస్తున్నట్లు తెలిసింది. కాగా గిరిజన మహిళ లక్ష్మిపై థర్డ్‌డిగ్రీ ఉపయోగించిన వారిపై చర్యలు తీసుకువాలని, బాధితులకు న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కీ, బెల్లయ్య నాయక్, మల్‌రెడ్డి రాంరెడ్డి, లింగాల కిషోర్ ఇతర నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వీరు శుక్రవారం ఎల్‌బీనగర్ ఏసీపీ జానకిరెడ్డిని కలిశారు. జరిగిన సంఘటనపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

'సాక్షి' ఫొటోగ్రాఫర్లకు అవార్డులు



రాకూర్



రాజేష్‌రెడ్డి

సాక్షి, సిటీబ్యూరో: అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ ఫొటో జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శుక్రవారం రాష్ట్రస్థాయి ఫొటోగ్రఫీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో 'సాక్షి' దినపత్రిక ఫొటోగ్రాఫర్లు నోముల రాజేష్‌రెడ్డికి 2022కు గాను మూడో ప్రైజ్, 2023కు గాను ఎస్ఎస్ ఠాకూర్‌కు కన్సొలేషన్ ప్రైజ్ దక్కాయి. ఈ అవార్డులను ఆదివారం సాయంత్రం రవీంద్ర భారతిలో మంత్రి హరీశ్‌రావు చేతులమీదుగా విజేతలు అందుకోనున్నారు.

రైళ్ల నిర్వహణకు అధునాతన పిట్‌లైన్‌లు



సాక్షి, సిటీబ్యూరో: రైళ్ల నిర్వహణ, కోచ్‌ల వాషింగ్ తదితర సేవల కోసం దక్షిణమధ్యరైల్వే అత్యాధునిక పిట్‌లైన్‌లను అందుబాటులోకి తెచ్చింది. సుమారు రూ.17 కోట్లతో సికింద్రాబాద్‌లో అభివృద్ధి చేసిన పిట్‌లైన్‌లను దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డివిజన్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్, సీనియర్ రైల్వే అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు. దూరప్రాంతాల నుంచి నగరానికి చేరుకొనే రైళ్ల బోగీలను శుభ్రం చేయడంతో పాటు తిరిగి ప్రయాణానికి అనుగుణంగా సిద్ధం చేసేందుకు పిట్‌లైన్‌లు ఎంతో కీలకమైనవి. ప్రతి రోజు సుమారు 80 ఎక్స్‌ప్రెస్‌లు, మరో 100 వరకు ప్యాసింజర్ రైళ్లు సికింద్రాబాద్ నుంచి రాకపోకలు సాగిస్తాయి. ఈ క్రమంలో సికింద్రాబాద్‌కు చేరుకొని, ఇక్కడి నుంచే తిరిగి బయలుదేరే రైళ్ల నిర్వహణ కోసం ఈ ఆధునిక పిట్‌లైన్‌లను ఏర్పాటు చేశారు. గతంలో సికింద్రాబాద్ స్టేషన్‌లోని వాషింగ్ సైడింగ్ వద్ద ఉన్న పిట్ లైన్ ఆధునిక అవసరాలకు అనుగుణంగా లేకపోవడంతో రేక్ నిర్వహణలో ఇబ్బందులు ఎదురయ్యేవి.దీంతో వాషింగ్ సైడింగ్–2 వద్ద ఆధునిక ప్రమాణాలతో, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ కొత్త పిట్‌లైన్‌లను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ప్యాసింజర్ రైళ్లను సమర్థవంతంగా, సురక్షితంగా నిర్వహించేందుగా ఈ లైన్‌లు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. ఈ డిపోలో కోచింగ్ రైళ్ల ప్రాథమిక నిర్వహణ సమయంలో రేక్‌ను క్షుణ్ణంగా పరీక్షించేందుకు వీలుగా సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ మెయింటెనెన్స్ టెక్నాలజీ (సీఏఎంటిఈసీఎచ్)డిజైన్‌ల ప్రకారం వాషింగ్ సైడ్ –2 వద్ద కోచ్ నిర్వహణ సౌకర్యాన్ని ఆధునీకరించినట్లు చెప్పారు. దీంతో ఒకేసారి 26 కోచ్‌ల నిర్వహణకు అవకాశం ఉంటుంది. ప్యాసింజర్ కోచ్‌ల సరైన నిర్వహణను నిర్ధారించడానికి పిట్ లైన్ వద్ద సరైన లైటింగ్, డ్రైనేజీ సౌకర్యాలు కూడా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కోచ్ మెయింటెనెన్స్ సదుపాయాన్ని అభివృద్ధి చేసిన సికింద్రాబాద్ డివిజన్ బృందాన్ని జనరల్‌మేనేజర్ అభినందించారు.

అశ్రునయనాల మధ్య కృష్ణారావు అంత్యక్రియలు

రాయదుర్గం: సీనియర్ జర్నలిస్ట్ సీహెచ్‌వీఎం కృష్ణారావు అంత్యక్రియలను శుక్రవారం అశ్రునయనాల మధ్య రాయదుర్గంలోని వైకుంఠ మహాప్రస్థానంలో నిర్వహించారు. గచ్చిబౌలి డివిజన్ గోపన్‌పల్లి జర్నలిస్ట్ కాలనీలోని ఆయన నివాసం నుంచి ప్రత్యేక వాహనంలో వైకుంఠ మహా ప్రస్థానానికి పార్థివదేహాన్ని తరలించి తుది వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కృష్ణారావుకు భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, ఎమ్మెల్యే ఈటల రాజేందర్, మాజీ ఎంపీ కేవీపీ రాంచందర్‌రావు, మాజీ మంత్రి దగ్గుపాటి వెంకటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా సలహాదారు దేవులపల్లి అమర్, సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్‌రెడ్డి నివాళులర్పించారు. కుమారుడు కిరీటి, కుమార్తె కిన్నెర, భార్య లక్ష్మి, ఇతర కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితులు పాల్గొన్నారు.

నారాయణ కాలేజీ హాస్టల్‌లో ఉద్యోగిని ఆత్మహత్య



భవాని(ఫైల్)

మాదాపూర్: హాస్టల్ క్యాంపస్ రూంలో యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ ఎస్.తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ జిల్లా పోచంపల్లికి చెందిన చెక్కా భవాని(20) మాదాపూర్‌లోని నారాయణ జూనియర్ కాలేజ్ ప్రణవి–2 క్యాంపస్‌లో వార్డెన్‌గా విధులు నిర్వహిస్తుంది. ఉదయం 9.30 గంటల ప్రాంతంలో ఎవ్వరూ లేని సమయంలో క్యాంపస్ రూంలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.ఆత్మహత్యకు కారణాలు వెల్లడి కాలేదు. కాగా కళాశాలలో భవానిని ఒత్తిడికి గురిచేశారని, ఆమె ఆత్మహత్య చేసుకోలేదని, వారే చంపారని బంధువులు ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని కళాశాల ఎదుట ధర్నా నిర్వహించారు.

నిమ్స్‌లో ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన సదస్సు

లక్డీకాపూల్: నిజాం వైద్య విజ్ఞాన సంస్థ (నిమ్స్)లో శుక్రవారం ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన సదస్సు నిర్వహించారు. వెస్ట్ జోన్ డీసీపీ జోయల్ డేవిస్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ర్యాగింగ్ అనేది ఒక నేరం, కొంత మంది విద్యార్థులు సీనియర్స్ అనే అహంతో చేసే వికృత క్రీడ అన్నారు. ర్యాగింగ్ వల్ల అమాయకులు ప్రాణాలు కోల్పోయిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయని, కళాశాల విద్యార్థులు ర్యాగింగ్‌పై కాకుండా తమ కెరీర్‌పై దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభిలషించారు. నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప మాట్లాడుతూ గత 36 ఏళ్లుగా నిమ్స్‌లో ఎలాంటి ర్యాగింగ్ సంబంధ కేసులు నమోదు కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో పంజగుట్ట ఏసీపీ మోహన్ కుమార్, డీన్ డాక్టర్ లీజా రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

భూముల విక్రయంతో మరో రూ.120.92 కోట్లు ఆదాయం

సాక్షి, సిటీబ్యూరో: రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో ఉన్న స్థలాలకు శుక్రవారం నిర్వహించిన ఆన్‌లైన్ బిడ్డింగ్ ద్వారా రూ.120.92 కోట్ల ఆదాయం లభించింది. మూడు జిల్లాల్లో 26 చోట్ల ఉన్న 69246 చదరపు గజాలను ఆన్‌లైన్‌లో అమ్మకానికి పెట్టారు. కానీ శుక్రవారం 9 స్థలాల్లో ఉన్న 24140 స్థలాలు మాత్రమే అమ్ముడు కావడం గమనార్హం. మొత్తం 69246 గజాలపైన రూ.267.08 కోట్ల ఆదాయం లభించవచ్చునని అంచనా వేయగా, శుక్రవారం విక్రయించిన స్థలాలపైన రూ.120.92 కోట్లు లభించింది. మిగతా భూములకు మరోసారి వేలం నిర్వహించనున్నట్లు హెచ్ఎండీఏ అధికారులు తెలిపారు.

క్లుప్తంగా...

ఫర్జీ కేఫ్‌లో సంప్రదాయ రుచులతో కొత్త మెనూ

బంజారాహిల్స్: జూబ్లీహిల్స్‌లోని ఫర్జీ కేఫ్‌లో సంప్రదాయ భారతీయ రుచులను మిళితం చేస్తూ కొత్త మెనూను పరిచయం చేశారు. భారతీయ వంటకాల కలయిక, మాలిక్యులర్, గ్యాస్ట్రోనమి వంటి కలినరి పద్ధతులు, సంప్రదాయ భోజన వాతావరణం కలిగించడమే లక్ష్యంగా సరికొత్త వంటకాలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఫర్జీ కేఫ్ మేనేజింగ్ పార్ట్‌నర్ అమన్ చైనాని తెలిపారు. చెఫ్ మోమిన్ మాట్లాడుతూ... ఫర్జీ ట్విస్ట్‌తో కొత్త మెనూను అందుబాటులోకి తెచ్చామన్నారు. పాకశాస్త్ర సింఫోనీని ఇక్కడ రూపొందించడం జరిగిందన్నారు. ప్రతి వంటకం అత్యద్భుతంగా ఉంటుందని తెలిపారు. గరం మసాలా కుర్మా, లచ్చా పరాటా, కేరళ మటన్ రోస్ట్, సల్లీముర్గ్, మిర్చీ లచ్చా, రొయ్యల అల్లెపి కూర, రబ్రీ టోస్ట్, కొబ్బరి రైస్, రోస్టెడ్ నెయ్యి పలావ్, కాశ్మీర్ పులావ్ ఇక్కడ అందుబాటులో ఉంచామన్నారు.

ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ బీజేపీ రాస్తారోకో

రహమత్‌నగర్: బీఆర్‌ఎస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ జూబ్లీహిల్స్ బీజేపీ నాయకులు శుక్రవారం మైత్రీవనమ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గ కన్వీనర్ కుంభాల గంగరాజు మాట్లాడుతూ... ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రవేశపెడున్నారని.. కేసీఆర్ జిమ్మిక్కులను రాష్ట్ర ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. నాయకులు రామకృష్ణ, ప్రేమ్, కొలన్ సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షుడు కొత్త వెంకటేశ్, నేతలు రాజేష్, మోహన్, అనంత లక్ష్మీ, స్వప్న, కత్తి కృష్ణ, గాయత్రి, శరణ్‌రెడ్డి, గణేష్‌గౌడ్, సంగీత పాల్గొన్నారు.

గుండెపోటుతో హోంగార్డు మృతి



శంకర్

బంజారాహిల్స్: గుండెపోటుతో హోంగార్డు మృతి చెందిన ఘటన బంజారాహిల్స్‌పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో గత రెండున్నరేళ్లుగా శంకర్ (44) హోంగార్డుగా పనిచేస్తున్నారు. బుధవారం ఉదయం ఏసీపీతో కలిసి కారులో వెళ్తుండగా గుండె నొప్పి వచ్చింది. బంజారాహిల్స్ ఏసీపీ సుబ్బయ్య వెంటనే ఆయనను సమీపంలోని స్టార్ ఆస్పత్రిలో చేర్చారు. చికిత్స జరుగుతుండగానే శుక్రవారం ఉదయం కన్నుమూశాడు. ఆయన భౌతికకాయాన్ని బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ నరేందర్ సందర్శించి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుంటామన్నారు.

ప్రకటనలు కళకళ..

మొక్కలు విలవిల!

రోడ్డు పక్కన మరుగుదొడ్లు ● నిర్వహణ లేక నీరసించి పోతున్న దృశ్యం

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా నగరానికి మెరుగైన ర్యాంకు కోసం పచ్చదనం పరిశుభ్రతకు పెద్ద పీట వేస్తూ పారిశుద్ధ్య సమస్యను సమూలంగా దూరం చేయడానికి రోడ్ల పక్కన శౌచాలయాలు నిర్మించారు. రెండేళ్ల క్రితం జీహెచ్‌ఎంసీ సర్కిల్–17, 18 పరిధిలో అడుగడుగునా ఫుట్‌పాత్‌లపై వీటి నిర్మాణం చేపట్టారు. అయితే నిధులు కరువై నిర్వహణ భారంతో ఇవి మొదట్లోనే స్థానికులకు అందుబాటులో లేకుండా పోయాయి.



జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు రోడ్డులో ప్రకటనలతో శౌచాలయం



నిర్వహణ లేక ఎండిపోయిన వర్టికల్ గార్డెన్‌లోని మొక్కలు

బంజారాహిల్స్: పాదచారులు, వాహనదారులకు అందుబాటులో ఉండేలా వీటిని నిర్మించినట్లు ప్రకటించారు. అయితే ఎక్కడా వీటిని సరిగ్గా నిర్వహించిన సందర్భాలు కనిపించకపోవడంతో పాదచారులు వీటిని వినియోగించుకోవడానికి ముందుకు రాలేదు. ప్రకటనలకే వీటిని పరిమితం చేశారు.

- బంజారాహిల్స్ రోడ్ నెం. 2లో మూడు చోట్ల నిర్మించిన ఈ మరుగుదొడ్లు ఒక రోజు తెరిస్తే పది రోజులు మూసిఉంచుతున్నారు.
- రహదారులకు అదనపు ఆకర్షణ తీసుకురావడానికి ఈ మరుగుదొడ్లకు వర్టికల్ గార్డెన్‌ను కూడా ఏర్పాటు చేశారు. మొక్కలు నాటిన వారం రోజులకే నీళ్లు పోసే దిక్కులేకపోవడంతో అవి ఎండిపోయాయి. వీటి నిర్వహణ బాధ్యత జీహెచ్‌ఎంసీ ఏ విభాగం కిందకు వస్తుందో అధికారులకే తెలియదు.
- ఈవీడీఎం అధికారులు ఇటీవల ఈ మరుగుదొడ్లను తనిఖీలు చేశారు. అయితే ఎక్కడా ఇవి ఉపయోగించుకున్నట్లు దాఖలాలు కనిపించలేదు. ప్రకటనల నుంచి దండిగా డబ్బు వస్తుండటంతో వీటిని అధికారులే గాలికి వదిలేస్తున్నారు.
- సోమాజిగూడ, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, ఫిలింనగర్, బంజారాహిల్స్, శ్రీనగర్ కాలనీ, పంజగుట్ట ప్రాంతాల్లో నిర్మించిన మరుగుదొడ్లు 99 శాతం నిరుపయోగంగా ఉన్నాయి.
- ముఖ్యంగా బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి వద్ద ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు ఎంత మాత్రం ఉపయోగంలో లేకపోవడంతో ఇవి నిర్మించికూడా ఉపయోగం లేకుండా పోతున్నదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులు స్పందించి నిరుపయోగంగా ఉన్న ఈ మరుగుదొడ్లను నిర్వహణలోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వీటిపై సరైన నియంత్రణ ఉంటే చాలా మందికి ఉపయోగపడతాయని స్థానికులు అంటున్నారు. ఇదిలా ఉండగా నీళ్లు లేకపోవడంతో ఈ మరుగుదొడ్ల చుట్టూ దుర్గంధం పేరుకుపోయి దుర్వాసనలు స్థానికులకు నరకాన్ని చూపిస్తున్నాయి. కేబీఆర్ పార్కు వద్ద ఏర్పాటు చేసిన మరుగుదొడ్ల నుంచి దుర్గంధాన్ని నేరుగా జీహెచ్‌ఎంసీ వాక్‌వేలోకి వదులుతుండటంతో వాకర్లు ముక్కులు మూసుకొని నడవాల్సిన పరిస్థితులు తలెత్తాయి.

వసతులను సద్వినియోగం చేసుకోవాలి

- ఉజ్వల భవిష్యత్‌ను సొంతం చేసుకోవాలి
- తెలంగాణ ఇండస్ట్రియల్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వైస్ చైర్మన్, ఎండీ వెంకటనర్సింహారెడ్డి
- సైఫాబాద్ సైన్స్ కాలేజీలో హాల్ నిర్మాణానికి రూ. 1.50 కోట్లు



సమావేశంలో పాల్గొన్న ఎండీ వెంకట నర్సింహారెడ్డి తదితరులు

బంజారాహిల్స్: యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ సైఫాబాద్‌లో ఏర్పాటు చేసిన కొత్త కోర్సులను 50 కంప్యూటర్ సిస్టమ్‌ల కోసం రూ. 10 లక్షలు, వివేకానంద హాల్ నిర్మాణానికి సీఎస్‌ఆర్ నిధుల నుంచి రూ. 1.50 కోట్లు మంజూరు చేస్తున్నామని తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వైస్ చైర్మన్, ఎండీ ఇ.వెంకటనర్సింహారెడ్డి హామీ ఇచ్చారు. కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జె.లక్ష్మణ్ యక్ ఇండక్షన్ ప్రోగ్రామ్ నిర్వహించి ఈ కార్యక్రమానికి సైఫాబాద్ సైన్స్ కాలేజీ పూర్వ విద్యార్థి ఐఏఎస్ అధికారి ఇ.వెంకటనర్సింహారెడ్డిని ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాను ఇక్కడ చదువుకునే సమయంలో ఇన్ని సౌకర్యాలు లేవని కష్టపడి ఈ స్థాయికి వచ్చామని గుర్తుచేసుకున్నారు. ఇప్పుడున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు తమకన్నా మరింత ఉన్నత స్థితికి చేరుకోవాలని సూచించారు. కొత్త కోర్సులు మొదలు పెట్టినందుకు ప్రిన్సిపాల్‌ను అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నవనీత, డాక్టర్ టి.రామకృష్ణగౌడ్, డాక్టర్ ఆర్. కోటేశ్వర్‌రావు, ఎ.అశోక్ కుమార్, ఎం.డి.అమ్జద్‌అలీ, టి.విశ్వేశ్వర్, బి.నర్సింహులు తదితరులు హాజరయ్యారు.

జేహెచ్‌పీఎస్‌లో జీ-20 మాక్ సదస్సు



మాక్ జీ-20 సమ్మిట్‌లో జేహెచ్‌పీఎస్ విద్యార్థులు

ఫిలింనగర్: జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో శుక్రవారం మాక్ జీ–20 సమ్మిట్‌ను నిర్వహించారు. ప్రపంచం నెలకొంటున్న సమస్యలపై చర్చించేందుకు విద్యార్థులను సిద్ధం చేయడం ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం. దాదాపు అన్ని దేశాల్లో బహుళ, భౌగోళిక, రాజకీయ ఆర్థిక సంక్షోభాలను ఎదుర్కొంటున్న సమయంలో భారతదేశం ప్రముఖ పాత్రను ప్రదర్శించడానికి విద్యార్థులకు ఈ సదస్సు చక్కని అవకాశాన్ని కల్పించింది. భారతదేశం జీ–20 ప్రెసిడెన్సీ థీమ్ వసుధైక కుటుంబం ఒక భూమి, ఒక కుటుంబం అనే నేపథ్యంలో కొనసాగుతున్నది. ఈ సమ్మిట్‌లో భాగంగా 9–12 విద్యార్థులు 20 దేశాల ప్రతినిధులుగా వ్యవహరించి తమ అభిప్రాయాలను వ్యక్తపరిచి ప్రపంచ సమస్యలపై చర్చించారు. ఫైనాన్స్ కమిటీ, డిజిటల్ ఎకానమి, క్రిప్టో కరెన్సీ చట్టబద్ధత, మనీ లాండరింగ్‌పై దృష్టిసారించారు. వృద్ధిని ప్రోత్సహించడం, అసమానతలను తగ్గించడం, ఆర్థిక స్థిరత్వాన్ని కొనసాగించడం వంటి స్థూల ఆర్థిక ఒప్పందాలతో ఈ సదస్సు ముగిసింది. వ్యవసాయ కమిటీ, ప్రజలు, లాభం, ప్రయోజనాలు తదితర అంశాలపై చర్చించారు. జీ–20 దేశాల్లో సాంస్కృతిక ఆస్తిని పునరుద్ధరించాలని సంస్కృతి కమిటీ నిర్ణయించింది. విద్యార్థులను స్కూల్ చైర్మన్ ఎ.మురళీ ముకుంద్ అభినందిచారు. నిర్మాణాత్మక కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.

'డబుల్' ఇళ్లు ఇస్తామని మోసం



మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పంజగుట్ట: డబుల్ బెడ్‌రూం ఇళ్ల పేరుతో సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజానీకాన్ని మోసం చేస్తున్నారని, ఎంతో మంది నిరుపేదలు ఇళ్లు వస్తాయని కళ్లుకాయలు కాసేలా ఎదురు చూస్తున్నరని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు డబుల్ బెడ్‌రూం ఇండ్ల కోసం ఆ పార్టీ ఖైరతాబాద్ నియోజకవర్గ నాయకులు ఖైరతాబాద్ ప్రధాన కూడలి వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. అప్పటికే అక్కడ భారీగా మోహరించిన పోలీసులు వీరిని అడ్డుకుని వివిధ పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. ఈ సందర్భంగా చింతల మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్ రూం ఇల్లు ఇస్తామని గడచిన తొమ్మిదేళ్లుగా ప్రజలకు ఈ ప్రభుత్వం మోసం చేస్తూనే ఉందన్నారు. ప్రతి ఒక్కరికీ ఇల్లు, ప్రతి ఇంటికీ ఒక ఉద్యోగం అని అధికారంలోకి వచ్చిన బీఆర్‌ఎస్ ఏ ఒక్క పథకం అమలు చేయలేదని ధ్వజమెత్తారు. వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్‌రూం ఇల్లు ఇవ్వాలని, నిరుద్యోగ భృతి, అందరికీ దళిత బంధు, బీసీ బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కనులపండువగా బ్రహ్మోత్సవాలు



వెంగళరావునగర్: వెంగళరావునగర్ డివిజన్ జీటీఎస్ కాలనీలోని శ్రీవీరాంజనేయ భవానీశంకర అయ్యప్ప స్వామి సాయిబాబా దేవస్థానం (జీటీఎస్ టెంపుల్)లో ఈ నెల 17న ప్రారంభమైన శ్రీభవానీశంకర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు కనుల పండువగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం రాజ శ్యామలాహోమం, అనంతరం వారాహి హోమాలను ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం పూర్ణాహుతి, నీరజన మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ జరిగింది. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే గోపీనాథ్, కార్పొరేటర్ దేదీప్య విజయ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ చిన్న రమేష్ మాట్లాడుతూ... బ్రహ్మోత్సవాలు ఈ నెల 20వ తేదీ వరకు కొనసాగుతాయన్నారు. భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను ఆలయ కమిటీ సభ్యులు సి.హెచ్.శ్రీనివాస్, జి.లక్ష్మి, కిలారు నరసింహారావు, కె.వెంకటేశ్వర్లు, ఇ.కె.సత్యనారాయణ, పి.స్రవంతి, ఎక్స్ అఫీషియో మెంబర్ డి.దేవేందర్‌శర్మ పర్యవేక్షించారు.

'ఎవని పాలయ్యిందిరో తెలంగాణ' పుస్తకం ఆవిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జడ్సన్ తదితరులు

పంజగుట్ట: తెలంగాణలో జరిగిన ప్రతి దోపిడీ కల్వకుంట్ల కుటుంబం కనుసన్నల్లోనే జరిగిందని కాంగ్రెస్ నాయకుడు బక్క జడ్సన్ ఆరోపించారు. రాష్ట్రం వచ్చిన 9 సంవత్సరాల్లో వంద సాక్ష్యాలతో రూపొందించిన 'ఎవని పాలయ్యిందిరో తెలంగాణ' పుస్తకాన్ని సీనియర్ పాత్రికేయులు రఘు, శ్రావ్య, శ్రీను, మహిపాల్ యాదవ్‌లతో కలిసి శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జడ్సన్ మాట్లాడుతూ... 1200 మంది అమరులు, నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజానీకం రోడ్లపైకి వచ్చి పోరాడితే వచ్చిన తెలంగాణ ఒక్క కుటుంబం పాలయ్యిందన్నారు. గత 9 సంవత్సరాలుగా మాఫియా ప్రభుత్వం నడుస్తున్నదని ప్రజాస్వామ్య వాదులు మాట్లాడకుండా పోలీసుల వలయం ఏర్పాటు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క నయీం చనిపోయాడనుకుంటే ఇప్పుడు రాష్ట్రంలో 119 మంది నయీంలు తయారయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పుస్తకంలో నీటిపారుదల, ఇసుక, మైనింగ్, లిక్కర్, మీడియాపై దాడులు, రైతుల ఆత్మహత్యలు, హత్యలు అన్ని రంగాల్లో జరిగిన అవినీతి పొందుపర్చామని, డిజిటల్‌లో కూడా పుస్తకాన్ని అందుబాటులోకి తెస్తామన్నారు. కార్యక్రమంలో కృష్ణయాదవ్, రాజవ్వ, మురళి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోనే గుర్తింపు: సోహైల్

రహమత్‌నగర్: టీపీసీసీ మైనారిటీస్ డిక్లరేషన్ డ్రాఫ్ట్ కమిటీ సభ్యుడిగా హెచ్ఎఫ్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ మైనారిటీ విభాగం చైర్మన్ షేక్ అబ్దుల్లా సోహైల్ నియమితులయ్యారు. ఈ మేరకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. సోహైల్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలోనే మైనారిటీ సరైన గుర్తింపు లభిస్తుందన్నారు. మైనారిటీల అభివద్ధి, సంక్షేమంపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి, మైనారిటీ మేధావులు సూచనల మేరకు తగు డిక్లరేషన్‌ను రూపొందిస్తామన్నారు.

కుటుంబ పెద్దల పాత్రల్లో ఆకట్టుకున్న చిన్నారులు



ఫిలింనగర్: కుటుంబ పెద్దల పాత్రను నేటి తరానికి తెలియజేసేందుకు జూబ్లీహిల్స్ రోడ్ నెం. 45లోని భారతీయ విద్యాభవన్స్ ఆత్మకూరి రామారావు స్కూల్‌లో రెస్పాన్సిబిలిటీస్ ఆఫ్ డిఫరెంట్ ఫ్యామిలీ మెంబర్స్ థీమ్‌తో కనువిందు చేసే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రీ ప్రైమరీ, నర్సరీ విద్యార్థులు కుటుంబ పెద్దలు, ఆ కుటుంబంలోని వివిధ వ్యక్తుల వేషధారణతో ఆకట్టుకున్నారు. కుటుంబంలో వారు నిర్వహించే పాత్రను కళ్ళకు కట్టారు. కుటుంబంలో ఎవరెవరు ఏ పాత్రను పోషిస్తారో వారి బాధ్యతలు ఏంటో తెలియజేశారు. కార్యక్రమానికి ఆహూతుల నుంచి అనూహ్య స్పందన లభించింది. చిన్నారులను స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీలతా నాయర్ ప్రత్యేకంగా అభినందించారు. చిన్నారులు తమలో దాగివున్న ప్రతిభను ఈ రకంగా నిరూపించుకున్నారు.

వేడుకగా శ్రావణ పూజలు



బంజారాహిల్స్: అధిక శ్రావణ మాసం తర్వాత వచ్చిన శ్రావణ మాసంలో తొలి శుక్రవారం సందర్భంగా అమ్మవారి ఆలయాల్లో పూజలు వైభవంగా జరిగాయి. తెల్లవారుజాము నుంచే మహిళలు అమ్మవారి సన్నిధిలో శ్రావణ పూజలు నిర్వహించారు. ఫిలింనగర్‌లోని శ్రీ రాజరాజేశ్వరి దేవాలయంతో పాటు ఫిలింనగర్ దైవసన్నిధానం, శ్రీనగర్ కాలనీ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానాలకు భక్తులు పోటెత్తారు.

పాపన్నగౌడ్‌కు నివాళి

శ్రీనగర్‌కాలనీ: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని శుక్రవారం హేమావతీనగర్‌లో ఎర్రగడ్డ డివిజన్ గౌడ సంఘం నేత, కాంగ్రెస్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ రవిగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాపాన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నేతలు సత్యనారాయణగౌడ్, సురేష్‌గౌడ్, ఎర్ర కృష్ణకుమార్, సత్యగౌడ్, మధుగౌడ్, ఖాజా పాల్గొన్నారు.

పోరాట యోధుడు సర్వాయి...

రహమత్‌నగర్: నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకిస్తూ పోరాడిన సర్వాయి పాపన్న చరిత్ర పుటల్లో చిరస్మణీయంగా నిలిపిపోయారని బీఆర్‌ఎస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా శుక్రవారం బోరబండ సైట్–2లోని పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు కృష్ణమోహన్, ఇన్‌చార్జ్ సిరాజ్, నేతలు విజయ్ కుమార్, గౌడ సంఘం నాయకులు లక్ష్మణ్‌గౌడ్, దేవమణి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

వెంగళరావునగర్: నందారి 11కేవీ ఫీడర్ రోడ్–13 సబ్‌స్టేషన్ పరిధిలో జరుగుతున్న మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నందారి టెంట్‌హౌస్, అజారుద్దీన్ ఇల్లు, శ్రీకోంఢి బిల్డింగ్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని బంజారాహిల్స్ సీబీడీ ఏడీఈ శ్రీనివాస్ తెలిపారు.

- రెయిన్‌బో, బీఎస్‌ఆర్ 11కేవీ ఫీడర్లు, నిమ్స్, ప్రశాసన్‌నగర్ సబ్‌స్టేషన్ల పరిధిల్లో జరుగుతున్న మరమ్మతుల వల్ల రోడ్–10 సిగ్నల్, శ్రీకృష్ణ జ్యూవెలరీ, రత్నదీప్, రోడ్–51, 70, నంది హిల్స్, బీఎస్‌ఆర్ హిల్స్ తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు.
- ఈ–సేవ 11కేవీ, రోడ్–2 ప్రాంతాల్లో జరుగుతున్న మరమ్మతుల వల్ల మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు రోడ్–4, 7, 14, కుక్కల హాస్పిటల్, ఉడుపి హోటల్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.
- జయశంకర్‌నగర్ 11 కేవీ ఫీడర్, బోరబండ సబ్‌స్టేషన్ పరిధిలో జరుగుతున్న మరమ్మతుల వల్ల శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పద్మావతీనగర్, ఎన్‌ఆర్‌ఆర్ పురం సైట్–3 ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారని గ్రీన్‌లాండ్స్ సీబీడీ ఏడీఈ చరణ్‌సింగ్ తెలిపారు.
- గుట్టల బేగంపేట 11కేవీ ఫీడర్ బోరబండ సబ్‌స్టేషన్‌లో జరుగుతున్న మరమ్మతుల వల్ల నవభారత్‌నగర్, గుట్టల బేగంపేట ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ ఉండదని ఏడీఈ వివరించారు.

నిమ్స్‌మేలో రుణమేళాకు అనూహ్య స్పందన



ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు సూచనలిస్తున్న ప్రభుత్వ, ప్రైవేటు కంపెనీల ప్రతినిధులు

వెంగళరావునగర్: యూసుఫ్‌గూడలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (నిమ్స్ మే) కేంద్ర ప్రభుత్వ శిక్షణా సంస్థ ప్రాంగణంలో శుక్రవారం లోన్‌మేళా కార్యక్రమం జరిగింది. ఇందులో స్టేట్‌బ్యాంక్, కెనరా బ్యాంక్, ఎస్ బ్యాంక్, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ధనలక్ష్మి బ్యాంక్ తదితర బ్యాంకుల నుంచి మేనేజర్లు, ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కెనరా బ్యాంకు రీజనల్ హెడ్ బాలకృష్ణ మాట్లాడుతూ... ఇప్పటికే వేలాది మందికి రుణాలను మంజూరు చేశామన్నారు. భవిష్యత్‌లో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు రుణాలను ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. పీఎంఈజీపీ, పీఎంఎఫ్‌ఎంఈ పథకాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల నుంచి మంచి స్పందన లభించింది. దాదాపు 70 మందికి పైగా హాజరై రుణమేళాలలో వివిధ అంశాలపై ఆయా బ్యాంకుల ప్రతినిధులతో చర్చించారు. కార్యక్రమానికి నిమ్స్‌మే అసోసియేట్ ఫ్యాకల్టీ మెంబర్ వి.స్వప్న సమన్వయకర్తగా వ్యవహరించారు.

ట్రాన్స్‌జెండర్ల దౌర్జన్యం.. వ్యక్తిపైదాడి

రూ. 2 వేలు దోపిడీ

పంజగుట్ట: ట్రాన్స్ జెండర్స్ ఓ వ్యక్తిపై దాడి చేసి డబ్బులు లాక్కొన్న సంఘటన పంజగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రాజేంద్రనగర్, ఉప్పర్‌పల్లికి చెందిన షేక్ నాసర్ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఇతను ఈ నెల 17వ తేదీన మధ్యాహ్నం తన క్యాబ్‌లో ఒంటరిగా పంజగుట్ట మీదుగా వెళ్తుండగా ముగ్గురు ట్రాన్స్ జెండర్స్ ఆపి కారును రూ. 500లకు మాట్లాడుకున్నారు. కారు బేగంపేట ఫ్లైఓవర్ దిగగానే మెట్రో పిల్లర్ నెంబర్ 1414, 1413 మధ్యలో రూ. వెయ్యి ఇవ్వాలని నాసర్‌ను డిమాండ్ చేశారు. అతను తాను ఇవ్వను అని కారును మధ్యలో ఆపేశాడు. వెంటనే ట్రాన్స్‌జెండర్స్ నాసర్ ఫోన్‌ను లాక్కుని వేరేవారికి ఫోన్ చేశారు. నాసర్‌ను చెప్పులతో కొట్టడం బూతులు తిట్టడం చేస్తున్నారు. అంతలోనే ఆటోలో మరికొంతమంది వచ్చి నాసర్‌పై దాడికి దిగారు. రాయితో కొట్టడంతో నాసర్ తలకు తీవ్ర గాయమయ్యింది. అతను కిందపడిపోవడంతో అతని జేబులోంచి రూ. 2 వేలు లాక్కొని పరారయ్యారు. దాడి చేసిన ట్రాన్స్‌జెండర్స్ పేర్లు దక్ష, చారు రాథోడ్, మానిక, ఆటోలో వచ్చిన వారు రాజేష్, సతీష్ అని వారిపై చర్యలు తీసుకోవాలని గురువారం రాత్రి పంజగుట్ట పోలీసులను ఆశ్రయించాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

స్పా నిర్వాహకుడికి 18 రోజుల జైలు



వేణుపవన్

పంజగుట్ట: నిబంధనలుకు విరుద్ధంగా స్పా నడుపుతున్న ఓ వ్యక్తికి న్యాయస్థానం 18 రోజుల జైలు శిక్ష విధించింది. పోలీసుల సమాచారం మేరకు... తోట వేణు పవన్(25) అమీర్‌పేటలో నేచురల్ వెల్‌నెస్ అనే స్పా నడుపుతుంటాడు. నిబంధనలు విరుద్ధంగా స్పా నడుపుతున్నాడని పక్కా సమాచారం అందుకుని స్పా సెంటర్‌పై దాడి చేసి నిర్వాహకుడు వేణు పవన్‌ను అదుపులోకి తీసుకున్నారు. పక్కా ఆధారాలతో పదవ స్పెషల్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నిందితునికి 18 రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

బాలిక అదృశ్యం

వెంగళరావునగర్: రాత్రి వేళ ఇంట్లో నిద్రపోయిన బాలిక ఉదయాన్నే కనిపించకుండా పోయిన సంఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగుండ మండలానికి చెందిన బత్తుల నరసింహ, రజిత దంపతులు ఐదేళ్లుగా మధురానగర్‌కాలోని ఓ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్నారు. నరసింహ వాచ్‌మెన్‌గా, అతని భార్య సర్వెంట్‌గా పనులు చేస్తుండగా, వారి మైనర్ కుమార్తె యూసుఫ్‌గూడలోని ఓ దుకాణంలో సేల్స్ గర్ల్‌గా ఉద్యోగం చేస్తుంది. ఈ నెల 16న వాచ్‌మెన్ అతని భార్య వారు విధులు నిర్వహించే అపార్టుమెంట్ బాల్కనీలో నిద్రపోయారు. బాలిక ఆ కుటుంబానికి కేటాయించిన గదిలో పడుకుంది. 17వ తేదీ ఉదయం 5 గంటలకు రజిత నిద్రలేచి తమ గది వద్దకు వచ్చి చూడగా తన కుమార్తె కనిపించలేదు. విషయాన్ని భర్తకు తెలియజేసి చుట్టు పక్కల వెతికినా ఫలితం లేకుండా పోయింది. ఆమె స్నేహితులు, బంధువులు ఇళ్ల వద్ద విచారించిన అనంతరం మధురానగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

న్యూసెన్స్ కేసులో వ్యక్తికి 10 రోజుల జైలు



కె.చైతన్యవర్మ

బంజారాహిల్స్: మద్యం మత్తులో వీధుల్లో సంచరిస్తూ అసభ్యంగా ప్రవర్తిస్తూ దారినపోయేవారిని వేధింపులకు గురిచేస్తూ న్యూసెన్స్‌కు పాల్పడుతున్న యువకుడికి నాంపల్లిలోని పదవ ప్రత్యేక మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఎస్. లక్ష్మణ్‌రావు 10 రోజుల జైలు విధిస్తూ తీర్పునిచ్చారు. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. యూసుఫ్‌గూడ సమీపంలో నివసించే కె. చైతన్య వర్మ(30) ప్రైవేట్ ఉద్యోగి. కొంత కాలంగా ప్రవర్తన సరిగ్గా లేకుండా ఇష్టానుసారంగా తిరుగుతూ మద్యం మత్తులో స్థానికులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడిపై కేసు నమోదుచేసి శుక్రవారం న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. నిందితుడి తీవ్రతను గుర్తించిన న్యాయమూర్తి జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.

న్యూసెన్స్ చేసిన మహిళకు ఐదు రోజుల జైలు శిక్ష

రహమత్‌నగర్: పోలీస్‌స్టేషన్‌లో న్యూసెన్స్ చేసిన ఓ మహిళకు న్యాయస్థానం ఐదు రోజుల సాధారణ జైలు శిక్ష విధించిన సంఘటన బోరబండ పోలీస్ స్టేషన్‌లో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ కాముల్ల రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం ... బోరబండ నివాసముండే మేహర్ ఫాతీమా ఈ నెల 15 తేదీన రాత్రి 10 గంటల ప్రాంతంలో ఇంటి పక్క నివాసముండే ఖలీద్‌తో పార్కింగ్ విషయంలో గొడవ పెట్టుకుంది. రాత్రి పూట గొడవ వద్దని మధ్యవర్తిగా వచ్చిన వసీయోద్దీన్ ఇద్దరిని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోనే మేహర్ ఫాతీమా వసీయోద్దీన్‌పై కొట్టి గాయపర్చింది. 16 తేదీన ఇరువర్గాల వారు పోలీస్ స్టేషన్‌కు రాగా, మేహర్ ఫాతీమా పోలీస్ స్టేషన్‌లోనూ ఖలీద్ పట్ల దురుసుగా ప్రవర్తించి దుర్భాషలాడింది. దీంతో పోలీసులు సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసే నమోదు చేసి నాంపల్లి కోర్టులో హాజరుపర్చారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నిందితురాలు మేహర్ ఫాతీమాకు ఐదు రోజులు సాధారణ జైలు శిక్ష విధించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో న్యూసెన్స్ చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ రవికుమార్ హెచ్చరించారు.

పదేళ్లుగా పాలిటిక్స్‌లో ఉన్నా.. సీఎం పోస్టుకు సిద్ధం!

- టీడీపీతో పొత్తుపై చర్చలు జరుగుతున్నాయి: పవన్‌కళ్యాణ్
- స్టీల్ ప్లాంట్ కోసం పోరాడలేను



సాక్షి, విశాఖపట్నం: రాజకీయాల్లో తాను పదేళ్ల అనుభవం సాధించానని, అందువల్ల సీఎం పదవిని చేపట్టేందుకు సంసిద్ధంగా ఉన్నానని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రకటించారు. వారాహి యాత్ర మూడో విడత ముగింపు సందర్భంగా శుక్రవారం విశాఖలోని ఓ హోటల్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. 'ఏ రంగంలోనైనా పరిణితి చెందాలంటే కనీసం పదేళ్ల అనుభవం ఉండాలి. నాకు రాజకీయాల్లో పదేళ్ల అనుభవం వచ్చింది. సీఎం పదవికి సిద్ధమయ్యా. అయితే అదొక్కటే సరిపోదు. ఎన్నికలయ్యాక సీఎంను ఎమ్మెల్యేలు ఎన్నుకోవాలి. నాతో ఏ పార్టీలు కలిసొస్తాయన్నది ఆలోచిస్తున్నా. అందుకే ఈ ప్రక్రియలో ఓటు చీలకూడదన్నది నా అభిమతం'అని చెప్పారు. టీడీపీతో పొత్తుపై చర్చలు జరుగుతున్నట్లు వెల్లడించారు. ఎన్నికల అనంతరం ఏర్పాటయ్యేది జనసేన – బీజేపీ ప్రభుత్వమా? లేక టీడీపీ – జనసేన మిశ్రమ ప్రభుత్వమా? అన్న దానిపై తేలాల్సి ఉందన్నారు. వైఎస్సార్ సీపీ పాలనతో పోల్చుకుంటే అవినీతి, అక్రమాలు తక్కువనే ఉద్దేశంతో టీడీపీకి మద్దతిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో పోలీసు అధికారులు ప్రభుత్వాన్ని వెనకేసుకొస్తున్నారని పవన్ ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మద్యపాన నిషేధం లేదా నియంత్రణపై దృష్టి సారిస్తామన్నారు. డీ అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేసి మందుబాబులకు స్టైఫండ్ ఇస్తామని మేనిఫెస్టోలో పెడతామన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు తాను పోరాడలేనని పవన్ స్పష్టం చేశారు. ప్రధానితో గొడవలు పెట్టుకుంటే పని జరగదని తేల్చి చెప్పారు.

సమాధానం చెప్పలేక అసహనం..

అసలు 175 నియోజకవర్గాల్లో పోటీ చేయకుండా, మీ బలాన్ని చాటుకోకుండా మీరు ముఖ్యమంత్రి పదవిని ఎలా ఆశిస్తారు? అని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పకుండా పవన్ సమావేశం నుంచి నిష్క్రమించారు. వచ్చే ఎన్నికల్లో గాజువాకలో జనసేన జెండా ఎగురవేస్తామని ప్రకటించారు కదా..! మరి అక్కడి నుంచి పోటీ చేస్తారా? అని మరో విలేకరి ప్రశ్నించగా.. తర్వాత చూద్దామంటూ దాటవేశారు. ఎర్రమట్టి దిబ్బల పరిసర గ్రామాల్లో స్థలాలను టీడీపీ హయాంలోనే ల్యాండ్ పూలింగ్ ద్వారా సేకరించారని, మరి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం ఏమిటి? అని మరో విలేకరి ప్రశ్నించగా.. పవన్ సూటిగా సమాధానం చెప్పకుండా చిరాకు ప్రదర్శించారు.

'మార్గదర్శి' హ్యాండ్సప్

చందాదారులకు రూ.2 వేల కోట్లకు పైగా బకాయిలు

సాక్షి, అమరావతి: రామోజీరావు చందాదారుల సొమ్మును అక్రమంగా తమ సొంత పెట్టుబడులుగా మళ్లించడంతో మార్గదర్శి చిట్‌ఫండ్స్ ఒట్టిపోయింది. చిట్టీలు పాడిన చందాదారులకు ప్రైజ్ మనీ చెల్లించలేక ముఖం చాటేస్తోంది. ఏపీలోని 37 బ్రాంచిల పరిధిలో వేలాది మంది చందాదారులకు చిట్టీల మొత్తం బకాయి పడింది. దాంతోపాటు అక్రమ డిపాజిట్ల కాల పరిమితి ముగిసినప్పటికీ చెల్లించకపోవడం గమనార్హం. మొత్తంగా కనీసం రూ.2 వేల కోట్లకుపైగా బకాయిలు పడటంతో మార్గదర్శి దుకాణం మూత పడే పరిస్థితికి వచ్చింది. స్టాంపులు–రిజిస్ట్రేషన్లు, సీఐడీ అధికారులు ఏపీలోని 37 మార్గదర్శి చిట్‌ఫండ్స్ కార్యాలయాల్లో రెండో రోజు శుక్రవారం నిర్వహించిన సోదాల్లో ఆ సంస్థ అక్రమాలు భారీగా బయట పడుతున్నాయి. దీంతో ఈ సంస్థ ఏ క్షణంలో అయినా పేలిపోయే నీటి బుడగ అని స్పష్టమవుతోంది.

దివాలా అంచుకు మార్గదర్శి

చందాదారుల సొమ్మును రామోజీరావు కుటుంబం తమ సొంత పెట్టుబడులుగా మళ్లించడంతో మార్గదర్శి చిట్ ఫండ్స్ ఆర్థికంగా దివాలా అంచులకు చేరుకుంది. మార్గదర్శి చిట్ ఫండ్స్‌పై సీఐడీ కేసు నమోదు చేయడంతో రాష్ట్రంలో 2022 నవంబర్ నుంచి కొత్త చిట్టీ గ్రూపులు నిలిచిపోయాయి. చందాదారుల సొమ్మును మార్గదర్శి చిట్‌ఫండ్స్ చట్టానికి విరుద్ధంగా అక్రమంగా మళ్లిస్తోందన్నది స్పష్టమవడంతో కొత్తగా చిట్టీలు వేసేందుకు చందాదారులు ముందుకు రావడం లేదు. దాంతో మనీ సర్క్యులేషన్ (గొలుసుకట్టు మోసాలు) తరహాలో వ్యాపారం నిర్వహిస్తున్న రామోజీరావుకు ఊహించని ఎదురు దెబ్బ తగిలింది. నిధుల రొటేషన్ నిలిచిపోవడంతో పాత చిట్టీల చందాదారులకు చిట్టీ పాటల మొత్తం (ప్రైజ్ మనీ) చెల్లించడం తలకు మించిన భారంగా పరిణమించింది. మార్గదర్శి చిట్ ఫండ్స్ రాష్ట్రంలో దాదాపు 9 నెలలుగా తమ చందాదారులకు ప్రైజ్‌మనీ సక్రమంగా చెల్లించలేకపోతోందని స్టాంపులు– రిజిస్ట్రేషన్లు, సీఐడీ అధికారుల సోదాల్లో వెల్లడైనట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. రాష్ట్రంలో మార్గదర్శి చిట్‌ఫండ్స్‌కు 37 బ్రాంచీలు ఉన్నాయి. బ్రాంచికి సగటున 35 మంది చొప్పున చందాదారులకు చిట్టీల మొత్తం బకాయి పడింది. అంటే దాదాపు 1,300 మంది చందాదారులకు 9 నెలలుగా ప్రైజ్ మనీ చెల్లించడం లేదు. నెలకు రూ.260 కోట్ల టర్నోవర్ ఉండే మార్గదర్శి.. అందులో రూ.80 కోట్లు డివిడెండ్లుగా చెల్లించాల్సి ఉండగా.. రూ.180 కోట్ల వరకు చిట్టీ పాటల ప్రైజ్ మనీగా ఇవ్వాల్సి ఉంది. 2022 నవంబర్ నుంచి ఆ ప్రైజ్ మనీ మొత్తం సక్రమంగా చెల్లించక పోవడంతో బకాయిలు పేరుకుపోయాయి. ఆ ప్రకారం 9 నెలలకు రూ.1,620 కోట్ల వరకు బాకాయిలు పేరుకుపోయాయని సీఐడీ అధికారులు గుర్తించినట్టు తెలిసింది. 2022 నవంబర్‌కు ముందు చిట్టీలు పాడిన చందాదారులకు పూర్తిగా ప్రైజ్ మనీ చెల్లించకుండా రశీదు రూపంలో అక్రమంగా డిపాజిట్లు సేకరించింది. 4 శాతం నుంచి 5 శాతం వడ్డీ చొప్పున ఆరు నెలల నుంచి రెండేళ్ల కాల పరిమితితో అక్రమ డిపాజిట్లు సేకరించింది. కాల పరిమితి ముగిసిన ఆ రశీదు డిపాజిట్లను కూడా మార్గదర్శి చిట్‌ఫండ్స్ 9 నెలలుగా చెల్లించలేకపోతోంది. ఈ బకాయిలు కూడా కలిపి మొత్తంగా దాదాపు రూ.2 వేల కోట్ల వరకు మార్గదర్శి చిట్ ఫండ్స్ బకాయి పడినట్టు సీఐడీ అధికారుల సోదాల్లో వెలుగు చూసినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం.

ఏమండీ.. డబ్బులెప్పుడిస్తారు?

9 నెలలుగా చిట్టీ పాటల మొత్తం చెల్లించకపోవడంతో పెద్ద సంఖ్యలో చందాదారులు మార్గదర్శి చిట్‌ఫండ్స్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. వారితోపాటు మార్గదర్శి చిట్‌ఫండ్స్‌లో రశీదు రూపంలో డిపాజిట్లు చేసిన వారు కూడా తమ సొమ్ము కోసం ప్రాధేయపడుతున్నారు. 'ఏమండీ.. మీ ఇబ్బందులతో మాకు సంబంధం లేదు. మా డబ్బులు ఎప్పుడిస్తారో చెప్పండి. మీరు తప్పులు చేయబట్టే మాకీ ఇబ్బందులు'అంటూ బాధితులు నిలదీస్తున్నారు. నిబంధనల ప్రకారం మూడు ష్యూరిటీలు చూపించినా.. వారు ప్రభుత్వ ఉద్యోగులు అయినా సరే ఏవేవో కొర్రీలు వేస్తూ డబ్బులు ఇచ్చేందుకు తిరస్కరిస్తున్నారు.

ఇది నిధుల మళ్లింపు పాపం

కేంద్ర చిట్ ఫండ్స్ చట్టం–1982 ప్రకారం చందాదారుల సొమ్మును ఇతర వ్యాపారాల్లో పెట్టుబడిగా పెట్టకూడదు. చందాదారులు చెల్లించే చిట్టీ సొమ్మును సంబంధిత బ్రాంచి పరిధిలోని జాతీయ బ్యాంకులో డిపాజిట్ చేయాలి. చిట్ ఫండ్స్ సంస్థ ఏ కారణంతోనైనా ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతే చందాదారులు నష్టపోకుండా ఆ నిబంధనలు విధించారు. ఎందుకంటే అక్రమంగా పెట్టిన పెట్టుబడులు వెంటనే వెనక్కి తేవడం సాధ్యం కాదు. కానీ ఈ రెండు నిబంధనలను రామోజీరావు ఏనాడూ పట్టించుకోలేదు. మార్గదర్శి చిట్ ఫండ్స్ చందాదారులు చెల్లించిన సొమ్మును మ్యూచువల్ ఫండ్స్‌లో తమ కుటుంబ సభ్యుల పేరిట పెట్టుబడిగా పెట్టారు. దాంతోపాటు తమ కుటుంబ సంస్థలైన ఉషాకిరణ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, ఉషోదయ ఎంటర్ ప్రైజస్‌లో పెట్టుబడులుగా మళ్లించడంతో మార్గదర్శి చిట్‌ఫండ్స్ చందాదారులు నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో తెలంగాణ, కర్ణాటక, తమిళనాడుల్లోని మార్గదర్శి చిట్‌ఫండ్స్ బ్రాంచిల నుంచి నిధులను ఆంధ్రప్రదేశ్‌లోని బ్రాంచిలకు మళ్లించాలని ఆ సంస్థ భావించినట్టు సమాచారం. కాగా ఆంధ్రప్రదేశ్‌లో చందాదారులను ముంచేసినట్టుగానే తమ నిధులను కూడా అక్రమంగా మళ్లిస్తారేమోనని ఆ రాష్ట్రాల్లోని చందాదారులు ఆందోళన చెందుతున్నారు. వారు ఆ రాష్ట్రాల్లోని బ్రాంచి మేనేజర్లను తరచూ సంప్రదిస్తూ తమ చిట్టీ పాటల మొత్తం వెంటనే చెల్లించాలని స్పష్టం చేస్తున్నారు. ఏమాత్రం ఆలస్యమైనా పోలీసులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్నారు. దీంతో ఇతర రాష్ట్రాల్లో కూడా పోలీసు కేసులు నమోదైతే తట్టుకోలేమని మార్గదర్శి యాజమాన్యం బెంబేలెత్తుతోంది.

50 వేల మంది పరిస్థితి ఏమిటి?

ఏపీలోని 37 బ్రాంచిల పరిధిలో మార్గదర్శి చిట్‌ఫండ్స్‌కు 2022 నవంబర్ నాటికి దాదాపు లక్ష మంది చందాదారులు ఉండేవారు. మార్గదర్శి అక్రమాలు బయట పడటంతో ఆ తర్వాత కొత్త చిట్టీలు వేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. దీంతో 20 వేల మంది కొత్త చందాదారులు నిలిచిపోయారు. పాత చందాదారులు లక్ష మందిలో దాదాపు 50 వేల మంది చిట్టీల కాల పరిమితి ముగిసింది. మిగిలిన 50 వేల మంది చందాదారుల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. కాగా, మార్గదర్శి చిట్‌ఫండ్స్ కార్యాలయాల్లో నిర్వహించిన సోదాల్లో సీఐడీ అధికారులు కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. లెడ్జర్లు, తేదీలు లేకుండా పెద్ద సంఖ్యలో చెక్కులు, నిధుల మళ్లింపునకు సంబంధించిన ఆధారాలు, చందాదారుల బకాయిలకు సంబంధించిన పత్రాలు స్వాధీనం చేసుకున్నట్టు తెలుస్తోంది.

డిఫాల్ట్ ముసుగులో దందా

డిఫాల్ట్ చందాదారుల ముసుగులో మార్గదర్శి చిట్ ఫండ్స్ యథేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతున్నట్టు స్టాంపులు–రిజిస్ట్రేషన్ల శాఖ, సీఐడీ అధికారుల సోదాల్లో బయటపడింది. ఒక చందాదారుడు ఒక నెల చందా చెల్లించాక 8 నెలలు చందాలు చెల్లించకపోతే ఆయన/ఆమె డిఫాల్టర్ అవుతారు. అటువంటి డిఫాల్ట్ చందాదారులను చిట్టీ పాటకు అనుమతించకూడదు. కానీ 9 నెలల తర్వాత ఆ డిఫాల్ట్ చందాదారుని నుంచి బకాయి పడిన 8 నెలల చందాలకు చెక్కులు తీసుకున్నట్టుగా చూపిస్తున్నారు. ఆ చందాదారుని చిట్టీ పాటకు అనుమతిస్తున్నారు. ఆ చిట్టీ పాట ఆ చందాదారునికే వచ్చేట్టుగా చేస్తున్నారు. కానీ అసలు విషయం ఏమిటంటే... అసలు అక్కడ డిఫాల్ట్ చందాదారుని పేరిట మార్గదర్శి చిట్‌ఫండ్సే ఈ దందా నడుపుతోంది. ఎందుకంటే ఆ చందాదారు ఇచ్చినట్టు చూపిస్తున్న చెక్కులను ఎన్‌క్యాష్‌మెంట్ కోసం బ్యాంకులో జమ చేయడం లేదు. అంటే చెక్కులు ఇచ్చినట్టు చూపడం.. చిట్టీ పాటకు అనుమతించడం అంతా బోగస్ అని సీఐడీ సోదాల్లో వెల్లడైంది. ఆ ముసుగులో నల్లధనాన్ని భారీగా చలామణిలోకి తీసుకువస్తున్నారన్నది స్పష్టమైంది. మరోవైపు డిఫాల్ట్ చందాదారులను అనుమతించడంతో సక్రమంగా చందాలు చెల్లించే చందాదారులు డివిడెండ్ నష్టపోతున్నారు.

సర్కారు 'అటాచ్‌మెంట్'నిర్ణయం

అగ్రిగోల్డ్ సంస్థ తరహాలో చందాదారులకు సొమ్ము చెల్లించలేక మార్గదర్శి చిట్ ఫండ్స్ చేతులెత్తేస్తే.. వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుగానే అప్రమత్తమైంది. ఇందులో భాగంగా మార్గదర్శి చిట్ ఫండ్స్ అక్రమంగా పెట్టిన పెట్టుబడులను అటాచ్ చేసేందుకు సీఐడీకి అనుమతిచ్చింది. మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టిన రూ.1,035 కోట్లతోపాటు రామోజీరావు కుటుంబ సంస్థలైన ఉషా కిరణ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్‌లో 88.50 శాతం వాటా, ఉషోదయ ఎంటర్ ప్రైజస్‌లో 44.50 శాతం వాటాను అటాచ్ చేసేందుకు అనుమతి కోరుతూ సీఐడీ న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసింది. దాంతో మార్గదర్శి చిట్‌ఫండ్స్ ఆర్థిక పరిస్థితి కుదేలైందన్న విషయం వ్యాపార, పారిశ్రామికవర్గాలకు స్పష్టమైంది. ఇతర వ్యాపార సంస్థల నుంచి గుట్టుచప్పుడు కాకుండా నిధులు సేకరిద్దామన్న రామోజీ వ్యూహం బెడిసి కొట్టినట్టు సమాచారం.

అజేయ కల్లాం పిటిషన్‌పై రిజిస్ట్రీ అభ్యంతరాలు తోసివేత

- పిటిషన్‌కు నంబర్ కేటాయించాలని రిజిస్ట్రీకి హైకోర్టు ఆదేశం
- చెప్పని విషయాలను చెప్పినట్లు సీబీఐ అధికారి రికార్డ్ చేశారు
- వాటిని చార్జిషీట్ నుంచి తొలగించేలా ఆదేశాలివ్వండి
- హైకోర్టులో అజేయ కల్లం పిటిషన్



సాక్షి, హైదరాబాద్: మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో సీబీఐ తన వాంగ్మూలాన్ని వక్రీకరించిందని, తాను చెప్పని విషయాలను చెప్పినట్లు చార్జిషీట్‌లో పేర్కొందని, వాటిని చార్జిషీట్ నుంచి తొలగించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారు అజేయ కల్లం దాఖలు చేసిన పిటిషన్‌పై రిజిస్ట్రీ లేవనెత్తిన అభ్యంతరాలను తెలంగాణ హైకోర్టు తోసిపుచ్చింది. అజేయ కల్లం దాఖలు చేసిన పిటిషన్‌కు నంబర్ కేటాయించాలని రిజిస్ట్రీని ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. అజేయ కల్లం దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రీ అభ్యంతరాలు లేవనెత్తి, నంబర్ కూడా కేటాయించలేదు. ఈ నేపథ్యంలో అభ్యంతరాలపై విచారణ జరిపి నంబరు కేటాయించాలా వద్దా అన్న అంశాన్ని తేల్చేందుకు ఈ వ్యాజ్యాన్ని హైకోర్టు ముందుంచింది. ఈ వ్యాజ్యంపై జస్టిస్ లక్ష్మణ్ శుక్రవారం విచారణ జరిపారు. పిటిషనర్ తరఫు న్యాయవాది పూళ్ల వీర్రాజు వాదనలు వినిపించారు. '2023 ఏప్రిల్ 29న సీఆర్‌సీపీ సెక్షన్ 161 కింద అజేయ కల్లం వాంగ్మూలాన్ని సీబీఐ విచారణాధికారి వికాస్ కుమార్ నమోదు చేశారు. చార్జిషీట్‌లో మాత్రం ముఖేష్ శర్మ అనే అధికారి సంతకం చేశారు. ముఖేశ్ శర్మ ఎవరో కల్లంకు అసలు తెలియదు. విచారణాధికారి వికాస్ కుమార్ పూర్తి ఏకపక్షంగా వ్యవహరించారు. ఈ కారణంగానే దర్యాప్తు బృందం నుంచి ఆయన్ని సుప్రీం కోర్టు మార్చింది. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి నుంచి చట్టపరంగా వాంగ్మూలం నమోదు చేసే విధానం ఏమిటో వికాస్ కుమార్‌కు తెలియదు. కల్లం చెప్పని విషయాలను చెప్పినట్లు రికార్డ్ చేయడంతోపాటు చెప్పిన విషయాలను మరో అర్థం వచ్చేలా మార్చారు. అందుకే మాకు జరిగిన అన్యాయాన్ని హైకోర్టు దృష్టికి తీసుకొచ్చేందుకే ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశాం.'అని వీర్రాజు కోర్టుకు నివేదించారు. రిజిస్ట్రీ అభ్యంతరాలను తోసిపుచ్చి తమ పిటిషన్‌కు నంబర్ కేటాయించి విచారణ జరపాలని ఆయన న్యాయమూర్తిని అభ్యర్థించారు. వీర్రాజు వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి.. రిజిస్ట్రీ అభ్యంతరాలను తోసిపుచ్చారు. పిటిషన్‌కు నంబర్ కేటాయించాలని రిజిస్ట్రీని ఆదేశించారు.

సమాచారం లేకుండా విదేశాలకు శైలజ

- అందుకే లుక్‌ఔట్ నోటీసులపై ముందుకు వెళ్లాం
- తెలంగాణ హైకోర్టులో ఏపీ వాదనలు
- తదుపరి విచారణ 15కి వాయిదా

సాక్షి, హైదరాబాద్: మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్‌లో తీవ్ర అవకతవకలు, డిపాజిట్ల మళ్లింపు కేసులో ఏపీ సీఐడీ విచారణ ఎదుర్కొంటున్న ఆ సంస్థ ఎండీ శైలజా కిరణ్ దర్యాప్తు అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా విదేశాలకు వెళ్లారని ఏపీ ప్రభుత్వం తెలంగాణ హైకోర్టుకు తెలిపింది. అందుకే లుక్‌ఔట్ నోటీసుల విషయంలో తాము ముందుకు వెళ్లాల్సి వచ్చిందని వివరించింది. విచారణ సందర్భంగా సీఐ డీ ఏఎస్పీలు రాజశేఖర్‌రావు, రవికుమార్ శుక్రవారం కోర్టుకు హాజరయ్యారు. వాదనలకు కొంత సమయం కావాలని ఇరు వైపులా న్యాయవాదులు కోరడంతో హై కోర్టు తదుపరి విచారణను సెప్టెంబర్ 15కు వాయి దా వేసింది. తమపై కఠిన చర్యలు చేపట్టరాదంటూ మార్చి 21న తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ ఏపీ ప్రభుత్వం లుక్‌ఔట్ నోటీసు జారీ చేసిందని మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, శైలజా కిరణ్ వేర్వేరుగా కోర్టు ధిక్కరణ పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై న్యాయమూర్తి జస్టిస్ సురేందర్ విచారణ చేపట్టారు. అనారోగ్య కారణాలతో అదనపు డీజీపీ ఎస్.సంజయ్, అధికారిక కారణాలతో ఏపీ హోంశాఖ ముఖ్య కార్యదర్శి హరీశ్ హాజరుకాలేకపోయారని ఏపీ ప్రభుత్వ తరఫు న్యాయవాది కైలాసనాథ్ రెడ్డి తెలిపారు. ఈ పిటిషన్లకు సంబంధించి తాము కౌంటర్లు దాఖలు చేసినట్లు చెప్పారు. వాదనలు విన్న న్యాయమూర్తి విచారణను వాయిదా వేశారు.

మెరీడియన్‌లో మెగా యూనివర్సిటీ ఫెయిర్



మెరీడియన్ స్కూల్‌లో యూనివర్సిటీ ఫెయిర్‌లో వివరాలు తెలుసుకుంటున్న విద్యార్థులు

బంజారాహిల్స్: ప్రపంచంలోని 15 దేశాల్లో వంద ప్రఖ్యాత యూనివర్సిటీల్లో లభిస్తున్న కోర్సులు, స్కాలర్‌షిప్‌ల వివరాలు తెలియజేసేందుకు శుక్రవారం బంజారాహిల్స్ రోడ్ నెం7లోని మెరీడియన్ స్కూల్‌లో మెగా యూనివర్సిటీ ఫెయిర్‌ను నిర్వహించారు. మెరీడియన్ స్కూల్ సీఈవో తేజస్వి బుట్టా, ప్రిన్సిపాల్ నిషీరాణా ఈ ఫెయిర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా యూనివర్సిటీల్లో ఏ ఏ కోర్సులు అందుబాటులో ఉన్నాయి, వాటి వివరాలను ఇక్కడి విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు.

సాక్షి రియల్టీ



అనుభవం లేని సంస్థలు
ఆకాశహర్మ్యాలు!

"నిర్మాణ రంగంలో ఎలాంటి అనుభవం లేని ఓ సంస్థ కోకాపేటలో హైరైజ్ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నామని ప్రచారం చేస్తుంది. ధర చ.అ.కు రూ.6 వేలు అనేసరికి కస్టమర్లు ఎగబడి మరీ ఫ్లాట్లను కొనుగోలు చేశారు. అదిగదిగో నీ ఫ్లాట్ అంటూ ఆకాశంలో వేలు చూపిస్తూ విక్రయాలు పూర్తి చేసిందీ సంస్థ. నిర్మాణ అనుమతుల సంగతి దేవుడెరుగు అసలు ప్రాజెక్ట్ డిజైన్లే ఖరారు కాకపోవటం కొసమెరుపు. మరి కాగితాల దశలోనే ఉన్న ఈ ప్రాజెక్ట్ తుది దశకు చేరుకునేదెన్నడో?"

...వేలంలో భూమిని దక్కించుకున్న ఓ సంస్థతో కొందరు ప్రవాసులు, వ్యాపారస్తులు బృందంగా ఏర్పడి కొంత స్థలాన్ని డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ చేసుకొని సాగిస్తున్న ప్రీలాంచ్ దందా ఇదీ. వీళ్లే కాదు నిర్మాణ రంగంలో ఓనమాలు కూడా దిద్దని చాలా కంపెనీలు చేస్తున్నదిదే.

- బృందంగా ఏర్పడి భూముల కొనుగోలు
- ప్రీలాంచ్‌లోనే 100% సొమ్ము వసూలు
- ఇన్వెస్టర్లే లగ్జరీ ప్రాపర్టీల కస్టమర్లు
- దీంతో దీర్ఘకాలంలో ప్రతికూల ప్రభావం
- ప్రణాళికాబద్ధమైన అభివృద్ధితోనే స్థిరాస్తి ధరల వృద్ధి

సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్‌లో ప్రీలాంచ్ ట్రెండ్ ఎక్కువైపోయాక కస్టమర్ల కంటే ల్యాండ్ ఓనర్లే ఎక్కువైపోయారు. ప్రవాసులు, ఇతర సంస్థలతో లిమిటెడ్ లయబిలిటీ పార్ట్‌నర్‌షిప్ (ఎల్‌ఎల్‌పీ)లను ఏర్పాటు చేసి, భూములను కొంటున్నారు. డెవలపర్‌తో ఒప్పందం చేసుకొని, ప్రీలాంచ్‌లోనే విక్రయించేసి సొమ్ము చేసుకుంటున్నారు. 20–30 గజాల అవిభాజ్య స్థలం (యూడీఎస్) వచ్చే అపార్ట్‌మెంట్లను కొనేందుకు కస్టమర్లు ముందుకు రాకపోవటంతో భూ యజమానులు తలలు పట్టుకుంటున్నారు. సొంతానికి ఉంచుకోలేక, విక్రయించలేక ల్యాండ్ ఓనర్లే కస్టమర్లుగా మారిపోతున్నారని ఓ డెవలపర్ తెలిపారు. నిర్మాణ అనుమతులు, రెరా నిబంధనలను పాటించకుండా బిల్డర్లు రిస్క్‌లో ఉండటమే కాకుండా సామాన్యులను కూడా రిస్క్‌లోకి లాగుతున్నారని ఓ డెవలపర్ వాపోయాడు.

రాత్రికి రాత్రి అభివృద్ధి వద్దు..

గతంలో వేలంలో పాల్గొనే బిడ్డర్‌కు అనుభవం ప్రాతిపదికగా ఉండేది కానీ ఇప్పుడు జేబులో పైసలుంటే చాలు లేకపోతే బృందంగా ఏర్పడి మరీ వేలంలో పాల్గొంటున్నారు. భూముల ధరలను కృత్రిమంగా పెంచేస్తున్నారు. దీంతో ఆదాయం రూపంలో ఖజానాకు తాత్కాలికంగా ప్రయోజనం చేకూరవచ్చు కానీ దీర్ఘకాలంలో పరిశ్రమపై, ప్రభుత్వంపై ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తుంది. పక్క రాష్ట్రాలతో పోలిస్తే చ.అ. ధరలు పెరిగితే మన రాష్ట్రానికి ఉన్న అఫర్డబులిటీ పేరు పోతుంది. స్థిరాస్తి అభివృద్ధి అనేది ప్రణాళికాబద్ధంగా జరిగితేనే కొనుగోలుదారులకు, ప్రభుత్వానికి దీర్ఘకాలిక ప్రయోజనం. రాత్రికి రాత్రే జరిగే అభివృద్ధి దీర్ఘకాలం నిలబడదు. ఎలా వచ్చిందో అలాగే కుప్పకూలిపోతుంది.

నిజమైన అభివృద్ధి అప్పుడే..

స్థిరాస్తి రంగంలో నిజమైన అభివృద్ధి జరిగేది తుది కస్టమర్లతోనే. నివాస సముదాయ విభాగం అయితే మరీనూ! పెట్టుబడిదారులు గృహాలను కొనుగోలు చేసేది లాభాల కోణంలోనే. మార్కెట్ బాగుంటే విక్రయించేసి సొమ్ము చేసుకుంటారు. లేకపోతే అద్దె రూపంలో ఆదాయాన్ని వెనకేసుకుంటారు. అదే తుది కొనుగోలుదారులైతే కేవలం నివాసం ఉండేందుకే ఇంటిని కొనుగోలు చేస్తారు. హైదరాబాద్‌లో ఈ తరహా మార్కెట్టే ఎక్కువ. అయితే ఈ మధ్యకాలంలో ప్రతి ఒక్కరూ పెట్టుబడి కోణంలోనే రెసిడెన్షియల్ సెక్టార్‌లోకి వస్తున్నారు. దీంతో మార్కెట్‌లో కృతిమ డిమాండ్, అభివృద్ధి జరిగినా.. దీర్ఘకాలంలో స్థిరాస్తి రంగంపై ప్రతికూల ప్రభావాన్ని చూపించడం ఖాయం.

నగర వార్తలు

తెలంగాణ వైద్య విధాన పరిషత్‌ను రద్దు చేయాలి

- డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీస్‌గా మార్చాలి
- వైద్య విధాన పరిషత్ జేఏసీ చైర్మన్ డాక్టర్ వినయ్‌కుమార్



వైద్య విధాన పరిషత్ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న జేఏసీ ప్రతినిధులు

సుల్తాన్‌బజార్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలో వైద్య విధాన పరిషత్‌ను వెంటనే రద్దు చేసి డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీస్‌గా మార్చాలని తెలంగాణ వైద్య విధాన పరిషత్ జేఏసీ చైర్మన్ డాక్టర్ వినయ్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం కోఠిలోని డీఎంహెచ్‌ఎస్ వద్ద వైద్య విధాన పరిషత్ పరిధిలో పనిచేస్తున్న జేఏసీ ప్రతినిధులు జోరు వానలో ధర్నాను నిర్వహించారు. వైద్య విధాన పరిషత్‌ను రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆ సమయంలో వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్ రావడంతో ఆయనకు జేఏసీ ప్రతినిధులు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ నెల 31వ తేదీలోపు సమస్యలను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇవ్వడంతో జేఏసీ ప్రతినిధులు ధర్నాను విరమించారు. అనంతరం జేఏసీ చైర్మన్ డాక్టర్ వినయ్‌కుమార్, కో చైర్మన్ రావూఫ్ మాట్లాడుతూ... వైద్య విధాన పరిషత్ ఉద్యోగులకు 10వ పద్దు కింద ట్రెజరీ ద్వారా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 317 జీఓను వెంటనే అమలు చేయాలని, లేదా 317 జీఓతో సంబంధం లేకుండా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. వైద్య విధాన పరిషత్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు 1వ తేదీన జీతాలు చెల్లించి పీఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. వైద్య విధాన పరిషత్‌ను ప్రభుత్వం గుర్తించాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లో తమ సమస్యలపై ప్రభుత్వం సానుకూల ప్రకటన చేయకపోతే సమ్మె సైరన్ మ్రోగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ మల్లయ్య, ప్రతినిధులు బైరపాక శ్రీనివాస్, పెద్ద ఎత్తున జేఏసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఓఆర్‌ఆర్‌తో జాతీయ రహదారుల అనుసంధానం

- టీఎస్ఐఐసీ ఎండీ వెంకట్ నర్సింహారెడ్డి
- హైటెక్స్‌లో ఇంటర్నేషనల్ మెషిన్ టూల్ ఇంజినీరింగ్ ఎక్స్‌పో ప్రారంభం



మాదాపూర్: తెలంగాణ ప్రభుత్వం అన్ని రంగాల అభివృద్ధిపై దృష్టి సారిస్తోందని టీఎస్ఐఐసీ ఎండీ ఇ.వెంకట్ నర్సింహారెడ్డి పేర్కొన్నారు. మాదాపూర్‌లోని హైటెక్స్‌లో శుక్రవారం నాలుగు రోజుల పాటు నిర్వహించనున్న హైదరాబాద్ ఇంటర్నేషనల్ మెషిన్ టూల్ ఇంజినీరింగ్ ఎక్స్‌పో (హిమ్‌టెక్స్), ఇండియా ప్రాసెస్ ఎక్స్‌పో కాన్ఫరెన్స్ (ఐపీఈసీ) రెండు ప్రదర్శనలను టీఎస్ఐఐసీ ఎండీ వెంకట్ నర్సింహారెడ్డి, ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, ఎల్అండ్‌టీ మెట్రోరైల్ లిమిటెడ్ చీఫ్ అపరేటింగ్ ఆఫీసర్ సుధీర్ చిప్లుంకర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా వెంకట్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ... రీజనల్ రింగ్ రోడ్డు కోసం భూసేకరణ కొనసాగుతోందన్నారు. రాబోయే మూడు నాలుగేళ్లలో ఒక నిర్దిష్ట రూపాన్ని తీసుకొస్తామన్నారు. హైదరాబాద్ మెట్రోరైల్ ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్టు వచ్చే నెలలో ప్రారంభం కానుందని, ఔటర్ రింగ్ రోడ్డను జాతీయ రహదారులతో అనుసంధానం చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుందన్నారు. రెండు జాతీయ రహదారులు కశ్మీర్ నుంచి కన్యాకుమారి, నాగ్‌పూర్ నుంచి బెంగుళూరు వరకు నగరం గుండా వెళతాయన్నారు. ఓఆర్ఆర్ పక్కన ప్రాంతీయ రింగు రోడ్డు కూడా వస్తుందన్నారు. నగరానికి ఉత్తరం వైపున మరో విమానాశ్రయం అవసరమని ఆయన తెలిపారు. 285 హిమ్‌టెక్, ఐపీఈసీ ఎగ్జిబిటర్లలో 85 మంది ఎగ్జిబిటర్లకు ఎంఎస్ఎంఈ పరిశ్రమ నిధుల మద్దతును అందించిందని చంద్రశేఖర్ తెలిపారు. ఒక్కో యూనిట్‌కు రూ. 1.5 లక్షల వరకు మద్దతు లభించిందన్నారు. ఎల్అండ్‌టీ హైదరాబాద్‌లో రూ. 18,000 కోట్లమేర పెట్టుబడి పెట్టిందన్నారు. రెండు ఎక్స్‌పోలలో 285 ఎగ్జిబిటర్లు 13 వేర్వేరు దేశాల నుంచి ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నట్టు తెలిపారు. ప్రదర్శనలో మెషిన్‌టూల్స్, మెషిన్ టూల్ యాక్సెసరీస్, కట్టింగ్ టూల్స్, హైడ్రాలిక్స్, న్యూమాటిక్స్, మెటీరియల్ హ్యాండ్‌లింగ్ ఎక్విప్‌మెంట్ మెట్రాలజీ సొల్యూషన్స్, జనరల్ ఇంజినీరింగ్ ప్రొడక్ట్స్‌లను ప్రదర్శనలో ఉంచారు. కార్యక్రమంలో పలు కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ స్క్వాష్ క్లోజ్డ్ చాంపియన్‌షిప్ టోర్నీ షురూ

- ఈ నెల 20 వరకు హైటెక్ ఎరీనాలో పోటీలు



లక్డీకాపూల్: తెలంగాణ స్క్వాష్ క్లోజ్డ్ చాంపియన్ షిప్ పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ నెల 20 వరకు హైదరాబాద్‌లోని గేమ్‌పాయింట్ హైటెక్ ఎరీనాలో జరిగే ఈ టోర్నీలో దాదాపు 100 మంది క్రీడాకారులు ఎనిమిది విభాగాల్లో టైటిళ్ల కోసం పోటీ పడుతున్నారు. గేమ్‌పాయింట్‌తో కలిసి తెలంగాణ స్క్వాష్ రాకెట్స్ అసోసియేషన్ నిర్వహిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చాంపియన్‌షిప్‌లో రాష్ట్రంలోని అగ్రశ్రేణి జూనియర్ ప్లేయర్లు తనుజ్ రెడ్డి పులి, అర్నా ద్వివేది, సాన్వి శ్రీతో పాటు పురుషుల, మహిళల టాప్ ర్యాంకర్లు రోహన్ ఆర్యగోండి, ఐశ్వర్య పయ్యన్ బరిలో ఉన్నారు. బాలుర అండర్–11, అండర్–13, అండర్–15, బాలికల అండర్–13, పురుషులు, మహిళల విభాగాల్లో పోటీలు నిర్వహిస్తారు. పురుషుల 35, 45 వయో విభాగాల్లోనూ పోటీలు నిర్వహించనున్నారు. శనివారం క్వార్టర్ ఫైనల్స్, సెమీ ఫైనల్స్, ఆదివారం ఫైనల్స్ జరుగనున్నాయి. రాష్ట్రానికి చెందిన స్క్వాష్ క్రీడాకారులకు గొప్ప వేదిక అయిన తెలంగాణ స్క్వాష్ క్లోజ్డ్ చాంపియన్ షిప్‌ను ప్రారంభిస్తున్నందుకు సంతోషిస్తున్నట్టు టోర్నమెంట్ చైర్మన్ ఆదిత్య రెడ్డి తెలిపారు. ఈ మూడు రోజుల పాటు జరిగే ఏజ్ గ్రూప్ పోటీల్లో అగ్ర ఆటగాళ్లు నమోదు చేసుకున్నారన్నారు. ఈ నేపథ్యంలో ఈ సారి టోర్నమెంట్‌లో బలమైన పోటీ ఉంటుందన్నారు.

మాజీ సైనికుల పట్ల ప్రభుత్వ వైఖరి దారుణం

- తెలంగాణ మాజీ సైనికుల సంక్షేమ సంఘాల జేఏసీ



మాట్లాడుతున్న హుస్సేన్

పంజగుట్ట: తెలంగాణ రాష్ట్రంలో మాజీ సైనికుల సంక్షేమం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తెలంగాణ మాజీ సైనికుల సంక్షేమ సంఘాల జేఏసీ ఆవేదన వ్యక్తం చేసింది.

మాజీ సైనికులుగా తాము రోడ్డుపైకి వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తే బాగోదని, వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేఏసీ అధ్యక్షుడు మహ్మద్ ఎ.ఆర్.హుస్సైన్, ప్రధాన కార్యదర్శి రావుల రంగారెడ్డి, చీఫ్ కో ఆర్డినేటర్ జి.కె.రావు, ప్రభాకర్ రావు, కమలాకర్‌లు మాట్లాడుతూ... రాజ్య సైనిక్ బోర్డు సమావేశం డీజీపీ అధ్యక్షతన నిర్దిష్ట కాలపరిమితిలో జరగాల్సి ఉన్నా తెలంగాణ వచ్చిన తర్వాత జరగడం లేదన్నారు. జిల్లా సైనిక్ బోర్డు సమావేశాలు కూడా నిర్వహించడంలేదని, కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో సైనిక్ బోర్డులు ఏర్పాటు చేయ్యలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పిల్లలకు విదేశీ విద్య పథకం వర్తింపచేయాలని, డబుల్ బెడ్‌రూంలల్లో మాజీ సైనికులకు 2 శాతం రిజర్వేషన్లు ఉన్నా అవి అమలు చేయ్యడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదవీ విరమణ పొందిన సైనికులకు స్థలాలు కేటాయించాలని ఉన్నా రాష్ట్రంలో కేటాయించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గవర్నర్ అపాయింట్‌మెంట్ ఇస్తే తాము ఎదుర్కొంటున్న సమస్యలు వివరిస్తామన్నారు.

‘మద్యం’ దరఖాస్తులు 1,21,516

వైన్‌షాపులకు ఈసారి అనూహ్య పోటీ

- దరఖాస్తుల రూపేణా రూ.2400 కోట్ల ఆదాయం
- శంషాబాద్, సరూర్‌నగర్,ఖమ్మం, నల్లగొండ, మహబూబ్‌నగర్ ఎక్సైజ్ జిల్లాల్లో దరఖాస్తుల వెల్లువ
- ఆదిలాబాద్, పెద్దపల్లి, ఆసిఫాబాద్ జిల్లాల్లో పెద్దగా కనిపించని తాకిడి
- సరిహద్దు జిల్లాల షాపులకు మూకుమ్మడి దరఖాస్తులు.. సిండికేట్ దరఖాస్తులకు లెక్కేలేదు
- ఈనెల 21న జిల్లా కేంద్రాల్లో లాటరీ పద్ధతిలో షాపుల కేటాయింపు
- తక్కువ దరఖాస్తులు వచ్చిన షాపులపై నేడు నిర్ణయం తీసుకోనున్న ఎక్సైజ్ శాఖ



దరఖాస్తుదారులతో కిటకిటలాడుతున్న కరీంనగర్ ఎక్సైజ్ కార్యాలయం

సాక్షి, హైదరాబాద్: మద్యం షాపుల దరఖాస్తుల సంఖ్య అంచనాలను మించిపోయింది. షేర్‌మార్కెట్‌ను తలపించేలా దరఖాస్తుల సంఖ్య చివరిరోజు గంటగంటకూ పెరిగింది. ఎక్సైజ్ అధికారులు ఊహించని దానికంటే భారీగా దరఖాస్తులు వచ్చాయి. వచ్చే రెండేళ్లకు రాష్ట్రంలోని 2,620 ఏ4 (వైన్) షాపులు దక్కించుకునేందుకుగాను శుక్రవారంతో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ముగిసింది. ఆయా షాపులకు 1,21,516 దరఖాస్తులు వచ్చాయి. కేవలం దరఖాస్తుల ద్వారానే రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు రూ.2,400 కోట్ల మేర ఆదాయం సమకూరడం గమనార్హం. ఆయా ఎక్సైజ్ జిల్లాల వారీగా పరిశీలిస్తే శంషాబాద్, సరూర్‌నగర్, నల్లగొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పెద్ద ఎత్తున దరఖాస్తులు రాగా, ఆదిలాబాద్, పెద్దపల్లి, ఆసిఫాబాద్ జిల్లాల్లో తక్కువ దరఖాస్తులు వచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా సగటున ఒక్కో షాపునకు 46 వరకు దరఖాస్తులు వచ్చాయి.

గంట గంటకూ పెరుగుతూ..

ఈనెల 4వ తేదీ నుంచి ‘మద్యం’ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. మొదట్లో ఆశించిన స్థాయిలో స్పందన రాలేదు. మందకొడిగానే ప్రారంభమైనా 14వ తేదీ తర్వాతే పుంజుకుంది. అదేరోజు రికార్డు స్థాయిలో 13,473 దరఖాస్తులు వచ్చాయి. 15న సెలవుదినం, 16 నుంచి నిజ శ్రావణమాసం ప్రారంభం నుంచి పెద్ద ఎత్తున దరఖాస్తుల రాక మొదలైంది. బుధవారం ఓ మోస్తరుగా 8,912 దరఖాస్తులు రాగా, 17వ తేదీ గురువారం మాత్రం పోటెత్తాయి. ఆ ఒక్కరోజే 30,572 దరఖాస్తులు వచ్చాయని ఎక్సైజ్ గణాంకాలు చెబుతున్నాయి. దీంతో గురువారం నాటికి దరఖాస్తుల సంఖ్య 74వేలకు చేరింది. ఇక చివరి రోజైన శుక్రవారం రాష్ట్రంలోని ఏ ఎక్సైజ్ కార్యాలయం చూసినా కిటకిటలాడింది. మధ్యాహ్నం 12:30 గంటల వరకు 3,500 దరఖాస్తులు రాగా, గంటగంటకూ ఆ సంఖ్య భారీగా పెరుగుతూ పోయింది. సాయంత్రం 5 గంటల సమయానికి 24,446 దరఖాస్తులు వచ్చాయి. ఇక, ఆరుగంటల సమయానికి మరో 5వేలు, ఏడు గంటల సమయానికి మరో తొమ్మిది వేలకు చేరింది. ఆ తర్వాత కూడా ఎక్సైజ్ కార్యాలయాల్లో ఆశావహులు బారులుదీరి దరఖాస్తులు సమర్పించడంతో చివరిరోజు 46,903 దరఖాస్తులు వచ్చాయి.

ఇక్కడ అతి తక్కువగా...

ఆసిఫాబాద్ జిల్లా ఏజెన్సీ పరిధిలోని లింగాపూర్ షాపునకు ఒక్క దరఖాస్తు కూడా రాలేదని తెలుస్తోంది. నిజామాబాద్ జిల్లాలో జానకంపేట షాపునకు 04, కామారెడ్డి జిల్లా మద్దెల చెరువుకు 01 దరఖాస్తు మాత్రమే వచ్చిందని సమాచారం. అత్యల్పంగా దరఖాస్తులు వచ్చిన షాపులు రాష్ట్రవ్యాప్తంగా 30కి పైగానే ఉన్నట్టు తెలుస్తోంది. ఈ షాపుల డ్రాలు ఈనెల 21న తీయాలా లేక దరఖాస్తులకు మరికొంత సమయం ఇచ్చి వీటికి ప్రత్యేకంగా డ్రా తీయాలా అన్నదానిపై ఎక్సైజ్‌శాఖ శనివారం నిర్ణయం తీసుకుంటుంది.

సమయం ఉంది మిత్రమా అంటూ...!

గత రెండేళ్లతో పోలిస్తే ఈసారి రెట్టింపు సంఖ్యలో దరఖాస్తులు వచ్చేందుకు చాలా కారణాలున్నాయని ఎక్సైజ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. గత ఏడాది 69 వేలకు పైగా దరఖాస్తులు రాగా, ఈసారి ఆ సంఖ్య లక్షా ఇరవై రెండువేలకు చేరువలో ఉంది.

- లాటరీ పద్ధతిలో షాపులు కేటాయించిన తర్వాత వాటిని ఏర్పాటు చేసుకునేందుకు మూడునెలలకు పైగా సమయం ఉండడంతోనే ఈసారి పెద్దఎత్తున పోటీ పడ్డారు.
- సరిహద్దు జిల్లాలైన ఖమ్మం, నల్లగొండ, మహబూబ్‌నగర్‌లతో పాటు హైదరాబాద్ నగర శివార్లలోని శంషాబాద్, సరూర్‌నగర్ ఎక్సైజ్ జిల్లాల పరిధిలో వ్యాపారం జోరుగా సాగే అవకాశాలుండడంతో ఆయా జిల్లాల్లో దరఖాస్తులు వెల్లువెత్తాయని ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు.
- అసెంబ్లీ, లోక్‌సభ, స్థానిక సంస్థలు, ఇతర ఎన్నికలన్నీ ఈ రెండేళ్లలోనే ఉండడంతో భారీగా మద్యం విక్రయాలు జరుగుతాయనే అంచనా ఓ కారణం.
- కొందరు రాజకీయనేతలు వ్యక్తిగతంగా కూడా భారీస్థాయిలో దరఖాస్తులు వేశారని, కనీసం కోటి రూపాయలు చేతబట్టుకొని 5 షాపుల కంటే ఎక్కువ చోట్ల తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు.



శ్రావణమాస తొలి శుక్రవారం సెంటిమెంట్ కలిసి వస్తుందనే నమ్మకంతో కరీంనగర్‌లో దరఖాస్తు చేయడానికి వచ్చిన ఓ మహిళ

ఆయా షాపుల వారీగా అధిక దరఖాస్తులు ఇలా..

- నల్లగొండ జిల్లా కనగల్ మండలం దర్వేశిపురం 187
- వరంగల్ జిల్లాలో ధర్మసాగర్ 152
- హన్మకొండ హంటర్ రోడ్డు 136
- యాదాద్రిజిల్లా చౌటుప్పల్ మండలం ఎల్లంబావి 135
- సూర్యాపేట జిల్లా తిరుమలగిరి 123
- ఖమ్మం పట్టణంలోని శ్రీశ్రీసర్కిల్ షాపునకు 170
- జనగామ జిల్లా రఘునాథపాలెం 134
- సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ 103
- సిద్దిపేట జిల్లా తిగుల్ నర్సాపూర్ 130
- నిజామాబాద్ జిల్లా మోపాల్ 105
- నిజామాబాద్ జిల్లా మాణిక్ భండార్ 105
- కరీంనగర్ జిల్లా చింతకుంట 102

వైన్‌షాపులకు దరఖాస్తుల సంఖ్య ఇలా..

4వతేదీ	191
5	408
7	1,205
8	1,061
9	908
10	3,140
11	8,491
12	6,252
14	13,473
16	8,912
17	30,572
18	46,903
మొత్తం	1,21,516

దరఖాస్తు చేసుకుంటేనే టికెట్



టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి స్పష్టీకరణ

- సీఈసీ అభ్యర్థులను నిర్ణయిస్తుందని వెల్లడి
- గెలుపు ప్రాతిపదికనే అభ్యర్థుల ఎంపిక
- పార్టీ దరఖాస్తు పత్రం విడుదల
- ఈ నెల 25వ తేదీ వరకు గడువు

సాక్షి, హైదరాబాద్: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేయాలనుకునే వారు ఎవరైనా దరఖాస్తు చేసుకోవాల్సిందేనని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. దరఖాస్తు చేసుకున్నవారి బలాలు, బలహీనతలపై సర్వేలు నిర్వహిస్తామని, ఆ తర్వాత సామాజిక సమీకరణలు, ఆశావహుల బలాబలాలు, ఇతర పార్టీల్లోని అభ్యర్థుల బలాబలాలను బేరీజు వేసుకుని పలు దశల్లో వడపోత జరిగిన అనంతరం అభ్యర్థి ఎవరనేది సెంట్రల్ ఎలక్షన్ కమిటీ (సీఈసీ) నిర్ణయిస్తుందని వెల్లడించారు. ఆశావహుల దరఖాస్తులను ప్రదేశ్ ఎన్నికల కమిటీ, స్క్రీనింగ్ కమిటీలు కూడా పరిశీలిస్తాయని చెప్పారు. శుక్రవారం గాంధీభవన్‌లో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్, ఆదివాసీ కాంగ్రెస్ జాతీయ వైస్ చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్, ఏఐసీసీ కార్యదర్శులు వంశీ చందర్‌రెడ్డి, సంపత్‌కుమార్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్‌యాదవ్‌లతో కలిసి ఆయన పార్టీ దరఖాస్తు పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ నుంచి 25వ తేదీ వరకు గాంధీభవన్‌లో ఆశావహుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని, దరఖాస్తు రుసుమును ఎస్సీ, ఎస్టీలకు రూ.25 వేలు, ఇతర వర్గాలకు రూ.50 వేలుగా నిర్ణయించినట్టు రేవంత్ చెప్పారు. ఒకవేళ ఈనెల 25 తర్వాత ఎవరైనా పార్టీలో చేరి టికెట్ అడిగితే పీఏసీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.

అభ్యర్థులను పార్టీ ఖరారు చేస్తుంది..

- గెలుపు ప్రాతిపదికన మాత్రమే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ ఖరారు చేస్తుందని రేవంత్‌రెడ్డి చెప్పారు. దరఖాస్తుల స్వీకరణతో అభ్యర్థుల ఎంపిక కార్యక్రమం ప్రారంభమైందని, తాము అభ్యర్థులమని ఎవరైనా చెప్పుకున్నా, ఫలానా వ్యక్తి అభ్యర్థి అంటూ తనతో సహా ఎవరైనా ప్రకటించినా, అభ్యర్థులు ఖరారయ్యారంటూ మీడియాలో వార్తలు వచ్చినా వాటిని పట్టించుకోవద్దని, అవన్నీ వాస్తవం కాదని స్పష్టం చేశారు. టికెట్ల విషయంలో ఎవరూ పార్టీ కార్యకర్తలను తప్పుదోవ పట్టించవద్దని కోరారు.

తొలి దరఖాస్తు దాఖలు..

- దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైన మొదటి రోజే టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ దరఖాస్తు సమర్పించారు. సత్తుపల్లి అసెంబ్లీ టికెట్ తనకు కేటాయించాలంటూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్‌కు తన దరఖాస్తును అందజేశారు. మానవతారాయ్ వెంట సత్తుపల్లి కాంగ్రెస్ నేతలు రావి నాగేశ్వరరావు చౌదరి, దేశిరెడ్డి సత్యనారాయణరెడ్డితో పాటు ఓయూ జేఏసీ నేతలున్నారు.

సెక్యూరిటీ లేకుండా ఉస్మానియాకు రాగలరా?

- నేను సెక్యూరిటీ లేకుండా రాష్ట్రంలో ఎక్కడికైనా వెళ్తా.. కేసీఆర్, కేటీఆర్ వెళ్లగలరా?
- లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలే నాకు భద్రత: రేవంత్‌రెడ్డి

సాక్షి, హైదరాబాద్: ‘‘నేను ప్రజల మనిషిని. నాకు సెక్యూరిటీతో పనిలేదు. లక్షల మంది కాంగ్రెస్ కార్యకర్తలే నా సైన్యం. వారే నాకు భద్రత. గతంలో నన్ను ఓడించడానికి పోలీసులను ఉపయోగించుకున్నారు. సెక్యూరిటీ విషయంలో నన్ను భయపెట్టాలని చూస్తున్నారు. అలాంటి వాటికి భయపడేవాడిని కాదు. నేను సెక్యూరిటీ లేకుండా రాష్ట్రంలో ఎక్కడికైనా వెళ్లగలను. అదే సెక్యూరిటీ లేకుండా సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ కనీసం ఉస్మానియా, కాకతీయ వర్సిటీలకు వెళ్లగలరా?..’’ అని టీపీసీసీ అధ్యక్షుడు, ఎంపీ రేవంత్‌రెడ్డి సవాల్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీ చేయాలనుకున్న ఆశావహుల కోసం దరఖాస్తు పత్రాన్ని విడుదల చేసిన అనంతరం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో ఇష్టాగోష్టి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్‌కు కావాల్సినంత సెక్యూరిటీ ఇచ్చామనిఎంపీగా, జాతీయ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న తనకు సెక్యూరిటీ తొలగించారని పేర్కొన్నారు.

కారు కమలంలా మారిపోతోంది!

బీఆర్ఎస్, బీజేపీలు ఒక్కటేనని, తెలంగాణలో కారు బయలుదేరి ఢిల్లీ వెళ్లే సరికి కమలంలా మారిపోతోందని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. అని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ మైనారిటీల ఓట్లను బీజేపీకి అమ్ముకుంటున్నారని ఆరోపించారు. దీంతో మైనారిటీలు ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల్లో కొందరు అధికారులు బీఆర్ఎస్ సర్కా రుకు తాబేదార్లుగా పనిచేస్తున్నారని.. వారి పేర్లను రెడ్ డైరీలో నోట్ చేసి పెడుతున్నామని చెప్పారు. కోకాపేట, బుద్వేల్‌లలో భూములు కొన్న సంస్థల పేర్లను ప్రభుత్వం ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. ఆ భూములు కొన్నది బీఆర్ఎస్ నేతలు, కేసీఆర్ బినామీలేనని.. వారే భూములపై కృత్రిమ బూమ్ సృష్టించారని ఆరోపించారు. బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా శుక్రవారం గాంధీభవన్‌లో రేవంత్‌రెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలు పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

కలెక్టరేట్లకు సౌర సొబగులు



జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల్లో సోలార్ పార్కింగ్ షెడ్ల ఏర్పాటు దిశగా తెలంగాణ రెడ్కో (రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) అడుగులు వేస్తోంది. ఇప్పటికే రెండు జిల్లాల్లోని కలెక్టర్ కార్యాలయాల్లో ప్రయోగాత్మకంగా సోలార్ పార్కింగ్ షెడ్లను ఏర్పాటు చేయగా తాజాగా ఇతర జిల్లాల్లోనూ వాటి ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. ప్రస్తుతం సూర్యా పేట, ఖమ్మం జిల్లా కలెక్టరేట్ల క్యాంపస్‌లలో సోలార్ పార్కింగ్ షెడ్‌ల నిర్మాణం పూర్తయింది. 20న సూర్యాపేట ప్లాంటును సీఎం కేసీఆర్ ప్రారంభించనున్నారు.

- సాక్షి, హైదరాబాద్

తెలంగాణ రెడ్కో ఆధ్వర్యంలో సోలార్ పార్కింగ్ షెడ్ల ఏర్పాట్లు

ఇప్పటికే ఖమ్మం, సూర్యాపేట కలెక్టరేట్లలో పనులు పూర్తి

20న సూర్యాపేటలో సోలార్ షెడ్ ప్లాంట్‌ను ప్రారంభించనున్న సీఎం

మిగతా జిల్లాల కలెక్టరేట్లలోనూ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్న రెడ్కో

ఖమ్మంలో 200 కేవీ సామర్థ్యంతో..

ఖమ్మం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల సముదాయంలో 200 కేవీ (కిలోవాట్ల) గ్రిడ్ అనుసంధానిత సోలార్ విద్యుత్ ప్లాంటును తెలంగాణ రెడ్కో ఏర్పాటు చేసింది. పార్కింగ్ స్థలాన్ని సద్వినియోగం చేసుకొనేలా పార్కింగ్ ప్రాంత పైభాగంలో సోలార్ ప్యానల్స్‌ను అమర్చింది. ప్రస్తుతం కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో హైటెన్షన్ సర్వీస్‌లో నెలకు 14 వేల యూనిట్లకుపైగా విద్యుత్‌ను వినియోగిస్తున్నారు. లోటెన్షన్ సర్వీస్‌లో మరో 14 వేల యూనిట్లకుపైగా విద్యుత్ ఖర్చవుతోంది. తాజాగా 200 కేవీ సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుతో 24 వేల యూనిట్ల వరకు సోలార్ విద్యుత్ ఉత్పత్తి జరగనుంది. దీనివల్ల రెండు సర్వీసుల్లో కలిపి నెలకు 4–5 వేల యూనిట్ల వరకు మాత్రమే గ్రిడ్ నుంచి వినియోగించుకున్నా సరిపోనుంది. అంతమేర మాత్రమే విద్యుత్ బిల్లు చెల్లించాల్సి రానుంది. ప్రస్తుతం నెలకు రూ. 1.80 లక్షల వరకు విద్యుత్ బిల్లులను కలెక్టరేట్ కార్యాలయాలు చెల్లిస్తుండగా సోలార్ ప్లాంట్ ఏర్పాటుతో 80% వరకు విద్యుత్ బిల్లు తగ్గనుంది. సోలార్ విద్యుత్ వినియోగం వల్ల ఏటా రూ. 20 లక్షల వరకు చార్జీల భారం తగ్గనుంది. ఈ లెక్కన 200 కిలోవాట్ల సోలార్ విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణానికి అయిన ఖర్చు ఆరున్నరేళ్లలో తీరనుంది.



సూర్యాపేట కలెక్టరేట్ ఆఫీస్ వద్ద ఏర్పాటు చేసిన సోలార్ పార్కింగ్ షెడ్

మరో రెండు జిల్లాల్లో...

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో 100 కేవీ సామర్థ్యంతో సోలార్ ప్లాంట్, కామారెడ్డి కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో 100 కేవీ సామర్థ్యంగల ప్లాంట్ పనులు పురోగతిలో ఉన్నాయి. మరోవైపు ఇతర కలెక్టరేట్లు, ప్రభుత్వ కార్యాలయాలు సైతం సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు చొరవ చూపా లని తెలంగాణ రెడ్కో చైర్మన్ వై.సతీశ్‌రెడ్డి సూచించారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటుతో సంప్రదాయ విద్యుత్ ఉత్పత్తి వల్ల జరిగే కాలుష్యాన్ని తగ్గించడంతోపాటు విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చని వివరించారు. ప్లాంట్ ఏర్పాటుకు అయ్యే ఖర్చు కూడా గరిష్టంగా ఆరున్నర ఏళ్ల లో తిరిగి వస్తుందన్నారు. ఈ ప్లాంట్ల నిర్వహణ బాధ్యతను 20 ఏళ్లపాటు తెలంగాణ రెడ్కో పర్యవేక్షించనుంది.

సూర్యాపేటలో 100 కేవీ సామర్థ్యంతో..

సూర్యాపేట జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల సముదాయంలో 100 కిలోవాట్ల సోలార్ రూఫ్ టాప్ విద్యుత్ ప్లాంటును ఏర్పాటు చేశారు. దీని ద్వారా ఏటా 1.44లక్షల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. దీని ద్వారా ఏటా రూ.11.23లక్షల మేర ఆదా కానున్నట్లు రెడ్కో అధికారులు చెబుతున్నారు. ఈ ప్రాజెక్టు నిర్మించడానికి అయిన వ్యయం ఐదున్నర ఏళ్లలో తీరనున్నట్లు వివరిస్తున్నారు.

మావోయిస్టు కీలక నేత రాజిరెడ్డి కన్నుమూత



- అనారోగ్యంతో 16న ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యంలో మృతి
- కానీ మరణ వార్తను ఇంకా ధ్రువీకరించని మావోయిస్టు పార్టీ
- శ్రీపాదరావు హత్య కేసులో నిందితుడు.. ఆయన తలపై రూ. కోటి రివార్డు

సాక్షి ప్రతినిధి, కరీంనగర్/సాక్షి, హైదరాబాద్: మావోయిస్టు కీలక నేత మల్లా రాజిరెడ్డి (71) అలియాస్ సాయన్న మృతిచెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఈ నెల 16న చత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యంలో మరణించినట్లు సమాచారం. తొలితరం మావోయిస్టు నేతలతో కీలక సంబంధాలున్న ఆయన మావోయిస్టు పార్టీలో అంచెలంచెలుగా ఎదిగి అత్యంత కీలకమైన మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడిగా కొనసాగుతున్నారు. మావోయిస్టు అగ్రనేతలు కొండపల్లి సీతారామయ్య, గణపతి తదితరులతో కలిసి పనిచేశారు. అయితే రాజిరెడ్డి మరణవార్తను మావోయిస్టులు, ఆయన కుటుంబ సభ్యులు ఇంకా ధ్రువీకరించలేదు.

కొండపల్లి పరిచయంతో అడవిబాట...

పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఎగ్లాస్‌పూర్ పరిధిలోని శాస్త్రులపల్లికి చెందిన మల్లా రాజిరెడ్డి అలియాస్ సత్తెన్న, సాయన్న, మీసాల సాయన్న, సంగ్రాం, సాగర్, అశోక్, దేశ్‌పాండేగా దళంలో ప్రసిద్ధుడు. 1975 నుంచి 1977 వరకు రాడికల్ యూనియన్‌లో పనిచేశారు. ఇంటర్ చదివే రోజుల్లో ఎగ్లాస్‌పూర్‌లో ఓ కేసులో అరెస్టు అయి వరంగల్ జైలుకు వెళ్లారు. అదే జైలులో శిక్ష అనుభవిస్తున్న పీపుల్స్‌వార్ సిద్ధాంతకర్త కొండపల్లి సీతారామయ్యతో ఏర్పడిన పరిచయం రాజిరెడ్డిపై మరింత ప్రభావం చూపింది. జైలు నుంచి బయటకొచ్చాక రాజిరెడ్డి అడవిబాట పట్టారు. వాస్తవానికి రాజిరెడ్డితోపాటు ఆయన సోదరుడు భీమారెడ్డికి సైతం సింగరేణి నుంచి కాల్‌లెటర్లు వచ్చాయి. కానీ తన విప్లవభావాలకు ఉద్యోగం సరిపోదని భావించిన రాజిరెడ్డి దళంలో చేరారు.

దళ సభ్యురాలితో వివాహం...

రాజిరెడ్డి తన దళంలోనే రత్నం అనే సభ్యురాల్ని వివాహం చేసుకున్నాడు. వారికి స్నేహలతారెడ్డి అనే కుమార్తె ఉన్నారు. అయితే దళంలో కొనసాగుతున్నందున కూతురి ఆలనాపాలనను చిన్నప్పుడే తమ్ముడు భీమారెడ్డికి అప్పగించాడు. ఆమె హైదరాబాద్‌లో ఉన్నతవిద్య పూర్తి చేసి ప్రస్తుతం హైకోర్టులో లాయర్‌గా కొనసాగుతున్నారు. ఆమె భర్త ప్రొఫెసర్ కాశిం.

నెట్టింట వీడియో వైరల్...

మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి కట్టా రామచంద్రారెడ్డి అలియాస్ వికల్ప్ మృతిపైనా సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. అనారోగ్యంతో రామచంద్రారెడ్డి మృతిచెందారంటూ ఓ మృతదేహం చుట్టూ పలువురు మావోయిస్టులు రోదిస్తున్నట్లున్న ఓ వీడియో గురువారం రాత్రి నుంచి సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అయితే మల్లా రాజిరెడ్డి మృతి వార్తకు సైతం అదే వీడియో, ఫొటోలు సోషల్ మీడియాలో ప్రచారం కావడం గమనార్హం. ఈ వీడియోను ఫ్యాక్ట్ చేయగా గురువారమే అది అప్‌లోడ్ అయినట్లు స్పష్టం అవుతోంది. కట్టా రామచంద్రారెడ్డి స్వస్థలం సిద్దిపేట జిల్లా కొహెడ మండలం, తీగలకుంట పల్లి గ్రామం. వికల్ప్, విజయ్, రాజుదాదా, జురు, సునీల్, వాసు పేర్లతో ప్రచారంలో ఉన్నారు. కేంద్ర కమిటీ సభ్యుడిగా, దండకారణ్యం సెంట్రల్ జోనల్ కమిటీ కార్యదర్శిగా కొనసాగుతున్నారు.

పలు రాష్ట్రాల్లో కేసులు...

రాజిరెడ్డిపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తోపాటు పలు రాష్ట్రాల్లో పోలీసులపై దాడి చేసిన ఘటనలకు సంబంధించి కేసులు నమోదయ్యాయి. సిర్పూర్ కాగజ్‌నగర్‌లో 1986లో పోలీస్ స్టేషన్‌పై దాడి చేసి ఎస్సై, 12 మంది పోలీసులను కాల్చి చంపిన కేసులో రాజిరెడ్డి నిందితుడిగా ఉన్నారు. జన్నారం మండలం తపాపూర్ గ్రామంలో పీపుల్స్‌వార్ మావోయిస్టు గ్రూప్ నలుగురిని హత్య చేసిన కేసులో ఏ1గా కొండపల్లి సీతారామయ్య ఉండగా ఏ2గా రాజిరెడ్డి పేరు నమోదైంది. ఉమ్మడి ఏపీలో అసెంబ్లీ స్పీకర్‌గా పనిచేసిన దుద్దిళ్ల శ్రీపాదరావు హత్య కేసులోనూ రాజిరెడ్డి నిందితుడు. అనారోగ్య సమస్యలకు చికిత్స కోసం కేరళ వెళ్లిన రాజిరెడ్డిని 2008 జనవరిలో అంగమ్‌మలైలో ఎస్‌ఐబీ పోలీసులు అరెస్టు చేశారు. కరీంనగర్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన ఓ కుట్ర కేసులో మెట్‌పల్లి కోర్టులో హాజరుపరిచి, కరీంనగర్ జైలుకు తరలించారు. రెండున్నరేళ్లపాటు జైలు జీవితం గడిపారు. ఆ తర్వాత 2010లో బెయిల్‌పై బయటికి వచ్చాక రాజిరెడ్డి అజ్ఞాతంలోకి వెళ్లారు. రాజిరెడ్డిపై తెలంగాణలో రూ.25 లక్షల క్యాష్ రివార్డు ఉండగా వివిధ రాష్ట్రాల్లో నమోదైన కేసుల్లో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన క్యాష్ రివార్డులన్నీ కలిపి రూ.కోటి వరకు ఉంటాయని అధికారిక సమాచారం.

జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలి

- ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీను డిమాండ్
- 25న ముదిరాజ్‌ల ప్లీనరీ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న హోంమంత్రి మహమూద్ అలీ

సాక్షి, హైదరాబాద్/పంజగుట్ట: సాక్షి, హైదరాబాద్/పంజగుట్ట: ముదిరాజ్‌లు ఐక్యంగా ఉంటూ రాజ్యాధికారం సాధించే దిశగా ముందుకు సాగాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ముదిరాజ్ జనాభా 60 లక్షల మంది ఉన్నారని, ముదిరాజ్‌లు అత్యధికంగా ఉండే ఉమ్మడి మెదక్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో జనాభా ప్రాతిపదికన బీఆర్‌ఎస్ పార్టీ నుంచి రెండేసి అసెంబ్లీ సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 25న బేగంపేటలోని పైగా ప్యాలెస్‌లో నిర్వహించే ముదిరాజ్ ప్లీనరీ పోస్టర్‌ను శుక్రవారం శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, హోంమంత్రి మహమూద్ అలీ మంత్రుల నివాసాల్లో వేర్వేరుగా ఆవిష్కరించారు. అనంతరం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్ మాట్లాడారు. విద్య, ఉద్యోగాలలో అనేక తరాలుగా జరుగుతున్న అన్యాయాన్ని నిలువరించేలా ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏ కేటగిరీలోకి మార్చే ప్రక్రియను బీసీ కమిషన్ వెంటనే చేపట్టాలన్నారు. రాజ్యాధికారం సాధించే దిశగా నిర్వహిస్తున్న ముదిరాజ్ ప్లీనరీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ మహాసభ యువత ప్రధానకార్యదర్శి అల్లుడు జగన్, యువత సభ్యులు బొక్క శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కృష్ణసాగర్, రాష్ట్ర కార్యదర్శి గుమ్ముల స్వామి, కార్యనిర్వాహక కార్యదర్శి డి.కనకయ్య, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాధిక, యువ నేతలు రంజిత్, పాకల రవి, యాదగిరిలు పాల్గొన్నారు.

జీవో నంబర్ 28పై స్టేటస్ కో

సాక్షి, హైదరాబాద్: జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ సభ్యులను నియమిస్తూ జారీ చేసిన జీవో నంబర్ 28పై హైకోర్టు స్టేటస్‌కో ఆదేశాలు జారీ చేసింది. అలాగే ఈ పిటిషన్‌ను ఎందుకు అనుమతించవద్దో చెప్పాలని ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని అధికారులను ఆదేశిస్తూ, విచారణను ఈ నెల 31కి వాయిదా వేసింది. రంగారెడ్డి జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ సభ్యురాలిగా కె.కాత్యాయని, హైదరాబాద్ జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ సభ్యుడిగా బి.రాజిరెడ్డి నియామకం చెల్లదని, ఇది చట్టవిరుద్ధమని పేర్కొంటూ ఎల్‌బీనగర్‌కు చెందిన కొండాపురం సరిత హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వీరిని నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఈ నెల 16న జారీ చేసిన జీవో నంబర్ 28ను రద్దు చేయాలని పిటిషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ జీవో సుప్రీంకోర్టు ఉత్తర్వులకు విరుద్ధమంటూ.. ఆమె ఈ నెల 17న హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ పి.మాధవీ దేవి యథాతథ స్థితి విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు వెలువరించారు. పిటిషనర్ తరఫున ఏపీ రెడ్డి వాదనలు వినిపించారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. మధ్యంతర ఉత్తర్వులిస్తూ, విచారణను వాయిదా వేశారు.

"ఏమేమి పువ్వొప్పునే గౌరమ్మ...
ఏమేమి కాయొప్పునే గౌరమ్మ!
తంగేడు పువ్వులో... తంగేడు కాయలో...
ఆట చిలుకలు రెండు... పాట చిలుకలు రెండు..."

* * *

"చిత్తూ చిత్తుల బొమ్మ శివుని ముద్దులగుమ్మ
బంగారు బొమ్మ దొరికేనమ్మా ఈ వాడలోన..."


న్యూజెర్సీలో బతుకమ్మ వేడుక (ఫైల్ ఫోటో)

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో!
అమెరికా బతుకమ్మ ఉయ్యాలో!!

''ఇలా ఒకటా... రెండా... లెక్కలేనన్ని బతుకమ్మ పాటలు మా నాలుకల మీద నాట్యమాడుతుంటాయి. గ్రామాల్లో గడిచిన బాల్యం జీవితాన్ని నేర్పుతుంది. తెలంగాణ గ్రామాల్లో బాల్యం బతుకమ్మ పాటల రూపంలో సమాజంలో జీవించడాన్ని నేర్పుతుంది. నిరక్షరాస్యులు కూడా ఈ పాటలను లయబద్ధంగా పాడతారు. బతుకమ్మ పాటల సాహిత్యం వాళ్ల నాలుకల మీద ఒదిగిపోయింది. తమకు తెలిసిన చిన్న చిన్న పదాలతో జీవితాన్ని అల్లేశారు గ్రామీణ మహిళలు. మా నాన్న ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో ఇంజనీర్. మా అమ్మమ్మ గారి ఊరు జగిత్యాల జిల్లా, వెలుగుమాట్ల. నా చదువు పుట్టపర్తిలో, సెలవులు అమ్మమ్మ ఊరిలో. దసరా సెలవులు వస్తున్నాయంటే సంతోషం అంతా ఇంతా కాదు. దేశమంతా దేవీ నవరాత్రులు జరుపుకుంటూ ఉంటే మేము బతుకమ్మ వేడుకలు చేసుకుంటాం. గౌరమ్మ అందరి మనసుల్లో కొలువుంటుంది, మాట, పాట, ఆట అన్నీ గౌరమ్మ కోసమే అన్నట్లు ఉంటుందీ వేడుక. ఇంత గొప్ప వేడుకకు దూరమయ్యానని అమెరికా వెళ్లిన తర్వాత కానీ తెలియలేదు. అందుకే అమెరికాలో బతుకమ్మను పేర్చాను'' అన్నారు దీప్తి మామిడి... కాదు, కాదు, బతుకమ్మ దీప్తి.


దీప్తి మామిడి

''నేను 2007లో యూఎస్‌కి వెళ్లాను. న్యూజెర్సీలో ఉండేవాళ్లం. పెళ్లయి, ఒక బిడ్డకు తల్లిని. భర్త, పాప, ప్రొఫెషన్‌తో రోజులు బిజీగా గడిచిపోయేవి. డబ్బు కూడా బాగా కనిపించేది. కొద్ది నెలల్లోనే... ఏదో మిస్సవుతున్నామనే బెంగ మొదలైంది. వ్యాక్యూమ్ ఏమిటనేది స్పష్టంగా తెలియలేదు, కానీ బాల్యం, సెలవుల్లో బతుకమ్మ వేడుక మరీ మరీ గుర్తుకు వస్తుండేది. బతుకమ్మ కోసం ఇండియాకి రావడం కుదరక పోతే నేనున్న చోటే బతుకమ్మ వేడుక చేసుకోవచ్చు కదా! అనిపించింది. అలా అక్కడున్న తెలుగువాళ్లను ఆహ్వానించి బతుకమ్మ వేడుక చేశాను. మొదటి ఏడాది పదిహేను మందికి లోపే... పదేళ్లు దాటేసరికి ఆ నంబరు ఐదారు వందలకు చేరింది. అందరికీ భోజనాలు మా ఇంట్లోనే. ఏటా ఒక పెళ్లి చేసినట్లు ఉండేది. ఇండియా నుంచి తెలంగాణ పిండివంటలను తెప్పించుకోవడం, ఆ రోజు వండుకోవాల్సినవన్నీ మా ఇంట్లోనే వండడం, ఆ వంటల కోసం దినుసులను సేకరించడం, స్నేహితులందరినీ ఆహ్వానించడం, పూలు తెచ్చుకుని ఒక్కొక్కటీ పేర్చడం... ఇలా ప్రతి ఘట్టాన్నీ ఎంజాయ్ చేసేదాన్ని. 'ఏటా అంతంత ఖర్చు ఎందుకు' అని స్నేహితులు అనేవాళ్లే కానీ మా వారు ఒక్కసారి కూడా అడగలేదు. నా సంతోషం కోసం చేసుకుంటున్న ఖర్చు అని అర్థం చేసుకునేవారు.

ఎప్పుడూ అన్నం ఉంటుంది!

యూఎస్‌లో మా ఇంట్లో డైనింగ్ టేబుల్ మీద ఎప్పుడూ అన్నం, కూరలుండేవి. మా కన్సల్టెన్సీకి వచ్చిన వాళ్లు, ముఖ్యంగా బ్యాచిలర్స్ కోసం ఈ ఏర్పాటు. మేము యూఎస్‌లో అడుగుపెట్టిన కొన్నాళ్లకే రెసిషన్ వచ్చింది. అప్పుడు పడిన ఇబ్బందులు నాకిప్పటికీ గుర్తే. అందుకే యూఎస్‌కి వచ్చిన కుర్రాళ్లు మన తెలుగింటి రుచులతో భోజనం చేస్తారు కదా! అనుకునేదాన్ని. షడ్రసోపేతమైన భోజనం అని కాదు కానీ కనీసం పప్పు చారయినా ఉండేది. ఈ అలవాటుకు బీజం పడింది కూడా అమ్మమ్మ దగ్గరే. అమ్మమ్మ పెద్ద పాత్రలో అంబలి చేయించి ఇంటి ముందు పెట్టేది. చాలామంది పొలం పనులకు వెళ్తూ దారిలో మా ఇంటి ముందాగి అంబలి తాగి, ఆవకాయ ముక్క చప్పరించుకుంటూ వెళ్లేవాళ్లు. ఆకలి తీర్చడంలో, అవసరమైన వాళ్లకు సహాయం చేయడంలో ఉండే సంతృప్తి మరి దేనిలోనూ ఉండదు. మా డ్రైవర్ ఇతర పనివాళ్ల పిల్లల చదువు కోసం ఫీజులు కట్టినప్పుడు మరొకరి జీవితానికి మనవంతు సహాయం చేస్తున్నామనే భావన సంతృప్తినిస్తుంది. అవకాశం లేనప్పుడు ఎలాగూ చేయలేం, వెసులుబాటు ఉన్నప్పుడయినా చేసి తీరాలి. మన ఎదుగుదల కోసం సమాజం నుంచి మనం తీసుకుంటాం, మనం ఎదిగిన తరవాత మరొకరి ఎదుగుదల కోసం ఆపన్న హస్తాన్ని అందించి తీరాలనేది పుట్టపర్తి స్కూల్ నేర్పించిన వాల్యూ బేస్డ్ ఎడ్యుకేషన్. మా అమ్మ ఫ్రెండ్ లీలా ఆంటీ కూడా బతుకమ్మ పండుగను బాగా చేసేవారు. ఆమె ఎన్విరాన్‌మెంట్ యాక్టివిస్ట్. గునుగుపూలు వాటర్‌బాడీస్‌ని శుద్ధి చేస్తాయని చెప్తూ ఈ పండుగ వెనుక ఉన్న పర్యావరణ పరిరక్షణను వివరించేవారు. ఇవన్నీ మైండ్‌లో ఒక్కటొక్కటిగా అల్లుకుంటూ ఇలా దండ కూర్చుకున్నాయి.

బతుకమ్మ దీప్తినయ్యాను!

యూఎస్ జీవితం నాకు చాలా నేర్పించిందనే చెప్పాలి. అక్కడ అన్నీ ఉంటాయి కానీ ఏదో లేదనే వెలితి. రొటీన్ లైఫ్‌ని జాయ్‌ఫుల్‌గా మలుచుకోవడానికి నాకు బతుకమ్మ ఒక దారి చూపించింది. అప్పట్లో యూఎస్ ఇంతగా ఇండియనైజ్ కాలేదు. ఇప్పుడైతే న్యూజెర్సీ, డాలస్‌తోపాటు కొన్ని నగరాలు పూర్తిగా భారతీయులవే అన్నట్లు, తెలుగువాళ్ల ఊళ్లే అన్నట్లయిపోయాయి. మన పండుగలు ఇప్పుడు అందరూ చేసుకుంటున్నారు. నేను మొదలుపెట్టడంతో నేను బతుకమ్మ దీప్తినయ్యాను. 'దీప్తి మామిడి'గా అమెరికాలో అడుగుపెట్టాను. మూడేళ్ల కిందట తిరిగి వచ్చేటప్పటికి నా పేరు 'బతుకమ్మ దీప్తి'గా మారింది. బతుకమ్మ పాటకు మ్యూజిక్ మొదలైతే చాలు... ఒళ్లు పులకించిపోతుంది. పూనకం వచ్చినట్లే ఉంటుంది. మీతో మాట్లాడుతున్నా సరే... బతుకమ్మ ఫీల్ వచ్చేస్తుంది. చూడండి గూజ్‌బంప్స్ వచ్చేశాయి'' అని చేతులను చూపించారు బతుకమ్మ దీప్తి.

– వాకా మంజులారెడ్డి, సాక్షి ఫీచర్స్ ప్రతినిధి

న్యూస్‌మేకర్ - లక్ష్మి

గిరిజన సరస్వతి

జె.ఇ.ఇ. ఎంట్రన్స్‌లో ర్యాంకు కొట్టడం సామాన్యం కాదు. అందుకై కొందరు రాజస్తాన్ వెళ్తారు. కొందరు హైదరాబాద్, విజయవాడ చేరుకుంటారు. తల్లిదండ్రులు గైడ్ చేస్తారు. కాని నిరక్షరాస్యులైన తల్లిదండ్రులకు పుట్టిన కోయ విద్యార్థిని కొర్సా లక్ష్మి గురుకుల పాఠశాలలో చదువుకునే మంచి ర్యాంకు సాధించింది. పాట్నా ఐఐటీలో సీటు సాధించింది. కోయలలో ఒక అమ్మాయి సాధించిన స్ఫూర్తినిచ్చే విజయం ఇది. కొర్సా లక్ష్మి పరిచయం.

కొంతమంది ఇళ్లల్లో, నిజానికి చాలామంది ఇళ్లల్లో పిల్లలు జె.ఇ.ఇ. ఎంట్రన్స్ రాయడానికి తల్లిదండ్రులు చాలా శ్రద్ధ పెడతారు. బాగా చదివించే కోచింగ్ సెంటర్ కోసం అవసరమైతే రాజస్థాన్‌లోని కోటాకు వెళతారు లేదా హైదరాబాద్, విజయవాడలలో ప్రఖ్యాత కోచింగ్ సెంటర్‌లలో వేస్తారు. ఇక పిల్లలు ఇంట్లో ఉండి చదువుకుంటుంటే టీవీలు బంద్ చేస్తారు. మాటా పలుకూ లేకుండా పిల్లలు ఇరవై నాలుగ్గంటలూ చదువుకునేలా చేస్తారు. మెటీరియల్ తెచ్చిస్తారు. చాలా హైరానా పడతారు. అదేం తప్పు కాదు. కాని ఇలాంటివన్నీ లేకుండా కూడా కొంతమంది విజయం సాధిస్తుంటారు. కొత్తగూడెంలోని గిరిజన గురుకుల పాఠశాలలో చదువుకున్న కోయ విద్యార్థిని కుర్సా లక్ష్మి అలాంటి విజేతే. పట్టుదలతో చదువుకుని ర్యాంకు సాధించిన విజేత.


తండ్రి కన్నయ్య, తల్లి శాంతమ్మలతో లక్ష్మి

ఇసులమ్మే తండ్రి కూతురు

కొత్తగూడెం నుంచి దాదాపు 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న గిరిజన తండా కాటాయగూడెం. 300 గడపలున్న గ్రామం ఇది. అందరూ కోయలే. వ్యవసాయ కూలీలే. ఏ కొద్ది మందికో కాసింత భూమి ఉంటుంది. కొర్సా లక్ష్మి తండ్రి కన్నయ్యకు ఎకరం భూమి ఉంది. కాని వాన పడితేనే పండుతుంది. కన్నయ్య వ్యవసాయ కూలీగా వెళతాడు. తల్లి శాంతమ్మ కూడా. వ్యవసాయ పనులు లేనప్పుడు తన టీవీఎస్ ఎక్సెల్ మీద ఐస్ బాక్స్ పెట్టుకుని ఐసులమ్ముతాడు. ముగ్గురు పిల్లలు. కాని పెద్ద కొడుకు చదువు ఇష్టం లేక 7వ తరగతిలో ఇంట్లో నుంచి పారిపోయాడు. రెండో కొడుకు మామూలు చదువే. చివరి అమ్మాయి లక్ష్మి బాగా చదువుకోవాలని నిశ్చయించుకుంది.

పిన్ని స్ఫూర్తి

కన్న తల్లిదండ్రులు చదువు లేని వారు కావడాన లక్ష్మికి చదువులో ఏ సాయమూ చేయలేకపోయేవారు. ఆరవ తరగతి నుంచి కొత్తగూడెం గిరిజన గురుకుల పాఠశాలలో చదువుతున్న లక్ష్మికి పిన్ని సుమలత స్ఫూర్తిగా నిలిచింది. డిగ్రీ చదువుకున్న సుమలత హాస్టల్‌లో ఉన్న లక్ష్మిని తరచూ కలుస్తూ చదువు విలువ చెబుతూ వచ్చింది. డబ్బుకు విలువ ఇవ్వని వారు కూడా చదువుకు విలువ ఇస్తారని తెలిపింది. సెలవుల్లో ఇంటికి తీసుకువచ్చి లక్ష్మి మంచి చెడ్డలు చూసేది. ఆమె మాటలు లక్ష్మి మనసులో నాటుకుపోయాయి. 'ఏ రోజూ కూడా రాత్రి ఒంటి గంట లోపు లక్ష్మి పుస్తకం మూయగా చూడలేదు' అని లక్ష్మి బాబాయ్ రవి తెలిపాడు.

గురుకుల పాఠశాలలో

కొత్తగూడెంలోని గిరిజన గురుకుల పాఠశాలలో దాదాపు వేయి మంది అమ్మాయిలు 6 నుంచి ఇంటర్ వరకూ చదువుతున్నారు. ప్రిన్సిపాల్ దేవదాసు, ఉపాధ్యాయులు వీరి చదువు మీద బాగా శ్రద్ధ పెడుతున్నారు. చురుకైన విద్యార్థినులను ఎంపిక చేసి జె.ఇ.ఇలో శిక్షణ ఇస్తున్నారు. ఇంటర్‌లో ఎం.పి.సి తీసుకున్న లక్ష్మి 992 మార్కులు సాధించింది. దాంతో ఇంకా ఉత్సాహంతో జె.ఇ.ఇకి ప్రిపేర్ అయ్యింది. జె.ఇ.ఇ అడ్వాన్స్‌డ్‌లో 1371వ ర్యాంకు సాధించింది. పాట్నా ఐ.ఐ.టిలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్‌లో మొన్నటి ఆగస్టు మొదటివారంలో సీటు పొందింది. గురుకుల పాఠశాల నుంచి ఈ ఘనత సాధించిన అమ్మాయి లక్ష్మే.

ఐ.ఏ.ఎస్ చేయాలని...

బాగా చదువుకుని ఐ.ఏ.ఎస్ చేయాలనేది తన లక్ష్యమని కొర్సా లక్ష్మి చెప్పింది. జె.ఇ.ఇలో మంచి ర్యాంకు సాధించి ఐ.ఐ.టిలో సీటు పొందడంతో ఐ.టి.డి.ఏ అధికారులు లక్ష్మిని ప్రశంసించారు. ట్యాబ్ ఇచ్చి ఆర్థిక సహాయం చేశారు. లక్ష్మి ఇంత బాగా చదవడంతో ఇంకా కొంతమంది ఆమె చదువును ప్రోత్సహించడానికి ముందుకొచ్చారు. ఆ ప్రోత్సాహం వల్ల లక్ష్మి ఐ.ఏ.ఎస్ చదివి పేద వర్గాల కోసం పని చేయాలని నిశ్చయించుకుంది.

నేడు వరల్డ్ ఫొటోగ్రఫీ డే



వారియర్ కెమెరా

● కర్తవ్యాన్ని గుర్తు చేసే కెమెరా కన్ను


ఆరతి కుమార్ రావు

ఆరతి కెమెరాతో మాట్లాడి చూడండి...
చేపల సవ్వడి లేని నదుల దీనత్వాన్ని గురించి చెబుతుంది.
చేవ లేని జీవజాలాన్ని గురించి చెబుతుంది.
పచ్చదనాన్ని కోల్పోయి నేలకూలనున్న నిర్జీవ వృక్షాల మృత్యుఘోష చెబుతుంది.
నదుల నీటిలోని విషాన్ని గురించి వివరంగా చెబుతుంది.
స్థూలంగా చెప్పాలంటే...కనిపించే అందాల వెనుక కనిపించని నిశ్శబ్ద విధ్వంసాన్ని గురించి కళ్లకు కడుతూ చెబుతుంది.

బెంగళూరుకు చెందిన ఎన్విరాన్‌మెంటల్ ఫొటోగ్రాఫర్ ఆరతి కుమార్ రావు తన కెమెరాతో పర్యావరణ సంరక్షణం గురించి క్షణం క్షణం గుర్తు చేస్తోంది...

ప్రతి కెమెరాకు ఒక దృష్టి ఉంటుంది. మరి ఆరతి కెమెరా చూసేది ఏమిటి?

అట్టడుగున పడి కన్పించని కథలు, నిజజీవిత కథలు, పట్టించుకోవాల్సిన అవసరం ఉన్నా ఎవరూ పట్టించుకోని కథలు, సంప్రదాయ జీవనశైలులు, వాటిలో వస్తున్న అనూహ్య మార్పులు, పదాలకు దొరకని దృశ్యాలు...ఇలా ఎన్నో ఎన్నెన్నో.


చిన్నప్పటి నుంచి 'నేషనల్ జియోగ్రఫీ' పత్రికలను చూస్తూ పెరిగింది ఆరతి. ఆ ఎల్లో బార్డర్ విండోస్ నుంచి విశాలమైన ప్రపంచాన్ని చూసింది. ఆ పత్రికలోని ఫొటోగ్రాఫ్స్ తనపై ఎంతో ప్రభావం చూపాయి. పదాలతోనే కాదు చిత్రాలతో కూడా గొప్ప సత్యాలు చెప్పవచ్చుననే విషయం అర్థమైంది.

చిన్నప్పటి నుంచి ఫిజిక్స్ అంటే ఇష్టం ఉన్న ఆరతి బయోఫిజిక్స్‌లో మాస్టర్స్ చేసింది.

ఆ తరువాత 'లైఫ్‌టైమ్ టు-డూ' రూపంలో భవిష్యత్ కార్యాచరణను సిద్ధం చేసుకుంది. దానిలో నదులతో పరిచయం ఒకటి. నదులను, వాటి చుట్టూ ఉండే జీవితాన్ని ఫొటోల రూపంలో డాక్యుమెంట్ చేయాలనుకుంది.

కాళ్లకు బలపాలు, కళ్లకు కెమెరాలు కట్టుకొని ఊరూరు తిరిగినా తల్లిదండ్రులు ఎప్పుడూ అభ్యంతర పెట్టలేదు. పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు. వివిధ ప్రాంతాలలో తన ఫొటోగ్రఫీకి సంబంధించిన విషయాలను కుటుంబసభ్యులతో పంచుకునేది ఆరతి.






చిత్రాలు: ప్రకృతి, ప్రకృతితో ముడిపడిన మనిషి జీవితం

ఫొటోల ద్వారా ఎన్విరాన్‌మెంటల్ స్టోరీ టెల్లింగ్‌లో నేర్పు సంపాదించిన ఆరతి తన ప్రయాణంలో ఎన్నో అనుభవాలను సొంతం చేసుకుంది. పర్యావరణం గురించి మాట్లాడే వారిని అభివృద్ధి వ్యతిరేకులుగా భావించే వారిని కూడా చూసింది.

'రివర్ డైరీస్' అనేది ఆమె ప్రస్థానంలో ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్ట్‌గా పేరు తెచ్చుకుంది. నదుల అందాలతో పాటు వాటికి ఎదురవుతున్న ఆపదలకు 'రివర్ డైరీస్' అద్దం పడతాయి.

'హింస, వివాదాలు మాత్రమే హెడ్‌లైన్స్‌గా కనిపిస్తాయి. అయితే పర్యావరణ విధ్వంసం అనే భయానకమైన కనిపించని హింస చాపకింద నీరులా కొనసాగుతుంది' అంటుంది ఆరతి. ఆ కనిపించని హింసమూలాలను నలుగురికి తెలియజేసేలా చేయడంలో తన కెమెరాను బలమైన మాధ్యమంగా ఉపయోగించుకుంటోంది.

ఆరతి ఫొటోగ్రాఫర్ మాత్రమే కాదు రచయిత్రి కూడా. ఆమె పుస్తకాలలో 'మార్జిన్‌ల్యాండ్స్: ఇండియన్ ల్యాండ్‌స్కేప్స్ ఆన్ ది బ్రింక్' ఒకటి. ఇందులో లడఖ్ నుంచి సుందరబన్ వరకు ప్రకృతికి సంబంధించిన ఎన్నో సుందరచిత్రాలను కళ్లకు కడుతుంది. గంగ–బ్రహ్మపుత్ర–మేఘన పరీవాహక ప్రాంతాలకు తీసుకువెళుతుంది. భౌగోళిక అందాలతో పాటు ఎదురవుతున్న ప్రమాదాలను, అక్కడి ప్రజలు మాట్లాడుకునే పదాలను పరిచయం చేస్తుంది.

'నిర్మాణాలు, ఇతరత్రా విధ్వంసక కార్యకలాపాల వల్ల ప్రమాదం అంచున ఉన్న ప్రకృతిని కాపాడు కోవడం అనేది మన చేతిలోనే ఉంది' అని ఈ పుస్తకం ద్వారా చెబుతుంది ఆరతి.

'పర్యావరణంలో వచ్చే మార్పులు, అవి మన జీవితాల్లో తెచ్చే మార్పులను నా కెమెరా ద్వారా ఇక ముందు కూడా కథలుగా చెప్పాలనుకుంటున్నాను' అంటోంది ఆరతి.

ఒకానొక సందర్భంలో తన నిరసన గళాన్ని ఇలా వినిపించింది ఆరతి,,,,

'కరువుకాటకాలు, వరదలలాంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు మాత్రమే పర్యావరణ విధ్వంసం, పరిరక్షణ గురించి మాట్లాడుకుంటారు. ఆ తరువాత ఎవరి పనుల్లో వారు మునిగిపోతారు'

అయితే ఆరతిలాంటి ఎన్విరాన్‌మెంటల్ ఫొటోగ్రాఫర్‌లు తమ చిత్రాల ద్వారా పర్యావరణ పరిరక్షణకు సంబంధించి మన కర్తవ్యాన్ని ఎప్పటికప్పుడు గుర్తు చేస్తూనే ఉన్నారు.

కవితకేదీ కాదు అనర్హం అన్న చందాన మెటల్, ప్లాస్టిక్, పాత గాడ్జెట్స్ ఏదైనా ఆయన చేతిలో పెట్టారంటే అందమైన శిల్పంగా మారాల్సిందే. అరవైఏళ్ల వయసులో చిన్నప్పటి హాబీని కెరీర్‌గా మలుచుకున్నాడు విశ్వనాథ్ మల్లాబ్బి దావంగిరె. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ఇకో ఆర్ట్‌గా మార్చి అబ్బురపరుస్తున్నాడు ఈ పెద్దాయన.

ఈ-వేస్ట్ శిల్పి


విశ్వనాథ్

బెంగళూరుకు చెందిన విశ్వనాథ్ తండ్రి డీఎమ్ శంభు ప్రముఖ శిల్పి ఇంకా పెయింటర్ కూడా. విశ్వనాథ్ మెడిసిన్ చదివి మంచి డాక్టర్ కావాలని శంభు కలలు కనేవారు. చిన్నప్పటి నుంచి సెకండ్ హ్యాండ్ వస్తువులను సరికొత్తగా మార్చడమంటే విశ్వనాథ్‌కు ఆసక్తి ఎక్కువ. ఫైన్ ఆర్ట్స్‌లో బ్యాచిలర్ డిగ్రీ చేయాలని నిర్ణయించుకున్నాడు.

చదువు పూర్తైన తరువాత తరువాత మీడియాలోకంప్యూటర్ వీడియో గ్రాఫిక్ ఆర్టిస్ట్‌గా చేరాడు. అలా కెరీర్ ప్రారంభించిన విశ్వనాథ్ ఒక్కోమెట్టు ఎదుగుతూ విప్రోలో చేరాడు. ఇక్కడ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తూనే ఖాళీ సమయం, వారాంతాలలో ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ఇకోఆర్ట్‌గా ఎలా మార్చాలని పరిశోధిస్తుండేవాడు. రకరకాల ప్రయోగాల తరువాత.. గాడ్జెట్స్ వ్యర్థాలను ఉపయోగించి చిన్నచిన్న జంతువులు తయారు చేశాడు. అవి ముద్దుగా ఎంతో ఆకర్షణీయంగా ఉండడంతో తన ఇకో ఆర్ట్‌ను పెంచుకుంటూ పోయాడు.



ఫ్యాషన్ జ్యూవెలరీ నుంచి అందమైన శిల్పాలు, రోబోలదాకా అన్ని ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో తయారు చేస్తున్నాడు.


ఏరికోరి ఎంచుకుని...

ఎలక్ట్రానిక్ వ్యర్థాలు పర్యావరణానికి ప్రాణాంతకంగా మారాయని తెలుసుకుని ఇకో ఆర్ట్‌ను మరింత సీరియస్‌గా తీసుకున్నాడు విశ్వనాథ్. ఈ క్రమంలోనే ఈ వ్యర్థాలను కొనుక్కునేవాడు. అన్నింటిని గంపగుత్తగా కొనకుండా కంప్యూటర్ విడిభాగాలు, ల్యాప్‌టాప్స్, డేటా కార్డులు, డీవీడీ, వీసీఆర్, ఫ్లాపీ డ్రైవ్స్, సెట్-టాప్‌బాక్స్‌లు, ల్యాండ్‌లైన్, కార్డ్‌లెస్ ఫోన్‌లు, గ్లూకో మీటర్లను ఏరికోరి ఎంచుకుని తీసుకునేవాడు. వీటిలో కూడా రాగి, బంగారం, రంగు రంగుల వైర్లు, కీబోర్డులను ప్రత్యేకంగా సేకరించి రకరకాల బొమ్మల రూపకల్పనకు ఉపయోగిస్తున్నాడు. ఆరు అడుగుల అమ్మాయి రూపంతో విగ్రహం, ప్రముఖ వ్యాపారవేత్త అజీం ప్రేమ్‌జీ ఫొటో, ఇకో జ్యూవెలరీ, కీబోర్డు కామధేనువు వంటి బొమ్మలు ఐదు వందలకు పైగానే తయారు చేశాడు.



హాబీని కెరీర్‌గా...

విశ్వనాథ్ తయారు చేసిన బొమ్మలు ఆకర్షణీయంగా అందంగా ఆకట్టుకుంటుండడంతో విక్రయించడం మొదలు పెట్టాడు. రెండేళ్ల క్రితం రిటైర్ అయిన విశ్వనాథ్.. తొలినాళ్లల్లో హాబీగా ఉన్న ఇకోఆర్ట్‌ను పూర్తి సమయం కేటాయిస్తూ ఇకోఆర్ట్ వస్తువులు విక్రయిస్తూ సరికొత్త కెరీర్‌ను సృష్టించుకున్నాడు. ఇకోఆర్ట్ వస్తువులు కొనే కస్టమర్లు ఢిల్లీలోనేగాక, యూరప్, నెదర్లాండ్స్, అమెరికా వంటి దేశాల్లో ఇకో ఆర్ట్ కోసం కస్టమర్లు ఎగబడుతున్నారు. దేశంలోనేగాక విదేశాల్లో తన ఇకో ఆర్ట్‌ను ప్రదర్శిస్తూ మంచి ఆదరణ పొందుతున్నాడు.





వందల కేజీలపైనే...

కీబోర్డు కీల నుంచి గోడగడియారంలో భాగాల వరకు అన్నీ సేకరించి ఇకో ఆర్ట్ రూపొందిస్తోన్న విశ్వనాథ్ ఇప్పటిదాకా రెండువందల కేజీల ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ఇకో ఆర్ట్స్‌గా మార్చాడు. అయితే ఈ ఇకో ఆర్ట్ అంత సులభం కాదని విశ్వనాథ్ చెబుతున్నాడు. ''ఈ - వ్యర్థాల నుంచి ఆర్ట్ కావాల్సిన భాగాలను సేకరించి వాటికి ఆకారం, రంగు వేసి తుదిమెరుగులు దిద్దడానికి చాలా సమయం పడుతుంది. జ్యూవెలరీ తయారు చేయడానికి రెండు మూడు నిమిషాలు పడితే, శిల్పాలు తయారు చేయడానికి వారాలు, నెలలు పడుతుంది. అయినప్పటికీ ప్రస్తుతం రీసైక్లింగ్ చేసిన ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉంది. ఇటు కస్టమర్ల మనసు దోచుకోవడంతోపాటూ, పర్యావరణానికి హానీ కలగకుండా ఈ ఇకోఆర్ట్ ఎంతో సంతృప్తినిస్తుంది. ముందు ముందు మరిన్ని కళారూపాలు తీసుకురానున్నాను''అని విశ్వనాథ్ చెబుతున్నాడు.

కళ్లల్లో ఎర్రటి మచ్చలు కనిపిస్తున్నాయా?



హై బీపీ లేదా హైపర్ టెన్షన్... ఎక్కువ మందిని ఇబ్బంది పెడుతున్న ముఖ్య ఆరోగ్య సమస్య. ఒకరకంగా చెప్పాలంటే ఇది సైలెంట్ కిల్లర్ కూడా. ఎందుకంటే బీపీ అదుపులో లేకపోతే నేరుగా గుండెపైనే ప్రభావం పడుతుంది. గుండెపోటు, స్ట్రోక్, మూత్రపిండాల వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి బీపీని ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవడం, హెచ్చు తగ్గులుంటే తగిన మందులు వాడటం అవసరం. ఎందుకంటే ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా, ఇది చాప కింది నీరులా అంతర్గత అవయవాలపై తీవ్ర దుష్ప్రభావాన్ని కలిగిస్తుంది. రక్తపోటు ఉన్నవారు ఆహారం విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఉప్పు తగ్గించడం వాటిలో ముఖ్యమైనది.

అధిక రక్తపోటును గుర్తించడానికి ఉత్తమ మార్గం క్రమం తప్పకుండా బీపీ చెక్ చేయించుకోవడం. రక్తపోటు ఎక్కువగా ఉంటే కొన్ని లక్షణాలు బయటపడతాయి. కళ్ళల్లో కూడా కొన్ని లక్షణాలు కనిపిస్తాయి.

ఎలాంటి లక్షణాలు?

రక్తపోటు అధికమైతే మీ కళ్ళల్లో ఎర్రటి మచ్చలు కనిపిస్తాయి. ఇది రక్తనాళాల విచ్ఛిన్నం వల్ల జరుగుతుంది. కళ్ళు ఎర్రగా కనిపిస్తే బీపీ చెక్ చేసుకోవడం చాలా అవసరం. అధిక రక్తపోటు వల్ల దృష్టి సమస్యలు కూడా వస్తాయి. అందువల్ల కళ్లు ఎర్రగా కనిపిస్తుంటే ఓసారి బీపీ చెక్ చేయించుకోవాలని గుర్తుంచుకోండి.

కళ్ళల్లో కనిపించే ఈ సంకేతాలు కాకుండా బీపీ అధికమైనప్పుడు మరికొన్ని లక్షణాలు కనిపిస్తాయి. అవి ఏమిటంటే...
- ఛాతీలో నొప్పి పెట్టడం
- శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఏర్పడడం
- మూత్రంలో రక్తం కనిపించడం
- ఛాతీ, మెడ, చెవుల్లో ఇబ్బందిగా అనిపించడం
- తలనొప్పి తీవ్రంగా రావడం
- చిన్న చిన్న పనులు చేసినా తీవ్రమైన అలసట.

పిల్లలకు మీ సమయాన్ని ఇస్తున్నారా?



పిల్లలకు తల్లిదండ్రులు ఇవ్వగల అత్యంత విలువైన కానుక ఏదైనా ఉందంటే అది కేవలం సమయం మాత్రమే. సమయం ఎందుకు విలువైనది అని అంటే, గడిచిన క్షణం అయినా తిరిగి రాదు. అందువల్ల వారితో విలువైన, నాణ్యమైన సమయాన్ని గడిపి, వారికి మంచి జ్ఞాపకాలను మిగల్చండి. వారితో గడిపేందుకు ఏమేం చేయవచ్చో చూద్దాం...

పిల్లలతో కలిసి చదవడం, పనిపాటలు చేయడం నుంచి ఆటలు ఆడటం వరకు.. వారితో మీ బంధం బలపడడానికి, అనుబంధాలు అల్లుకోవడానికి తోడ్పడతాయి.

పుస్తక పఠనం

పిల్లలతో బంధాన్ని పెంచుకోవడానికి, వారి భాషానైపుణ్యాలను పెంపొందించడానికి పుస్తకపఠనం గొప్ప మార్గం. వయస్సుకి తగినవి, మీ పిల్లలు ఆనందిస్తారని మీరు భావించే పుస్తకాలను ఎంచుకుని వాటిని పిల్లలతో కలిసి బిగ్గరగా చదవవచ్చు లేదా వాళ్లే చదివి మీకు వినిపించేలా చేయవచ్చు. ఒకవేళ పుస్తకాలు లేకపోతే తెలుగు లేదా ఇంగ్లిష్ వార్తాపత్రికలు చదవడంతో దినచర్య ప్రారంభించడం మంచిది.

కలిసి ఆటలు ఆడటం

మీ పిల్లల సామాజిక నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఆటలు ఆడటం ఒక ఆహ్లాదకరమైన మార్గం. బోర్డ్ గేమ్‌లు, కార్డ్‌గేమ్‌లు, అవుట్‌డోర్ గేమ్‌లు వంటి అనేకరకాల ఇండోర్ లేదా ఓట్‌డోర్ గేమ్స్ పిల్లలతో ఆడచ్చు. చెస్, స్నేక్స్ అండ్ లేడర్స్ (పాముపటం), అష్టాచెమ్మా, పచ్చీస్ వంటివి పిల్లలతో కలిసి ఆడటం వల్ల వారిలో క్రీడానైపుణ్యాలు పెంపొందుతాయి.

విహారయాత్రలకు వెళ్లడం

పిల్లలు కొత్త విషయాలను అనుభూతించడానికి, వారి చుట్టూ ఉన్న ప్రపంచాన్ని తెలుసుకోవడానికి ఔటింగ్‌లకు వెళ్లడం గొప్పమార్గం. పార్క్, జూపార్క్, మ్యూజియం లేదా ఇంకేదైనా చూపించడానికి వారిని అప్పుడప్పుడు బయటకు తీసుకెళ్లడం ద్వారా వారితో ఎక్కువ సమయం గడపవచ్చు.



కలిసి వంట చేయడం

ఉదయం పూట చేసే బ్రేక్‌ఫాస్ట్ నుంచి, మధ్యాన్నం వారు తినే లంచ్ వరకు వారికి ఇష్టమైన వాటిని లేదా మీ ఇంట్లో ఉన్న వాటితో టిఫిన్లు, స్నాక్స్, లంచ్ ప్రిపేర్ చేయడంలో వారి సాయం తీసుకోవడం మంచి పద్ధతి. అంటే తప్పనిసరిగా వారు మీకు హెల్ప్ చేయాలని కాదు... ఆసక్తి ఉంటే వారే సాయం చేయడానికి వచ్చేలా చేసుకోగలిగితే చాలు. ఇది రోజూ కుదరకపోవచ్చు కానీ కనీసం వారికి సెలవురోజుల్లో అయినా సరే, కలిసి వంట చేసుకునే అలవాటు చేయడం మంచిది.



గార్డెనింగ్

పిల్లలు ప్రకృతి, బాధ్యత గురించి తెలుసుకోవడానికి గార్డెనింగ్‌ని మించిన మంచి మార్గం మరోటి లేదని చెప్పొచ్చు. పిల్లలతో కలిసి మీ పెరట్లో కొన్నిమొక్కలు నాటవచ్చు. లేదా మీ డాబాపై కొన్ని కుండీలు ఏర్పాటు చేసి వాటిలో కూడా నాటవచ్చు. వాటికి రోజూ నీళ్లు పోయడం, అవి ఎలా పెరుగుతున్నాయో వారితో కలిసి చూడడం గొప్ప అనుభూతినిస్తుంది.

స్వచ్ఛంద సేవలో...

పిల్లలు ఇతరులకు సహాయం చేయడం, ప్రపంచంలో మార్పు తీసుకురావడం గురించి తెలుసుకోవడానికి వాలంటీరింగ్ ఒక గొప్ప మార్గం. మీరు స్థానికంగా ఉండే ఆశ్రమాల్లో లేదా ఇతర సంస్థలో స్వచ్ఛందంగా సేవ చేయవచ్చు.

కళానైపుణ్యాన్ని పెంపొందించడం

కళలు పిల్లలు తమను తాము నిరూపించుకోవడానికి, తమ నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవడానికి కళలు ఒక ఆహ్లాదకరమైన చక్కటి మార్గం. మీరు మీ పిల్లలకు క్రేయాన్‌లు, మార్కర్లు, పెయింట్, క్లే వంటి ఆర్ట్ సామాగ్రిని సమకూర్చి, వాటితో వారు ఏమేం చేయాలనుకుంటున్నారో చెప్పించి, వాటిని తయారు చేసేందుకు వారితో కలిసి పనిచేయండి. వారికి కావలసిన వాటిని వారే తయారు చేసుకునేలా వారిని ప్రోత్సహించండి.

వాకింగ్ లేదా సైక్లింగ్‌కు తీసుకెళ్లడం

పిల్లలు పది పన్నెండేళ్లలోపు వారైతే వారిని మీతో కలిసి రోజూ వాకింగ్‌కు లేదా సైక్లింగ్‌కు తీసుకెళ్లండి. వారు శారీరకంగా చురుగ్గా ఉండేందుకు, మానసికంగా మీకు దగ్గరయ్యేందుకు మార్నింగ్ వాక్ మంచి మార్గం. అలా చేయడం ద్వారా వారు రోజంతా ఉత్సాహంగా ఉంటారు.


మాట్లాడటం... మాట్లాడనివ్వటం

పిల్లలతో నాణ్యమైన సమయాన్ని గడపడానికి ఉత్తమమైన మార్గాలలో ఒకటి వారితో మాట్లాడటం, వారు చెప్పే కబుర్లు ఆసక్తిగా వినడం. వారి రోజువారి స్నేహితులు, వారి ఆసక్తులు, వారి కలల గురించి వారిని అడగండి. వారు చెప్పేది వినండి. అవసరం అయితే వారికి మీ మద్దతును, సహకారాన్ని అందించడం.

శనగపిండి చెరుపు చేస్తుందా?

ఆహారం... ఆరోగ్యం

చాలామందికి శనగపిండి ఆరోగ్యానికి మంచిది కాదనే అపోహ ఉంది. నిజానికి శనగపిండితో ఎన్నెన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. అవేమిటో చూద్దాం.



గోధుమలతో పోలిస్తే శనగపిండిలో క్యాలరీలు తక్కువ... ప్రోటీన్లు ఎక్కువ. అదేవిధంగా శనగపిండిలో ఫోలేట్, విటమిన్ బి6, ఐరన్, మెగ్నీషియమ్, పొటాషియమ్, ఫైబర్ కూడా సమృద్ధిగా లభిస్తుంది.

శనగపిండితో ఆరోగ్య ప్రయోజనాలు...
- శనగపిండిలో గ్లూటెన్ ఉండదు కాబట్టి చాలారకాల అలర్జీలను కలిగించదు.
- శనగల గ్లైసిమిక్ విలువ తక్కువ. కాబట్టి శనగ పిండి వల్ల అంత త్వరగా బరువు పెరగదు. స్థూలకాయం కూడా త్వరగా రాదు.
- శనగపిండిలో తక్కువ గ్లైసీమిక్ విలువ కారణంగా డయాబెటిస్ రోగులకు ఇదెంతో మంచిది. అందుకే డయాబెటిస్ ఉన్నవారు గోధుమల కంటే దీనితో చేసిన పరోటాలూ, రోటీలు తీసుకోవడం మేలు.
- శనగల్లో నీటిలో కరిగే పీచు ఉండటం వల్ల శనగపిండి వాడేవారి గుండె ఆరోగ్యం దీర్ఘకాలం పాటు బాగుంటుంది. శనగపిండి రక్తపోటును కూడా అదుపులో ఉంచుతుంది.
- రక్తహీనతను నివారిస్తుంది. డెర్మటైటిస్ హెర్పిటోఫార్మిస్, కొన్ని రకాల ఆటోఇమ్యూన్ వ్యాధులు, స్క్లెరోసిస్, ఆటిజమ్, ఏడీహెచ్‌డీ వంటివాటిని నివారిస్తుంది.
- శనగపిండిలో గ్రోత్ హార్మోన్స్ ఎక్కువ. అందుకే ఎదిగే పిల్లలకు దీనితో తయారు చేసిన పదార్థాలు పెట్టడం మంచిది. ఇందులోని ఫాస్ఫరస్ వల్ల ఎదిగే పిల్లల ఎముకలు బాగా గట్టి పడతాయి.
- ఇందులో ఫోలేట్ ఎక్కువగా ఉండటం వల్ల కాబోయే తల్లులు, ప్రెగ్నెన్సీ ప్లాన్ చేసుకున్న మహిళలూ దీన్ని వాడటం మేలు. ఇది ఎర్రరక్తకణాలనూ పెంపొందిస్తుంది.

ఈ జాగ్రత్త పాటించాలి మరి...

శనగపిండి కాస్త కడుపు ఉబ్బరం కలిగిస్తుంది అందుకే మల్టీగ్రెయిన్స్ ఆటాతో కలిపి తీసుకుంటే ఈ పొట్ట ఉబ్బరం వంటివి తగ్గుతాయి. శనగపిండిలో ఉండే ఈ ఒక్క ప్రతికూల అంశం కారణంగా దానితో కలిగే అనేక ప్రయోజనాలను వదులుకోవడం సరికాదు.

సినిమా రీల్స్

గందార బాయి...



● శ్రీలీల, రామ్

రామ్, శ్రీలీల జంటగా నటిస్తున్న చిత్రం 'స్కంద'. బోయపాటి శ్రీను దర్శకత్వంలో శ్రీనివాసా చిట్టూరి నిర్మిస్తున్న ఈ సినిమా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో సెప్టెంబర్ 15న రిలీజ్ కానుంది. ఎస్ఎస్ తమన్ స్వరపరచిన 'స్కంద'లోని 'గందార బాయి..' అంటూ సాగే రెండో పాట లిరికల్ వీడియోను రిలీజ్ చేశారు. ఈ పాటకు అనంత శ్రీరామ్ సాహిత్యం అందించగా, నకాష్ అజీజ్, సౌజన్య భాగవతుల పాడారు. ''ఈ పాటలో రామ్ డ్యాన్స్‌లో డైనమిజమ్ చూపించగా, శ్రీలీల ఎనర్జీతో మ్యాచ్ చేసింది. ప్రేమ్ రక్షిత్ మాస్టర్ నృత్యరీతులు సమకూర్చారు'' అని యూనిట్ పేర్కొంది. ఈ చిత్రానికి సమర్పణ: జీ స్టూడియోస్ సౌత్, పవన్ కుమార్, కెమెరా: సంతోష్ డిటాకే.

కన్నప్పకి శ్రీకారం



● విష్ణు మంచు, నూపుర్, ముఖేష్ కుమార్

విష్ణు మంచు తన కలల ప్రాజెక్ట్ 'కన్నప్ప' చిత్రానికి శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ కాళహస్తిలో ఈ సినిమాని ప్రారంభించారు. స్టార్ ప్లస్‌లో 'మహాభారత' సిరీస్‌కి దర్శకత్వం వహించిన ముఖేష్ కుమార్ సింగ్ 'కన్నప్ప'కి దర్శకత్వం వహిస్తారు. అవా ఎంటర్‌టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీపై నటుడు, నిర్మాత మంచు మోహన్‌బాబు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో నూపుర్ సనన్ కథానాయిక. విష్ణు మాట్లాడుతూ– ''భక్త కన్నప్ప, ఆయన భక్తి గొప్పతనాన్ని 'కన్నప్ప' ద్వారా ఈ తరానికి తెలియజేయాలన్నది మా సంకల్పం. భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో రూపొందించనున్న ఈ మూవీలో ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలోని టాప్ నటీనటులు నటిస్తారు. త్వరలో షూటింగ్ ఆరంభించి ఒక్క షెడ్యూల్‌లోనే పూర్తి చేస్తాం'' అన్నారు. ఈ చిత్రానికి సంగీతం: మణిశర్మ, స్టీఫెన్ దేవాసి.

స్వయం భూ ప్రారంభం



● నిఖిల్

నిఖిల్ హీరోగా నటిస్తున్న కొత్త చిత్రం 'స్వయం భూ'. ఈ చిత్రంలో సంయుక్తా మీనన్ హీరోయిన్. నిర్మాత 'ఠాగూర్ మధు' సమర్పణలో భువన్, శ్రీకర్ నిర్మిస్తున్న ఈ సినిమాకు భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా శుక్రవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. నిర్మాత 'దిల్' రాజు కెమెరా స్విచాన్ చేయగా, నిర్మాత అల్లు అరవింద్ క్లాప్ కొట్టారు. గీత రచయిత రామజోగయ్య శాస్త్రి తొలి షాట్‌కి దర్శకత్వం వహించగా, చదలవాడ శ్రీనివాసరావు స్క్రిప్ట్‌ని మేకర్స్‌కి అందజేశారు. అలాగే 'స్వయం భూ' సినిమాలోని నిఖిల్ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ''నిఖిల్‌ను ఫెరోషియస్ వారియర్‌గా చూపించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. 'స్వయం భూ' సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను ఈ రోజే (ఆగస్టు 18) స్టార్ట్ చేశాం'' అని చిత్ర యూనిట్ పేర్కొంది. ఈ చిత్రానికి సంగీతం: రవి బస్రూర్, కెమెరా: మనోజ్ పరమహంస, సహనిర్మాతలు: విజయ్ కామిశెట్టి, జీటీ ఆనంద్.

నవంబరులో ఆదికేశవ



● వైష్ణవ్ తేజ్, శ్రీలీల

వైష్ణవ్ తేజ్, శ్రీలీల జంటగా నటిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ ఫిల్మ్ 'ఆదికేశవ'. శ్రీకాంత్ ఎన్. రెడ్డి దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా చిత్రీకరణ ప్యారిస్‌లో జరిగిన విషయం తెలిసిందే. ఈ షూటింగ్ షెడ్యూల్‌తో 'ఆదికేశవ' సినిమా చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. కాగా ఈ సినిమాను తొలుత ఈ నెల 18న విడుదల చేయాలనుకున్నారు. కానీ కుదర్లేదు. దీంతో 'ఆదికేశవ' చిత్రాన్ని నవంబరు 10న విడుదల చేస్తామని చిత్ర యూనిట్ శుక్రవారం వెల్లడించింది. జోజు జార్జ్, అపర్ణా దాస్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: జీవీ ప్రకాష్‌కుమార్.

ట్రైలర్ బాగుంది - రామ్‌గోపాల్ వర్మ



● రవి, రామ్‌గోపాల్ వర్మ

''సగిలేటి కథ' సినిమా ట్రైలర్ నాకు చాలా ఎగ్జయిటింగ్‌గా అనిపించింది. 'ఏదో జరిగే..' పాటని అందంగా తీశారు. ఈ చిత్రం విజయం సాధించాలి'' అన్నారు డైరెక్టర్ రామ్‌గోపాల్ వర్మ. రవి మహాదాస్యం, విషికా లక్ష్మణ్ జంటగా రాజశేఖర్ సుద్మూన్ దర్శకత్వం వహించిన చిత్రం 'సగిలేటి కథ'. నటుడు నవదీప్ సి–స్పేస్ సమర్పణలో దేవీప్రసాద్ బలివాడ, అశోక్ మిట్టపల్లి నిర్మించారు. జశ్వంత్ పసుపులేటి సంగీతం అందించిన ఈ చిత్రంలోని 'ఏదో జరిగే..' వీడియో సాంగ్‌ని రామ్‌గోపాల్ వర్మ రిలీజ్ చేశారు. ''నేను సినిమాల్లోకి రావడానికి స్ఫూర్తి వర్మగారే'' అన్నారు దేవీప్రసాద్ బలివాడ. ''రాయలసీమ నేపథ్యంలో సాగే చిత్రమిది'' అన్నారు రాజశేఖర్ సుద్మూన్. ''ఏదో జరిగే..' పాట అందరికీ నచ్చుతుంది'' అన్నారు అశోక్ మిట్టపల్లి. సి స్పేస్ కో ఫౌండర్ పవన్ మాట్లాడారు.

హారర్ సీడీ



● అదాశర్మ

'ది కేరళ స్టోరీ' వంటి హిట్ ఫిల్మ్ తర్వాత అదా శర్మ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'సీడీ'. 'క్రిమినల్ ఆర్ డెవిల్' అనేది ఉపశీర్షిక. కృష్ణ అన్నం దర్శకత్వంలో ఎస్ఎస్ సీఎమ్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ సైకలాజికల్ అండ్ హారర్ థ్రిల్లర్ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ''ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇచ్చే చిత్రం ఇది. త్వరలోనే రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తాం'' అని చిత్ర యూనిట్ పేర్కొంది. విశ్వంత్, 'జబర్దస్త్' రోహిణి, భరణి శంకర్, రమణ భార్గవ్, మహేష్ విట్టా కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: ఆర్ఆర్ ధృవన్, కెమెరా: సతీష్ ముత్యాల.


జాతి రత్నాలులా అనిపిస్తోంది - సంపత్ నంది



● వీజే సన్నీ, సంపత్ నంది

వీజే సన్నీ, ప్రితికా శ్రీనివాస్ జంటగా నటించిన చిత్రం 'సౌండ్ పార్టీ'. దర్శకుడు జయశంకర్ సమర్పణలో సంజయ్ శేరి దర్శకత్వంలో రవి పోలి శెట్టి, మహేంద్ర గజేంద్ర, శ్యామ్ గజేంద్ర నిర్మించిన ఈ చిత్రం సెప్టెంబరులో విడుదల కానుంది. తాజాగా ఈ సినిమా టీజర్ లాంచ్ వేడుకకు అతిథిగా హాజరై, టీజర్‌ను విడుదల చేసిన దర్శక–నిర్మాత సంపత్ నంది మాట్లాడుతూ– ''సౌండ్ పార్టీ' టీజర్ బాగుంది. మరో 'జాతి రత్నాలు' సినిమాలా ఉంటుందని టీజర్ చూస్తే అర్థం అవుతోంది. ఈ సినిమా అందరికీ పేరు తీసుకురావాలి'' అన్నారు. ''ఈ చిత్రంలో శివన్నారాయణగారు, నేను తండ్రీకొడుకులుగా చేశాం. ఇద్దరం ఫుల్‌గా నవ్విస్తాం'' అన్నారు వీజే సన్నీ. ''మా సినిమాను 28 రోజుల్లో పూర్తి చేయగలిగామంటే అది యూనిట్ సపోర్ట్ వల్లే'' అన్నారు సంజయ్ శేరి. ''ప్రతిభావంతులను ప్రోత్సహించాలనే మా ఫుల్ మూన్ మీడియా ప్రొడక్షన్ బ్యానర్‌ను స్టార్ట్ చేశాం'' అన్నారు రవి పోలిశెట్టి. ''నేను చేయాల్సిన ఈ సినిమాను మా తమ్ముడు సంజయ్‌తో చేయించాను. 'సౌండ్ పార్టీ'ను ఆదరిస్తే జంధ్యాల, ఈవీవీగార్ల తరహా చిత్రాలు సంజయ్ నుంచి చాలా వస్తాయి'' అన్నారు జయశంకర్.

చాలా విలువైనది



● హృతిక్ శౌర్య

హృతిక్ శౌర్య, తన్వి నేగి జంటగా రవి దర్శకత్వం వహించిన చిత్రం 'ఓటు'. 'చాలా విలువైనది' అనేది ట్యాగ్ లైన్. ఫ్లిక్ నైన్ స్టూడియోస్‌పై ఫ్లిక్ ఫిలిమ్స్ నిర్మించిన ఈ సినిమాకి 'ఓటు' అనే టైటిల్ ఖరారు చేసి, ఫస్ట్ లుక్ విడుదల చేశారు మేకర్స్. ''ఓటు విలువ నేపథ్యంలో రూపొందిన చిత్రమిది. ఫస్ట్ లుక్ సినిమాపై ఆసక్తిని పెంచింది. త్వరలో మా చిత్రం విడుదలకు సన్నాహాలు చేస్తున్నాం'' అని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రానికి సంగీతం: అగస్త్య, కెమెరా: ఎస్. రాజశేఖర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: రామకృష్ణ.

ఖుదీరామ్ కష్టాలు



● రాకేష్ జాగర్లమూడి

భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుల్లో అతి చిన్న వయసులో అమరులైన ఖుదీరామ్ బోస్ జీవితం ఆధారంగా రూపొందిన చిత్రం 'ఖుదీరామ్ బోస్'. రాకేష్ జాగర్లమూడి టైటిల్ రోల్‌లో విద్యాసాగర్ రాజు దర్శకత్వం వహించారు. జాగర్లమూడి పార్వతి సమర్పణలో రజితా విజయ్ జాగర్లమూడి ఈ సినిమాను నిర్మించారు. ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, బెంగాలీ, హిందీ భాషల్లో రిలీజ్ చేయాలనుకున్నారు. ఇటీవల గోవాలో జరిగిన ఫిల్మ్ ఫెస్టివల్‌లో, అలాగే గౌరవనీయులైన పార్లమెంట్ సభ్యులకు ఈ సినిమాని ప్రదర్శించగా ప్రశంసించారని యూనిట్ పేర్కొంది. అయితే కోట్లాది రూపాయలు ఖర్చు చేసి తీసిన ఈ సినిమా విడుదలకు నోచుకోక, ఆర్థిక సమస్యల ఒత్తిడితో విజయ్ జాగర్లమూడి గుండెపోటుకు గురై, చికిత్స తీసుకుంటున్నారని చిత్ర యూనిట్ పేర్కొంది.

ఒక్కడే పోలీస్



● జేడీ లక్ష్మీనారాయణ, తల్లాడ వెంకన్న

తల్లాడ వెంకన్న హీరోగా, సునీత, శ్రుతిక, మధువని హీరోయిన్లుగా రూపొందిన చిత్రం 'ఒక్కడే 1'. శ్రీపాద రామచంద్రరావు దర్శకత్వంలో తల్లాడ శ్రీలక్ష్మి, తల్లాడ సునీల్ నిర్మించారు. ఈ చిత్రం పోస్టర్, టీజర్‌ని సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ, తెలంగాణ ఎమ్మెల్సీ బి. దయానంద్ విడుదల చేసి, సినిమా హిట్ అవ్వాలని ఆకాంక్షించారు. వెంకన్న మాట్లాడుతూ–''పోలీస్ ఆఫీసర్ కావాలనే నా లక్ష్యాన్ని ఈ సినిమా ద్వారా తీర్చుకున్నాను. ఈ చిత్రాన్ని తెలుగు హిందీ, కన్నడ, తమిళ భాషల్లో త్వరలో విడుదల చేస్తాం'' అన్నారు. ఈ చిత్రానికి సంగీతం: రామ్ తవ్వా, కెమెరా: డి. యాదగిరి.

పంచాయితీ ఏంటి?



● విషికా, భరత్

భరత్, విషికా లక్ష్మణ్ జంటగా నూతన దర్శకుడు గంగాధర .టి తెరకెక్కిస్తున్న చిత్రం 'ఏందిరా ఈ పంచాయితీ'. ప్రదీప్ కుమార్ .ఎం నిర్మిస్తున్న ఈ సినిమా ఫస్ట్ లుక్‌ని రిలీజ్ చేసింది యూనిట్. ''పూర్తి స్థాయి పల్లెటూరి నేపథ్యంలో రూపొందిన చిత్రమిది. ఊరిలోని పంచాయితీల చుట్టూ ఈ చిత్రకథ సాగుతుంది. ఇందులో లవ్ స్టోరీ కూడా ఉంటుంది. త్వరలోనే సినిమా విడుదల తేదీ ప్రకటిస్తాం'' అన్నారు దర్శక–నిర్మాతలు. ఈ చిత్రానికి కెమెరా: సతీష్ మాసం, సంగీతం: పీఆర్ (పెద్దపల్లి రోహిత్).


పట్టణంలో వినోదం



● సుహాస్, షాలిని

సుహాస్, షాలిని కొండేపూడి జంటగా నటిస్తున్న వినోదాత్మక చిత్రం 'కేబుల్ రెడ్డి'. శ్రీధర్ రెడ్డిని దర్శకుడిగా పరిచయం చేస్తూ బాలు వల్లు, ఫణి ఆచార్య నిర్మిస్తున్న ఈ సినిమా ప్రారంభోత్సవం శుక్రవారం హైదరాబాద్‌లో జరిగింది. ముహూర్తపు సన్నివేశానికి దర్శకుడు శ్రీధర్ రెడ్డి కెమెరా స్విచ్చాన్ చేయగా, దర్శకుడు శైలేష్ కొలను క్లాప్ కొట్టి, స్క్రిప్ట్‌ని మేకర్స్‌కు అందించారు. అనంతరం సుహాస్ మాట్లాడుతూ– ''రెండు రోజుల్లో ఈ సినిమా షూటింగ్‌ను స్టార్ట్ చేస్తున్నాం'' అన్నారు. ''ఒక టౌన్‌లో జరిగే క్లీన్ ఎంటర్‌టైనర్ ఇది'' అన్నారు శ్రీధర్ రెడ్డి. ''బౌండెడ్ స్క్రిప్ట్‌తో షూట్‌కి వెళ్తున్నాం. మొదటి షెడ్యూల్‌ను 20 రోజుల్లో పూర్తి చేస్తాం'' అన్నారు బాలు వల్లు. ఈ చిత్రానికి సంగీతం: స్మరణ్ సాయి, కెమెరా: మహి రెడ్డి పండుగల.

ఎమోషనల్ లవ్‌స్టోరీ



● ప్రియాంక, యామిన్

యామిన్ రాజ్, విరాట్ కార్తీక్, ప్రియాంకా రేవ్రి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఎమోషనల్ లవ్‌స్టోరీ 'ప్రేమదేశపు యువరాణి'. సాయి సునీల్ నిమ్మల దర్శకత్వంలో ఆనంద్ వేమూరి, హరిప్రసాద్ సీహెచ్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాలోని ప్రత్యేక గీతం 'మసక తడి..'ని ఆవిష్కరించారు. అజయ్ పట్నాయక్ స్వరపరచిన ఈ పాటకు కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించగా, గీతామాధురి పాడారు.

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు		
సెన్సెక్స్ ▽	202	64,948
నిఫ్టీ ▽	55	19,310

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ప్లస్' చూడండి

విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)			
నాస్‌డాక్	13,272	▽	45
డోజోన్స్	34,465	▽	10
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,262	▽	48
డాక్స్	15,574	▽	103
షాంఘై	3,132	▽	32
నికాయ్	31,451	▽	175

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

బులియన్ (రూ.లలో) ముంబై			
బంగారం (99.9 స్వచ్ఛత)	58,471	▽	53
బంగారం (99.5 స్వచ్ఛత)	58,237	▽	53
వెండి (కిలో)	70,447	△	184

జియో ప్రీ-పెయిడ్ మొబైల్ ప్లాన్స్‌లో నెట్‌ఫ్లిక్స్

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: టెలికం సంస్థ రిలయన్స్ జియో ప్రీ-పెయిడ్ మొబైల్ ప్లాన్స్‌లో నెట్‌ఫ్లిక్స్‌ను జోడించింది. ప్రీ-పెయిడ్ విధానంలో నెట్‌ఫ్లిక్స్ సబ్‌స్క్రిప్షన్‌ను అందించడం ప్రపంచంలో ఇదే తొలిసారి అని జియో ప్రకటించింది. నెట్‌ఫ్లిక్స్ సబ్‌స్క్రిప్షన్‌తో రూ.1,099, రూ.1,499 ప్రీ-పెయిడ్ మొబైల్ ప్లాన్స్‌ను 84 రోజుల కాలపరిమితితో కంపెనీ ప్రవేశపెట్టింది. జియో పోస్ట్ పెయిడ్, జియో ఫైబర్ ప్లాన్స్‌లో ఇప్పటికే నెట్‌ఫ్లిక్స్ అందుబాటులో ఉంది.



వేదాంత చేతికి మీనాక్షి ఎనర్జీ

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: విద్యుత్ ఉత్పత్తి రంగంలో ఉన్న మీనాక్షి ఎనర్జీని రూ.1,440 కోట్లకు కొనుగోలు చేసేందుకు వేదాంత తాజాగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) హైదరాబాద్ బెంచ్ నుంచి ఆమోదం పొందింది. రుణ భారంతో ఉన్న మీనాక్షి ఎనర్జీని విక్రయించడానికి పిలిచిన టెండర్లలో విజయవంతమైన బిడ్డర్‌గా వేదాంతను ఈ ఏడాది జనవరిలో ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరులో మీనాక్షి ఎనర్జీకి 1,000 మెగావాట్ల బొగ్గ ఆధారిత విద్యుత్ ప్రాజెక్టు ఉంది. ఈ పవర్ ప్లాంట్‌ను స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారుగా నిర్వహించాలని వేదాంత యోచిస్తోంది. అలాగే వినియోగదారులతో విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను కుదుర్చుకోనుంది. కొనుగోలు ప్రక్రియలో భాగంగా రుణదాతలకు ముందస్తుగా రూ.312 కోట్లను వేదాంత చెల్లించనుంది.



కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

19-8-2023	
విశాఖ	470-00
చిత్తూరు	523-00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	445-00
విజయవాడ	445-00
రిటైల్ ధర (డజను)	72.00
18-8-2023 ఫామ్ ధర...	
హైదరాబాద్	420-00
వరంగల్	422-00
రిటైల్ ధర	4.80

స్థిర వడ్డీ రేటుకు మారే చాన్స్ ఇవ్వండి

- రుణం ఇచ్చేటప్పుడే వడ్డీ పెరిగే అవకాశాలనూ తెలపాలి
- వ్యక్తిగత రుణాలపై బ్యాంకులకు ఆర్‌బీఐ సూచన

ముంబై: చలన వడ్డీ రేటుపై ఈఎంఐలు చెల్లిస్తున్న వ్యక్తిగత రుణగ్రహీతలకు స్థిర వడ్డీ రేటును లేదా కాల పరిమితి పెంపును ఎంచుకునే అవకాశం ఇవ్వాలంటూ బ్యాంకులకు రిజర్వ్ బ్యాంక్ సూచించింది. పెరుగుతున్న వడ్డీ రేట్ల భారం కారణంగా రుణ గ్రహీతలు ప్రతికూల పరిస్థితుల్లోకి జారిపోకుండా ఇది నివారించగలదని ఒక సర్క్యులర్‌లో పేర్కొంది. గతేడాది మే నుంచి ఆర్‌బీఐ రెపో రేటును 250 బేసిస్ పాయింట్లు పెంచడంతో రుణాలపై వడ్డీ భారం కూడా భారీగా పెరిగిపోయి రుణగ్రహీతలు అవస్థలు పడుతున్న నేపథ్యంలో తాజా సర్క్యులర్ ప్రాధాన్యం సంతరించుకుంది. చలన వడ్డీ రేటుపై వ్యక్తిగత రుణాలు ఇచ్చేటప్పుడే .. వడ్డీ రేటు పెరిగి ఈఎంఐ పెరిగినా లేక కాల వ్యవధి పెంచాల్సి వచ్చినా రుణగ్రహీతల చెల్లింపు సామర్థ్యాలు ఎలా ఉండగలవనేది కూడా బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు, హౌసింగ్ ఫైనాన్స్ సంస్థలు (ఆర్‌ఈలు) పరిగణనలోకి తీసుకోవాలని ఆర్‌బీఐ పేర్కొంది. రుణాలిచ్చిన సంస్థలు తమకు సరైన సమాచారం ఇవ్వకుండా లేదా తమ సమ్మతి లేకుండానే ఈఎంఐలను లేదా కాలపరిమితిని పెంచేశాయంటూ రుణగ్రహీతల నుంచి పలు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఆర్‌బీఐ ఈ సర్క్యులర్ జారీ



చేసింది. 'వడ్డీ రేట్లను సవరించేటప్పుడు ఆర్‌ఈలు బోర్డు ఆమోదిత పాలసీ ప్రకారం స్థిర వడ్డీ రేటుకు మారే ఆప్షన్‌ను రుణగ్రహీతలకు ఇవ్వాలి. రుణ కాలవ్యవధిలో ఎన్ని సార్లు ఇలా మారేందుకు అవకాశం ఉంటుందనేది కూడా పాలసీలో పొందుపర్చాలి' అని ఆర్‌బీఐ వివరించింది. సర్క్యులర్‌లో మరిన్ని వివరాలు..

- రుణాన్ని మంజూరు చేసేటప్పుడే ప్రామాణిక వడ్డీ రేట్లు మారితే ఈఎంఐ, కాల పరిమితి కూడా మారే అవకాశాల గురించి రుణగ్రహీతలకు ఆర్‌ఈలు స్పష్టంగా తెలియజేయాలి. ఆ తర్వాత అవి పెరిగిన పక్షంలో తగు మాధ్యమాల ద్వారా రుణగ్రహీతకు తక్షణం తెలియజేయాలి.
- ఈఎంఐని లేదా కాలపరిమితిని పెంచుకోవడం , లేదా రెండు ఆప్షన్లను కూడా వినియోగించుకునే అవకాశాన్ని కల్పించాలి. అలాగే రుణ కాల వ్యవధిలో ఎప్పుడైనా సరే పాక్షికంగానైనా లేదా పూర్తిగానైనా చెల్లించేందుకు అవకాశం ఉండాలి. ముందస్తు చెల్లింపునకు చార్జీలేవైనా విధించడమనేది తత్సంబంధ నిబంధనలకు అనుగుణంగా ఉండాలి.
- ప్రతి త్రైమాసికం ఆఖరులో వసూలు చేసిన అసలు, వడ్డీ వివరాలు, ఈఎంఐ మొత్తం, ఇంకా ఎన్ని ఈఎంఐలు మిగిలి ఉన్నాయి, వార్షిక వడ్డీ రేటు తదితర వివరాల స్టేట్‌మెంట్‌ను రుణగ్రహీతలకు అందుబాటులో ఉంచాలి.
- ప్రస్తుత, కొత్త రుణాలకు నిర్దేశిత నిబంధనలను డిసెంబర్ 31 నాటికల్లా పాటించాలి.

పెనాల్టీ వడ్డీలు వద్దు..

రుణాల చెల్లింపులో డిఫాల్ట్ అయిన వారిపై పెనాల్టీ వడ్డీలు విధించొద్దంటూ మరో నోటిఫికేషన్‌లో బ్యాంకులకు ఆర్‌బీఐ సూచించింది. దానికి బదులుగా సముచిత స్థాయిలో చార్జీలు మాత్రమే విధించవచ్చని తెలిపింది. అటువంటి చార్జీలపై వడ్డీని విధించరాదని పేర్కొంది. 2024 జనవరి 1 నుంచి ఈ నిబంధన అమల్లోకి వస్తుంది. మరోవైపు, ఇన్‌ఫ్రా డెట్ ఫండ్ - ఎన్‌బీఎఫ్‌సీలు (ఐడీఎఫ్-ఎన్‌బీఎఫ్‌సీ) నికరంగా కనీసం రూ. 300 కోట్ల సొంత నిధి (ఎన్‌వోఎఫ్) కలిగి ఉండాలని వాటికి సంబంధించి సవరించిన నిబంధనల్లో ఆర్‌బీఐ పేర్కొంది. ఇన్‌ఫ్రా రంగానికి రుణాలు అందించడంలో ఐడీఎఫ్-ఎన్‌బీఎఫ్‌సీలు మరింత కీలకపాత్ర పోషించేందుకే మార్గదర్శకాలను సవరించినట్లు వివరించింది.

జియో ఫైనాన్స్ లిస్టింగ్ 21న

- బీఎస్‌ఈ, ఎన్‌ఎస్‌ఈలలో ట్రేడింగ్
- గత వారం షేర్ల కేటాయింపు పూర్తి



ముంబై: డైవర్సిఫైడ్ దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్ నుంచి విడివడిన జియో ఫైనాన్షియల్ సర్వీసెస్(జేఎఫ్ఎస్ఎల్) స్టాక్ ఎక్స్ఛేంజీలలో సోమవారం (21న) లిస్టకానుంది. జియోఫిన్ పేరుతో టీ గ్రూప్‌లో షేర్లు లిస్టకానున్నట్లు బీఎస్‌ఈ తాజాగా పేర్కొంది. ఫైనాన్షియల్ సర్వీసుల విభాగాన్ని(రిలయన్స్ స్ట్రాటజిక్ ఇన్వెస్ట్‌మెంట్ లిమిటెడ్) గత నెలలో రిలయన్స్ ప్రత్యేక కంపెనీగా విడదీసింది. దీంతో షేరు ధరను నిర్ధారించే బాటలో డమ్మీ టికర్‌తో మూడు రోజులపాటు బీఎస్‌ఈ ట్రేడింగ్‌కు వీలు కల్పించింది కూడా. దాదాపు రూ. 262 ధర వద్ద జియో ఫైనాన్షియల్ స్థిరపడిన సంగతి తెలిసిందే. కంపెనీ మార్కెట్ క్యాప్(విలువ) రూ. 1.66 లక్షల కోట్లు(20.3 బిలియన్ డాలర్లు)గా నమోదైంది. వెరసి దేశీయంగా బజాజ్ ఫైనాన్స్ తదుపరి రెండో పెద్ద ఎన్‌బీఎఫ్‌సీగా నిలవనుంది. బీఎస్‌ఈ, ఎన్ఎస్‌ఈలలో వచ్చే వారం నుంచి ట్రేడింగ్ షురూ కానుంది. ట్రేడ్ ఫర్ ట్రేడ్ విభాగంలో 10 రోజులపాటు కంపెనీ లిస్టకానున్నట్లు బీఎస్‌ఈ తాజాగా వెల్లడించింది. జేఎఫ్ఎస్ఎల్ షేర్లను గత వారం తమ వాటాదారులకు రిలయన్స్ కేటాయించింది. వివిధ ఫైనాన్షియల్ సర్వీస్ సొల్యూషన్లు అందిస్తున్న జేఎఫ్ఎస్ఎల్ బీమా, డిజిటల్ చెల్లింపులు, అసెట్ మేనేజ్‌మెంట్ విభాగాలలో కార్యకలాపాలు విస్తరించనుంది. మ్యూచువల్ ఫండ్ కంపెనీ ఏర్పాటుకు గత నెలలో అసెట్ మేనేజ్‌మెంట్ దిగ్గజం బ్లాక్‌రాక్‌తో చేతులు కలిపింది.

65 వేల దిగువకు సెన్సెక్స్

- ఐటీ, మెటల్ షేర్లలో అమ్మకాలు
- సూచీలకు రెండోరోజూ నష్టాలే

ముంబై: ఐటీ, టెక్, మెటల్ షేర్లలో అమ్మకాలు తలెత్తడంతో స్టాక్ సూచీలు రెండోరోజూ నష్టాలు చవిచూశాయి. విదేశీ ఇన్వెస్టర్ల వరుస విక్రయాలు, ప్రపంచ ఈక్విటీ మార్కెట్లలోని ప్రతికూలతలూ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. సెన్సెక్స్ ఉదయం 125 పాయింట్ల నష్టంతో 65,026 వద్ద మొదలైంది. ట్రేడింగ్‌లో 396 పాయింట్లు పతనమై 64,755 వద్ద ఇంట్రాడే కనిష్టాన్ని తాకింది. ఆఖర్లో కొనుగోళ్ల మద్దతు లభించడంతో కొంతమేర నష్టాలు భర్తీ చేసుకుంది. చివరికి 202 పాయింట్లు క్షీణించి 64,948 వద్ద స్థిరపడింది. నిఫ్టీ రోజంతా 19,254 - 19,365 శ్రేణిలో కదలాడింది. ఆఖరికి 55 పాయింట్ల నష్టపోయి 19,310 వద్ద నిలిచింది. ఎఫ్ఎంసీజీ, మెటల్, ప్రభుత్వరంగ రంగ బ్యాంకులు షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించింది. విదేశీ ఇన్వెస్టర్లు రూ.267 ఈక్విటీ షేర్లను విక్రయించగా, సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.339 కోట్ల షేర్లను కొన్నారు. ఈ వారం మొత్తంగా సెన్సెక్స్ 374 పాయింట్లు, నిఫ్టీ 118 పాయింట్లు చొప్పున నష్టపోయాయి.

మార్కెట్లో మరిన్ని సంగతులు

- అమెరికాలో టెక్నాలజీ షేర్లకు ప్రాతినిధ్యం వహించే నాస్‌డాక్ సూచీ పతన ప్రభావం దేశీయ ఐటీ షేర్లపై పడింది. టీసీఎస్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, విప్రో షేర్లు 2 నుంచి 1.50% పతనమయ్యాయి.



- ఆరంభ నష్టాలను భర్తీ చేసుకున్న అధిక వెయిటేజీ రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరు ఒకశాతం లాభపడి రూ. 2,557 వద్ద స్థిరపడింది. జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ షేర్లు సోమవారం లిస్టింగ్ అవుతున్నట్లు కంపెనీ చేసిన ప్రకటనతో ఈ షేరుకు డిమాండ్ లభించింది.
- నష్టాల మార్కెట్లోనూ కాంకర్డ్ బయోటెక్ లిస్టింగ్ మెప్పించింది. ఇష్యూ ధర(రూ.741)తో పోలిస్తే బీఎస్‌ఈలో 21% ప్రీమియంతో రూ.900 వద్ద లిస్టయ్యింది. ట్రేడింగ్‌లో 33% దూసుకెళ్లి రూ.987 వద్ద ఇంట్రాడే గరిష్టాన్ని తాకింది. చివరికి 27% లాభంతో రూ.942 వద్ద స్థిరపడింది. కంపెనీ విలువ రూ.9,853 కోట్లుగా నమోదైంది.
- 4 ప్రాంతీయ చానెల్స్ లాంచ్‌కు సమాచార, ప్రసార శాఖ ఆమోదం తెలపడంతో ఎన్‌డీటీవీ షేరు 2% లాభపడి రూ.225 వద్ద నిలిచింది. ట్రేడింగ్‌లో 5% బలపడి రూ.232 వద్ద ఇంట్రాడే గరిష్టాన్ని తాకింది.

విస్తరణలో ఎంజీ మోటార్స్...

ఏడాది ఆఖరు నాటికి 400 షోరూమ్స్

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఆటోమొబైల్ సంస్థ ఎంజీ మోటార్స్ దేశీయంగా తమ కార్యకలాపాలను మరింతగా విస్తరిస్తోంది. ప్రస్తుతం దాదాపు 330 స్టోర్స్ ఉండగా.. ఏడాది ఆఖరు నాటికి వీటిని 400కు పెంచుకోనుంది. తెలంగాణలో 9 స్టోర్స్ ఉండగా.. వీటిని 20కి పెంచుకోనుంది. హైదరాబాద్‌లో కొత్తగా మూడు స్టోర్స్‌ను ప్రారంభించిన సందర్భంగా ఎంజీ మోటార్ ఇండియా డిప్యూటీ ఎండీ గౌరవ్ గుప్తా ఈ విషయాలు తెలిపారు. తెలంగాణలో 13,000 పైచిలుకు వాహనాలను విక్రయించినట్లు ఆయన వివరించారు. గతేడాది ఇక్కడ 4,000 పైచిలుకు వాహనాలను విక్రయించగా, ఈసారి 5,000 వాహనాలను లక్ష్యంగా పెట్టుకున్నట్లు గుప్తా తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ వాహనాలకు అవసరమైన మౌలిక సదుపా



యాలు మెరుగ్గా ఉండటంతో ఎలక్ట్రిక్ కార్ల వినియోగం పుంజుకుంటోందని చెప్పారు. అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ విజయవాడ, విశాఖ, రాజమండ్రి తదితర ప్రాంతాల్లో తమ స్టోర్స్ ఉన్నట్లు తెలిపారు. ఏడాదికో కొత్త మోడల్‌ను ప్రవేశపెట్టాలనే వ్యూహంతో ముందుకెడుతున్నామని.. వచ్చే సంవత్సరం మరో కొత్త వాహనాన్ని ప్రవేశపెట్టే ప్రయత్నాల్లో ఉన్నామని ఆయన వివరించారు. ఎంజీ మోటార్స్ ప్రస్తుతం హెక్టర్, జియస్, కామెట్ తదితర వాహనాలను విక్రయిస్తోంది.

'ఇండిపెండెన్స్ డే డబుల్ ఆఫర్' ఆగస్టు 20 వరకు పొడిగింపు

న్యూఢిల్లీ: అన్‌లిమిటెడ్ స్టోర్ నిర్వహిస్తున్న 'ఇండిపెండెన్స్ డే డబుల్ ఆఫర్' ఈ ఆగస్టు 20 వరకు పొడిగించినట్లు కంపెనీ ఒక ప్రకటన ద్వారా తెలిపింది. ఇందులో భాగంగా ఒకటి కొంటే ఒకటి ఉచితంగా., అలాగే రూ.3,000 కొనుగోలుపై అంతే విలువైన ఉచిత షాపింగ్ పొందవచ్చు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ ఆగస్టు తొలి వారంలో ప్రకటించిన ఈ ఆఫర్‌కు దేశవ్యాప్తంగా మంచి స్పందన లభిస్తోంది. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కస్టమర్లను కోరింది.



సాక్షి స్పోర్ట్స్



నీరజ్ చోప్రాపైనే ఆశలు

ప్రతిష్టాత్మక ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలకు నేడు హంగేరి రాజధాని బుడాపెస్ట్‌లో తెరలేవనుంది. తొలిసారి భారత్ నుంచి అత్యధికంగా 27 మంది అథ్లెట్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. పతకం ఆశలన్నీ మళ్లీ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రాపైనే ఉన్నాయి. గత ప్రపంచ చాంపియన్‌షిప్‌లో రజత పతకం నెగ్గిన నీరజ్ ఈసారి స్వర్ణంపై గురి పెట్టాడు. ఈనెల 27న నీరజ్ ఈవెంట్ ఉంది.

స్పెయిన్‌పై భారత్ విజయం

జర్మనీలో జరుగుతున్న నాలుగు దేశాల జూనియర్ పురుషుల హాకీ టోర్నీలో భారత జట్టు తొలి మ్యాచ్‌లో 6–2తో స్పెయిన్ జట్టును ఓడించింది. భారత్ తరఫున రోహిత్ (28వ, 45వ ని.లో), సుదీప్ చిర్మాకో (35వ, 58వ ని.లో) రెండు గోల్స్ చొప్పున చేయగా... అమన్‌దీప్ (25వ ని.లో), బాబీ సింగ్ (53వ ని.లో) ఒక్కో గోల్ అందించారు.


సుదీప్


స్వర్ణ పతకాలతో ఇషా సింగ్, శివా నర్వాల్

ఇషా-శివ జోడీకి స్వర్ణం

10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో భారత్‌కు పసిడి పతకం

బకూ (అజర్‌బైజాన్): ప్రపంచ సీనియర్ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో భారత్ ఖాతాలో తొలి స్వర్ణ పతకం చేరింది. శుక్రవారం జరిగిన 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో ఇషా సింగ్-శివా నర్వాల్ జోడీ పసిడి పతకం సొంతం చేసుకుంది. తెలంగాణకు చెందిన ఇషా సింగ్... హరియాణాకు చెందిన శివా నర్వాల్ ఫైనల్లో 16–10తో తర్హాన్ ఇలేదా-యూసుఫ్ డికెచ్ (తుర్కియే) ద్వయంపై విజయం సాధించారు. ఫైనల్‌ను మొత్తం 13 రౌండ్లపాటు నిర్వహించారు. ఒక్కో రౌండ్‌లో ఇరు జట్ల షూటర్లు రెండేసి షాట్‌లు లక్ష్యం దిశగా సంధిస్తారు. అత్యధిక పాయింట్లు సాధించిన జోడీకి రెండు పాయింట్ల చొప్పున కేటాయిస్తారు. భారత జోడీ ఎనిమిది రౌండ్‌లలో నెగ్గగా, తుర్కియే జంట ఐదు రౌండ్‌లలో గెలిచింది. అంతకుముందు 65 జోడీలు పాల్గొన్న క్వాలిఫయింగ్‌లో ఇషా సింగ్-శివా నర్వాల్ ద్వయం 583 పాయింట్లు స్కోరు చేసి టాప్ ర్యాంక్‌లో... తర్హాన్-యూసుఫ్ జోడీ 581 పాయింట్లు సాధించి రెండో స్థానంలో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించాయి. 580 పాయింట్లతో జియాంగ్ రాన్‌జిన్-జాంగ్ బొవెన్ (చైనా), హనియెహ్-సాజద్ (ఇరాన్) జంటలు సంయుక్తంగా మూడో స్థానంలో నిలిచి కాంస్య పతక పోరుకు అర్హత పొందాయి. కాంస్య పతక మ్యాచ్‌లో రాన్‌జిన్-జాంగ్ బొవెన్ ద్వయం 17–7తో హనియె-సాజద్ జంటను ఓడించింది.

మరోవైపు 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో భారత జోడీలకు నిరాశ ఎదురైంది. మెహులీ-ఐశ్వర్య ప్రతాప్ సింగ్ జోడీ 630.2 పాయింట్లు సాధించి తొమ్మిదో స్థానంలో... రమిత-దివ్యాంశ్ జంట 628.3 పాయింట్లు సాధించి 17వ స్థానంలో నిలిచాయి. టాప్-4లో నిలిచిన జోడీలు మాత్రమే స్వర్ణ, రజత, కాంస్య పతకాల మ్యాచ్‌లకు అర్హత సాధిస్తాయి. మహిళల స్కీట్ టీమ్ ఈవెంట్‌లో పరీనాజ్ ధలివాల్, గనీమత్ సెఖోన్, దర్శన రాథోడ్ బృందం 351 పాయింట్లు స్కోరు చేసి నాలుగో స్థానంలో నిలిచింది.

8 ప్రపంచ సీనియర్ షూటింగ్ చాంపియన్‌షిప్ చరిత్రలో భారత్ గెలిచిన స్వర్ణ పతకాలు. గతంలో అభినవ్ బింద్రా (2006: 10 మీటర్ల ఎయిర్ రైఫిల్), మానవ్‌జిత్ సింగ్ (2006: ట్రాప్), తేజస్విని సావంత్ (2010: మహిళల 50 మీటర్ల రైఫిల్ ప్రోన్), ఓంప్రకాశ్ (2018: 50 మీటర్ల పిస్టల్), అంకుర్ మిట్టల్ (2018: డబుల్ ట్రాప్), రుద్రాంక్ష్ (2022: 10 మీటర్ల ఎయిర్ రైఫిల్), రుద్రాంక్ష్, అర్జున్ బబూటా, అంకుశ్ జాదవ్ బృందం (2022: 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ టీమ్ ఈవెంట్) ఈ ఘనత సాధించారు.

వృత్తి అగర్వాల్‌కు రెండో స్వర్ణం

భువనేశ్వర్: జాతీయ సబ్ జూనియర్, జూనియర్ అక్వాటిక్స్ చాంపియన్‌షిప్‌లో శుక్రవారం తెలంగాణకు రెండు పతకాలు లభించాయి. గ్రూప్-1 బాలికల 800 మీటర్ల ఫ్రీస్టయిల్ విభాగంలో వృత్తి అగర్వాల్ (9ని:20.25 సెకన్లు) పసిడి పతకం గెలిచింది. ఈ టోర్నీలో ఆమెకిది రెండో స్వర్ణం కావడం విశేషం. గ్రూప్-2 బాలికల 400 మీటర్ల వ్యక్తిగత మెడ్లేలో శ్రీనిత్య సాగి (5ని:26 సెకన్లు) రజత పతకం గెలిచింది.



బుమ్రా బృందం శుభారంభం

- తొలి టి20 మ్యాచ్‌లో ఐర్లాండ్‌పై 'డక్‌వర్త్' పద్ధతిలో భారత్ గెలుపు
- వర్షంతో పూర్తికాని మ్యాచ్
- రేపు రెండో టి20



డబ్లిన్: భారత పేస్ తురుపుముక్క జస్‌ప్రీత్ బుమ్రా (2/24) తన పునరాగమనాన్ని ఘనంగా చాటుకున్నాడు. 11 నెలల సుదీర్ఘ విరామం తర్వాత బరిలోకి దిగిన ఈ సీనియర్ సీమర్ వన్డే ప్రపంచకప్‌కు ముందు భారత బౌలింగ్ దళానికి తాను వెన్నుదన్నుగా ఉంటానని భరోసా ఇచ్చాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే అనుకున్నట్లే భారత్, ఐర్లాండ్ తొలి టి20ని వరుణుడు అడ్డుకున్నాడు. డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో భారత్ 2 పరుగుల తేడాతో ఐర్లాండ్‌పై గెలిచింది. ఈ మ్యాచ్‌తో రింకూ సింగ్, ప్రసిధ్ కృష్ణ భారత్ తరఫున టి20ల్లో అరంగేట్రం చేశారు. మొదట బ్యాటింగ్‌కు దిగిన ఐర్లాండ్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 139 పరుగులు చేసింది. బారీ మెకార్తీ (33 బంతుల్లో 51 నాటౌట్; 4 ఫోర్లు, 4 సిక్సర్లు) మెరిపించాడు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' బుమ్రా, ప్రసిధ్ కృష్ణ, రవి బిష్ణోయ్ తలా 2 వికెట్లు తీశారు. తర్వాత లక్ష్యఛేదనకు దిగిన భారత్ వర్షంతో ఆట నిలిచే సమయానికి 6.5 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 47 పరుగులు చేసింది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (23 బంతుల్లో 24; 3 ఫోర్లు, 1 సిక్స్), రుతురాజ్ గైక్వాడ్ (16 బంతుల్లో 19 నాటౌట్; 1 ఫోర్, 1 సిక్స్) ధాటిగా ఆడారు. పవర్‌ప్లేలో ఓపెనింగ్ జోడీ 45 పరుగులు చేసింది. ఏడో ఓవర్ వేసిన క్రెయిగ్ యంగ్ 5 బంతులేసి 2 వికెట్లు పడగొట్టాడు. తిలక్ వర్మ (0) డకౌటయ్యాడు. వర్షంతో ఆట నిలిచే సమయానికి డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో భారత విజయ సమీకరణం 45 పరుగులుగా ఉంది. ఈ గెలుపుతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 1–0తో ఆధిక్యంలో నిలిచింది. ఆదివారం ఇదే వేదికపై రెండో మ్యాచ్ జరుగుతుంది.

బుమ్రా ధాటికి...

చాన్నాళ్ల తర్వాత మైదానంలోకి దిగిన భారత పేసర్, కెప్టెన్ బుమ్రా తన పేస్‌లో పదును ఏమాత్రం తగ్గలేదని తొలి ఓవర్లోనే చూపించాడు. అతని ధాటికి ఓపెనర్ బల్బిర్నీ (4) క్లీన్‌బౌల్డ్ కాగా, టక్కర్ (0) ఖాతానే తెరవలేదు. తర్వాత ప్రసిధ్ కృష్ణ కూడా ఐర్లాండ్ ఇన్నింగ్స్‌ను చావుదెబ్బ తీయడంతో 31 పరుగులకే 5 వికెట్లను కోల్పోయింది. అయితే క్యాంఫర్ (33 బంతుల్లో 39; 3 ఫోర్లు, 1 సిక్స్) ఆదుకోగా, మెకార్తీ డెత్ ఓవర్లలో చెలరేగడంతో ఐర్లాండ్ చెప్పుకోదగ్గ స్కోరు చేసింది.

స్కోరు వివరాలు

ఐర్లాండ్ ఇన్నింగ్స్: బల్బిర్నీ (బి) బుమ్రా 4; స్టిర్లింగ్ (బి) బిష్ణోయ్ 11; టక్కర్ (సి) సామ్సన్ (బి) బుమ్రా 0; టెక్టర్ (సి) తిలక్ (బి) ప్రసిధ్ కృష్ణ 9; క్యాంఫర్ (బి) అర్‌‍్షదీప్ 39; డాక్‌రెల్ (సి) రుతురాజ్ (బి) ప్రసిధ్ కృష్ణ 1; మార్క్ అడైర్ (ఎల్బీడబ్ల్యూ) (బి) బిష్ణోయ్ 16; మెకార్తీ (నాటౌట్) 51; యంగ్ (నాటౌట్) 1; ఎక్స్‌ట్రాలు 7; **మొత్తం (20 ఓవర్లలో 7 వికెట్లకు) 139. వికెట్ల పతనం:** 1-4, 2-4, 3-27, 4-27, 5-31, 6-59, 7-116. **బౌలింగ్:** బుమ్రా 4-0-24-2, అర్‌‍్షదీప్ 4-0-35-1, ప్రసిధ్ కృష్ణ 4-0-32-2, రవి బిష్ణోయ్ 4-0-23-2, శివమ్ దూబే 1-0-6-0, వాషింగ్టన్ సుందర్ 3-0-19-0.

భారత్ ఇన్నింగ్స్: యశస్వి (సి) స్టిర్లింగ్ (బి) యంగ్ 24; రుతురాజ్ (నాటౌట్) 19; తిలక్ వర్మ (సి) టక్కర్ (బి) యంగ్ 0; సామ్సన్ (నాటౌట్) 1; ఎక్స్‌ట్రాలు 3; **మొత్తం (6.5 ఓవర్లలో 2 వికెట్లకు) 47. వికెట్ల పతనం:** 1-46, 2-46. **బౌలింగ్:** మార్క్ అడైర్ 1-0-10-0, జోష్ లిటిల్ 3-0-20-0, మెకార్తీ 2-0-14-0, యంగ్ 0.5-0-2-2.

ద్యుతీచంద్‌పై నాలుగేళ్ల నిషేధం



న్యూఢిల్లీ: భారత మహిళా స్ప్రింటర్ ద్యుతీచంద్‌పై నాలుగేళ్ల నిషేధాన్ని విధించారు. ఆమె నిషేధిత ఉత్ప్రేరకాలు తీసుకున్నట్లు పరీక్షల్లో తేలడంతో జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ (నాడా) ఈ చర్యలు తీసుకుంది. గత డిసెంబర్‌లో ఆమె నుంచి రెండుసార్లు నమూనాలను సేకరించి, పరీక్ష చేశారు. ఈ రెండు పరీక్షల్లోనూ భారత అథ్లెట్ పాజిటివ్‌గా దొరికిపోవడంతో గురువారం నిషేధాన్ని ఖరారు చేశారు. ఈ ఏడాది జనవరి 3 నుంచి శిక్షాకాలం మొదలైనట్లు 'నాడా' తెలిపింది. ఒడిశాకు చెందిన 27 ఏళ్ల ద్యుతీ 2018 జకార్తా ఆసియా క్రీడల్లో 100 మీటర్లు, 200 మీటర్ల పరుగులో రెండు రజతాలు నెగ్గింది. 'నాడా' విధించిన నిషేధంపై సవాలు చేస్తానని ద్యుతీచంద్ ప్రకటించింది. నొప్పి నివారణ చికిత్సలో భాగంగానే మందులు తీసుకున్నానని... ఆ మందుల్లో 'అనబాలిక్ ఏజెంట్స్' అవశేషాలున్నాయని చెప్పింది. అంతేతప్ప ప్రదర్శన మెరుగుపర్చుకునేందుకు ఉత్ప్రేరకాలేవీ వాడలేదని వివరణ ఇచ్చింది. 2021 నవంబర్లో ఆమె లెవెల్-1 క్యాన్సర్ బారిన పడినట్లు చెప్పింది.

గోదావరి టైటాన్స్ గెలుపు

విశాఖ స్పోర్ట్స్: ఆంధ్ర ప్రీమియర్ లీగ్ టి20 క్రికెట్ టోర్నీలో భాగంగా బెజవాడ టైగర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గోదావరి టైటాన్స్ ఏడు వికెట్లతో నెగ్గింది. ముందుగా బెజవాడ టైగర్స్ 8 వికెట్లకు 175 పరుగులు చేసింది. అనంతరం గోదావరి టైటాన్స్ 19.1 ఓవర్లలో 3 వికెట్లకు 176 పరుగులు చేసి గెలిచింది. జ్ఞానేశ్వర్ (66; 4 ఫోర్లు, 5 సిక్స్‌లు), హేమంత్ రెడ్డి (61 నాటౌట్; 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) రాణించారు. వైజాగ్ వారియర్స్‌తో జరిగిన మరో మ్యాచ్‌లో కోస్టల్ రైడర్స్ ఐదు వికెట్లతో నెగ్గింది. ముందుగా వైజాగ్ 8 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి 80 పరుగులు చేసింది. ఈ దశలో వర్షంతో అంతరాయం ఏర్పడింది. అనంతరం కోస్టల్ రైడర్స్ విజయలక్ష్యాన్ని 5 ఓవర్లలో 61 పరుగులుగా నిర్ణయించారు. కోస్టల్ జట్టు మరో బంతి ఉండగానే ఐదు వికెట్లకు 65 పరుగులు చేసి గెలిచింది.

అంతిమ్ అదరహో...

- వరుసగా రెండో ఏడాది ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన భారత రెజ్లర్
- 53 కేజీల విభాగంలో పసిడి పతకం
- తొలిసారి భారత మహిళల రెజ్లింగ్ జట్టుకు టీమ్ టైటిల్

అమ్మాన్ సిటీ (జోర్డాన్): భారత యువ మహిళా రెజ్లర్లు శుక్రవారం కొత్త చరిత్రను లిఖించారు. తొలిసారి ప్రపంచ అండర్-20 చాంపియన్‌షిప్‌లో టీమ్ టైటిల్‌ను సొంతం చేసుకున్నారు. హరియాణా అమ్మాయి అంతిమ్ పంఘాల్ వరుసగా రెండో ఏడాది 53 కేజీల విభాగంలో విశ్వవిజేతగా నిలిచి ఈ ఘనత సాధించిన తొలి భారతీయ రెజ్లర్‌గా గుర్తింపు పొందింది. ఫైనల్లో అంతిమ్ 4–0తో మరియా యెఫ్రెమోవా (ఉక్రెయిన్)పై గెలిచింది. ఓవరాల్‌గా ఈ టోర్నీలో అంతిమ్ తన ప్రత్యర్థులకు కేవలం రెండు పాయింట్లే కోల్పోయింది. సవితా దలాల్ (62 కేజీలు) కూడా ప్రపంచ చాంపియన్ అయ్యింది. ఫైనల్లో సవిత 10–0తో చిరినోస్ (వెనిజులా)పై గెలిచింది. అంతిమ్ కుందు (65 కేజీలు) రజతం నెగ్గగా... రీనా (57 కేజీలు), ఆర్జూ (68 కేజీలు), హర్షిత (72 కేజీలు) కాంస్య పతకాలు సాధించారు. గురువారం ప్రియా మాలిక్ (76 కేజీలు) స్వర్ణం నెగ్గిన సంగతి విదితమే. ఓవరాల్‌గా భారత్ ఏడు పతకాలు నెగ్గి 140 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది.


అంతిమ్ పంఘాల్

క్లుప్తంగా...

బ్యాటరీల సామర్థ్యం పెంపుపై దృష్టి పెట్టాలి

శాస్త్రవేత్తలకు నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ పిలుపు



సాక్షి, హైదరాబాద్: విద్యుత్ వాహనాలు ఎక్కువ దూరం వెళ్లగలిగేలా సామర్థ్యాన్ని పెంచే బ్యాటరీల తయారీపై శాస్త్రవేత్తలు దృష్టిపెట్టాలని నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ పిలుపునిచ్చారు. ప్రస్తుతం విద్యుత్ వాహనాలతోపాటు చాలా రకాల ఉపకరణాల్లో వినియోగిస్తున్న లిథియం-అయాన్ బ్యాటరీల్లోని క్యాథోడ్‌లకు కావాల్సిన 'లిథియం ఫెర్రో ఫాస్ఫేట్ (ఎల్ఎఫ్‌పీ)'తయారీకి ఆల్టిమైన్ సంస్థ ఏఆర్‌సీఐలో పైలట్ ప్రాజెక్టును ఏర్పాటు చేసింది. ఈ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా శుక్రవారం జరిగిన కార్యక్రమంలో సారస్వత్ ముఖ్యఅతిథిగా మాట్లాడారు. హైదరాబాద్‌లోని 'ఇంటర్నేషనల్ అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ సెంటర్ ఫర్ పౌడర్ మెటలర్జీ అండ్ న్యూ మెటీరియల్స్ (ఏఆర్‌సీఐ)' అభివృద్ధి చేసిన సాంకేతిక పరిజ్ఞానానికి ఆల్టిమైన్ మరింత పదును పెట్టి అతితక్కువ కాలంలో మార్కెట్‌లోకి తీసుకొచ్చిందన్నారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా అణు శాస్త్రవేత్త డాక్టర్ అనిల్ కాకోద్కర్ హాజరయ్యారు.

తెలుగు వర్సిటీ ప్రతిభా పురస్కార గ్రహీతల ఎంపిక

నాంపల్లి (హైదరాబాద్): వివిధ రంగాల్లో విశేషమైన కృషి చేసిన 12 మంది ప్రముఖులను పురస్కారాలతో సత్కరిస్తున్నట్లు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు వర్సిటీ ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు అధ్యక్షతన ఏర్పాటైన నిపుణుల సంఘం ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖులను పురస్కార గ్రహీతలుగా ఎంపిక చేసింది. 2021వ సంవత్సరానికి గాను పురస్కారాలకు ఎంపికైన వారిలో గింజల నరసింహారెడ్డి (కవిత), తేరాల సత్యనారాయణ శర్మ (పరిశోధన), బి.నరహరి (చిత్రలేఖనం), ఈమని శివనాగిరెడ్డి (శిల్పం), మేలట్టూరు ఎస్.కుమార్ (నృత్యం), పి.పూర్ణచందర్(సంగీతం), జి.వల్లీశ్వర్ (పత్రికారంగం), దెంచనాల శ్రీనివాస్ (నాటకరంగం), వెద్మ శంకర్ (జానపద కళారంగం), ముదిగొండ అమరనాథ శర్మ(అవధానం), కొండపల్లి నిహారిణి (ఉత్తమ రచయిత్రి), జి.అమృతలత (నవల/కథ)ఉన్నారు. వీరిని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నాంపల్లి ప్రాంగణంలో నెలాఖరులో జరిగే ప్రత్యేక ఉత్సవంలో సత్కరించనున్నట్లు తెలిపారు.

'ఐటీ'కి మెటబాలిక్ సిండ్రోమ్!

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో సగం మందిలో మెటబాలిక్ సిండ్రోమ్ సమస్య కనిపిస్తోందని జాతీయ పోషకాహార సంస్థ (ఎన్ఐఎన్) పేర్కొంది. ఉద్యోగ హడావుడిలో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తూ.. మధుమేహం, తీవ్ర రక్తపోటు, గుండె జబ్బుల బారినపడుతున్నారని తమ అధ్యయనంలో తేలిందని వెల్లడించింది. ఐటీ కంపెనీలు ఉద్యోగుల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని.. సరైన పోషకాహారం తీసుకునేలా చూడటంతోపాటు వ్యాయామాలు చేయించడం, ఒత్తిడిని తగ్గించే కార్యక్రమాలను చేపట్టడం మంచిదని సూచించింది. –సాక్షి హైదరాబాద్

- ఉద్యోగుల్లో సగం మందికి షుగర్ నుంచి గుండె జబ్బులదాకా అనారోగ్య సమస్యలు
- జాతీయ పోషకాహార సంస్థ అధ్యయనంలో వెల్లడి
- ఎక్కువ సేపు కూర్చునే ఉండటం, వ్యాయామం లేకపోవడంతో సమస్యలు
- తీవ్ర ఒత్తిడి, జంక్ ఫుడ్, సరైన పోషకాలు అందకపోవడం వంటివే కారణమే..
- ఐటీ సంస్థలు ఉద్యోగుల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని సూచన



ఐసీఎంఆర్ నేతృత్వంలో..

భారతీయ వైద్య పరిశోధన సమాఖ్య (ఐసీఎంఆర్) నేతృత్వంలో ఎన్ఐఎన్ ఈ అధ్యయనం నిర్వహించింది. దేశంలో ప్రముఖ ఐటీ హబ్ అయిన హైదరాబాద్‌లో పెద్ద, మధ్య తరహా, చిన్న ఐటీ కంపెనీల్లో విస్తృత స్థాయిలో అధ్యయనం నిర్వహించింది. ఉద్యోగాల తీరుతెన్నులు, వాటిలో పనిచేస్తున్నవారి ఆహార అలవాట్లు, జీవనశైలి, వారి ఆరోగ్యం వంటి వివరాలను సేకరించి విశ్లేషించింది. వారిలో 46శాతం మందికిపైగా మెటబాలిక్ సిండ్రోమ్ బారినపడినట్టు గుర్తించింది. చాలా మందిలో హెచ్‌డీఎల్ (మంచి) కొవ్వులు తక్కువగా ఉండటం, రక్తపోటు, నడుము చుట్టుకొలత వంటివి ఎక్కువగా ఉండటాన్ని గమనించింది. ఐటీ ఉద్యోగులు రోజులో కనీసం ఎనిమిది గంటలపాటు కూర్చునే ఉంటున్నారని.. 22 శాతం మంది మాత్రమే వారానికి కనీసం 150 నిమిషాల శారీరక వ్యాయామం చేయాలన్న సూత్రాన్ని పాటిస్తున్నారని తేల్చింది. వ్యాయామం లేకపోవడం, తీవ్ర ఒత్తిడి, పోషకాలు లేని జంక్ ఫుడ్ తీసుకోవడం వంటివి శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌కు కారణం అవుతున్నాయని.. ఇది కాలం గడిచిన కొద్దీ మెటబాలిక్ సిండ్రోమ్‌కు దారితీస్తోందని ఎన్ఐఎన్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.హేమలత తెలిపారు. ఈ అధ్యయనంలో పాల్గొన్న ఉద్యోగుల సగటు వయసు 30 ఏళ్లు మాత్రమేనని.. చిన్నవయసులోనే సమస్యల బారినపడుతున్నారని వివరించారు.

ఏమిటీ మెటబాలిక్ సిండ్రోమ్!

మన శరీరంలో క్రమంకొద్దీ జరగాల్సిన జీవక్రియల్లో తేడాలు రావడం, లోపాలు చోటు చేసుకోవడమే మెటబాలిక్ సిండ్రోమ్. ఊబకాయం, ట్రైగ్లిజరైడ్స్, హెచ్‌డీఎల్, రక్తపోటు, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు.. అనే ఐదు ప్రధాన రిస్క్ ఫ్యాక్టర్లను బట్టి దీన్ని నిర్ధారిస్తారు. నడుము చుట్టుకొలత, అధిక బరువు ఊబకాయాన్ని సూచిస్తాయి. వైద్య నిపుణుల సూచనల ప్రకారం.. నడుము చుట్టుకొలత పురుషుల్లోనైతే 90 సెంటీమీటర్లకన్నా, మహిళలకు 80 సెంటీమీటర్లకన్నా ఎక్కువగా ఉండటం ఊబకాయానికి సూచిక. ఇక రక్తంలో ట్రైగ్లిజరైడ్లు 150ఎంజీ/డెసిలీటర్ కంటే ఎక్కువ ఉండటం అనారోగ్యకరం. ఆరోగ్యకరమైన కొవ్వులైన హెచ్‌డీఎల్ (హైడెన్సిటీ లిపిడ్స్) పురుషుల్లోనైతే 40 ఎంజీ/డెసిలీటర్ కంటే, మహిళల్లో 50 ఎంజీ/డెసిలీటర్ కంటే ఎక్కువగా ఉండాలి.

రక్తపోటు 135/85 కన్నా తక్కువగా ఉండాలి. కనీసం ఎనిమిది గంటలకన్నా ఎక్కువ సమయం ఎలాంటి ఆహారం తీసుకోకుండా ఉన్నాక రక్తంలో గ్లూకోజు స్థాయిలు 100 ఎంజీ/డెసిలీటర్ కన్నా తక్కువగా ఉండాలి. ఈ ఐదింటిలో ఏ మూడు వ్యతిరేకంగా ఉన్నా.. సదరు వ్యక్తులు మెటబాలిక్ సిండ్రోమ్ సమస్యను ఎదుర్కొంటున్నట్టేనని వైద్యులు చెప్తున్నారు.

జీవన శైలిలో మార్పులే పరిష్కారం

- మెటబాలిక్ సిండ్రోమ్‌కు గురి కాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం పెద్ద కష్టమేమీ కాదని నిపుణులు చెప్తున్నారు. తరచూ బయటి ఆహారం (ఫాస్ట్ ఫుడ్, జంక్‌ఫుడ్) తినడం తగ్గించుకోవాలని.. కొవ్వు పదార్థాలకు దూరంగా ఉండాలని, వీలైనంత వరకూ కాయగూరలు, పండ్లు తినాలని సూచిస్తున్నారు.
- ఐటీ ఉద్యోగులు చాలామంది సమయానికి ఆహారం తీసుకోవడం లేదని వెల్లడైందని అధ్యయనానికి నేతృత్వం వహించిన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.సుబ్బారావు గవరవరపు తెలిపారు. దీనికితోడు ఒత్తిడికి లోనవుతుండటం మెటబాలిక్ సిండ్రోమ్‌కు గురయ్యేందుకు దారితీస్తోందని వివరించారు.
- అధ్యయనంలో పాల్గొన్న వారి సంఖ్య తక్కువే అయినా.. సగటున అందరు ఉద్యోగుల జీవనశైలి, ఆహార అలవాట్లు, ఒత్తిడి దాదాపు ఒకేలా ఉన్నట్టు గుర్తించామని వెల్లడించారు. ఈ సమస్య నుంచి ఐటీ ఉద్యోగులు బయటపడేందుకు తీసుకోవాల్సిన చర్యల నివేదికను ఎన్ఐఎన్ శాస్త్రవేత్త భానుప్రకాశ్‌రెడ్డితో కలసి సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు.
- 'న్యూట్రియంట్స్'ఆన్‌లైన్ జర్నల్‌లో ఈ అధ్యయనం వివరాలు ప్రచురితమయ్యాయి.

ఫొటోగ్రఫీ పోటీల్లో 'సాక్షి'కి బహుమతుల పంట

20న మంత్రి హరీశ్‌రావు చేతులమీదుగా బహుమతుల ప్రదానం

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ ఫొటో జర్నలిస్టు అసోసియేషన్, రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి ఫొటోగ్రఫీ పోటీల్లో 'సాక్షి'పత్రికకు చెందిన ఫొటోగ్రాఫర్లు బహుమతుల పంట పండించారు. ఈ మేరకు తెలంగాణ ఫొటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ శుక్రవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. సూర్యాపేటకు చెందిన 'సాక్షి' ఫొటోగ్రాఫర్ అనుముల యాకయ్యకు వ్యవసాయ విభాగంలో మొదటి బహుమతి (2023) లభించింది. హైదరాబాద్‌కు చెందిన 'సాక్షి'ఫొటోగ్రాఫర్ రాజిరెడ్డికి తృతీయ బహుమతి (2022) లభించింది. కన్సోలేషన్ విభాగంలో సాక్షి ఫొటోగ్రాఫర్లు కె.శివకుమార్ (భువనగిరి యాదాద్రి-2023), వి.భాస్కరాచారి (మహబూబ్‌నగర్ -2023), శ్రీకాంత్ (సిరిసిల్ల-2023), శివప్రసాద్ (సంగారెడ్డి-2022) ఉత్తమ వార్తా చిత్రాలకు బహుమతులు దక్కించుకున్నారు. వీరితో పాటు పలు మీడియాసంస్థలకు చెందిన ఫొటోగ్రాఫర్లు కూడా బహుమతులు గెలుచుకున్నారు. విజేతలకు ఈనెల 20వ తేదీన సాయంత్రం 4గంటలకు రవీంద్రభారతిలో జరగనున్న ఓ కార్యక్రమంలో మంత్రి హరీశ్‌రావు బహుమతుల ప్రదానం చేయనున్నారు.

ఉన్నత ప్రమాణాలు.. | మరింత ప్రశాంతత



క్లోజ్డ్ క్యాంపస్‌గా ఉస్మానియా యూనివర్సిటీ
- బయటి వ్యక్తులు క్యాంపస్ నుంచి ప్రయాణించకుండా బైపాస్ రోడ్డు
- మరిన్ని మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం
- ఇకపై నిరంతర పరీక్షా విధానం
- మీడియాతో చిట్‌చాట్‌లో వీసీ ప్రొఫెసర్ రవీందర్ వెల్లడి

సాక్షి, హైదరాబాద్: మరింత ప్రశాంతతకు, ఉన్నత విద్యా ప్రమాణాలకు ఉస్మానియా విశ్వవిద్యాలయం వేదిక కాబోతోందని వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ డి.రవీందర్ తెలిపారు. యూనివర్సిటీలు ప్రశాంత వాతావరణంలో ఉండేలా దేశవ్యాప్తంగా క్లోజ్డ్ క్యాంపస్‌ల ఏర్పాటు జరుగుతోందని చెప్పారు. ఇందులో భాగంగా ఓయూకు ప్రభుత్వం రూ.16 కోట్లు మంజూరు చేసిందని, బయటి వ్యక్తులు క్యాంపస్ నుంచి ప్రయాణించకుండా బైపాస్ రోడ్డు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. దీనివల్ల కేవలం విద్యార్థులే ప్రాంగణంలో తిరుగుతారన్నారు. ఓయూలో మహిళా విద్యార్థినుల సంఖ్య పెరుగుతోందని, క్లోజ్డ్ క్యాంపస్ ఏర్పాటు వల్ల వారికి మరింత పటిష్టమైన భద్రత చేకూరుతుందని చెప్పారు. మరోవైపు వర్సిటీలో మౌలిక వసతుల కల్పనకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నట్టు వివరించారు. రెండేళ్లుగా మౌలిక వసతులకు రూ.145 కోట్లు ఖర్చు చేశామన్నారు. శుక్రవారం యూనివర్సిటీ ప్రాంగణంలో ఆయన విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు.

హాస్టళ్లు.. సరికొత్త క్లాస్‌రూమ్‌లు

- ➡ సైఫాబాద్‌లోని యూనివర్సిటీ కాలేజీలో 300 మందికి సరిపడా బాలుర హాస్టల్ నిర్మాణం. నిజాం కాలేజీలో 284 మంది బాలికల కోసం హాస్టల్ ఏర్పాటు. సెంటినరీ హాస్టల్‌ను 500 మందికి సరిపడేలా నిర్మాణం. ఓయూ ప్రాంగణంలో స్విమ్మింగ్ పూల్, బ్యాడ్మింటన్ కోర్టుల ఏర్పాటు.
- ➡ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో సరికొత్త క్లాస్ రూంల ఏర్పాటుకు శ్రీకారం. పరిశోధనలకు వీలు కల్పించేలా పూర్తి స్థాయి సాంకేతిక విద్యా విధానం అందుబాటులోకి తెచ్చేందుకు వ్యూహరచన.
- ➡ కార్పొరేట్ సంస్థల సామాజిక బాధ్యతలో భాగంగా పలు ప్రభుత్వ రంగ సంస్థల నుంచి ఓయూకు నిధులు సమకూరాయి. అమెరికాలోని 12 నగరాలను ప్రొఫెసర్ రవీంద్ర సందర్శించారు. అక్కడ పూర్వ విద్యార్థులతో భేటీ అయ్యారు. ఓయూలో వారి అనుభవాలు వివరించేందుకు అంగీకారం కుదిరింది.
- ➡ మారుతున్న విద్యా విధానంలో భాగంగా ఈ ఏడాది నుంచి ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీసెస్ అమలు. ఇందులో భాగంగా వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారు వర్సిటీ విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించేందుకు అనుమతి.
- ➡ ఈ ఏడాది నుంచి నిరంతర పరీక్షా విధానం అమలు. ఎప్పటికప్పుడు మధ్యంతర పరీక్షలు నిర్వహిస్తారు.

ప్రిన్సిపల్స్, ప్రొఫెసర్లతో సమీక్ష

ఉస్మానియా యూనివర్సిటీ: నిరంతర పరీక్షా విధానంపై ప్రొఫెసర్ రవీందర్ వివిధ కాలేజీల ప్రిన్సిపల్స్, ప్రొఫెసర్లతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు డిగ్రీ, పీజీ, డిప్లొమా, ఇతర కోర్సులకు ఇంటర్నల్ పరీక్షలు, ప్రాక్టికల్స్‌తో పాటు ప్రతి ఆరు నెలలకు ఒక సెమిస్టర్ పరీక్షను నిర్వహిస్తున్నారు. యూజీసీ ప్రవేశ పెట్టిన కొత్త నిబంధనల ప్రకారం సెమిస్టర్ పరీక్షలతో పాటు 15 రోజులకు ఒకసారి పరీక్షలను నిర్వహించేందుకు వర్సిటీ సమాయత్తం అవుతోంది. ఈ నేపథ్యంలో ప్రొఫెసర్ల అభిప్రాయాలు, అభ్యంతరాలు, సందేహాలను వీసీ తెలుసుకున్నారు.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034, Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482.